
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

గురువారం 17 ఆగస్టు 2017 • 16

బరిలో 330 మంది అభ్యర్థులు

టీడీపీ అభ్యర్థులు 39.. బీజేపీ అభ్యర్థులు 9

వైసీపీ 48.. కాంగ్రెస్ అభ్యర్థులు 17

కార్పొరేషన్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నామినేషన్ల ఉపసంహారణ గడువు ముగిసే బుధవారం సాయంత్రానికి దాదాపు 330 మంది బరిలో నిలిచారు. గత మూడు రోజుల్లో 50 మంది ఉపసంహరించుకోగా చివరి రోజు దాదాపుగా 70 మంది ఉపసంహరించుకున్నారు. కార్పొరేషన్ ఎన్నికలలో పోటీకి అర్హత సాధించిన 449 మంది అభ్యర్థుల్లో 120 మంది వరకు ఉపసంహరించుకోవడంతో ఈ సంఖ్య 330కి తగ్గింది. టీడీపీ, వైసీపీ నుంచి (మిగతా 15లో)



కెమెరాను చూపిస్తున్న ఎస్పీ విశాల్ గున్ని

ఇక ఇంటింటా నిఘా!

నేరాల అదుపునకు అధునాతన ఎల్‌హెచ్ఎంఎస్ యాప్

ఊరెళ్లినా దిగులు లేదు.. దొంగతనాల భయం అక్కర్లేదు

ప్రారంభించిన ఎస్పీ విశాల్‌గున్ని

- 16లో

నువ్వా.. నేనా?

ఉప సంహారణలు పూర్తి

తెరపైకి తిరుగుబాటుదారులు

గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇచ్చామంటున్న తెలుగుదేశం, వైసీపీ





బీఫారం తీసుకున్న జగన్నాథపురంలో ఆలయం వద్ద పూజలు చేస్తున్న టీడీపీ అభ్యర్థులు (పక్కన) బీఫారం కోసం హోటల్ వద్ద వైసీపీ అభ్యర్థుల పడిగాపులు

(ఆంధ్రజ్యోతి, కాకినాడ) టీడీపీ, వైసీపీ రెండు ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులకు గురువారం బీ ఫారాలిచ్చాయి. బరిలో ఆయా పార్టీల అభ్యర్థులుగా బరిలో నిలిచేదెవరో తేలిపోయింది. అయితే అనూహ్యంగా కొందరు పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రెబెల్స్‌గా పోటీలో నిలిచారు. దాంతో పోటీ మరింత రసవత్తరం కానుంది. ఉపసంహరణలు పూర్తికావడంతో ప్రచారానికి తెరలేవనుంది. విజయంపై రెండు పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అలాగే జయాపజయాలపై ఓ అంచనాకు వచ్చింది. గెలుపు గుర్రాలకే టిక్కెట్‌లిచ్చామని, అందువల్ల గెలుపు తమకు - మిగతా 15లో



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

కస్తూర్బా విద్యాలయంలో కలుషితాహారం

36 మంది బాలికలకు అస్వస్థత

నిల్వ ఆహారంతోనే విరోచనాలు

ప్రత్యేకాధికారిణి భర్తే పెత్తనమే కారణమని ఎమ్మెల్యే ఆరోపణ

బాధ్యులపై చర్యలు : ఐటీడీఏ పీవో

- 2లో

కొనలేం..

చుక్కలు చూపిస్తున్న కూరగాయల ధరలు

సీజన్ కావడంతో అనూహ్యంగా పెరిగిన డిమాండు

తగ్గిన పట్టిన పంట విస్తీర్ణం, దిగుబడులు

గగ్గోలు పెడుతున్న వినియోగదారులు

ఆంధ్రజ్యోతి-అమలాపురం: ఉత్పత్తులు గణనీయంగా తగ్గిపోతుండడంతో ఆకు, కాయగూరల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. దీనికితోడు వివాహాది శుభముహూర్తాలు అధికంగా ఉండడం, వినియోగం అనూహ్యంగా పెరగడం, డిమాండ్‌కు తగిన సరుకు - మిగతా 15లో



నిర్లక్ష్యానికి సాక్ష్యం

డొంకరాయి గిరిజన బాలికల వసతి గృహంలో అన్నీ అవస్థలే

చదువుచెప్పే గురువులు లేరు.. వేళకు తిని ఆడుకోవడంతోనే సరి

160 మంది రేకుల షెడ్డులోనే.. బాలికల వసతి గృహానికి మగ సారథులు

- 2లో



బోరు లేదు.. నీళ్ల కోసం ఇలా బయటకెళ్లాల్సిందే..




ఆరేళ్ల నుంచి కడుతూనే ఉన్నారు..

మినీ లోకం



అదేం సాహసం కాదు....
మందు ఎక్కువై డోర్‌తీసి దూకేశాడు!



అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో బుధవారం 1303 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.14లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.63వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.
- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	20
ఓల్డ్‌సీసీ	47	12
న్యూసీసీ	47	17
ప్రకాశ్‌సదన్	86	14
ఎస్‌జీహెచ్	59	10
హరిహరసదన్	140	55
సత్యనికేతన్	60	30
వనదుర్గ	12	5



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి బుధవారం 757మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.46,400, ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.20,529 వచ్చినట్టు ఇన్ చార్జి ఆలయసహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	63
రిటైల్	77
విత్‌స్కిన్	108
స్కిన్‌లెస్	127

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.59
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.59

నిర్లక్ష్యానికి సాక్ష్యం

- ●డొంకరాయి గిరిజన బాలికల వసతి గృహంలో అన్నీ అవస్థలే
- ●చదువుచెప్పే గురువులు లేరు..
- ●రేకుల షెడ్డులోనే కాలక్షేపం

డొంకరాయి: విద్యాహక్కు చట్టం ప్రకారం బడి ఈడు పిల్లలు పాఠశాలల్లోనే ఉండాలన్నది ప్రభుత్వ నినాదం. నిజమే పిల్లలందరూ పాఠశాలల్లోనే ఉండాలి. కానీ అలా ఉన్న పిల్లలకు విద్య నేర్పే గురువులు లేకపోతే, వసతి గృహంలో ఉండే బాలికలకు మౌలిక సదుపాయలేవీ కల్పించకపోతే... చదువు చెప్పేవారు లేక విద్యార్థులు ఏదో వేళకు ఇంత తిని కాలం గడిపేయక ఇంకేం చేస్తారు చెప్పండి. అదే జరుగుతోంది ఇక్కడ. డొంకరాయి.. ఏజెన్సీ ప్రాంతంలోని మండలం. ఈ మండల కేంద్రంలో గిరిజన బాలికల వసతి గృహం ఉంది. ఇందులో 160 మంది బాలికలు ఉంటున్నారు. వారిలో 60 మంది పిల్లలు మూడు నుంచి ఐదవ తరగతులకు చెందినవారు. ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న ఈ పిల్లలు ఇక్కడే చదువుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఒక ప్రధానోపాధ్యాయుడిని, ముగ్గురు కాంట్రాక్టు టీచర్లను నియమించారు. ప్రస్తుతం ప్రధానోపాధ్యాయుడు అందుబాటులో ఉండరు. ఈమధ్యనే నియమించిన ఒక కాంట్రాక్టు టీచరు పనిచేస్తుండగా, మరో ఇద్దరి కాంట్రాక్టు టీచర్ల నియామకం జరగలేదు. దీంతో వారికి చదువు చెప్పేవారు లేక ఆ బాలికలు వసతి గృహంలో భోజనం చేస్తూ ఆడుకుంటూ కాలం గడిపేస్తున్నారు.



వర్షానికి తడిసిముద్దయిన హాస్టల్‌గది

వాచ్‌మెన్‌కే అన్ని బాధ్యతలు

గిరిజన బాలిక వసతి గృహానికి రెగ్యులర్ వార్డెన్ లేరు. అక్కడ ఉన్న 160 మంది బాలికల్లో 60 మంది వసతి గృహంలోనే ప్రాథమిక విద్య కోసం ఉండిపోగా మిగిలిన వంద మంది గ్రామంలోని జడ్పీ పాఠశాలకు వెళ్లొస్తారు. ఇంతమంది బాలికలున్న హాస్టల్‌కు వార్డెన్ గా ఇక్కడికి 15కిలోమీటర్ల దూరంలో మంగంపాడు బాలుర ఆశ్రమపాఠశాలకు చెందిన వార్డెన్‌ను ఇన్ చార్జిగా నియమించి చేతులు దులుపుకున్నారు. బాలికల వసతి గృహానికి మగ వార్డెన్ నియమించడంపైనా తీవ్ర వ్యతిరేకత ఉంది. బాలికల మొత్తం బాధ్యతంతా వాచ్‌మెన్ నెత్తిన పెట్టేయడంతో వసతి గృహం అస్తవ్యస్థంగా మారింది. చదువు చెప్పేవారే గురువు లేకపోగా బాలికలు తమ సమస్యలను నేరుగా చెప్పుకునేందుకు మహిళా వార్డెన్ లేరు. వారు అనారోగ్యం బారినపడితే మందులు ఇచ్చే ఏఎన్ఎం కూడా లేదు. శిథిలావస్థలో వర్షం వస్తే తడిసి ముద్దయిపోయే రేకుల షెడ్డులో నివాసం ఉంటున్న వారికి నూతనంగా నిర్మిస్తున్న వసతి గృహం భవనం ఆరేళ్ల నుంచి అందుబాటులోకి రాలేదు.

పూర్తికాని వసతి గృహ భవనం

సుమారు రూ.2కోట్ల నిధులతో 2011లో నిర్మాణం ప్రారంభమైన ఇక్కడి బాలికల వసతి గృహ భవనం ఇప్పటికీ పూర్తికాలేదు. మరుగుదొడ్ల నిర్మాణం, విద్యుత్ సదుపాయం, ఇతర పనులు పూర్తికాకపోవడంతో విద్యార్థినులు శిథిలమైన రేకుల షెడ్డులోనే గడుపుతున్నారు. ఈ హాస్టల్‌లో బోరు సదుపాయం లేక స్నానాలకు బిందెలతో నీళ్లను విద్యార్థినులు బయట నుంచి మోసుకుంటున్నారు. రంపచోడవరం ప్రాజెక్టు అధికారి దినేష్‌కుమార్ దీనిపై దృష్టి సారించి అధికారులను ఆదేశించినా పనులలో వేగం లేదు.

ఉంచమంటారా, తీసుకుపోమా

తమ పిల్లలకు నాలుగు అక్షరాలు వస్తాయని వసతి గృహంలో ఉంచి చదివిద్దామనుకుంటే ఇక్కడ ఉపాధ్యాయులు లేరని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. తిండి కోసమైతే వారిని తమ దగ్గరే ఉంచుకుంటామని తెగేసి చెబుతున్నారు. కౌమార దశలో ఉన్న బాలికలు చదువుతున్న వసతి గృహంలో వాచ్‌మెన్‌గా, ఇన్‌చార్జి వార్డెన్‌గా మగవారు ఉండడం వల్ల బాలికలు తమ సమస్యలు ఎలా చెప్పుకుంటారని, ఇలా వ్యవహరించడం దారుణమని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈ వసతి గృహం పరిస్థితులు చక్కదిద్దాలని కోరుతున్నారు.

కస్తూర్బా విద్యాలయంలో కలుషితాహారం

వై.రామవరం: మండలంలోని చవిటిదిబ్బ ల పంచాయతీ తోటకూరపాలెం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఆహారం కలుషితమై 36మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. బుధవారం వారందరినీ 108 అంబులెన్స్‌లో పదికిలోమీటర్ల దూరాన ఉన్న వై.రామవరం సామాజిక ఆసుపత్రికి తరలించారు. చవిటిదిబ్బలు పీహెచ్‌సీ వైద్యాధికారి రాజ్‌కుమార్, వై.రామవరం సీహెచ్‌సీ వైద్యాధికారి శిరీష విద్యార్థినులకు వైద్య సేవలందిస్తున్నారు. విద్యార్థినులు అధికమంది విరేచనాలతో బాధపడగా కొంత మందికి వాంతులు, విరేచనాలు, జ్వరాలతో కూడా బాధపడుతున్నారు. పాఠశాలలో 110మంది డ్రాపౌట్ బాలికలు ఆరు నుంచి పదోతరగతి వరకు విద్యాభ్యాసం చేస్తున్నారు. వారిలో 36మంది కలుషిత ఆహారానికి అస్వస్థత చెందారు. విద్యార్థినులు అస్వస్థతకు గురైన సమయంలో పాఠశాల ప్రత్యేకాధికారి విజయకుమారి లేకపోవడం గమనార్హం. పాఠశాల వాచ్‌మెన్, వలంటీర్‌గా పనిచేస్తున్న ఏఎన్ఎంలు మాత్రమే విద్యార్థినుల వెంట ఉన్నారు.

నిల్వ ఆహారం వల్లే.. విద్యార్థుల ఆవేదన

పాఠశాలలో మంగళవారం ఉదయం చేసిన ఉప్మా, మధ్యాహ్నం చేసిన బిర్యానీ రాత్రి భోజనంలో పెట్టారని.. కాసేపటికే వాంతులు, విరేచనాలు మొదలయ్యాయని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం నుంచి పరిస్థితి తీవ్రమవడంతో ఆసుపత్రిలో చేరారు. ఈ36మందిలో పూసం ఝాన్సీరాణి, తాటి లలితకుమారి, వెదుళ్ల రమ్యశ్రీ, ముత్యాల పార్వతికు యూరిన్ పాస్‌కాకపోవడంతో పరిశీలనలో పెట్టామని పరిస్థితి మెరుగుపడకపోతే మెరుగైన ఆసుపత్రికి తరలిస్తామని వైద్యాధికారి శిరీష తెలిపారు.



ఆసుపత్రిలో విద్యార్థినులను పరామర్శిస్తున్న ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్, ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి

ప్రత్యేకాధికారి భర్త పెత్తనమేమిటి..?

● ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి మండిపాటు

వై.రామవరం: మండలంలో తోటకూరపాలెం కస్తూర్బాగాంధీ పాఠశాలలో కలుషితాహారం ద్వారా అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను రంపచోడవరం ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి పరామర్శించారు. ఆపాఠశాలలో ప్రత్యేకాధికారి విజయకుమారి నిర్లక్ష్యధోరణితోనే విద్యార్థినులు అనారోగ్యానికి గురయ్యారని ఆరోపించారు. పాఠశాలలో ప్రత్యేకాధికారికి బదులు ఆమె భర్త పెత్తనం వహిస్తున్నారని దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఐటీడీఏ పీవోకు సూచించారు. బాలికల విద్యాలయంలో మగవాళ్లుండడమేమిటని ఆమె ప్రశ్నించారు. గిరిజన విద్యార్థినులు, వారి ఆరోగ్యాల పట్ల నిర్లక్ష్యధోరణి ఏమిటని ప్రశ్నించారు. దీనిపై పూర్తి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినులకు మెరుగైన వైద్యమందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుడ్ల హేమమణి, రిటైర్డు పశువైద్యాధికారి గుడ్ల త్రిమూర్తులు, వైసీపీ కార్యకర్తలున్నారు.

బాలిక వైద్యానికి విరాళాల సేకరణ

- ●ముందుకొచ్చిన దాతలు
- ●అభినందించిన మంత్రి మల్లాడి

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

యానాం: స్థానిక రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన నాలుగేళ్ల ఎం.గాయిత్రి ప్రాణాంతక వ్యాధి (బోన్ మేరో ట్రాన్స్‌ప్లాంటేషన్)తో బాధపడుతోంది. ఆమె శస్త్ర చికిత్స కోసం పలువురు విద్యార్థులు విరాళాలు సేకరిస్తున్నారు. దీనిపై ఆంధ్రజ్యోతి పత్రికలో 'దాతలూ ఆదుకోరూ' శీర్షికన ప్రచురితమైన కథనానికి మంచి స్పందన లభించింది. పలువురు దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తున్నారు. యానాం నియోజకవర్గంలోని పాఠశాలలో పలు వ్యాపారసంస్థలు, సహాయం చేసేవారి అందరి నుంచి విరాళాలు సేకరించారు. వారు సేకరించిన సుమారు రూ.లక్షా 80వేలు మంత్రి మల్లాడికి అందజేశారు. విరాళాలు సేకరించిన విద్యార్థులను, సహకరించిన వారిని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మల్లాడి మాట్లాడుతూ ఈ ప్రాణాంతక వ్యాధికి సంబంధించి తమిళనాడులోని రాయవెల్లూర్‌లోని ఆసుపత్రిలో చికిత్సకు రూ.25 లక్షలు ఖర్చు కావడంతో పుదుచ్చేరి ప్రభుత్వం, తన వంతు సహకారాన్ని మల్లాడి అందిస్తామని చెప్పారు. యానాం అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం రూ.లక్ష, పిల్లంకకు చెందిన ఓ రాజు రూ.లక్ష ఆర్థిక సహాయం అందేశారు. నల్లం విద్యా సంస్థలు (సాయి జూనియర్, ఎన్ఆర్ సీఎస్) విద్యార్థులు రూ.40వేలను అందజేశారు. దాతలు ముందుకువచ్చి ఆదుకోవాలని మల్లాడి కోరారు. విరాళాలు ఇచ్చే దాతలు అతిథి గృహంలో ఉన్న తన క్యాంపు కార్యాలయం, వృద్ధాశ్రమంలోగాని అందజేయవచ్చని మల్లాడి చెప్పారు.



గాయిత్రి



మంత్రి మల్లాడికి విరాళాలను అందిస్తున్న విద్యార్థులు

బాధ్యులపై చర్యలు తప్పవు

●ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్

కస్తూర్బా గాంధీ విద్యాలయంలో కలుషితాహారం వల్ల అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న విద్యార్థినులను ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్, ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి పరామర్శించా రు. పరిస్థితుల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు దగ్గరలో ఉన్న వసతి గృహాల్లో ప్రత్యేక భోజనం, మినరల్ వాటర్ ఏర్పాటుచేయాలని సంబంధిత పాఠశాలల అధికారులను ఆదేశించారు. అలాగే విద్యార్థినులకు మెరుగైన వైద్యమందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో ఒక్కరే వైద్యుడుండడంతో చవిటిదిబ్బలు వైద్యాధికారి రాజ్‌కుమార్, అడ్డతీగల వైద్యాధికారిని అదనంగా నియమించారు. అనంతరం తోటకూరపాలెం విద్యాలయాన్ని సందర్శించి అక్కడ విద్యార్థినులకు వసతి సౌకర్యాలు పరిశీలించి జరిగిన సంఘటనపై సిబ్బందిని ఆరాతీశారు. దీనిపై విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని పీవో తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాపన్నదొర, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గొర్లె శ్రీకాంత్ , ఎస్ఐ సతీష్‌బాబు, పలు శాఖలాధికారులున్నారు.

పురుషోత్తపట్నం ప్రాజెక్ట్‌లో భూములు ఇవ్వని రైతుల మాటేమిటి?

సీపీఎం జిల్లా కార్యదర్శి అరుణ్



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి అరుణ్

దేవీచౌక్ (రాజమహేంద్రవరం): పురుషోత్తపట్నం ప్రాజెక్ట్‌లో భూములు ఇవ్వని రైతుల మాటేమిటని సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ ప్రశ్నించారు. రైతులతో కలిసి బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ పూర్తి కాకుండానే హంద్రీ నీవా నుంచి మోటార్లు తీసుకువచ్చి హడావుడిగా ప్రారంభించడం వెనక ఆంతర్యమేమిటన్నారు. ఏడాదిలోపు ప్రాజెక్ట్ పూర్తి చేస్తే మెగా కంపెనీకి పదహారున్నర శాతం బోనస్ చెల్లించాలనే ఒప్పందం ఉందన్నారు. అందుకే ముందుగా పూర్తైనట్టు చూపించి దాదాపు రూ.200 కోట్లు మెగా కు దోచిపెట్టడం ద్వారా కమీషన్లు పంచుకునే ఎత్తుగడే పని పూర్తి కాకుండా జాతికి అంకితం చేయడం వెనక కారణమన్నారు. పట్టిసీమ ఇలాగే మూడు సార్లు జాతికి అంకితం చేశారన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన మో టార్లు సెప్టెంబర్ నెలాఖరుకు వస్తాయని ఇంజనీరింగ్ నిపుణులే చెప్పడం గమనార్హమన్నారు. 203 ఎకరాల భూసేకరణలో 74 ఎకరాలకు సంబంధించి 83 మంది రైతులు వ్యతిరేకించారని చెప్పారు. 2013 భూసేకరణ చట్ట ప్రకారం ప్రకటించిన అవార్డు సమ్మతం కాకుంటే అథారిటీ ఏర్పాటు చేసి జమ చేయా ల్సిఉందని, ఆ సమాచారం లేఖల ద్వారా ఆ రైతులకు తెలపాల్సి ఉందని, ఇప్పటి వరకూ అలాంటిదేమీ లేదన్నారు. ముఖ్యమంత్రి వచ్చిన ప్రతీసారి ఏటి పట్టు గ్రామాల రైతులను పోలీస్ పహారాలో నిర్బంధిస్తున్నారని చెప్పా రు. 90 శాతం రైతులు భూములను ఇచ్చారంటున్నారని, 10 శాతం వ్యతిరేకించిన రైతుల కోసం వేల మంది పోలీసులు ఎందుకో చెప్పాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవానికి జెండా కూడా ఎగురవేయకుండా రైతులను నిర్బంధించడం ఎంత వరకు సమంజసమన్నారు. సెక్షన్ 30 అమలులో ఉండగా జగ్గంపేటలో ఎలా సభ నిర్వహించారని ఆయన ప్రశ్నించారు. సేకరణ మినహా మిగతా భూముల్లో నీళ్లు నిండి సాగుకు వీలులేకుండా ఉన్నాయని, ఆ నీటిని రైతులు తోడుకుంటుంటే పట్టించుకునే నాథుడు కూడా లేడన్నారు. పొలాల్లో ఇష్టానుసారం విద్యుత్ లైన్ల కోసం ట్రాక్టర్లతో లెవెల్ చేస్తున్నారని, అడిగితే పోలీసులు మాట్లాడుతారని మెగా కం పెనీ ప్రతినిధులు భయపెడుతున్నారని తెలిపారు. మెగా కంపెనీ మరో ఈస్ట్ ఇండియా కంపెనీ మాదిరిగా తయారైందని దుయ్యబట్టారు. భూములు కోల్పోయిన రైతులతోపాటు టవర్ల పేరుతో నాశనం చేసిన భూములకు కూడా తక్షణమే నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతులు తోటకూర పుల్లపురాజు, బొమ్మిరెడ్డి సత్యనారాయణ, కూచిపూడి నాగేశ్వరరావు, కె.సత్యవరప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రెడ్డి సుబ్రహ్మణ్యం

బలహీనుల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నతుడు గౌతు లచ్చన్న

రాజమహేంద్రవరం సిటీ: వెనకబడిన, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నతుడు సర్దార్ గౌతు లచ్చన్న అని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. రాజమహేంద్రవరం గోదావరి బండ్ రోడ్డులోని రామకృష్ణ మిషన్ ఎదురుగా ఉన్న గౌతు లచ్చన్న విగ్రహం వద్ద బుధవారం సాయంత్ర లచ్చన్న జయంతి నిర్వహించా రు. లచ్చన్న విగ్రహానికి రెడ్డి సుబ్రహ్మణ్యం పూలమాలలతో నివాళులర్పించారు. ప్రజాసేవకు అంకితమైన మహానుభావులను గుర్తించుకోవాన్నారు. గౌతు లచ్చన్న బలహీన వర్గాల ప్రజలకు మాత్రమే పరిమితమైన వ్య క్తి కాదని, అందరి వాడని ఆయన సేవలను కొనియాడారు. బలహీన వర్గాల మహిళలకు ఆయన చీరలను పంపిణీ చేశారు. ఆయన వెంట మేయర్ పంతం రజనీ శేషసాయి, ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ, కార్పొరేటర్ ఇన్నమూరి రాంబాబు, ఐఎన్‌టీసీయుసీ నా యకులు వాసంశెట్టి గంగాధర్, బుడ్డిగ శ్రీనివాస్, సూరంపూడి శ్రీహరి, దుర్గాయాదవ్, కుడిపూడి సత్తిబాబు, రాయుడు శ్రీనివాస్, మార్గాని చంటి తదితరులు పాల్గొన్నారు.

22, 23 తేదీల్లో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద సూర్య పర్యటన

కాకినాడ సిటీ: రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య ఈ నెల 22, 23 తేదీల్లో జిల్లాలో పర్యటిస్తారు. 22వ తేదీ సాయంత్రం కాకినాడలో ఎల్లాజోస్యుల గోపి, హోతా శివుడు ఆధ్వర్యంలో పలువురు బ్రాహ్మణులు ఆనంద సూర్యకు అభినందన సభ ఏర్పాటుచేశారు. 23న వేదశాస్త్ర పరిషత్‌లో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వారోత్సవాల్లో ఆనంద సూర్య పాల్గొంటారు.



సాగును పరిశీలిస్తున్న జేడీ ప్రసాద్

మిశ్రమ వ్యసాయం లాభదాయకం

జిల్లా వ్యవసాయ సంచాలకుడు ప్రసాద్

మండపేట: పంటలలో మిశ్రమ వ్యవసాయ సాగు చేయడం లాభదాయకంగా ఉంటుందని జిల్లా వ్యవసాయ సంచాలకులు ప్రసాద్ అన్నారు. మండపేట మండలం అర్తమూరుకు చెందిన రైతు చింతాబాబుల్‌రెడ్డి వ్యవసాయశాఖ సూచనల సలహాల మేరకు మిశ్రమ వ్యవసాయాన్ని సాగు చేస్తున్నారు. తనకున్న ఎకరంలో వరితోపాటు ప్రయోగాత్మకంగా పొలం చుట్టూ చేపల పెంపకం, గట్లపై కూరగాయాల సాగు చేస్తున్నారు. అధిక దిగుబడితోపాటు ఫలితాలు కూడా బా గుంటాయన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలని జేడీ కోరారు. ఆయన వెంట ఆలమూరు వ్యవసాయశాఖ ఏడీ సీహెచ్.కె.విచౌదరి, మం డపేట మండల వ్యవసాయాధికారి బలుసు రవి వ్యవసాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌క్యాన్, కుర్చీల బహూకరణ

అడ్డతీగల: మండలంలోని వీరభద్రపు రంలో ఎంపీపీ యూపీ పాఠశాలలో విద్యా ర్థుల సౌకర్యార్థం వాటర్‌క్యాన్, కుర్చీలను ఉపాధ్యాయుడిగా పనిచేసి బదిలీపై వెళ్లిన రాంబాబు దంపుతులు బహూకరించారు. ఎనిమిదేళ్లు ఉపాధ్యాయుడిగా వీరభద్రపురం పాఠశాలలో సేవలందించిన రాంబాబును ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఉపా ధ్యాయుడు సత్కరించారు. కార్యక్ర మంలో సర్పంచ్ కారు రాంబాబు, ఎస్ఎంసీ ఛైర్మన్ పూలాది రాణి, వీరకృష్ణ, ప్రధానోపాధ్యా యుడు కీలు రాఘవులు, ఉపాధ్యాయులు గంగాభవానీ, గ్రామస్థులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు 19న బంద్

అఖిలపక్షం నేతృత్వంలో తీర్మానం

చింతూరు: పోలవరం నిర్వాసితులకు పట్టిసీమ తరహాలో పరిహారం చెల్లించాలని, గతంలో అరకొర పరిహారం ఇచ్చిన రైతులకు కూడా నూతన భూసేకరణ చట్టం ప్రకారం తిరిగి పరిహారం చెల్లించాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం చింతూరులో సీపీఎం, వైసీపీ, కాంగ్రెస్, సీపీఐ నాయకులు సమావేశమయ్యారు. సమావేశంలో ఈనెల 19వ తేదీన విలీన మండలాల్లో బంద్‌కు పిలుపునివ్వాలని తీర్మానం చేశారు. పోలవరం నిర్వాసితుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు సరైనది కాదని వారు పేర్కొన్నారు. పూర్తిస్థాయి పునరావాసం ఏర్పాటు చేశాకనే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని నిర్వాసితులు కోరుతున్నప్పటికీ అదేమి పట్టని ప్రభుత్వం 2019 నాటికల్లా ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తామని పదేపదే పేర్కొనడం ఎంతవరకు సబబని అఖిలపక్షం నేతలు ప్రశ్నించారు. ప్రభుత్వ తీరును ఎండగడుతూ ఇప్పటికే పలు దశలుగా ఉద్యమాలు చేపట్టామని, ముమ్మందు ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. నిర్వాసితుల పక్షానఅఖిలపక్షం తలపెట్టిన బంద్‌కు అన్ని వర్గాల వారు సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చడి మురళి, సీపీఎం నాయకులు పరిటాల సత్యనాయారణ, కోట్లకృష్ణ, సీఐటీయూ నాయకుడు పల్లపు వెంకట్, వైసీపీ నాయకులు వై.రామలింగారెడ్డి, ఎండీ మూసా, కాంగ్రెస్ నాయకులు అహ్మద్‌అలి, చింతూరు సర్పంచ్ సోడె శ్రీనివాసరావు, సీపీఐ నాయకుడు ఎస్కే రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సాయం

విద్యార్థులకు ఆటల పోటీలు



బహుమతులు అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

డొంకరాయి: డొంకరాయి జిల్లా పరిషత్ పాఠశాలలో 1978 నుంచి 1994 వరకు విద్యను అభ్యసించిన పూర్వవిద్యార్థులు 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను డొంకరాయిలో ఘనంగా నిర్వహించారు. వివిధ వృత్తులు, ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడిన వీరు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమగోదావరి, నెల్లూరు జిల్లా, హైదరాబాద్‌లో స్థిరపడిన 80మంది పూర్వవిద్యార్థులు ఒకరోజు ముందే డొంకరాయి చేరుకుని పాఠశాల విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో శత్రుసైన్యం చేతిలో గాయపడిన మాజీ సైనికుడు, పూర్వవిద్యార్థి సత్యశ్రీనివాస్ జాతీయజెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. విశాఖపట్నంకు చెందిన శర్మ, హైదరాబాద్‌కు చెందిన గోపి రూ.25 వేల విలువైన డిజిటల్ విద్యకు ఉపకరించే ప్రొజెక్టర్‌ను జిల్లా పరిషత్ పాఠశాలకు బహూకరించారు. అనంతరం విజేతలకు వారు బహుమతులు అందజేశారు. టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కెవి.రమణ ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్యక్రమంలో హెచ్ఎం శ్యామ్‌సన్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యానవన సాగు ద్వారా సుస్థిర జీవనోపాధుల కల్పన

డ్వామా పీడీ రాజకుమారి



సమావేశంలో మాట్లాడుతున్న డ్వామా పీడీ రాజకుమారి

రంపచోడవరం: గిరిజన రైతాంగాన్ని ఉద్యానవనసాగు పట్ల ఆసక్తిని పెంచుతూ సబ్సిడీలు, రాయితీల ద్వారా సుస్థిర జీవనోపాధుల కల్పనకు కృషి చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జి.రాజకుమారి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్‌లో నిర్వహించిన సమీక్షలో ఆమె పాల్గొని సరాసరి పని దినాల కల్పన, భూమి అభివృద్ధి పథకం, గరిష్ట వేతనాలు కల్పన, పంట సంజీవని, వర్మీకంపోస్టు, వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణాలు, స్వచ్ఛభారత్, బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలు, ఎన్టీఆర్ గృహనిర్మాణాలు, వాచ్‌వార్డ్ చెల్లింపులు, వేతనాల చెల్లింపులు, వాడవాడలా చంద్రన్న బాటలో సీసీ రోడ్ల నిర్మాణాలు, లేబర్ బడ్జెట్ తయారీ, గర్భిణులు, బాలింతలకు సున్నితమైన పనుల కల్పన వంటి అంశాలపై మండలాల వారీగా పనుల పురోగతిపై సమీక్షించి, ఆశించిన రీతిలో పురోగతి లేదన్నారు. గిరిజన గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛందంగా వచ్చే ఉపాధి కూలీలకు ఏడాదిలో వంద రోజులు పని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై వుందన్నారు. అన్ని కుటుంబాలకు వంద రోజులు పనిదినాలు కల్పించి ప్రోత్సాహకాలు ఆందుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈనెల 21వ తేదీ నుంచి కేంద్ర పనుల పరిశీలనా బృందాలు రానున్నాయని, సెప్టెంబరు నుంచి ప్రతి పనికి మూడు సార్లు జియోట్యాగింగ్ చేయాలన్నారు. నిరుపేదల ఆకలి తీరుస్తున్న ఉపాధి హామీ పథకం ద్వారా గిరిజనుల భూములను అభివృద్ధి పరిచి ఫలదాయకంగా తీర్చిదిద్దాలన్నారు. ఐడబ్ల్యూఎంపీ, వెలుగు, ఉపాధి హామీ అనుసంధానంతో నిర్దేశిత 7,500 ఎకరాల్లో ఉద్యానవన సాగును చేపట్టి 50శాతం ప్లాంటేషన్ పనులు పూర్తి చేశామన్నారు. నాడెప్, వర్మీకంపోస్టు, సాలీడ్ వేస్టుమేనేజ్‌మెంట్ కేంద్రాల నిర్వహణ పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించి సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలు కల్పనే ధ్యేయంగా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఉద్యాన శాఖాధికారి, ఐడబ్ల్యూఎంపీ ఇన్‌చార్జి ఏపీడీ బి.శ్రీనివాసులు, ఉపాధి ఏపీడీ ప్రసాద్, ఏపీవోలు, ఈసీలు, టీఏలు, ఎఫ్ఏలు, ఐడబ్ల్యూఎంపీ సిబ్బంది పాల్గొన్నారు.

18,19 తేదీల్లో రుణాలకు ఇంటర్వ్యూలు

ఎంపీడీవో కేఆర్ విజయ

రాజవొమ్మంగి: 2017-18 ఏడాదికి దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఆయా బ్యాంక్‌ల వద్ద ఈనెల 18,19 తేదీల్లో నిర్వహించనున్న ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఎంపీడీవో కేఆర్ విజయ అన్నారు. బుధవారం ఎంపీడీవో విజయ విలేకరులతో మాట్లాడుతూ ట్రైకార్, బీసీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్, మైనార్టీ రుణాలకు దరఖాస్తు చేసుకున్నవారు 18న జడ్డంగి బ్యాంక్ ఇండియా బ్యాంక్ పరిధిలోని దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హజరుకావాలన్నారు. 19న రాజవొమ్మంగి ఆంధ్రాబ్యాంక్ పరిధిలోని గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులు సంబంధిత బ్యాంక్ వద్ద ఇంటర్వ్యూలకు హజరుకావాలన్నారు. ఈ ఇంటర్వ్యూలకు వచ్చే వారు తమ ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తో పాటు దీనికి సంబంధించిన జిరాక్స్ ఓ సెట్‌తో పాటు హజరుకావాలని ఎంపీడీవో కోరారు.

శాశ్వత పట్టాలు ఇవ్వాలి

ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బచ్చెల రమేష్



ధర్నా చేస్తున్న ఆదివాసీలు

చింతూరు: విలీన మండలాల్లో గిరిజనులు సాగు చేసుకుంటున్న అటవీ, పోడు, లంక భూములకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని ఏఐకేఎంఎస్ (అఖిల భారత రైతు కూలి సంఘం) జిల్లా కార్యదర్శి బచ్చెల రమేష్ డిమాండ్ చేశారు. చింతూరు ఐటీడీఏ కార్యాలయం ముందు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆదివాసీలు ధర్నా, ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బచ్చెల రమేష్ మాట్లాడారు. ఆదివాసీలు తరాలుగా పోడు భూములు సాగు చేసుకుంటున్నప్పటికి ప్రభుత్వం వారికి పట్టాలు కల్పించలేదన్నారు. అటవీ హక్కుల చట్టం అమలు చేయడం లేదని, దీంతో అటవీ అధికారులు పోడు సాగుచేస్తున్న ఆదివాసీలపై దాడులు చేస్తూ, వారిపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. వరరామచంద్రపురం మండలంలో తమ సంఘం ఆధ్వర్యంలో దశలవారీ ఉద్యమాలు చేపట్టామని, అయినప్పటికి 150 ఎకరాల పోడు భూమిని సాగు చేసుకుంటున్న ఆదివాసీలకు నేటికి పట్టాలు ఇవ్వలేదన్నారు. 17ఏళ్లుగా పోరాటం చేస్తున్నప్పటికి అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమన్నారు. దీంతో ఆ ప్రాంత ఆదివాసీలు పలుసార్లు అటవీ అధికారుల దాడులకు బలికావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ప్రతి ఆదివాసీ కుటుంబానికి 10ఎకరాల వంతున పట్టా ఇవ్వాలని, పీసా, అటవీ హక్కుల చట్టం అమలు చేయాలని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పూర్తిస్థాయి పునరావాసం కల్పించాకనే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని రమేష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కుంజా దూలయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కంగాల బాలుదొర, జిల్లా నాయుకులు కత్తుల బాలురెడ్డి, ఐ.రమణ, పి.లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పట్టించుకోని అధికారులు ఎందుకు!

సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు



సమావేశంలో అధికారులను నిలదీస్తున్న ప్రజాప్రతినిధులు

ఎటపాక: మండలంలో చిన్న సమస్యలు కూడా పరిష్కరించని అధికారులు మాకెందుకని బుధవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. గ్రామాలకు తాగునీరు సక్రమంగా సరఫరా కావడంలేదని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడంలేదని నందిగామ సర్పంచ్ ధర్మానాయక్, చోడవరం ఎంపీటీసీ రమేష్ ధ్వజమెత్తారు. ప్రభుత్వ పాఠశాలలో వారానికి మూడు రోజులు విద్యార్థులకు గుడ్లు పెట్టే నిబంధన అమలు కావడంలేదని తెలిపారు. నందిగామ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందడంలేదని గౌరిదేవిపేట ఉపసర్పంచ్ కోడూరు నవీన్ సీడీపీవోపై మండిపడ్డారు. గ్రామాల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, అర్హులైన చాలా మందికి పింఛన్లు రావడంలేదని పలువురు పేర్కొన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలకు చాలామంది అధికారులు గైర్హాజరవుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామారావు, తహసీల్దార్ చింతామణి, ఎంపీపీ పొడియం శ్యామలత, నీలి బాలరాజు, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, ఏపీవో రాఘవయ్య, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల తనిఖీ



సీసీ రోడ్లను తనిఖీ చేస్తున్న విజిలెన్ అండ్ క్వాలిటీ కంట్రోల్ విభాగం డీఈ ఉమా మహేశ్వరావు

రాజవొమ్మంగి: తూర్పు మన్యం ప్రాంతంలో చంద్రన్న బాట పథకంలో నిర్మించిన సీసీ రోడ్లను విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ విభాగం అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం మండలంలోని జడ్డంగి, దోనెలపాలెం, చిన్నయ్య పాలెం, రేవటిపాలెంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను కోర్ కటింగ్ మిషన్ ద్వారా శాంపిల్స్‌ను తీసి రహదారి కొలతలు తీశారు. అనంతరం విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ విభాగం డీఈ ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ విలీన మండలాలతో పాటు 11మండలాల్లో ఈపథకంలో 30కిలో మీటర్ల మేర 154సీసీ రోడ్లను ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించామన్నారు. ఇప్పటికే 140 రహదారుల క్వాలిటీని తనిఖీ చేసి శాంపిల్స్ తీశారు. జడ్డంగిలో రూ2.5లక్షలతో 180 మీటర్ల రోడ్డు, దోనెలపాలెంలో రూ2.5లక్షలతో 98 మీటర్ల రోడ్డు, చిన్నయ్యపాలెంలో రూ2.5లక్షలతో 90మీటర్ల రోడ్డు, రేవటిపాలెంలో రూ.5 లక్షలతో నిర్మించిన రోడ్లను పరిశీలించామన్నారు. ఒకేచోట వివిధ దూరాల్లో మూడు శాంపిల్స్‌ను తీస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈతో పాటు ఏఈఈ కె.రమేష్, రాజవొమ్మంగి పీఆర్ జేఈ రవితేజ, టీఏ గంగాధర్, జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మాజీ సర్పంచ్ కోపూరి రత్నం పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

చింతూరు: చిడుమూరులో బుధవారం ఫెయిత్ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా చర్చి నిర్వాహకుడు బి.రాజయ్య మాట్లాడుతూ ప్రతి ఇంటిలో పండ్ల మొక్కలను పెంచుకోవాలన్నారు. మొక్కలతో శుద్ధమైన ప్రాణవాయువుతో పాటు వాటి ఫలాలను కూడా పొందవచ్చన్నారు. చిడుమూరులోని 50 కుటుంబాలకు 200 సీతాఫల మొక్కలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో చర్చి సభ్యులు గడిగి భద్రయ్య, చదలవాడ కృపాకుమార్, దువ్వా బొజ్జయ్య, సండే స్కూల్ సభ్యులు పాల్గొన్నారు.

యూనిఫామ్స్ పంపిణీ

గంగవరం: మండలంలోని పి.నెల్లిపూడి ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఎంఈవో మల్లేశ్వరరావు యూనిఫామ్ పంపిణీ చేశారు. పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులు తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణం పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే భోజన పథకాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.





మంత్రి వ్యాఖ్యలపై ఖండన

రంపచోడవరం: దళితుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన మంత్రి సీహెచ్ ఆదినారాయణరెడ్డిని వెంటనే మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేసి తక్షణమే అరెస్టు చేయాలని రంపచోడవరం మండల యువజన అధ్యక్షుడు రాపాక సుధీర్ రాజ్ డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి దళితులు తగిన బుద్ధి చెబుతారని, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో దళితులే టీడీపీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని ఆయన కోరారు.

గిరిజన వైద్యులను నియమించాలి

ఏజెన్సీ మానవ హక్కుల కేంద్రం

రంపచోడవరం: గిరిజన ప్రాంతాలలో శాశ్వతంగా పని చేయడానికి ప్రత్యేక ప్రాతిపదికన గిరిజన వైద్యులను నియమించాలని ఏజెన్సీ మానవ హక్కుల కేంద్రం ప్రతినిధులు పుట్టా రాంబాబు, చుక్కా సంతోష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లోతట్టు ప్రాంతాల్లో సరైన వైద్యసేవలు అందక గిరిజనులు ప్రతిఏడాది పదుల సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయన్నారు. వై.రామవరం, మారేడుమిల్లి మండలాలకు ఏరియా ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని,నర్సింగ్ చదివిన నిరుద్యోగులకు భద్రత కూడిన జీతంతో నియామకాలు చేపట్టాలని, ఆశ వర్కర్లకు సకాలంలో జీతాలు ఇవ్వడమే కాకుండా జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. లేబర్‌సెల్ ఛైర్మన్ వద్దాది వెంకటేశ్వరరావు, ముర్ల వెంకటేష్‌రెడ్డి పాల్గొన్నారు.

రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

వై.రామవరం: మండలంలో పలు కార్పొరేషన్ల రుణాల కొరకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో బాపన్నదొర ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ట్రైకార్, బీసీ, ఎస్సీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్లకు సంబంధించిన రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు పాల్గొన్నారు. అభ్యర్థులకు ఎంపీడీవో బాపన్నదొర రుణాల మంజూరు, చెల్లింపుల అంశాలపై పలు సూచనలిచ్చారు. సకాలంలో రుణాలు చెల్లిస్తేనే బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయన్నారు. అభ్యర్థుల దరఖాస్తులు పరిశీలించి రుణ యూనిట్లను మంజూరు చేస్తామని, అభ్యర్థుల ఎంపిక తదుపరి ప్రకటిస్తామన్నారు. మండలంలో 521మంది రుణాలకు దరఖాస్తులు చేసుకున్నట్లు ఎంపీడీవో తెలిపారు. మండలంలో ట్రైకార్ రుణాలకు 78యూనిట్లు, బీసీలకు ఆరు, కాపులకు రెండు, మైనార్టీలకు మూడు యూనిట్లు లక్ష్యంగా ఉన్నట్లు వివరించారు. ఎస్‌బీఐ మేనేజర్, అభ్యర్థులు పాల్గొన్నారు.

నేడు బీసీ, ఎస్సీ రుణాలకు ఇంటర్వ్యూలు

వరరామచంద్రాపురం: మండలంలోని బీసీ, ఎస్సీ రుణాలకు దరకాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె.రామలింగేశ్వరరావు తెలిపారు. మండలంలో బీసీ, ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఆన్‌లైన్ ద్వారా దరకాస్తు చేసుకున్న అభ్యర్థులు ఉదయం 10గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో స్క్రీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఇంటర్వ్యూకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

వ్యాపారస్తులకు పోలవరం ప్యాకేజీ ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న కారం శిరమయ్య

వరరామచంద్రాపురం: పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోయే నిర్వాసితులతో సమానంగా వ్యాపారస్తులకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని ఎంపీపీ కారం శిరమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రేఖపల్లిలోని ఏఎస్‌డీఎస్ స్వచ్ఛంద కార్యాలయం ఆవరణలో సీపీఎం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో చేతివృత్తులు, వ్యాపారస్తులతో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. ఎంతోకాలంగా ఈప్రాంతంలోనే ఉంటూ చిరువ్యాపారాలు, చేతివృత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారి జీవితాలు పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో చిన్నాభిన్నమయ్యే ప్రమాదం ఉందన్నారు. మండ లంలో చేతివృత్తులు, చిరు వ్యాపారులకు మెరుగైన ప్యాకేజీ ఇస్తామని ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదన్నారు. ఇంటి స్థలానికి మూడు సెంట్లు, కుటుంబ ప్యాకేజీఇచ్చి మీ బతుకులు మీరు బతకండి అంటే వ్యాపా రులు, చేతివృత్తులు చేసుకునే ఎలా జీవిస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి పూనెం సత్యనారాయణ మాట్లాడుతూ వ్యాపారులకు లైసెన్సు ఉన్నా, లేకపోయినా మెరుగైన ప్యాకేజీ, చేతివృత్తుల వారికి వృత్తులను పరిగణలో తీసుకుని పరిహారం అందించాలన్నారు. ఇంటి స్థలంతో పాటు దుకాణాలకు స్థలాలు కేటాయించి, వ్యాపారాలు చేసుకోవడానికి మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలన్నారు. పోలవరం నిర్వాసితులకు మెరుగైన పరిహారం, పునరావాసం కోసం మండలంలో ఈనెల 19వ తేదీన తలపెట్టిన బంద్‌ను జయప్రదం చేయాలన్నారు. మండలంలోని వ్యాపారస్తులు దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బొప్పెన కిరణ్‌కుమార్, సోయం చినబాబు, వద్దాది రమేష్, పంకు సత్తిబాబు, జి.లక్ష్మణరావు, రైతులు ఆచంటి శ్రీనివాసరావు, నాగిరెడ్డి, వ్యాపారులు కడుపు శ్రీనివాసరావు, ముత్యాల గోపి, ములకాల శ్రీనివాసరావు, నాళ్ళారపు శ్రీనివాసరావు, రమణయ్య, యర్రా పోసిబాబు తదితరులు పాల్గొన్నారు.

దీపం కనెక్షన్ల పంపిణీ



చింతలపూడిలో గ్యాస్ పంపిణీ చేస్తున్న ఎంపీడీవో బాపన్నదొర

వై.రామవరం: మండలంలోని చింతలపూడిలో ఎంపీడీవో బాపన్నదొర బుధవారం దీపం పథకం ద్వారా పలువురికి గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. పొగరహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం గిరిజన గ్రామాలకు ఐదు కిలోల గ్యాస్ బండలు ఉచితంగా సరఫరా చేస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొమ్మిరెడ్డి, కార్యదర్శి ఉషారాణి, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

మారేడుమిల్లి: మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలపై అధికారులు మొక్కుబడి సమాధానాలు ఇచ్చారు. ఎంపీపీ కొండ్ల సీతామహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఎంపీపీ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యత లేదని ఆరోపించారు. మధ్యాహ్నం భోజన పథకంలో అంగన్‌వాడీలకు, పాఠశాలలకు స్వర్ణ రకం బియ్యాన్ని అందించ వలసి ఉండగా కిలో రూపాయి రేషన్ బియ్యం ఎందుకు అందిస్తున్నారని ప్రశ్నించారు. దీనిపై ఐసీడీఎస్ సీడీపీవో నాగలక్ష్మి మాట్లాడుతూ జీసీసీ ద్వారా అందిస్తున్న సరుకులనే అగన్‌వాడీ కేంద్రాలలో లబ్ధిదారులకు అందజేస్తున్నామని సమాధానం ఇచ్చారు. మారేడుమిల్లి పంచాయతీలో ఎంపీ నిధుల ద్వారా నూతనంగా రూ.2.47 కోట్లతో నిర్మిస్తున్న ఇంటింటి కుళాయి కనెక్షన్ల పనులపై ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో నీటి వనరులు లేని ప్రదేశంలో ఈప్రాజెక్టును ఎందుకునిర్మిస్తున్నారని ప్రశ్నించారు. దీనిపై అధికారులు సరైన సమాధానం ఇవ్వలేదు. హౌసింగ్ ఉపాధి హామీ, వ్యవసాయ శాఖ, ఆరోగ్య శాఖ, విద్యా శాఖ తదితర శాఖలలోని సమస్యలపై అధికారులను సభ్యులు ప్రశ్నించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో కేవీఎస్ సూర్యానారాయణ, ఎంపీటీసీలు జి.అనిల్‌ప్రసాద్, కానెం విజయలక్ష్మి, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు ప్రసంసాపత్రం

డొంకరాయి: విశిష్ట సేవలందించినందుకు డొంకరాయి పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ బి.దుర్గా వరప్రసాద్‌కు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చింతూరు ఐటీడీపీ ప్రాజెక్టు అధికారి జి.చిన్నబాబు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా చింతూరు సీఐ దుర్గాప్రసాద్, డొంకరాయి ఇన్‌ఛార్జీ ఎస్సై చక్రారెడ్డి, సహచర కానిస్టేబుళ్లు వరప్రసాద్‌ను అభినందించారు.



ప్రసంసాపత్రం అందుకుంటున్న వరప్రసాద్


మెరుగైన ప్యాకేజీ అందించేందుకు దృష్టి పెట్టాలి

భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య

కూనవరం: కూనవరం, వరరామచంద్రాపురం, ఎటపాక, చింతూరు మండలాల్లోని నిర్వాసిత రైతులకు, నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం మెరుగైన పునరావాసం కల్పించే విధంగా ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టాలని భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కూనవరంలో మాట్లాడుతూ ముంపు మండలాల్లోని గిరిజనులు గిరిజనేతరులకు ఒకే విధంగా సమానంగా ప్యాకేజీ అమలు చేయాలన్నారు. గిరిజనులకు రెండున్నర ఎకరాలు దాటిన వారందరికీ కొత్త భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలన్నారు. నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈనెల 19న ముంపు మండలాల్లో సీపీఎం ఆధ్వర్యంలో జరిగే బంద్ అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ఈసందర్భంగా బంద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆయన కూనవరంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొమరం పెంటయ్య, సీపీఎం మండల కార్యదర్శి మేకల నాగేశ్వరరావు, తలగాని నాగరాజు, శ్యామల కృష్ణ, కుంజారాధ, పొడియం రామారావు, ఆవుల మురళి, ఎంపీటీసీ పాయం సత్యనారాయణ, తెల్లం తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు తనిఖీ చేయాలి

గంగవరం: ప్రతీ సీఆర్పీ రోజుకు రెండు పాఠశాలలు తనిఖీ చేసి నివేదికలు ఇవ్వాలని ఎంఈవో వై.మల్లేశ్వరరావు ఆదేశించారు. స్థానిక ఎమ్మార్సీలో బుధవారం సీఆర్పీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బడిఈడు పిల్లలంతా బడిలోనే ఉండే విధంగా ప్రధానోపాధ్యాయులు సీఆర్పీలు బాధ్యతలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో చదివే ప్రతీ విద్యార్థికి ఆధార్ నెంబరు తప్పనిసరని, ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కాని విద్యార్థులకు ఎన్‌రోల్‌మెంట్ చేయించాలన్నారు. ప్రతీ సీఆర్పీ తప్పనిసరిగా ఏదోక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేయాలన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు భాస్కర్, సురేష్, వరప్రసాద్ పాల్గొన్నారు.



సీఆర్పీలతో సమావేశం నిర్వహిస్తున్న ఎంఈవో మల్లేశ్వరరావు



ఎంపికైన విద్యార్థులు వీరే

రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు మండపేట విద్యార్థులు

మండపేట: అనంతపురంలో ఈనెల 19 నుంచి 21 వరకు నిర్వహించే రాష్ట్రాస్థాయి టెన్నికాయిట్ పోటీలకు మండపేట ఎస్.వీ.పీ.ఆర్.ఎం హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్ఎం షాలెంరాజు చెప్పారు. ఇటీవల కాకినాడలో జరిగిన సబ్ జూనియర్ టెన్నికాయిట్ జిల్లా స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచి రాష్ట్రాస్థాయికి ఎంపికయ్యారన్నారు. ఎంపికైన క్రీడాకారులను బుధవారం ఎంఈవో నాయుడు రామచంద్రరావు, పీఈటీ ఎం.వెంకట్రాజులు అభినందించారు. రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచి గుర్తింపు తీసుకురావాలని నాయుడు రామచంద్రరావు కోరారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ జట్టుకి 'ఆదిత్య' విద్యార్థి ఎంపిక



కడియం: రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ జట్టుకు అండర్-14 విభాగంలో 'ఆదిత్య పబ్లిక్ స్కూల్ విద్యార్థి కడియం గ్రామానికి చెందిన పల్లా లీలావరప్రసాద్ ఎంపికైనట్టు ఆ స్కూల్ డైరెక్టర్ బైరిశెట్టి రామకృష్ణ తెలిపారు. ఈ నెల 19న అమలాపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరఫున వరప్రసాద్ ఆడనున్నాడు. ఈ సందర్భంగా ఎంఈవో వి.లజపతిరాయ్, ఆదిత్య డైరెక్టర్ బైరిశెట్టి రామకృష్ణ, అడపా సు బ్రహ్మణ్యం, కొత్తూరి బాలనాగేశ్వరావు, చిలుకూరి శ్రీను, కొ త్తూరి కృష్ణ, ఫుట్‌బాల్ కోచ్ అనిల్‌కుమార్, పీడీ మీర్జా ఆలీ, పీఈటీ సత్యనారాయణ తదితరులు వరప్రసాద్‌ను అభినందించారు.



మృతుడు ఉపేంద్ర

యువకుడి మృతదేహం లభ్యం

ఆత్రేయపురం: కాటన్ బ్యారేజీ వద్ద స్నానమాచరిస్తుండగా గోదావరిలో పడి గల్లంతైన యువకుడు మృతదేహం లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు. తాడేపల్లిగూడేనికి చెందిన గుంజా ఉపేంద్ర(25) హైదరాబాద్‌లోని ఓ విద్యాసంస్థలో పనిచేస్తున్నా డు. సెలవులకు ఇంటికి వచ్చిన ఉపేంద్ర తన సన్నిహితుడు అచ్యుతకుమార్‌తో కలిసి కాటన్‌బ్యారేజీ సందర్శించాడు. మంగళవారం సాయంత్రం గోదావరిలో స్నానమాచరిస్తుండగా ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు. మత్స్యకారుల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం ఉదయం గోదావరిలో మృతదేహం లభ్యమైంది. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ తెలిపారు.

నేటికీ దుర్భర పరిస్థితుల్లో సంచార జాతులు

● 31న పాలకొల్లులో రాష్ట్ర సదస్సు ● బీసీ జేఏసీ కన్వీనర్ సూర్యనారాయణ రావు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కుడుపూడి సూర్యనారాయణ రావు

అమలాపురం టౌన్: దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్ల పూర్తయినా వెనకబడిన తరగతుల్లోని సంచారజాతులు నేటికీ దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ కుడుపూడి సూర్యనారాయణ రావు అన్నారు. కాల్వగట్లు, శ్మశానవాటికల వద్ద గుడారాలు వేసుకుని ఎటువంటి ప్రభుత్వ గుర్తింపులేకుండా జీవిస్తున్నా సంచార జాతులకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయడంతోపాటు నిధిని కేటాయించాలని డిమాండ్ చేశారు. అమలాపురం శెట్టిబలిజ గ్రంథాలయంలో సూర్యనారాయణరావు అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో ఈ నెల 31న పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మార్కెట్ యార్డులో జాన నాగేశ్వరరావు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన భారతదేశం-విముక్త సంచారజాతుల రాష్ట్రసదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సంచారజాతులకు ప్రత్యేక రిజర్వేషన్లతోపాటు బ్యాక్‌లాగ్ పోస్టులను కేటాయించి భర్తీచేయాలని రాష్ట్రసంఘ అధ్యక్షుడు పెంట్ర వీరన్న డిమాండ్ చేశారు. రాష్ట్రసంఘ గౌరవాధ్యక్షుడు చింతపల్లి గురుప్రసాద్ మాట్లాడుతూ విద్య, వైద్యానికి దూరంగా జీవిస్తున్న సంచారజాతుల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అమలుచేసే విధంగా ప్రత్యేక రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుచేయాలన్నారు. సంచారజాతుల వారికి ఇళ్లస్థల పట్టాలు, గృహనిర్మాణ రుణాలు అందించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈనెల 31న జరిగే చలో పాలకొల్లు కార్యక్రమానికి బీసీలంతా తరలిరావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఏపీ బీసీ జేఏసీ యువజన కన్వీనర్ గుత్తుల శ్రీనివాసరావు, జేఏసీ రాష్ట్ర నాయకులు రెడ్డి గోపాలకృష్ణ, కేతా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



తీరంలో అలల కల్లోలం

అల్లవరం: వాతావరణంలో నెలకొన్న ప్రతికూల మార్పుల వల్ల బంగాళాఖాతం సముద్రతీరంలో రెండురోజులుగా అలలు ఉధృతి పెరిగింది. రెండుమీటర్ల ఎత్తున సముద్రపు అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. తీరంలో అలజడి పెరగడంతో చూసేందుకు సందర్శకులు వస్తున్నారు. అల్లవరం మండలం ఓడలరేవు, కొమరగిరిపట్నం, ఎన్.రామేశ్వరం పరిసరాల్లో అలల తీవ్రత పెరిగింది. వీటి కారణంగా సముద్రతీరం వెంబడి తీరభూమి కోతకు గురైంది. ఇసుక తిన్నెలు అలల ధాటికి కరిగి సముద్రగర్భంలో కలిసిపోతున్నాయి.

కమలేష్ చంద్ర కమిటీ సిఫారస్సులు అమలు చేయాలి



అమలాపురం ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెలో పాల్గొన్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె ప్రారంభం

అమలాపురంటౌన్: ఏడాది క్రితం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన కమలేష్‌చంద్ర కమిటీ సిఫారస్సులను తక్షణం అమలు చేయాలని గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి వీవీ రామకృష్ణ డిమాండ్ చేశారు. తక్షణం ప్రధాని మోదీ కల్పించుకుని గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. బుధవారం ఆలిండియా గ్రామీణ డాక్‌సేవక్స్ దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెను ప్రారంభించారు. దీనిలో భాగంగా అమలాపురం ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ఏర్పాటుచేసిన సమ్మె శిబిరాన్ని ఎన్ఎఫ్‌పీఈ డివిజినల్ మాజీ కార్యదర్శి కేడీవీఎస్ వీరభద్రరావు ప్రారంభించారు. ముఖ్యఅతిథి రామకృష్ణ మాట్లాడుతూ 160 ఏళ్లుగా గ్రామీణ తపాలా ఉద్యోగులు వెట్టిచాకిరీ చేస్తున్నారని వివరించారు. కనీస వేతనాలు, ఇతర సౌకర్యాలు పొందలేని స్థితిలో పనిచేస్తున్న తపాలా ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వైద్య, ఇతర సదుపాయాలు కల్పించాలని న్యాయస్థానాలు తీర్పుచెప్పినప్పటికీ పట్టించుకోని దుస్థితిలో కేంద్రప్రభుత్వం ఉందని ఆరోపించారు. కమలేష్ చంద్ర కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం ఇచ్చిన నివేదిక ఆధారంగా గ్రామీణ తపాలా ఉద్యోగులను ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. కొత్తపేట, రాజోలు, అమలాపురం ప్రాంతాల్లోని గ్రామీణ తపాలా ఉద్యోగులంతా విధులకు గైర్హాజరై సమ్మెలో పాల్గొన్నారు. డివిజినల్ కార్యదర్శి గుద్దటి వీరవెంకటసత్యనారాయణ, అధ్యక్షుడు గిడ్ల మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఎ.వెంకటేశ్వర్లు, జీవీవీ సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

విశ్వేశ్వరుడికి రూ.1,01,116 విరాళం

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం టి. నగర్‌లో ఉన్న విశ్వేశ్వరస్వామి ఆలయం పునర్‌నిర్మాణంలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు, శివరామ కలర్ ల్యాబ్ అధినేత సత్యవరపు రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయానికి రూ. లక్షా వెయ్యి నూట పదహార్లు విరాళంగా అందజేశారు. బుధవారం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మండవిల్లి శివ, అర్చకులు చంద్రమౌళీశ్వర శర్మకు నగదును అందజేశారు. కార్యక్రమంలో గోకుల మురళీ, మట్టే నారాయణమూర్తి, కె.శ్రీనివాస్, కె.సూరిబాబు, గ్రంధి ప్రవీణ్, భానగిరి అయ్యప్ప, నూనె సత్యనారాయణ, కూరపాటి బుజ్జి, గ్రంధి గౌతమ్, కొట్ల బాబు, కాకి అనిల్‌సూర్య, నాగవరపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి పాముకాట్లు

కాకినాడ క్రైం: వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు పాముకాట్లకు గురై కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గండేపల్లి మండలం సూరంపాలేనికి చెందిన రాయుడు శ్రీను (30) బుధవారం పొలంలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తూ పాము కాటేసింది. అతడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఇది గమనించిన సహచరులు అతడిని 108 అంబులెన్సులో జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతున్నాడు. పెద్దాపురం మండలం దివిలికి చెందిన గంటా దుర్గాప్రసాద్ (13) పొలంగట్టుపై నడుస్తుండగా పాముకాటుకు గురయ్యాడు. దీనిని గమనించిన కుటుంబీకులు ఆ బాలుడిని జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతున్నాడు.

వచ్చే నెల 22 నుంచి తెలుగు షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్



దేవీచౌక్ (రాజమహేంద్రవరం): జాషువా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22 నుంచి 26 వరకు షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్టు ఆ కేంద్రం రాష్ట్ర కన్వీనర్ పిఎస్ఎమ్ కవి తెలిపారు. నగరంలోని ఆనం కళా కేంద్రంలో బుధవారం జరిగిన షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కవి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పంపించే షార్ట్ ఫిల్మ్‌లను ఎంపిక చేసి విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో 5 రోజులపాటు 50 షార్ట్ ఫిల్మ్‌లు ప్రదర్శిస్తామన్నారు. తనికెళ్ళ భరణి, ఉమా మహేశ్వరరావు, విఎన్.ఆదిత్య, ఎల్‌బీ శ్రీరామ్, జయప్రకాష్‌రెడ్డి, కృష్ణేశ్వరరావు, సురేంద్ర రెడ్డి, ఎపి సాంస్కృతిక శాఖ డైరెక్టర్ విజయ భాస్కర్ విచ్చేస్తారని చెప్పారు. షార్ట్ ఫిల్మ్‌లను దరఖాస్తులతో కలిపి ఈ నెల 31లోపుగా విజయవాడలోని ఆకుల వారి వీధిలో తమ కార్యాలయానికి పోస్ట్ చేయాలన్నారు. మరిన్ని వివరాలకు 77992 21921, 94404 84859 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వృద్ధురాళ్ల మృతి

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మహిళలు మృతి చెందారు. రూరల్ మండలం కాతేరుకు చెందిన కొల్లి సత్యవతి (70) రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ఆమెను భర్త వెంకట్రావు హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి ఆమె మృతిచెందింది. స్థానిక కంబాలపేటకు చెందిన షేక్ఇలియాబీబీ (70) దేవీచౌక్ సమీపంలో వ్యాపార సంస్థల వాకిళ్లను శుభ్రం చేస్తు జీవిస్తోంది. బుధవారం తెల్లవారుజామున దేవీచౌక్‌లో ఓ వ్యాపార సంస్థ వాకిలిలో రోడ్డుపై కళ్ళాపు వేస్తుండా గుర్తు తెలియని వాహనం వచ్చి వేగంగా ఆమెను ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి ఆమె మృతిచెందింది. ఈమేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శివారు ప్రాంతాలకూ 'తాండవ' నీరు వెళ్లాలి

● రిజర్వాయర్ పరిధిలో కాలువల అభివృద్ధికి చర్యలు
● పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక రూపకల్పన
● నీరు విడుదల చేసిన మంత్రి అయ్యన్నపాత్రుడు


నీరు విడుదల చేస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

కోటనందూరు: తాండవ రిజర్వాయర్ నీటిని తూర్పు, విశాఖ జిల్లాలోని శివారు ప్రాంతాలకు అందించేందుకు అధికారులు, నీటి సంఘం అధ్యక్షులు కృషి చేయాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. తాండవ రిజర్వాయర్ నీటిని బుధవారం ఆయన విడుదల చేశారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ రిజర్వాయర్ పరిధిలో ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా సాగునీరు అందించాలని అధికారులకు సూచించారు. సాగునీరు వృథా కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. రిజర్వాయర్ పరిధిలో 24 నీటి సంఘాలకు పూర్తిస్థాయిలో నీరు అందించాలని ఆదేశించారు. అనంతరం తాండవ రిజర్వాయర్ పరిధిలోని రైతులు, నీటి సంఘం అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. రిజర్వాయర్ పరిధిలో ఉన్న తుని, ప్రత్తిపాడు, నర్సీపట్నం, పాయకరావుపేట నియోజకవర్గాల్లో సాగునీటి ప్రవాహానికి అనువుగా లేని కాలువల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే రూ.60 కోట్లతో కాలువల లైనింగ్ పనులు పూర్తి చేశామని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి చిన్న కాలువల అభివృద్ధికి పనులు చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. తాండవ రిజర్వాయర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పర్చేందుకు టెండర్లు పిలుస్తున్నామని వెల్లడించారు. అనంతరం రిజర్వాయర్ పరిధిలో 24 నీటి సంఘం అధ్యక్షులు మంత్రి అయ్యన్నపాత్రుడును సన్మానించారు. ఎంపీపీ సింగంపల్లి సన్యాసిదేవుళ్ళు, రిజర్వాయర్ చైర్మన్ పారుపల్లి కొండబాబు, జడ్పీటీసీ సభ్యుడు కరక సత్యనారాయణ, కోటనందూరు వైస్ ఎంపీపీ గాడి రాజుబాబు, రిజర్వాయర్ డైరెక్టర్ చింతకాయల కొండబాబు, వైస్ చైర్మన్ అంకంరెడ్డి రామ్మూర్తి, బైలపూడి శ్రీరామ్మూర్తి, చింతకాయల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నడుస్తూ.. పొర్లుదండాలు పెట్టమంటారా?

● ఏం చేస్తే పాదయాత్రకు అనుమతి ఇస్తారు..
● పోలీసులను ప్రశ్నించిన కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం


నిరసన తెలియజేస్తున్న కాపు నేతలు

కిర్లంపూడి: మోకాళ్ల మీద నడుస్తూ పొర్లు దండాలు పెట్టుకుంటూ బయటకు వెళ్లమంటారా అని కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పోలీసులను ప్రశ్నించారు. యథావిధిగా ముద్రగడ 21వ రోజు పాదయాత్రకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఆయన కొద్దిసేపు పోలీసులతో మాట్లాడారు. మాకూ రిజర్వేషన్ కావాలంటూ రాసిన బోర్డులతో నిరసన తెలిపారు. నిరసనకారులు చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ జాతికి స్వేచ్ఛ ఎప్పుడిస్తారు పాదయాత్రకు ఎప్పుడు అనుమతిస్తారని ఆందోళన చేపట్టారు. తమ పాదయాత్ర అడ్డుకోవడం దారుణమన్నారు. మధ్యాహ్నం కంచాలపై గరిటెలతో వాయించి ముద్రగడ పద్మనాభం, కాపు మహిళలు, నాయకులు పోలీసుల ఎదుట నిరసన తెలిపారు. జేఏసీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాశ్, తుమ్మలపల్లి రమేష్, గౌతు స్వామి, సర్పంచ్ పెంటకోట నాగబాబు, చల్లా సత్యనారాయణ, గుండా వెంకటరమణ, తోట బాబు, గోపు అచ్యుతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయదుర్గా పీఠం వార్షికోత్సవం ప్రారంభం


సీతారామ కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

రాయవరం: వెదురుపాక విజయదుర్గా పీఠం 45వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా ప్రారంభమయ్యింది. ఉదయం గాడ్ కుమార్తె సత్య కనకదుర్గ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు అనంతరం సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.

ప్రత్యేక పూజలు, అభిషేకాలు

ఘనంగా సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం

వెదురుపాక విజయదుర్గా పీఠం 45వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం వేదపండితుల ఆధ్వర్యంలో సీతారామస్వామికి కల్యాణం నిర్వహించారు. అలాగే సామ్రాజ్య పట్టాభిషేకం కన్నుల పండువగా జరిగింది. వేద పండితులు సీతారామస్వామి ఆధ్వర్యంలో వంశీకృష్ణ, సుదర్శనాచార్యులు, మాధవాచార్యులు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి గాడ్ సీతారామ కల్యాణం, శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకం విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ చికలపాటి విజయరాఘవాచార్యులు, నెల్లూరు జిల్లా గూడూరు శ్రీసాయిసత్సంగం నిలయం వ్యవస్థాపకుడు కోట సునీల్‌కుమార్‌స్వామి, ద్రోణంరాజు లక్ష్మీనారాయణ, పీఠం పీఆర్వో వాడ్రేవు వేణుగోపాల్(బాబి) పాల్గొన్నారు.

తాడిపెద్దు, ఆవుకు వివాహం



గొల్లప్రోలు రూరల్: తాటిపర్తిలో తాడిపెద్దు, ఆవు వివాహాన్ని సంప్రదాయబద్ధంగా జరిపించారు. గ్రామానికి చెందిన భాగవతుల నాగభాహుడు తాడిపెద్దును అందించగా గొల్లపల్లి శ్రీనివాసరావు, శేషారత్నం దంపతులు ఆవుని అందించి వివాహ కార్యక్రమాన్ని జరిపించారు. ఆవు, తాడిపెద్దులను పెండ్లికుమార్తె, పెళ్లి కుమారుడిగా అలంకరించారు. వేద పండితుల ఆధ్వర్యంలో పెళ్లిని జరిపించారు. అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్థులు వాటికి పూజలు చేశారు. గ్రామమంతా సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ వృషభ కల్యాణం నిర్వహించినట్లు వేదపండితుడు ఆకొండి వెంకటేశ్వరశర్మ తెలిపారు.

ఉద్యానవన శాఖ బడ్జెట్ రూ.850 కోట్లకు పెంపు

జాతీయ ఉద్యానవన బోర్డు డైరెక్టర్ చోడ్రాజు సత్యకృష్ణంరాజు



మాట్లాడుతున్న సత్యకృష్ణంరాజు

అమలాపురంటౌన్: ఉద్యానవన పంటలను ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉద్యానవన బడ్జెట్‌ను రూ.850 కోట్లకు పెంచినట్లు జాతీయ ఉద్యానవన బోర్డు డైరెక్టర్ చోడ్రాజు సత్యకృష్ణంరాజు చెప్పారు. కొబ్బరిలో అంతర పంటలను ప్రోత్సాహానికి, కొబ్బరి కాయలు నిల్వ చేసుకునే గోదాముల నిర్మాణానికి రూ.2 లక్షలు చొప్పున సబ్సిడీ అందిస్తున్నట్లు చెప్పారు. కోనసీమ పర్యటనలో భాగంగా బుధవారం ఆయన అమలాపురం బీజేపీ పట్టణశాఖ కార్యాలయంలో యర్రమిల్లి పాండురంగారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. రైతులకు భరోసా పెంచేందుకు పసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు.. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ తొమ్మిది డివిజన్లలో పోటీ చేస్తుందని టీడీపీతో కలిసి అత్యధిక మెజార్టీ సాధించడం ఖాయమన్నారు. సమావేశంలో రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ యాళ్ల దొరబాబు, రాష్ట్ర కార్యదర్శి ఆర్వీ నాయుడు, బసవా శివరామప్రసాద్, ముదునూరి రంగరాజు, మోకా వెంకటసుబ్బారావు, డాక్టర్ పెయ్యల శ్యాంప్రసాద్, నిమ్మకాయల వెంకటరెడ్డినాయుడు, గుమ్మళ్ల రెడ్డి నాయుడు, యల్లమిల్లి కొండ, జంగా రాజేంద్రకుమార్, అరిగెల తేజ, కొత్తపల్లి వంశీ, కర్రి తాతారావు పాల్గొన్నారు.


'నన్నయ' పీజీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

రాజానగరం: ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంతో పాటు ఉభయ గోదావరి జిల్లాల్లోని పీజీ సెకండ్ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను ఉప కులపతి ముర్రు ముత్యాలునాయుడు బుధవారం విడుదల చేశారు. 4871 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 2828 మంది ఉత్తీర్ణత సాధించారు. 58.06 ఉత్తీర్ణత శాతం నమోదైందన్నారు. ఎం.ఏ ఎకనామిక్స్ పరీక్షకు 118 మంది విద్యార్థులు హాజరుకాగా 117 మంది ఉత్తీర్ణులు అయ్యారన్నారు. ఎం.ఏ ఇంగ్లీషు పరీక్షను 156 మంది రాయగా 49 మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. ఎంఏ పొలిటికల్ సైన్స్ పరీక్షకు 37 మంది విద్యార్థులు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. ఎం.ఏ సైకాలజీకి 15 మంది రాయగా 12 మంది ఉత్తీర్ణత సాధించగా, ఎం.ఏ పబ్లిక్ అడ్మిస్ట్రేషన్ పరీక్ష 21 మంది రాయగా 21 మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. ఎంఏ (సోషల్ వర్క్) 66 మంది విద్యార్థులు రాయగా 55 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఎం.ఏ తెలుగు 88 మంది రాయగా 66 మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. ఎం.కాం సెకండ్ సెమిస్టర్ పరీక్షకు 245 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో 144 మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. ఎంబీఏ పరీక్షలకు 1784 మంది హాజరుకాగా 1129 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఎంబీఏ (టూరిజం అండ్ హాస్పటాలిటీ)లో 17 మంది పరీక్ష రాయగా 16 మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. ఎమ్మెస్సీ ఆక్వా కల్చర్ 16 మంది పరీక్ష రాయగా 5 గురు ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. ఎమ్మెస్సీ ఎనలిటికల్ కెమిస్ట్రీ 224 మంది రాయగా 81 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఎమ్మెస్సీ అప్లిడెట్ మేథమెటిక్స్ పరీక్ష 48 మంది రాయగా 28 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఎమ్మెస్సీ బోటనీ 67 మంది రాయగా 41 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎమ్మెస్సీ బయో కెమిస్ట్రీ 72 మంది రాయగా 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎమ్మెస్సీ బయో టెక్నాలజీ 65 మంది రాయగా 58 మంది, ఎమ్మెస్సీ క్లినికల్ న్యూట్రీషన్ 20 మంది రాయగా 20 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ 111 మంది రాయగా 32 మంది, ఎమ్మెస్సీ జియాలజీ 8 మంది రాయగా 7 గురు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎమ్మెస్సీ మేథమెటిక్స్ 171 మంది రాయగా 92 మంది, ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ 691 మంది రాయగా 352 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎమ్మెస్సీ ఫిజిక్స్ 176 మంది రాయగా 97 మంది ఉత్తీర్ణులు కాగా, ఎమ్మెస్సీ ఫిజికల్ కెమిస్ట్రీ నలుగురు రాయగా ముగ్గురు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అలాగే ఎమ్మెస్సీ జియాలజీ 110 మంది రాయగా వారిలో 41 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే ఎమ్మెస్సీ సెకండ్ సెమిస్టర్ పరీక్షలకు 419 మంది రాయగా 212 మంది ఉత్తీర్ణత సాధించారు. 4871 మందికిగాను 2828 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వీసీ తెలిపారు. చీఫ్ ఎగ్జామినర్ డాక్టర్ టి.మురళీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుబ్బారావు, పీజీ ఎగ్జామినేషన్స్ సభ్యులు ఎ.సత్యనారాయణ, సీహెచ్‌వీ రమణమూర్తి, బి.రమేష్ కుమార్, ప్రసన్న కుమారి తదితరులు ఉన్నారు.

ఆక్టోపస్ అదరహో



ఆపరేషన్‌లో శత్రువుల కదలికలను గుర్తించడం కీలకం. ఈ 'స్పాటర్'తో వారి కదలికలను గుర్తిస్తూ.. స్పాట్‌లో తమ కమెండోలకు వైర్‌లెస్‌లో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తారు.



ఇవి పిల్లల బొమ్మలు కాదు. శత్రు స్థావరాల్లోకి వెళ్లి అక్కడి రహస్యాలు పసిగట్టే ఫైబర్ ఆప్టికల్ స్కోప్ నిఘా పరికరాలు.

• తూనీగ.. తూనీగ





తూనీగలా రయ్యిమని దూసుకుపోతుంది. వ్యూహాత్మక ప్రాంతాలను చిత్రీకరిస్తుంది.

• గురి తప్పదు



ఆక్టోపస్ వద్ద ఉన్న స్నిపర్ రైఫిల్‌ను పరిశీలిస్తున్న సీఎం. పక్కనే... ఆక్టోపస్ దళపతి సురేంద్ర బాబు. దీనికి అమర్చిన బైనాక్యులర్ కిలోమీటరు దూరంలోని లక్ష్యాన్ని కూడా చూపిస్తుంది.



ఇది బాంబులను నిర్వీర్యం చేసే సిబ్బంది వాడే అత్యాధునిక సూట్. దీని బరువు 28 కిలోలు. దీనిని అరగంటకు మించి ధరించడం దాదాపు అసాధ్యం.

ఉగ్రవాదుల ఏరివేతలో ప్రత్యేక శిక్షణ పొందిన 'ఆక్టోపస్' సిబ్బంది వీరు. బుధవారం మంగళగిరిలో ఏపీ పోలీస్ ప్రధాన కార్యాలయం ప్రారంభం సందర్భంగా తాము వాడే అత్యాధునిక ఆయుధాలను, పలు విన్యాసాలను ప్రదర్శించారు. ఆక్టోపస్ చీఫ్ సురేంద్ర బాబు వాటి గురించి సీఎంకు వివరించారు.

• పట్టేందంటే ఫట్

ఈ జాగిలాలు వెరీ స్పెషల్. ఉగ్రవాదులపై విరుచుకుపడతాయి. పైగా... ఆయుధం పట్టుకున్న చేతినే తొలుత పట్టుకుంటాయి.



• ఎటైనా ధూంధూం!



ఏ రైఫిల్ అయినా... సూటిగా ఉన్న టార్గెట్‌నే హిట్ చేస్తుంది. ఈ 'కార్నర్ షూట్' మోడల్‌తో ఆయుధంతో అటూ ఇటూ ఉన్న లక్ష్యాలనూ ఛేదించవచ్చు.



ఆధునిక ఆయుధాలతో ఆక్టోపస్ బలగాలు చేస్తున్న విన్యాసాలు ఇవి.



గొల్లపాలెం గ్రామవీధుల్లో ఊరేగుతున్న పెళ్లి జంట

పల్లకిలో పెళ్లి జంట

సందడి చేసిన నూతన వధూవరులు

కాజులూరు: పల్లకిలో పెళ్లి జంట సందడి చేసింది. బ్యాండ్ వాయిద్యాలతో గ్రామవీధుల్లో ఊరేగుతూ హల్‌చల్ చేశారు. కనుల విందుగా సాగిన ఊరేగింపును జనం ఆసక్తిగా తిలకించారు. కాజులూరు మండలం గొల్లపాలేనికి చెందిన సాయిలక్ష్మి, నాగేంద్ర నవీన్ వివాహం ఇటీవల జరిగింది. ఈమేరకు వివాహానంతర వేడుకలో భాగంగా బుధవారం నూతన వధూవరులను పల్లకిలో ఊరేగించారు. బంధుమిత్ర సపరివారంతో వినూత్నంగా సాగిన ఈ కార్యక్రమం స్థానికుల్లో వినోదాన్ని నింపింది.

ఏపీలో తొలిసారిగా కిరణ్ ఆసుపత్రిలో కంటి పరిశోధనా కేంద్రం

కొత్తూరు(ప్రతాప్‌నగర్): ఆంధ్రప్రదేశ్‌లోనే తొలిసారిగా కిరణ్ కంటి ఆసుపత్రిలో కంటి పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటుచేశామని, దీనిని చంద్రశేఖర్ మెడికల్ రీసెర్చ్ పేరుతో ప్రారంభిస్తామని

చైర్మన్ సంకురాత్రి చంద్రశేఖర్

కిరణ్ కంటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ తెలిపారు. కాకినాడ రూరల్ మండలం కొత్తూరులోని కిరణ్ కంటి ఆసుపత్రిలో బుధవారం ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇప్పటికే రూ.25 లక్షల వ్యయంతో పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటుచేశామన్నారు. మన రాష్ట్రం నుంచి సుమారు 1000మంది జన్యువులను సేకరించామని, మరో పది వేల వరకు సేకరించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కువగా మేనరికాలు, దగ్గర సంబంధాలు చేసుకోవడం వల్ల పిల్లలకు కంటికి సంబంధించిన శుక్లాలు రావడం, చూపు మందగించడం లాంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయన్నారు. అనంతరం జన్యుపరమైన పరిశోధనలకు సంబంధించిన అవగాహన పత్రాలను కిరణ్ కంటి ఆసుపత్రి డాక్టర్ చంద్రశేఖర్, యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్ సౌత్ వెస్టన్ మెడికల్ సెంటర్ డాక్టర్ వెంకటేశ్వర్ వినోద్‌ముత్తా మార్పిడి చేసుకున్నారు. కార్యక్రమంలో కిరణ్ కంటి ఆసుపత్రికి సంబంధించిన పలువురు వైద్యులు పాల్గొన్నారు.



ఒప్పంద పత్రాలతో చంద్రశేఖర్, వెంకటేశ్వర్

మైక్రో ఇరిగేషన్ వసతుల విస్తరణను ప్రత్యేక ప్రాధాన్యంగా చేపట్టాలి : కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కలెక్టరేట్: జిల్లాలో కూరగాయలు సాగవుతున్న భూములన్నిటికీ మైక్రో ఇరిగేషన్ వసతుల విస్తరణను ప్రత్యేక ప్రాధాన్యంగా చేపట్టాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధశారం ఆయన ఆర్డీవోలు, ఎంఐపీ, హార్టికల్చర్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించి జిల్లాలో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా బిందు, తుంపర సేద్య వసతుల విస్తర ప్రగతిపై సమీక్షించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయరంగంలో ఆదాయ వృద్ధి రాష్ట్ర ప్రభుత్వ విజన్, లక్ష్యాలలో ఒకటని, ఇందుకు పంటల మార్పిడి, అంతర పంటలను రైతులు చేపట్టేలా ప్రోత్సహిస్తూ మైక్రో ఇరిగేషన్ పథకాలు చేపట్టిందన్నారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో హార్టికల్చర్, కూరగాయ పంటల విస్తీర్ణాన్ని పెంచాలని అధికారులకు సూచించారు. రానున్న రబీలో ఈ కార్యక్రమాన్ని ప్రాధాన్యంగా చేపట్టి రైతులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో కూరగాయల సాగు చేపట్టిన భూములకు, కొత్తగా చేపట్టేందుకు అవకాశం ఉన్న భూములను గుర్తించి ప్రతీ ఎకరానికీ బిందు, తుంపర వసతులు కల్పించాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది 18 వేల హెక్టార్లలో ఈ వసతుల విస్తరణకు చేపట్టిన లక్ష్యాంలో ఇప్పటివరకు 2213 హెక్టార్లకు లబ్ధిదారులైన రైతులను గుర్తించారన్నారు. వచ్చే వారం కూడా రైతుల రిజిస్ట్రేషన్‌ను ఉద్యమంలా చేపట్టి, ఆ పైవారం గుర్తించిన భూముల్లో మైక్రో ఇరిగేషన్ పరికరాల ఏర్పాటును ముమ్మరంగా చేపట్టాలని, వర్షాలు ఆగిపోయే నాటికి ఈ పరికరాలను రైతుల వినియోగంలోకి తేవాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో సమావేశంలో జేసీ-2 రాధాకృష్ణమూర్తి, ఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టరు టీవీ సుబ్బారావు, హార్టికల్చర్ అసిస్టెంటు డైరెక్టర్లు గోపీకృష్ణ, శ్రీనివాసరావు, చిట్టిబాబు పాల్గొన్నారు.

అంతర్ జిల్లాల బేస్‌బాల్ పోటీలకు వేళంగి విద్యార్థుల ఎంపిక

కరప: అంతర్ జిల్లాల సబ్‌జూనియర్ బేస్‌బాల్ పోటీలకు వేళంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు ఆర్.సాయి ప్రకాష్, ఎం.అనిల్‌కుమార్ ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటశివప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు పి.గోవిందరాజులు తెలిపారు. ఈ నెల 18నుంచి 21 వరకు కడప జిల్లా జమ్మలమడుగులో జరిగే అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బేస్‌బాల్ పోటీల్లో వీరిద్దరూ జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనున్నారని చెప్పారు. ఈసందర్భంగా క్రీడాకారులిద్దరినీ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మెర్ల వీరయ్యచౌదరి, డాక్టర్ బొండా వెంకన్నరావు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ చుండ్రు వెంకన్నరాయచౌదరి, సర్పంచ్ కొప్పిశెట్టి చంద్రకుమారి, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ పి.శ్రీనివాసకుమార్, ఎన్‌సీసీ ఆఫీసర్ వెలుగుబంట్ల వీర వెంకట రమణమూర్తి, ఉపాధ్యాయులు ఈ.బాబూరావు, పి.ఆచార్యులు, టి.సీతారామమ్, పి.శ్రీనివాస్, ఎండీ తాజుద్దీన్ తదితరులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం శివప్రసాద్



అటు పార్టీ, ఇటు బంధు ప్రీతి..

కాకినాడ (ఆంధ్రజ్యోతి): కార్పొరేషన్ ఎన్నికలలో ఓటర్లకు, కార్యకర్తలకు పెద్ద చిక్కు వచ్చి పడింది. ఎందుకంటే అభ్యర్థి ఒకే సామాజిక వర్గం వారుండటం ఒక సమస్యయితే.. వారు ప్రత్యర్థి పార్టీ నుంచి పోటీ చేయడంతో ఓటు పార్టీని ఆధారం చేసుకొని వేయాలా? సామాజిక వర్గాన్ని చూడాలా? అని తలలు పట్టుకుంటున్నారు.మరొక సమస్య బంధు వర్గం.. వారు ఒక సైడ్ ఉంటున్నారు.. వీళ్ల అభిమానించే పార్టీ లేదా నమ్ముకున్న పార్టీ మరొకవైపు ఉంటోంది. ఇంత కాలం పార్టీకి జై కొట్టి..ఇప్పుడు బంధువుల కోసం.. మరో పార్టీ జెండా పట్టుకొని వీధుల్లో నడుస్తుంటే..ప్రజలు నవ్వుకుంటున్నారని కొందరు వాపోతున్నారు. ఇక స్నేహితులైన వారు ఒకవైపుంటున్నారు..పార్టీ వేరే గుర్తుది వస్తోంది. వీళ్ల ఇబ్బంది పడుతున్నారు. కొన్నిచోట్ల అన్నీ కలిసి వచ్చిన వాళ్లున్నారు. వాళ్ల మాత్రం ఉత్సాహంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు.


బీ-ఫారాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్న టీడీపీ నేతలు


వార్డుల వారీగా బీఫారాలు అందజేస్తున్న వైసీపీ నేతలు

మొదలైన ఇంటి పోరు!

ప్రధాన పార్టీలకు తప్పని రెబల్స్ బెడద ☆ టీడీపీ, వైసీపీలో బయటపడుతున్న విభేధాలు

ఆంధ్రజ్యోతి, కాకినాడ: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసే ప్రధాన పార్టీల అభ్యర్థిత్వాలు ఖరారవ్వడంతో టికెట్ ఆశించి భంగపడిన వారు మౌన ముద్రలోకి వెళ్లారు. దీంతో వీరు రెబల్స్‌గా బరిలోకి దిగుతారని ప్రచారం జరుగుతోంది. పెద్దల సమక్షంలో పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని చెప్పినప్పటికీ వెనుకనుంచి ఎవరి ప్రయత్నాల్లో వారున్నట్టు తెలుస్తోంది. టీడీపీలో 35వ డివిజన్ నుంచి టికెట్ ఆశించి నామినేషన్ దాఖలు చేసిన బలువూరి రామకృష్ణకు బీ ఫారామ్ దక్కలేదు. గురువారం ఆయన నామినేషన్ ఉపసంహరించుకోలేదు.36వ డివిజన్ నుంచి రాజేష్, 37 వ డివిజన్ నుంచి ఓ మహిళ, 38వ డివిజన్ నుంచి పలివెల లక్ష్మి, 39వ డివిజన్ నుంచి దుర్గాసి సుధారాణి, 29వ డివిజన్ నుంచి యాళ్ల పట్టాభి, వాసిరెడ్డి రాంబాబు, 9వ డివిజన్ నుంచి సీకోటి అప్పలకొండ, 13వ డివిజన్ నుంచి గదుల సాయిబాబా బరిలో అలాగే ఉండిపోయారు. పార్టీ ఆవిర్భావం నుంచి వైసీపీని అంటిపెట్టుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న ఎస్సీ అభ్యర్థులకు నాయకులు మొండిచేయి చూపారని ఆపార్టీలో దిగువ శ్రేణి ఎస్సీ నేతలు మండిపడుతున్నారు. 19వ డివిజన్‌లో బత్తుల బీమారావు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎస్సీ కోటా నుంచి టికెట్ ఆశించి భంగపడ్డారు. ఆ డివిజన్‌లో ఓ సీనియర్ సిటిజన్‌కు అవకాశం ఇవ్వడంతో కొందరు ఆగ్రహంతో ఉన్నారు. 49వ డివిజన్ నుంచి వైసీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు అనుంగ శిష్యుడిగా ముద్రపడిన కడియాల చినబాబు నామినేషన్ వేశారు. ఇదే డివిజన్ నుంచి చలమలశెట్టి సునీల్ రమణాతి మురళితో నామినేషన్ వేయించారు. ఇప్పుడు మురళికి బి-ఫారం దక్కింది. దీంతో చినబాబు రెబల్‌గా బరిలోకి దిగే సూచనలు కనిపిస్తున్నాయి. 50వ డివిజన్ నుంచి చింతపల్లి చంద్రశేఖర్, ఐ.శ్రీను నామినేషన్ దాఖలు చేశారు. శ్రీనుకు టికెట్ లభించింది. చంద్రశేఖర్‌కు చేదు అనుభవం ఎదురైంది. దీంతో ఈ రెండు డివిజన్లలో శెట్టి బలిజ ఓటర్లు ఎక్కువగా ఉండడంతో వీరంతా గురువారం రాత్రి రహస్యంగా సమావేశమై రెబల్ అభ్యర్థులను గెలిపించాలని తీర్మానించారని సమాచారం.


బీ-ఫారాలు ఎవరికిస్తున్నారో తెలియక టెన్షన్ లో అభ్యర్థులు, కార్యకర్తలు


కాంగ్రెస్‌లో బీ-ఫారాలు అందజేస్తున్న మాజీ కేంద్ర మంత్రి పళ్లంరాజు

ప్రచారంలో పదనిసలు



ఎన్నికల ప్రచారంలో.. ఓటర్ల ఇంటి దగ్గర ఒక చిన్నారిని ఎత్తుకుని లాలిస్తున్న అభ్యర్థిని

నాకు నువ్వు..నీకు నేను!

భార్యలకు తోడుగా భర్తలు

నాకు నువ్వు..నీకు నేను.. ఒకరికొకరం..నువ్వు..నేను..

కార్పొరేషన్

ఒకప్పుటి సూపర్‌హిట్ పాట..ఇప్పుడు నగరపాలక ఎన్నికల్లో కళ్లకు కట్టి నట్టు కనిపిస్తోంది. రిజర్వేషన్ల పద్ధతిలో 50శాతం మహిళలకు ఇవ్వడంతో పలుచోట్ల మహిళా అభ్యర్థినులు.. వద్దు..వద్దనుకుంటూనే రాజకీయాల్లో కాలు మోపక తప్పలేదు. భర్తలకు చోటు లేకపోవడంతో.. వారి తరపున భార్య లకు పార్టీలు సీట్లు ఇస్తున్నాయి. దీంతో సీన్X రివర్స్ అయినట్లయ్యింది. ఎప్పుడూ వెనక ఉండే భార్యలు...ఇప్పుడు ముందుకు వచ్చారు. భర్తలు వెనక్కి వెళ్లక తప్పలేదు. ంతో భార్యలను గెలిపించేందుకు వెనుక ఉండి ప్రచార బాధ్యతలు మోస్తున్నారు. 4, 5, 6, 7, 10, 11, 12 21, 23, 25, 27, 28, 31, 33, 34 ,36, 37, 38, 39, 40, 41, 44, 45, 47 మహిళా అభ్యర్థినులు బరిలో పోటీ పడుతున్నారు. మరో విశేషమేమిటంటే మరికొన్ని డివిజన్లలో పురుషులకు.. ధీటుగా కూడా మహిళలే పోటీలో నిలుచుని ఉండటం విశేషం. వీరి రిజర్వేషన్లే కాకుండా.. ఇతరచోట్లా వీరే పురుష అభ్యర్థులకు సవాల్ విసురుతున్నారు. ఉదాహరణకు 10, 11, 12 డివిజన్లు పరిశీలిస్తే... మహిళలు ప్రచారంలో నువ్వా-నేనా? అంటూ పోటీ పడుతున్నారు 10వ డివిజన్‌లో 13 మంది, 11వ డివిజన్‌లో ఏడుగురు, 12వ డివిజన్‌లో 9మంది బరిలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థులు హుషారుగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇలా మిగిలిన వార్డుల్లో లెక్కేస్తే మహిళా అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉంది. వీరి అందరి వెంట భర్తలు.. జెండాలు పట్టుకొని, గొడుగులు పట్టుకొని హడావుడిగా పరుగులు తీస్తున్నారు. గెలుపు కోసం మండుటెండల్లో స్వేదం చిందిస్తున్నారు.

టీడీపీ, బీజేపీ, వైసీపీ..

అభ్యర్థులు వీరే!

బలబలాలపై స్పష్టత ☆ వ్యూహప్రతివ్యూహాల్లో తలమునకలు

కాకినాడ కార్పొరేషన్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో బరిలో టీడీపీ దాని మిత్రపక్షమైన బీజేపీ, ప్రతిపక్ష వైసీపీ అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం 50 డివిజన్లకు 48 డివిజన్లలో ఎన్నికలు నిర్వహిస్తుండగా 39 డివిజన్లలో టీడీపీ అభ్యర్థులు, 9 డివిజన్లలో మిత్రపక్షమైన బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. మొత్తం 48 డివిజన్లకు వైసీపీ అభ్యర్థులు బరిలో దిగారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 17 డివిజన్లలో అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అధిక సంఖ్యలో అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీకి తలపడుతున్నారు. బలబలాలు తేలడం, పోటీలపై స్పష్టత రావడంతో వ్యూహప్రతివ్యూహాల్లో అభ్యర్థులు, నేతలు తలమునకలై ఉన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు వివరాలివే...

డివిజన్	టీడీపీ/బీజేపీ	వైసీపీ
1	పేరాబత్తుల లోవరాజు	వాసిరెడ్డి సూరిబాబు
2	కేవీఎస్ఎస్ సత్తిబాబు	సంగిశెట్టి జాహ్నవి
3	గుత్తుల అచ్చియమ్మ	గుర్రాల స్టీఫెన్
4	తోట నాగలక్ష్మి (బీజేపీ)	పలకా సూర్యకుమారి
5	నల్లబిల్లి సుజాత (బీజేపీ)	కె.సరోజ
6	బండి సత్యనారాయణ	అమలదాసు చిరంజీవి
7	అంబటి క్రాంతి	ఎన్.భ్రమరాంబ
8	అడ్డూరి వరలక్ష్మి	చిట్నీడి సత్యవతి
9	యెనిమిరెడ్డి మాలకొండయ్య (బీజేపీ)	కంపర రమేష్
10	మోసా దానమ్మ	దాసరి సూర్యనారాయణమ్మ
11	గద్దేపల్లి దానమ్మ	నెర్ల వరలక్ష్మి
12	తుమ్మల సునీత	బొదిరెడ్డి పుష్ప
13	వొమ్మి బాలాజీ	ఎండీ అస్గర్
14	వనమాడి ఉమాశంకర్	అంకాడి సత్తిబాబు
15	అరదాడి శివ	పినపోతు సత్తిబాబు
16	మల్లాడి గంగాధర్	పేర్ల జోగారావు
17	చోడిపల్లి వెంకటసత్యప్రసాద్	ఏవీవీ సత్యవిజయ్
18	చవ్వాకుల రాంబాబు	కోనాడ సత్యనారాయణ
19	పలివెల రవిఅనంతకుమార్	సిద్ధాంతపు రాజు
20	కొప్పనాతి నాగసత్యనారాయణ	పెసంగి మోహన్
21	సుల్తానా బేగం	బుర్రా విజయకుమారి
22	వనమాడి శివప్రసాద్	మల్లా కిషోర్
23	గుత్తుల జగదాంబ	మీసాల శ్రీదేవి
24	డోకుబుర్ర భద్రం	మీసాల ఉదయకుమార్
25	కామాడి సీత	బత్తిన చినతల్లి
26	సంగాని నందం	మచ్చా లోకేష్‌వర్మ
27	రాజాన మంగారత్నం	వరపల్లి వెంకటరమణమ్మ
28	సుంకర పావని	వాసిరెడ్డి వెంకటలక్ష్మి
29	చిట్నీడి శ్రీనివాస్ (బీజేపీ)	సిరియాల చంద్రరావు
30	బాదం బాలకృష్ణ	రాగిరెడ్డి చంద్రకళా దీపిక
31	బంగారు సూర్యావతి	బంగారు ఆదిలక్ష్మి
32	రిక్కా లక్ష్మి	రోకళ్ల సత్యనారాయణ
33	గుజ్జు దుర్గ	బోర అరుణ
34	తహీర ఖాతూన్	పసుపులేటి వెంకటలక్ష్మి
35	కొండాబత్తుల ప్రసాదరావు (బీజేపీ)	బెండా విష్ణుమూర్తి
36	సాలగ్రామ లక్ష్మీప్రసన్న (బీజేపీ)	బెజవాడ దుర్గాదేవి
37	లంకే హేమలత	కర్రి దేవిక
38	మాకినీడి శేషుకుమారి	యార్లగడ్డ పద్మజ
39	బీర కృష్ణప్రియ (బీజేపీ)	బాదం మంగారత్నం
40	సుంకర శివప్రసన్న	బసవ సత్యకుమారి
41	గోడి సత్యవతి (బీజేపీ)	పెద్దిరెడ్డి రామలక్ష్మి
43	జల్లిగంపల దినేష్ పవన్‌కుమార్	కోకా వెంకటగిరి
44	ఇమిడిశెట్టి వెంకట రమణమ్మ	ఇంటి రంగారత్నం
45	కర్రి శైలజ	తిరుమలశెట్టి మేనీ
46	కోరుమిల్లి బాలప్రసాద్	ర్యాలి రాంబాబు
47	జి.పద్మకళ్యాణ్ (బీజేపీ)	రాజారపు వెంకటలక్ష్మి
49	పాలిక ఉషారాణి	రమణాతి మురళి
50	పలివెల త్రిమూర్తులు	ఇజ్జపురెడ్డి శ్రీనివాస్

‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?

1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపీచంద్ బి) వీరేన్ రస్కిన్హ
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా

2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కౌలే

3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఊహురు కెన్యాట్టు బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమ్ కెన్యాట్ట డి) మవాయి కిబాకి

4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13

5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహలని డి) అదూర్ గోపాలకృష్ణన్

6. 2017లో లండన్ వేదికగా జరిగిన ‘ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్’ జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవిందర్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్

7. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9

8. పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను ‘నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్’ ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ

9. పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే ‘ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెపి)’ కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యానా

10. 2017 నవంబరు 28న జరిగే ‘ప్రపంచ భాగస్వామ్య సదస్సు’కు ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్

11. మసూమా ఎబ్టేకర్, మౌలావర్ది అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్

12. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్

13. కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం ‘ఈ-శక్తి’ అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్

14. 'BIMSTEC' కి సంబంధించి సరైనది?
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ

15. 2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) నేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)

16. అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్

17. 2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్

18. 2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ‘ప్రపంచ ఏనుగుల దినోత్సవం’ సందర్భంగా ‘గజయాత్ర’ ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. ‘ఏనుగుల దినోత్సవం’ ఎప్పుడు?
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన ‘క్యూరియాసిటీ’ రోవర్ ఏ దేశానికి చెందింది?
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా

20. 2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి

21. పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభానాథ్ డి) మృదులాసిన్హా

22. 2017 ఆగస్టు 9, 10 తేదీల్లో ‘ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్’ను నిర్వహించిన నగరం?
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా


23. ‘భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
డి) సిసిలి(ఇండోనేషియా)

24. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో ‘జనగణమన’కు దర్శకత్వం వహించింది?
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
సి) గోవింద్ నిహలాని డి) అలంకృత శ్రీవాస్తవ్

25. 2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?
ఎ) ఐఎన్ఎస్ మిత్ర బి) ఐఎన్ఎస్ మౌర్య
సి) ఐఎన్ఎస్ శౌర్య డి) ఐఎన్ఎస్ సుచిత్ర

26. 2017కి గాను ‘ద హ్యూగో అవార్డు’ పొందిన నవల ‘ద ఒబిలిస్క్ గేట్’ రచయిత?
ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్

27. 2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్


ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

28. కుష్టు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన ‘రూత్‌ఫౌని’ ఏ దేశంలో మరో ‘మదర్ థెరిసా’గా వ్యవహరిస్తున్నారు?
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్

29. కజకిస్థాన్ రాజధాని అస్తానా వేదికగా ముగిసిన ఆసియా ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్

30. ‘దీనదయాళ్ అంత్యోదయ యోజన’లో భాగంగా కేంద్రం ప్రారంభించిన ‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం

31. ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్

32. SATH(సస్టైనబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) కర్ణాటక బి) అస్సాం సి) హర్యానా డి) ఉత్తరప్రదేశ్

33. SATH కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్

34. ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం ‘సంకల్ప్ సె సిద్ధి’ అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం

35. ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింహ్ వాఘేలా డి) అమిత్ షా

36. ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)

37. ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను ‘ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు’కి ఎంపికైనది?
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్

38. 17 దేశాలు పాల్గొన్న ‘హర్ట్ ఆఫ్ ఆసియా’ 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) ఆస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)

39. ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989

40. భారత్‌లో తొలిసారి ‘విపత్తు నిర్వహణ సంస్థ’ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
సి) యలమంచిలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యానా)

41. 2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)

42. యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?
ఎ) బీ మై ఐస్ బి) విర్గో సి) వాచ్ డి) లిటిల్ వండర్

43. ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన ‘టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం’లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్

44. భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు						
		13) డి	21) బి	29) డి	37) డి
		14) డి	22) ఎ	30) సి	38) డి
1) సి	7) బి	15) డి	23) ఎ	31) డి	39) ఎ
2) బి	8) డి	16) బి	24) సి	32) సి	40) ఎ
3) ఎ	9) సి	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ
4) డి	10) డి	18) డి	26) బి	34) బి	42) సి
5) ఎ	11) ఎ	19) డి	27) బి	35) సి	43) డి
6) బి	12) బి	20) సి	28) ఎ	36) బి	44) డి

ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహూలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్ / ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applications) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?


భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64
2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5
3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27
4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం
5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం
6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ
7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్
8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అసోం డి) పశ్చిమ బెంగాల్
9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు
10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ
11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు
12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950
13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ
14. 'ద ప్యూవర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్
15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక
16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు


సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు



18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983
19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68
20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002
21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ
22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు
23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి
24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి
25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్
27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో
28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్
29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి
30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున
31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్
32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం
33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు
34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప
35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు
36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ
37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప
38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్
39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్
40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్ స్ట్రుమెంటేషన్ , లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్ - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్ (రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్ / ఆప్టోమెట్రీ 1), ఆడియోమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్ స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్ / డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజిఎన్‌టియు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజిఎన్‌టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఏఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్ మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

గుమ్మరేగుల్లో కొవ్వొత్తుల ర్యాలీ

రౌతులపూడి: కాపు రిజర్వేషన్లు కోరుతూ గుమ్మరేగుల గ్రామంలో కాపు కులస్తులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జేఏసీ మండల అధ్యక్షుడు కూరగాయల వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో తిరుగుతూ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో బలిజ, ఒంటరి కులస్తులు పాల్గొన్నారు.





వంతాడ మైనింగ్ వద్ద ఆందోళన చేస్తున్న లిబరేషన్, వ్యవసాయ కూలీ సంఘం నేతలు

వంతాడ మైనింగ్ యార్డు వద్ద లిబరేషన్ ఆందోళన

ప్రత్తిపాడు: మండలంలోని వంతాడ మైనింగ్ యార్డు వద్ద బుధవారం సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, గిరిజన సంఘం కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. ఆంధ్రా మైనింగ్ కంపెనీలో ప్రొక్లైనర్ క్లీనర్‌గా పనిచేస్తున్న వనుగుల సతీష్‌చంద్ర అదృశ్యానికి కంపెనీ బాధ్యత వహించాలని వారు యార్డు వద్ద ఆందోళన నిర్వహించి లారీలను అడ్డుకున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లిబరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఐ ఎం.అశోక్ మాట్లాడుతూ రెండు రోజుల్లో దర్యాప్తు జరిపి సతీష్‌చంద్ర ఆచూకీ తెలుసుకుంటామని తెలిపారు. ఈ ఆందోళనలో గిరిజన సంఘం అధ్యక్షుడు రేచుకట్ల సింహాచలం, వ్యవసాయ కూలీ సంఘం జిల్లా కార్యదర్శి మానుకొండ లచ్చబాబు, లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏగుపాటి అర్జునరావు, పోదురుపాక యువజన సంఘం నాయకుడు లోవబాబు, ఇరటా వీరబాబు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



యువకుడి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రత్తిపాడు: మండలంలోని పోదురుపాక గ్రామానికి చెందిన వనుగుల సతీష్‌చంద్ర అనే యువకుడు అదృశ్యమయ్యాడు. మైనింగ్ కంపెనీలో ప్రొక్లైనర్ క్లీనర్‌గా పనిచేస్తున్న సతీష్‌చంద్ర నాలుగు రోజుల నుంచి అదృశ్యమైనట్లు కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు బుధవారం పోలీసులు తెలిపారు.


శ్రీకృష్ణుని విగ్రహంతో నిమజ్జన ఊరేగింపు నిర్వహిస్తున్న రాజస్థాన్ మహిళలు

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుని నిమజ్జన వేడుకలు

ఏలేశ్వరం: కృష్ణాష్టమి ముగింపు, నిమజ్జన వేడుకలు బుధవారం ఏలేశ్వరంలో ఘనంగా నిర్వహించారు. రాజస్థాన్ రాష్ట్రం నుంచి వ్యాపారాల నిమిత్తం ఏలేశ్వరం వచ్చి స్థిరపడిన మార్వాడీలంతా తమ కుటుంబీకులతో కలిసి మూడు రోజుల పాటు పూజలందుకున్న శ్రీకృష్ణుని విగ్రహాన్ని పట్టణంలో ఊరేగించారు. అనంతరం తమ సంప్రదాయం ప్రకారం స్వామి వారి విగ్రహాన్ని అప్పన్నపాలెం సమీపంలో గల ఏలూరు నదిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో బట్టా మల్లిబాబు, ఒమ్మి కృష్ణ, అశోక్, సతీష్, మహేంద్ర, జీతు, చున్నీలాల్, పార్వతిదేవి, మంజుదేవి, సుందరదేవి, జమునదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ, బీసీ, కాపు రుణాల ఇంటర్వ్యూలు

ప్రత్తిపాడు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు రుణాలకు సంబంధించి బుధవారం నుంచి మండలంలో అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో వి.రామకృష్ణ, ఈవోఆర్డీ సుబ్రహ్మణ్యం, ఎస్‌బీఐ మేనేజర్ బృందం ఇంటర్వ్యూలు నిర్వహించింది. దాదాపుగా 50 మంది వరకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.



• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	లై
జయశ్రీ	నేనే రాజు నేనే మంత్రి

కత్తిపూడి:

సత్యనారాయణ	లై

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు


ముద్రగడను కలిసిన ప్రత్తిపాడు మండల కాపులు

ముద్రగడను కలిసిన ప్రత్తిపాడు మండల కాపులు

ప్రత్తిపాడు: కాపులను బీసీల్లో చేర్చాలని ఉద్యమిస్తున్న కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభానికి మండలానికి చెందిన పలువురు కాపులు బుధవారం కలిసి సంఘీభావం తెలిపారు. ఆయనకు బంకు శ్రీను, ధర్మవరం కాపు నాయకులు చక్కపల్లి సత్తిబాబు, చల్లా సత్యనారాయణ తదితరులు మద్దతు పలికారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతులు ఇవ్వాలని నినాదాలు చేశారు.


రామాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

రామాలయం ప్రారంభం

శంఖవరం: మండలంలోని గౌరంపేట పంచాయతీ పరిధి ఎమ్‌జెపురంలో వైసీపీ కోఆర్డినేటర్ పర్వత పూర్ణచంద్రప్రసాద్ బుధవారం రామాలయాన్ని ప్రారంభించారు. ఇటీవల గ్రామస్థుల సాయంతో నిర్మించిన ఆలయాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూజలు నిర్వహించి ఆలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఈగల అప్పారావు, రామిశెట్టి ఏసుబాబు, ఆర్.వెంకటరమణ, మహేష్, వెంకటేశ్వరరావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీను

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

శంఖవరం: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు కృషి చేయాలని ఎంపీడీవో మల్లపురెడ్డి శ్రీను పంచాయతీ అధికారులను ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలో అన్ని గ్రామాలను బహిరంగ మలవిసర్జనలేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్మాణాలు జరిగేలా కృషి చేయ్యాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రాజేష్, నాగేశ్వరరావు, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.


లింగంపర్తిలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల

టీడీపీ ప్రభుత్వంతోనే

గ్రామాల అభివృద్ధి సాధ్యం

ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల

ఏలేశ్వరం: టీడీపీతోనే గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధ్యపడుతుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. బుధవారం ఆయన లింగంపర్తి గ్రామంలో పర్యటించారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆర్‌డీఎఫ్ నిధులతో గ్రామంలోని తిరుమలరౌతువారి వీధిలో చేపట్టనున్న ప్రధాన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే వరుపుల శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అయిల సత్యవతి, జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు, సర్పంచ్ కీలు విజయలక్ష్మి, ఉపసర్పంచ్ ఎస్‌జివి సుబ్బరాజు, విరోదుల రాంబాబు, బొండు వీరబాబు, పి.బాబురావు, మొగిలిశెట్టి త్రిమూర్తులు, కురువేళ్ల గుర్రాజు, గెడ్డం నూకాపతిరావు, నూకతాటి ఈశ్వరుడు, శ్రీరామచంద్రమూర్తి తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కార విద్యార్థులకు సత్కారం

ఏలేశ్వరం: ఏలేశ్వరం భాష్యం ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు కొత్త సుభద్రాదేవి, డి.భాగ్యసురేఖ పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమస్థానం సాధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభా పురస్కార అవార్డులు అందుకున్నారు. ఈసందర్భంగా బుధవారం భాష్యం విద్యా సంస్థల ప్రాంగణంలో నిర్వహించిన అభినందన సభలో ప్రిన్సిపాల్ లోకేశ్వరరావు, హెచ్‌ఎం ఉషారాణి, ఉపాధ్యాయుల బృందంతో కలిసి ప్రతిభా అవార్డులు అందుకున్న వారిని సత్కరించి అభినందించారు. ప్రభుత్వం ఉచితంగా మంజూరు చేసిన ట్యాబ్‌లను విద్యార్థులకు అందజేశారు. భవిష్యత్‌లో మరిన్ని ఫలితాలు సాధించి ఉన్నత విద్యా శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.


ప్రతిభా పురస్కార విద్యార్థినిలకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్, హెచ్‌ఎం

వైసీపీ నవరత్నాల పథకానికి ఆదరణ

ప్రత్తిపాడు: వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్నాల పథకానికి ప్రజాదారణ పెరుగుతోందని ఆపార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి పర్వత శ్రీపూర్ణచంద్రప్రసాద్ చెప్పారు. మండలంలోని ధర్మవరంలో బుధవారం కళాకారుడు సానా నూకరాజునాయుడు స్వగృహం వద్ద పర్వత మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తమ పార్టీకి అనూహ్య ఆదరణ లభిస్తున్నదన్నారు. తాము అధికారంలోకి వస్తే నవరత్నాల పథకాలు అమలు చేస్తామని జగన్ చెప్పడం పెరుగుతున్న ప్రజాదరణకు కారణమన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో గడపగడపకు వైసీపీ కార్యక్రమాన్ని అన్నవరం, ధర్మవరం, ప్రత్తిపాడు తదితర గ్రామాల్లో నిర్వహించాల్సి ఉందని పర్వత తెలిపారు. నియోజకవర్గంలో గడపగడపకు వైసీపీ విజయవంతమైందన్నారు. సమావేశంలో స్థానిక సొసైటీ అధ్యక్షుడు జువ్వల చినబాబు తదితరులు పాల్గొన్నారు.


ధర్మవరంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న పర్వత ప్రసాద్

అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

గోకవరం: మండలంలోని కొత్తపల్లి విజయ బ్యాంకు పరిధిలో రు ణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఇంట ర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ, బీసీ, ఓసీలకు చెందిన పలు వురు అభ్యర్థులు పాల్గొన్నారు. బ్యాంక్ అధికారులు, ఎంపీడీ వో కె.ర త్నకుమారి, పంచాయతీ కార్యదర్శి రమణకుమారి పాల్గొన్నారు.





సూచనలిస్తున్న ఏపీవో భ్రమరాంబ

ఫారంపాండ్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోండి: ఏపీవో

గండేపల్లి: గ్రామాల్లో ఫారంపాండ్లు తక్షణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీవో భ్రమరాంబ ఉపాధి సిబ్బందికి సూచించారు. బుధవారం మండల ప్రజా పరి ష త్‌ కార్యాలయంలో నిర్వహించిన ఉపాధి సిబ్బంది స మావేశం నిర్వహించారు. ఏపీవో భ్రమరాంబ మాట్లాడు తూ సిబ్బంది ఎప్పటికప్పుడు రికార్డులు సక్రమంగా ఉంచా ల న్నారు. హార్టికల్చర్‌తో కలిసి పనులు చేయాలన్నారు. ఆ ధా ర్ లింక్ కాక వేతనాలు అందక ఇబ్బందులు పడు తు న్న కూలీలను గుర్తించి సమస్య పరిష్కరించాలని వివ రిం చా రు. సమావేశంలో ఫీల్డు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలకు హాజరు తప్పనిసరి

గండేపల్లి: ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాలకు సంబంధించి బ్యాంకుల్లో నిర్వహించే ఇంటర్వ్యూలకు దర ఖాస్తుదారులంతా తప్పనిసరిగా హాజరు గురువారం కావా లని ఎంపీడీవో కె.రమేష్ తెలిపారు. రుణాల దరఖాస్తు, ఇ తర ధ్రువపత్రాలు, గుర్తింపుకార్డుల జిరాక్స్‌ల తో ఇంట ర్వ్యూలకు హాజరుకావాలన్నారు. 17న ఎస్‌బీఐ ఏడీబీ రోడ్డు పెద్దాపురం, 18న ఎస్‌బీఐ గండేపల్లి, కార్పొరేషన్ బ్యాంకు గండేపల్లి, 19న ఆంధ్రాబ్యాంకు, జెడ్.రాగంపేట, ఆంధ్రా బ్యాంకు కాట్రావులపల్లి, 22న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు పెద్దాపురం, ఆంధ్రాబ్యాంకు రామేశ్వరంపేట, 23న బ్యాంకు ఆఫ్ బరోడా పెద్దాపురంలో ఎంపీడీవో అధ్యక్షతన ఇంట ర్వ్యూలు జరుగుతాయన్నారు. బీసీలకు 757మంది, ఎస్సీ లు 302, ఎస్టీలు 8, కాపు 966 మందికి ఇంటర్వ్యూలకు హాజరుకావాలని నోటీసులు పంపించామన్నారు. బీసీలకు 86, ఎస్సీలకు 67, కాపులకు 144 యూనిట్లు మం జూరైనట్టు ఎంపీడీవో రమేష్ తెలిపారు.

మురారిలో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

గండేపల్లి: ప్రతీ ఒక్కరికి సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని హౌసింగ్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ కందుల కొండయ్యదొర అన్నారు. బుధవారం గండేపల్లి మండలం మురారిలో పది ఇళ్ల నిర్మాణానికి కొండయ్యదొర శంకుస్థాపన చేశారు. కొండయ్యదొర మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇళ్లులేని పేదలు ని ర్మించుకునేలా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో నాలుగు లక్షల ఇళ్ల మంజూరుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నా



రు. ఇళ్లు లేని ప్రతీ ఒక్కరి కల టీ డీపీ ప్రభుత్వంతోనే నెరవేరుతుందన్నారు. అర్హులందరినీ గుర్తించి ఇళ్ల నిర్మా ణానికి రుణాలు అందజేస్తామన్నారు. పక్కా ప్రణాళికల తో సీఎం చంద్రబాబు నేత్రు త్వంలో దూసుకెళుతోందని కొండయ్యదొర అన్నారు. సమావేశంలో మండల సబ్సిడీ రుణాల సెలక్షన్ కమిటీ, జన్మభూమి కమిటీ సభ్యుడు ఉండవిల్లి శ్రీను, మాజీ సర్పంచ్ బుల్లిరాజు, ఉపసర్పం చ్ చంద్రాల మల్లేశ్వర రావు, తెలుగు యువత ముమ్మడి కాశీవిశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నెహ్రూకు సత్కారం

జగ్గంపేట: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను బుధ వా రం పలువురు సత్కరించారు. ముఖ్యంగా జగ్గం పేట లో మసీదు నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరుకు కృషి చేయడంతో ముస్లింలంతా కలిసి ఆయనను ఘ నంగా సన్మానించారు. గోకవరం రోడ్డులో వాకర్స్ నడి చి వెళ్లేందుకు వెలుతురు ఉండేలా పంచాయతీ ఏ ర్పాటు చేసిన విద్యుద్దీపాలను శాశ్వత పరిచినందుకు వాకర్సంతా కలిసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ముద్రగడను కలిసిన పశ్చిమగోదావరిజిల్లా కాపులు

కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మ నాభాన్ని బుధవారం పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గ కాపు నాయకులు కలిశా రు. ఈ సందర్భంగా ముద్రగడ పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. సీఎం చంద్రబాబు ముద్రగడ పాదయాత్రను అడ్డుకోవడం దారుణ మన్నారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయ కులు పాదయాత్ర చేసిన తమ కాపు నేత పాదయాత్ర చే పడితే వేలాదిమంది పోలీసులతో అడ్డుకోవడం తగదన్నారు. కార్యక్రమంలో కాపు జేఏసీ నేతలు, మహిళలు, యువత పాల్గొన్నారు.



ముద్రగడను కలిసిన పశ్చిమ గోదావరి జిల్లా కాపులు

ఇండియన్ బ్యాంకు ఆవిర్భావ దినోత్సవం

గోకవరం: మండలంలోని రంపయర్రంపాలెంలో ఇండియన్ బ్యాంకు ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఘ నంగా జరిగాయి. బ్యాంకు ఆవిర్భావించి నేటికి 111 సంవ త్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖాతాదారులకు బ్యాంకు అధికారులు స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్ర మంలో బ్యాంకు మేనేజర్ కెవివి.సత్యనారాయణ తదిత రులు పాల్గొన్నారు.





ఏపీవో కృష్ణంరాజును సత్కరిస్తున్న చిత్రం

ఉత్తమ పురస్కార గ్రహీతకు సన్మానం

గోకవరం: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి నపుడు ప్రజల మన్ననలు పొందగల్గుతామని ఎంపీడీవో కె.రత్నకుమారి అన్నారు. ఉపాధి పనులలో విశేష ప్రతిభ కనబర్చినందుకు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న ఏపీవో కృష్ణంరాజును బుధవారం మండల పరిషత్, ఉపాధి సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.రత్నకుమారి, పలువురు అధికా రులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

గండేపల్లి: గండేపల్లిలో బుధవారం మధ్యాహ్నం జరిగి న రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్టు స్థాని కులు తెలిపారు. మల్లేపల్లికి చెందిన కొవ్వాడి రాం బాబు, ఎడ్ల ప్రసాద్ కూలీ పనుల నిమిత్తం రాజ మహేంద్రవరం బైక్‌పై వెళుతుండగా రామయ్యమ్మ పాలే నికి చెందిన అక్కి రెడ్డి అంజిబాబు మద్యంమత్తులో వెనక నుంచి రాంబాబు ను బండిని ఢీకొట్టాడు. ఈ ఘటనలో ముగ్గురు గాయప డ్డారు. అంజిబాబుకు స్వల్పగాయాలు కాగా రాంబాబు, ప్ర సాద్‌కు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను పోలీసులు, కుటుంబీకులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



కోలాటం ఆడుతున్న చిన్నారులు

చిల్లంగిలో కోలాటం

కిర్లంపూడి: మండలంలోని చిల్లంగి శ్రీనివాస్‌నగర్‌లో ఉ న్న కృష్ణాలయం వద్ద కృష్ణాష్టమి పురస్కరించుకుని కోలాట కార్యక్రమం ఏర్పాటు చేశారు. యశోదకృష్ణ యాదవ సం ఘం అధ్యక్షుడు నైదాన రఘు ఆధ్వర్యంలో పద్మ నాభ కో లాట నృత్యభజన మండలి నిర్వహించిన కోలాటం ఆకట్టు కుంది. కిర్లంపూడి, జగపతినగరం, చిల్లంగి గ్రామాల భక్తు లు కోలాటాన్ని తిలకించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెం టకోట నాగబాబు, నైదాన రామ్మోహన్‌రావు, నేదూరి చిన బాబు, ఎన్.చిన్న, వెంకటేశ్వరరావు, గంగరాజు, బాబ్జి, రాజేష్ పాల్గొన్నారు.

'దళితులపై అవమానకర వ్యాఖ్యలు తగదు'

జగ్గంపేట: స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు గడి చాయని గొప్పలు చెప్పుకునే నాయకులు దళితులపై అవ మానకరరీతిలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మాల మహానాడు జిల్లా కార్యదర్శి గుడాల శాంతిప్రసాద్ అన్నా రు. మండలంలోని కాట్రావుపల్లి ఎస్సీపేటలోని అంబే ద్కర్ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం జరిగిన సమా వేశంలో శాంతిప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య వేడుక ల్లో మం త్రి ఆదినారాయణరెడ్డి డాక్టర్ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీలకు పదేళ్లు రిజర్వేషన్లు కల్పిస్తే ఈ కులస్థులు మాత్రం 70 ఏళ్లుగా రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని, ఉన్న త పదవుల్లో ఉండి కూడా శుభ్రత లేకుండా ఉంటారని చాలా నీచంగా మాట్లాడారన్నారు. తక్షణమే మంత్రి ఆది నారాయణరెడ్డి ఎస్సీ, ఎస్టీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాటే జగపతిరాజు, గుడాల రవీంద్రకుమార్, కాటే శ్రీరాములు, పిట్టా వీర్రాజు, కాటే చిన్న, బేదంపూడి బాలరాజు, రాంబాబు, సుందర్రావు పాల్గొన్నారు.

మంత్రి ఆదినారాయణ రెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలి

గోకవరం: వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగులోని ప్రభుత్వాసుపత్రిలో జరిగిన కార్యక్ర మంలో దళితులను కించపర్చేలా వ్యాఖలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి క్షమాపణ చెప్పాలని వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్ డిమాండ్ చేశారు. గోకవరంలో బుధవారం ఆయన మాట్లా డుతూ ఎస్సీల చరిత్ర గురించి ముఖ్యమంత్రి, మంత్రి నారాయ ణరెడ్డి తెలుసుకోవాలన్నారు. విశి ష్ఠ మహర్షి, వాల్మీకీ మహర్షి, అరుంధతీదేవి, ఏకలవ్యుడు ఎస్సీ, ఎస్టీ జాతులవారని తెలియదా అని ప్రశ్నించారు. దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని వరసాల హెచ్చరించారు. సమావేసంలో వైసీపీ నాయకులు ముత్యం నాని, కర్రి సూరారెడ్డి, దాసరి ధర్మరాజు, ఉనుకూరి ఏసురత్నం, పెరవలి దొర బాబు, గాడ రాంబాబు, గోలి చిన్ని, మాగాపు కొండలరావు, బాతు ఆనంద్, బొడ్డపాటి వీరచంద్రం, కుమ్మరపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



గోకవరంలో మాట్లాడుతున్న ప్రసాద్

● సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీన్ -1	లై
స్క్రీన్ -2	జయ జానకి నాయక
రాజవేణి	ఫిదా
కృష్ణవేణి	నక్షత్రం
వెంకటరత్నం	పెద్దలకు మాత్రమే
శ్రీ నాగేశ్వరా	నేనే రాజు నేనే మంత్రి

గోరఖ్‌పూర్ చిన్నారులకు నివాళి

జగ్గంపేట: ఉత్తరప్రదేశ్ గోరఖ్‌పూర్ ఆసుపత్రిలో ఆక్సి జన్ అందక తొమ్మిదిరోజులుగా 70మందికి పైగా మృతి చెందిన చిన్నారుల ఆత్మకు శాంతి చేకూరాలని స్వామి వివేకానంద విద్యార్థులు నివాళులర్పించారు. బుధవారం కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు నివాళులర్పిస్తూ మౌనం పాటిం చారు. డాక్టర్ రఘురామ్ మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం రూ.66లక్షలు ఆక్సిజన్ బిల్లులు చెల్లించక కంపెనీవారు సప్లయి నిలిపివేసిన కారణంగా 70మంది చిన్నారులు బలయ్యారన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలైనా సామాన్యుడికి విద్య, వైద్యం, కనీస సౌకర్యాలను ప్రభుత్వాలు అందించలేకపోతున్నాయని విమర్శించారు.

ఇన్‌స్పైర్‌కు ఎంపికైన విద్యార్థికి అభినందనలు

కేంద్ర ప్రభుత్వమిచ్చే ఇన్‌స్పైర్ స్కాలర్ షిప్‌కు స్వామి వివేకానంద జూనియర్ కాలేజీ విద్యార్థిని తమ్మన భవానీలక్ష్మీదీప్తి ఎంపిక కావడంతో కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ అభినందించారు. బుధవారం కాలేజీలో భవానీలక్ష్మీదీప్తిని అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. ఇంటర్ బైపీసీ లో 985 మార్కులు సాధించినందుకు ఏటా రూ.80వేలు చొప్పున స్కాలర్‌షిప్ అందుతుందని డాక్టర్ రఘురామ్ తెలిపారు.



సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!

వెంగళప్ప : అవును

టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.

వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.

టీచర్ : మరి!

వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంల ▸ ....
2. ప్రయంళ ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?

చుక్కలు కలపండి





10,000 ఆమ్లెట్ ఫెస్టివల్

ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ



అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్ దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.

ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

రంగులు వేయండి




జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

దారి కనుక్కోండి



జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3.నయనం

జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR

కొంటె ప్రశ్న : నీళ్లే ఉంటాయి.

నువ్వా...నేనా!

(ఒకటవ పేజీ తరువాయి)

నల్లేరుపై నడకలాంటిదని ఇరు పార్టీల నేతలు చెబుతున్నారు. బలమైన అభ్యర్థులు బరిలో దిగడంతో కార్పొరేషన్‌లో మెజార్టీ స్థానాలు దక్కించుకుని పాలకవర్గంలో పాగా వేసేది తామేనని భరోసాతో ఉన్నాయి. రెబల్స్ బెడద ఉన్నా, బరిలో ఉండిపోయిన తమ వారంతా సొంత పార్టీ విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్టు ఆయా పార్టీల నేతలు చెప్పుకుంటున్నారు. అయితే పైకి ఈ తరహా మేకపోతు గాంభీర్యం వ్యక్తం చేస్తున్నా రెండు ప్రధాన పార్టీల నేతల్లో ఒకింత ఆందోళన కనిపిస్తోంది. దారికొచ్చిన రెబల్స్‌పై అనుమానంగానే ఉన్నారు. ఏ పరిస్థితిలో ఎటు మొగ్గుతారోనని ఓ అంచనాకు రాలేకపోతున్నారు. అయితే నగరపాలక సంస్థలో కొలువు తీరడానికి మేజిక్ ఫిగర్ సాధించే విషయంలో రెబల్స్ ప్రభావం ఏమీ ఉండబోదని నేతలు భావిస్తున్నారు.

ఎత్తుకు పై ఎత్తు

కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి ఉపసంహరణ గడువు బుధవారంతో ముగిసింది. బీ ఫారాలు సమర్పించడానికి కూడా ఇదే చివరిరోజు. అయితే ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యాక, నామినేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యాక రెండు ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను పూర్తిస్థాయిలో ప్రకటించలేదు. ఈ విషయంలో టీడీపీ ఒక అడుగు ముందుకేసింది. తమ అభ్యర్థులు పోటీ చేసే 39 స్థానాలకు గాను 9 సీట్లను బీజేపీకి కేటాయించి ప్రత్యర్థి పార్టీని ఆలోచనలో పడేసింది. అలాగే టీడీపీ నుంచి పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి 34 సీట్లను రెండు రోజుల ముందే విడుదల చేసింది. ఇక వైసీపీ ఎంతో కసరత్తు చేసి మంగళవారం రాత్రి 40 మందితో తమ అభ్యర్థుల జాబితా ప్రకటించింది. 8 స్థానాలపై తర్జనభర్జన పడింది. మొత్తానికి గురువారం 48 స్థానాల్లో పోటీకి దిగుతున్న అభ్యర్థులను ప్రకటించింది. మొత్తానికి ఎత్తుకు పై ఎత్తులు వేసుకుని ఈ రెండు పార్టీలు తమ అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించాయి.

రెండుచోట్ల పడిగాపులు

కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు నివాసంలో టీడీపీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎంపిక జాబితా సిద్ధం చేశారు. 34 స్థానాలకు టికెట్లు కేటాయించి మిగిలిన 5 సీట్లు కేటాయించకపోవడంతో ఈ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న ఆశావహులు, వారి మద్దతుదారులు ఎమ్మెల్యే ఇంటి వద్ద పెద్దఎత్తున కనిపించారు. మొత్తానికి మిగిలిన 5 సీట్లు ఖరారవ్వడంతో కొందరు ఊపిరి పీల్చుకున్నారు. మరికొందరు ఆగ్రహావేశాలతో వెనుతిరిగారు. అయితే ఎమ్మెల్యే ముందు పార్టీ విజయం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు కాకినాడ మెయిన్‌రోడ్‌ని ఒక హోటల్‌లో భేటీ అయిన వైసీపీ నేతలు బుధవారం రాత్రి 40 డివిజన్ల అభ్యర్థుల టికెట్ల ఎంపిక ఖరారు చేశారు. ఇంకా 8 సీట్లు మిగిలిపోవడంతో ఆశావహులు గురువారం తమ మద్దతుదారులతో ఇక్కడకు చేరుకున్నారు. అయితే ఎన్నికల బాధ్యత భుజాన వేసుకున్న ఎంపీ విజయసాయిరెడ్డి హోటల్ ఆరో అంతస్తులో తన గదిలో ధర్మాన ప్రసాదరావు, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, బొత్స సత్యనారాయణ తదితర నేతలతో సుదీర్ఘ మంతనాలు జరిపారు. రెబల్స్ దారిలోకి రాకపోతే వారికి ప్రత్యామ్నాయ పదవులు కట్టబెట్టాలని, వారిని బుజ్జగించి దారిలోకి తేవాలని కాకినాడ కో-ఆర్డినేటర్లు ముత్తా శశిధర్, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డిలకు సూచించారు. ఇందుకు సమన్వయకర్తగా జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు వ్యవహరించాలని కోరారు. ఈ ముగ్గురు నాయకులు అసమ్మతివాదులను పిలిపించి వారికి పలానా పోస్టు ఇస్తామని నచ్చజెప్పారు. దీంతో టిక్కెట్ ఆశించి భంగపడిన వారు నేతల వద్ద పోటీలో తప్పుకుంటున్నట్టు చెప్పి వెనుతిరిగారు.

మిత్రపక్ష సీట్లపై కన్ను

టీడీపీ మిత్ర పక్షం బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తున్న 9 డివిజన్లపై వైసీపీ కన్నేసింది. ఇందుకు సదరు ఈ డివిజన్లలో అభ్యర్థుల బలహీనతలను పసిగట్టాలని వేగులను నియమించింది. ఈ డివిజన్లలో ఓటర్ల నాడి కనిపెట్టి ఎప్పటికప్పుడు పరిశీలకులకు చెప్పాలని హుకుం జారీ చేసింది. మొత్తం 48 డివిజన్లలో ఎన్ని సీట్లు గెలుస్తామో తర్వాత విషయమని, బీజేపీ నుంచి ఏ అభ్యర్థి గెలవకుండా దారులు మూసేయడానికి ఈ పార్టీ నేతలు వ్యూహం రచిస్తున్నారని సమాచారం.

బరిలో 330 మంది అభ్యర్థులు

(ఒకటవ పేజీ తరువాయి)

అధిక సంఖ్యలో అభ్యర్థులు ఉపసంహరించుకున్నారు. 50 మంది పైగా స్వతంత్ర అభ్యర్థులు బరి నుంచి తొలగారు. దీంతో మొత్తం 120 మంది అభ్యర్థులు ఉపసంహరించుకున్నారు. టీడీపీ నుంచి 39 మంది, బీజేపీ నుంచి 9 మంది, వైసీపీ నుంచి 48 మంది, కాంగ్రెస్ నుంచి 17 మంది అభ్యర్థులు తలపడుతున్నారు. వీరితో పాటు రెబల్ అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు. టీడీపీ నుంచి ఆరుగురు మాజీ కార్పొరేటర్లకు పోటీ చేసే అవకాశం లభించగా, వైసీపీ నుంచి ఐదుగురు మాజీ కార్పొరేటర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, మాజీ డిప్యూటీ మేయర్‌కు అవకాశం కల్పించారు. కాగా పలు డివిజన్ల నుంచి టీడీపీ టికెట్ ఆశించిన పలువురు రెబల్స్ అభ్యర్థులుగా బరిలో నిలిచారు. బీజేపీకి కేటాయించిన డివిజన్లలో రెబల్స్ బెడద ఎక్కువగా ఉంది. ఇక వైసీపీలో గ్రూపుల ప్రభావంతో కొందరు అభ్యర్థులు స్వతంత్రులుగా బరిలో ఉండిపోయారు.

ఆక్సిజన్ అందక బాలుడి మృతి

అమలాపురం టౌన్: రెల్లుగడ్డ గ్రామానికి చెందిన సుధీర్‌వర్మ (12) అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో బుధవారం మృతి చెందాడు. కొంత కాలంగా ఆక్సిజన్ సిలిండర్లపైనే ఆధారపడి జీవిస్తున్న సుధీర్‌వర్మను రెండు రోజుల క్రితం అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం చేర్చారు. అయితే ఆసుపత్రి సిబ్బంది సకాలంలో ఆక్సిజన్ అందించకపోవడం వల్లే సుధీర్‌వర్మ మృతి చెందినట్లు కుటుంబసభ్యులు, బంధు వర్గీయులు ఆరోపించారు. ఈ సమాచారంతో దళిత వర్గానికి చెందిన కొందరు ఆందోళనకు దిగుతున్నారన్న నేపథ్యంలో ఆసుపత్రి ప్రాంగణం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడిన అనంతరం ప్రత్యేక అంబులెన్సులో సుధీర్‌వర్మ మృతదేహాన్ని రెల్లుగడ్డ గ్రామానికి తరలించారు.

కొనలేం!

(ఒకటవ పేజీ తరువాయి)

లేకపోవడంతో ధరల పెరుగుదలకు కారణమైంది. జిల్లాలోని లంక ప్రాంతాల్లో పండే కాయగూరలు ఇతర ప్రాంతాలకు అధికంగా ఎగుమతికావడంతో జిల్లాలోని వివిధ మార్కెట్లలో వీటి కొరత తీవ్రమైంది.దాంతో హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు ధరలను అధికంగా పెంచి సొమ్ములు చేసుకుంటున్నారు. రైతుబజార్లలో కూడా కాయగూరలు ఆశించినమేర అందుబాటులో లేకపోవడంతోపాటు ధరలు వ్యత్యాసంలో పెద్ద తేడా కనిపించడంలేదని వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు.

తగ్గిన దిగుబడులు..పెరిగిన ధరలు

జిల్లాలోని గోదావరి నదీతీర ప్రాంతాలతోపాటు మెట్ట ప్రాంతాల్లో సైతం ఆకు, కాయగూరల పంటలు జోరుగా సాగవుతున్నప్పటికీ ప్రస్తుత కాలంలో అవి దిగుబడులు తగ్గిపోతున్నాయి. ఉత్పత్తులు లేకపోవడం, ప్రజల అవసరాలు పెరిగిపోవడంతో వీటి కొరత తీవ్రమై కేజీ రూ.10 ఉండే కొన్ని రకాల కాయగూరలు రూ.60కి పైనే పెరిగిపోయాయి. శ్రావణమాసం కావడంతోపాటు ప్రస్తుతం వివాహాలు, గృహప్రవేశ ముహూర్తాలు అధికంగా ఉన్న దృష్ట్యా మార్కెట్‌లో కాయగూరలు ధరలు మండిపోతున్నాయి. గోదావరి తీరప్రాంతాల్లో వరదనీటి ప్రవాహం పెరగడంతో లంకప్రాంతాలు ముంపునకు గురికావడం వల్ల పంటలు ధ్వంసమయ్యాయి. నవంబరు నాటికిగాని ఆకు, కాయగూరల ఉత్పత్తులు గణనీయంగా పెరగవు. ముఖ్యంగా టమాటా, వంకాయ, బీరకాయ, చిక్కుడు, బెండ, దొండకాయలతో సహా వివిధ కాయగూరలు, అలాగే గోంగూర, తోటకూర, పాలకూర, మెంతుకూర, పాలకూర వంటి ధరలు కూడా పెరిగిపోయాయి. కొత్తిమీర కొరత ప్రస్తుతం ఎక్కువగా ఉంది. గతంలో రూ.20నుంచి 25 ఉండే ఉల్లిపాయల ధరలు రూ.30-40 మధ్య ఉంది. పచ్చిమిర్చి కిలో రూ.50, వంకాయలు కిలో రూ.80కి చేరింది. టమాటా కిలో రూ.50-60 మధ్య కొనసాగుతోంది. బంగాళాదుంపలు కిలో రూ.20, బెండకాయలు రూ.40-50 మధ్య ఉంది. క్యాప్సికం కిలో రూ.80 పలుకుతుంది. కాకరకాయలు గతంలో రూ.30 ఉండే ధర రూ.40కి చేరింది. ములక్కాడల ధర జత రూ.10, దొండకాయలు కిలో రూ.20 ఉండే ధర రూ.40కి చేరింది. అలాగే గోంగూర, తోటకూర కట్టల ధరలు కూడా రూ.20 వరకు చేరాయి. రేట్లు అనూహ్యంగా పెరిగిపోవడం వల్ల సామాన్యులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాగల రెండునెలల తర్వాతగాని ఆకు, కాయగూరల పంటలు అందుబాటులోకి వచ్చే అవకాశాలు లేకపోవడంతో ధరల పెరుగుదల కొనసాగవచ్చునని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. అయితే రాగల రోజుల్లో ముహూర్తాల సీజన్ కాకపోవడంతో కొంత తగ్గుముఖం పట్టే అవకాశమున్నప్పటికీ ఆగస్టు సీజన్‌లో వర్షాలు, వరదల వల్ల పంటలు కుళ్లిపోయి దిగుబడులు లేని పరిస్థితులు ఉత్పన్నమవుతాయని విశ్లేషకుల అంచనా.

తేజస్విని ఆదుకుంటాం

ఆంధ్రజ్యోతి వార్తకు స్పందించిన ఎన్ఆర్ఐలు

కొత్తపేట: తల్లిదండ్రులు పంటకాల్వలోకి దూకి ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన విషయం విదితమే. కొత్తపేట మండలం కండ్రిగ శివారు గుబ్బలవారిపాలెనికి చెందిన కముజు శ్రీనివాస్, భవానీ దంపతులు మృతిచెందగా పాపను అనాధగా మిగిల్చారని ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి ఎన్ఆర్ఐలు స్పందించినట్లు ఎన్వీడి.విజయకుమార్ తెలిపారు. వారి బంధువుల ఫోన్ నెంబర్లు, బ్యాంకు అక్కౌంట్ వివరాలు తమకు తెలియజేయాలని, ఆ చిన్నారి తేజస్విని తమకు తోచిన రీతిలో ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు అన్నిరకాలుగా సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎన్ఆర్ఐ సమాచారం ఇచ్చారు. ముఖ్యంగా ఉగాండా దేశంలో ఉన్న వరంగల్‌కు చెందిన ఒక తెలుగు కుటుంబం, ఆస్ట్రేలియాలో ఉంటున్న కుటుంబం, మరికొంతమంది ఎన్ఆర్ఐలు తనను సంప్రదించగా వారి కుటుంబ సభ్యుల వివరాలు ఫోన్ నెంబర్లతో సహా వారికి అందించానన్నారు.



సత్యనారాయణస్వామి వ్రతం ఆచరిస్తున్న భక్తులు

రత్నగిరిపై వివాహాల జోరు

ఒకే రోజు సుమారు 200 పెళ్లిళ్లు

అన్నవరం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుని సన్నిధిలో బుధవారం రాత్రి అధిక సంఖ్యలో వివాహాలు జరిగాయి. బుధవారం రాత్రి 8.53 గంటలకు, తెల్లవారుజామున 3.39 గంటలకు రెండు ముహూర్తాలున్నాయి. ఈ రెండింటిలో సుమారు 200 దాకా జరిగిన వివాహాల్లో 200 జంటలు ఒక్కటయ్యారు. బలమైన ముహూర్తాలు కావడంతో డిమాండ్ నెలకొంది. అధిక సంఖ్యలో వివాహాలు జరగడంతో వసతి గృహాలు దొరక్క వివాహ బృందాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయి.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఊరెళ్లినా.. దిగుల్లేదు!

ఇక ఇంటింటా..నిఘా!

నేరాల అదుపునకు అధునాతన ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను ప్రారంభించిన ఎస్పీ విశాల్ గున్ని



ఇంటి భద్రతకు సంబంధించిన కెమెరా పనితీరును వివరిస్తున్న ఎస్పీ విశాల్



ఇంటి భద్రతకు సంబంధించిన పోస్టర్ విడుదల చేస్తున్న ఎస్పీ

కాకినాడ క్రైం: నేరాల అదుపునకు రాష్ట్ర పోలీస్ శాఖ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన లాక్‌డ్ హౌస్ మానటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్‌ఎంఎస్)ను రూపొందించింది. డీజీపీ నండూరి సాంబశివరావు ఆదేశాలతో ఇప్పటికే రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ యాప్ సేవలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలో పగటిపూట, రాత్రిపూట ఇళ్ళల్లో చోరీలను నియంత్రించేందుకు ఎల్‌హెచ్‌ఎంఎస్ నిఘా దోహదపడుతుందని ఎస్పీ విశాల్ గున్ని వెల్లడించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను ప్రారంభించి.. ఈ వ్యవస్థ విధి విధానాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తాళాలు వేసి ఉన్న ఇళ్ళ భద్రత కోసం ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను రూపొందించడం జరిగిందన్నారు. ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ ఉన్న వారందరూ గూగుల్ ద్వారా ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏపీ పోలీస్ యాప్‌ను ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. అనంతరం మొబైల్ నంబర్, పేరు, ఇంటి డోర్ నెంబర్, తదితర వివరాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తద్వారా వినియోగదారుని అప్లికేషన్ ఆమోదిస్తూ ఒక యూనిక్ ఐడీ వారి మొబైల్‌కు వస్తుందని ఎస్పీ తెలిపారు. ఇంటికి తాళం వేసి ఊరెళ్ళే ముందు.. ఎప్పటి నుంచి ఎప్పటి వరకు ఊరు వెళుతున్నది, వివరాలు తెలుపుతూ యాప్‌లో ఉన్న 'రిక్వస్ట్ పోలీస్ వాచ్' అనే ఆప్షన్ ద్వారా రిక్వస్ట్ పంపాలన్నారు. దాంతో రిక్వస్ట్ పంపిన వారికి స్థానిక పోలీస్‌స్టేషన్ సిబ్బందితో పాటు ఎల్‌హెచ్‌ఎంఎస్ టెక్నిషియన్లు వెళ్ళి నిఘా కెమెరాను అమర్చుతారన్నారు. ఇంట్లో ఏ గదితో అయితే నగదు, విలువైన ఆభరణాలు ఉన్నాయో అక్కడ ఈ నిఘా కెమెరా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నేరస్తులు లేదా అనుమానిత వ్యక్తులు ఆ ఇంట్లోకి చోరబడితే వారి ఫోటో, వీడియో,ఆడియోలను రికార్డు చేసి కంట్రోల్ రూమ్‌కు పంపడం ఈ యాప్ ప్రత్యేకత అన్నారు. కంట్రోల్ రూమ్‌లో పోలీస్ బజర్ మోగగానే సంబంధిత పోలీసులు అప్రమత్తమై ఆ ఇంటిని చుట్టుముట్టి నేరస్తులను పట్టుకుంటారన్నారు. ఈ యాప్‌కు రిక్వస్ట్ పెట్టిన వారు ఆ ఇంటికి తాళం వేసి వెళ్ళి తిరగి వచ్చేంత వరకు ఆ ఇళ్ళు పోలీసు నిఘాలో ఉంటుందన్నారు.జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోలీసులకు సహకరించాలని ఎస్పీ విశాల్ గున్ని కోరారు. కార్యక్రమంలో కాకినాడ క్రైం డీఎస్పీ ఎ పల్లపురాజు, ఎస్‌బీ డీఎస్పీ రామిరెడ్డి విజయభాస్కర రెడ్డి పాల్గొన్నారు.



రాజమహేంద్రవరంలో ప్రారంభోత్సవానికి వస్తున్న ఎంపీ రవీంద్రబాబు తదితరులు

క్రీడలతో అభివృద్ధి, ఆరోగ్యం

శాసనమండలి డిప్యుటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం

రాజమహేంద్రవరంలో రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీల ప్రారంభం



పోటీలు ప్రారంభిస్తున్న సిటీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, మేయర్ పంతం రజనీ శేషసాయి, ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రహ్మణ్యం

రాజమహేంద్రవరం అర్బన్: క్రీడలతోనే అభివృద్ధి, ఆరోగ్యం అని శాసన మండలి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు.దేశభవిష్యత్ క్రీడలపైనే ఆధారపడి ఉంటుందని ఉద్ఘాటించారు. రాజమహేంద్రవరంలో ఈనెల 19 వరకూ జరిగే రాష్ట్రస్థాయి అండర్-13, అండర్-15 సబ్ జూనియర్ బాలబాలికల బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు బుధవారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. ఆఫీసర్స్ క్లబ్‌లో ఈ పోటీలను శాసనమండలి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకైనా, క్రీడలకైనా ఆరోగ్యం ముఖ్యమని అన్నారు.ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు చాలా అవసరమన్నారు. శారీరక ధృఢత్వం, మానసిక వికాసానికి కూడా క్రీడలు దోహదం చేస్తాయని అన్నారు. వాటిని ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. షటిల్ పోటీల్లో పీవీ సింధు వల్ల అంతర్జాతీయ స్థాయిలో ఒక మెడల్ సాధించుకోగలిగామని, ఈ దిశగా మరింత పురోభివద్ధి సాధించాలన్నారు. ఒక ఉద్యమంలా క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని స్పష్టంచేశారు. భారత్‌ను క్రీడలకు పెట్టిందిపేరుగా తయారు చేయాలన్నారు. ఇప్పటికే కాకినాడ, రాజమహేంద్రవరంల్లో టోర్నమెంట్లు నిర్వహించడం జరిగిందని, భవిష్యత్‌లో కోనసీమ ప్రాంతం అమలాపురంలో ఒక బ్రహ్మాండమైన టోర్నమెంట్ నిర్వహించాలని నిర్వాహకులను కోరారు. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం క్రీడలకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. అంతర్జాతీయక్రీడల్లో మనపేరు చిట్టచివరన కనిపిస్తోందన్నారు. మా చిన్నప్పుడు గోళీల ఆటలతో మొదలుకుని అనేక ఆటలు ఆడేవారమని గుర్తు చేశారు. అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక కారణాలతో ప్రస్తుతం స్పోర్ట్స్, గేమ్స్ వెనుక సీటుకు వెళ్లిపోయాయన్నారు. దీన్ని అధిగమించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కోనసీమను ఒక హబ్ ఆఫ్ కల్చర్‌గా భావిస్తూ, ఇలాంటి రాష్ట్రస్థాయి టోర్నమెంట్ నిర్వహించాలని నిర్వాహకులను కోరారు. మేయర్ పంతం రజనీశేషసాయి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు ఆటస్థలాలు తగ్గిపోయాయని, ఈ దశలో నగరపాలక సంస్థ స్టేడియం అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.3కోట్లు కేటాయించిందని అన్నారు. పీవీ సింధు మనదేశ గౌరవాన్ని నిలబెట్టిందని, టాలెంట్‌ను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. వైసీపీ ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిళారెడ్డి మాట్లాడుతూ చదువులో రాణించాలంటే స్పోర్ట్స్‌లో కూడా ఉండాలన్నారు.ఈవిషయంలో టీచర్లు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని కోరారు. ముందుగా టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొడాలి తనూజ మాట్లాడుతూ పోటీల వివరాలను ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వెయ్యిమంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. అందరికీ ఉచిత భోజన, వసతి సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. నిర్వాహకురాలు మాగంటి రూప, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు టి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

సమన్వయలోపం, స్పష్టత లేని సమాచారం..టోర్నమెంట్ లాంఛనంగా ప్రారంభమైనా ఎన్ని జిల్లాల నుంచి ఎంతమంది క్రీడాకారులు వచ్చారనేదానిపై స్పష్టత లేదు. వెయ్యిమంది క్రీడాకారులు వచ్చినట్టు ఉజ్జాయింపు లెక్కచెబుతున్నారు. ఏయే జిల్లాల క్రీడాకారులు ఈ టోర్నమెంట్ ఆడుతున్నారో సమాచారంలేదు. గురువారం జరిగే పోటీల వివరాలు తెలియరాలేదు. దీంతో నిర్వాహకుల మధ్య సమన్వయలోపం కొట్టొచ్చినట్టు కనిపించింది.



కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న మానవ వనరుల అభివృద్ధి సంస్థ అడిషనల్ డైరెక్టర్ జనరల్ చక్రవర్తి

కాలం చెల్లిన రెవెన్యూ చట్టాలపై నివేదిక

కలెక్టరేట్: రెవెన్యూ శాఖలో కాలం చెల్లిన చట్టాలు చెల్లింపులు, కాలానుగుణంగా అవసరమైన సవరణలు, కొత్త చట్టాలు, గ్రామ స్థాయిలో వ్యవస్థాపరమైన పటిష్టీకరణపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని మానవ వనరుల అభివృద్ధి సంస్థ అడిషనల్ డైరెక్టర్ జనరల్ కేఆర్‌బీహెచ్‌ఎన్ చక్రవర్తి కోరారు. బుధవారం కలెక్టరేట్‌లోని విధానగౌతమి సమావేశ హాలులో రెవెన్యూ పరిపాలనలో సంస్కరణ అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్య వక్తగా పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ మల్లికార్జున అధ్యక్షతన జరిగిన సదస్సులో చక్రవర్తి మాట్లాడుతూ ప్రజా సేవ, పాలనాంశాల్లో రెవెన్యూ శాఖ మరింత సమర్థవంతమైన పాత్ర పోషించేలా శాఖాపరంగా తేవాల్సిన సంస్కరణలపై సమాలోచనలు నిర్వహించి ఉద్యోగ సిబ్బంది సూచనలు, ప్రభుత్వ పరిశీలనకు సమర్పించాలన్నారు. స్వాతంత్ర్యానికి ముందు, అనంతరం వచ్చిన పలు రెవెన్యూ చట్టాలు, కాలంతో వచ్చిన మార్పులతో అప్రస్తుతంగా మారిపోయాయన్నారు. వీటిని తొలగించి చట్టాలను సవరించాల్సి ఉందన్నారు. జాయింట్ కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల నుంచి సేకరించిన సూచనలతో ప్రత్యేక డాక్యుమెంట్లు రూపొందించి అందజేస్తున్నామన్నారు. ఫేక్ రిజిస్ట్రేషన్లు, డబుల్ రిజిస్ట్రేషన్లు రద్దు చేసేందుకు కలెక్టర్, జేసీలకు అధికారాలు కల్పించాలన్నారు. జేసీ-2 రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ భూమి వివాదాల సత్వరం పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక కోర్టు, రెవెన్యూ కార్యాలయంలో కోర్టు వివాదాలకు సంబంధించి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలన్నారు. ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్, ఆర్డీవోలు సుబ్బారావు, విశ్వేశ్వరరావు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ బాటిళ్లతో కూరగాయల సాగుపై అవగాహన కల్పిస్తున్న ఆదినారాయణరెడ్డి

ప్లాస్టిక్ బాటిళ్లలో కూరగాయల సాగుపై..

విద్యార్థులకు అవగాహన

రాయవరం: నిరుపయోగంగా ఉన్న ప్లాటిక్ బాటిళ్లతో తక్కువ ఖర్చుతో ఇంటివద్ద కూరగాయల సాగు ఏ విధంగా నిర్వహించవచ్చు అనే అంశంపై బుధవారం రాయవరం శ్రీరామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త సత్తి ఆంజనేయరెడ్డి సౌజన్యంతో ఏర్పాటుచేసిన ప్రదర్శన కార్యక్రమంలో సామర్లకోట లయన్స్‌క్లబ్ సభ్యుడు కర్రి ఆదినారాయణరెడ్డి పాల్గొని ఇంటివద్ద చిన్న ఇనుప స్టాండ్‌పై ప్లాస్టిక్ సీసాలను కొంతమేర తొలగించి వాటిలో మట్టిని, కొబ్బరి పొట్టు, వర్మీ కంపోస్టు ఉంచి బిందుసేద్యం తరహాలో రోజు నీటిని నింపి పాల కూర, చుక్క కూర, పుదీన, బచ్చలి వంటి పలురకాల ఆకు కూరలను ఏవిధంగా తయారు చేసుకోవచ్చు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.



దళితులను అవమానపర్చేలా మంత్రి వ్యాఖ్యలు

పలు సంఘాల నాయకుల ధ్వజం

అమలాపురం టౌన్: దళితులను అగౌరవపర్చే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిరసనలు వెల్లువెత్తాయి. గడియారస్తంభం సెంటర్‌లో కోనసీమ దళిత యువసేన ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో బొంతు శ్రీను, ముత్తాబత్తుల మణిరత్నం, సబ్బతి బాలు, పులపర్తి వెంకటేశ్వరరావు, కాశి చంద్రమౌళి, నక్కా సంపత్‌కుమార్, నేతల నాగరాజు, పల్లి దిలీప్‌కుమార్, చింతపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాది కాట్రు సత్యచంద్రమోహన్ అధ్యక్షతన దళిత న్యాయవాదుల అత్యవసర సమావేశం నిర్వహించారు. చట్టపరమైన చర్యలు తీసుకుని మంత్రిని శిక్షించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సీనియర్ న్యాయవాదులు డీబీ లోక్, కటికిదల సత్యనారాయణ, మట్టా వెంకట్రావు, పెయ్యల సత్యనారాయణ, పెయ్యల శ్రీనివాసరావు, పినిపే రాధాకృష్ణ, మానేపల్లి సత్యనారాయణ, దాకారపు చిరంజీవి, నేరేడు మిల్లి మల్లికార్జునరావు, యార్లగడ్డ రవీంద్ర, బీర వెంకట్రావు, నక్కా నాగేశ్వరరావు, నాగాబత్తుల వెంకన్న గోగి అన్నాజీరావు పాల్గొన్నారు. ఆర్‌పీఐ జిల్లాశాఖ అధ్యక్షుడు మట్టా సిద్ధార్థ గౌతమ్ అధ్యక్షతన ఈదరపల్లిలో అత్యవసర సమావేశం నిర్వహించారు. రాష్ట్రప్రధాన కార్యదర్శి పెనుమాల సుధీర్ ముఖ్యఅతిథిగా హాజరై మంత్రి తీరును తప్పుబట్టారు. సీహెచ్ చిరంజీవి, బడుగు సత్యనారాయణ, పెయ్యల పరశురాముడు పాల్గొన్నారు. మంత్రి తీరును రాష్ట్ర దగాపడ్డ చర్మకారుల మహాసభ అధ్యక్షుడు ఈతకోట తుక్కేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. కోనసీమ దళిత ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబూరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. అట్రాసిటీ కేసు నమోదుచేసి మంత్రి పదవినుంచి బర్తరఫ్ చేయాలని తీర్మానించారు. నాయకులు ఇసుకపట్ల రఘుబాబు, లోక్, గెడ్డం సురేష్‌బాబు, సాధనాల వెంకట్రావు, ఎంఏకే భీమారావు, పినిపే జయరాజ్, కాశి శేషారావు, గూటం సాయి, మాకే సిద్ధూ, పచ్చిమాల బాబ్జి, పెనుమాల చిట్టిబాబు, ఉండ్రు బుల్లియ్య, ఉండ్రు వెంకటేష్ పాల్గొన్నారు. దళితుల మనోభావాలను దెబ్బతీసేలా మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలుచేశారని వైసీపీ పట్టణ, మండలశాఖల నాయకుల సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. అట్రాసిటీ కేసు నమోదుచేసి తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మెండు సురేష్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాగారపు వెంకటేశ్వరరావు, మెండు రమేష్‌బాబు, సరెళ్ల రామకృష్ణ, తరెట్ల రాజేష్, పొలమూరి బాలకృష్ణ, తిరుకోటి సతీష్‌కుమార్, పరమట శ్రీను,రేవు శ్రీను పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీబీలోక్



అమలాపురంలో దళిత యువసేన నిరసన

'నడక వసంతం' ఆవిష్కరణ


గ్రంథం ఆవిష్కరిస్తున్న దృశ్యం

అమలాపురం టౌన్: నడక కవి నల్లా నరసింహమూర్తి రచించిన 41వ నడక నానీల కవితాసంపుటి నడక వసంతంను అమలాపురం వాకర్స్‌క్లబ్ సమావేశంలో అంతర్జాతీయ అధ్యక్షుడు చెలికాని సీతారామయ్య ఆవిష్కరించారు. ఎస్‌కేబీఆర్ కళాశాలలో జరిగిన సమావేశంలో నడక ఉద్యమానికి నానీలకు ప్రోత్సాహం అందిస్తున్న నరసింహమూర్తిని పలువురు అభినందించారు.

కార్యక్రమంలో డాక్టర్ డి.రామచంద్రరావు, డాక్టర్ పీఎస్ శర్మ, కడలి తాతారావు, కొప్పిశెట్టి దురంధరరావు, కముజు సత్యనారాయణ, తేతలి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణేష్‌కు నాట్యకళా పురస్కారం

అమలాపురంటౌన్: బండారులంకకు చెందిన ప్రముఖ వెస్ట్రన్ నృత్యకళాకారుడు, డాన్స్ మాస్టర్ రాయుడు గణేష్‌ధనబాబు నాట్య కళాపురస్కారం-2017 అవార్డును అందుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని బీవీఆర్ కళాకేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాట్యకళలో విశేష కృషిచేస్తున్న గణేష్‌ను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ప్రత్యేకంగా అభినందించారు. డాన్స్ అకాడమీలను స్థాపించడంతపాటు వందలాదిమంది విద్యార్థులకు నాట్యకళలో శిక్షణ ఇస్తున్న గణేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కళాకేంద్రం వ్యవస్థాపకుడు బి.వెంకటరామారావు, తాడేపల్లిగూడెం సీఐ ఎంఆర్‌ఎల్‌ఎస్ఎన్ మూర్తి, పఠాన్ ఇబ్రహీం ఖాన్, గీతా మేడమ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి నాట్య కళాపురస్కారాన్ని అందించారు. అవార్డు అందుకున్న గణేష్‌ను మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి, మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల గణేష్, కంచిపల్లి అబ్బులు, ఆళ్ల శ్రీను, కడలి సత్యనారాయణ, ఉప్పుగంటి భాస్కరరావు, కటకం గణపతిరావు, ముషిణి రామకృష్ణారావు, కుడుపూడి రమణ, వాసంశెట్టి సుభాష్, సత్తి నాగబాబు, కముజు రమణ, యనమదల ప్రసన్న అభినందించారు.


గణేష్‌ను సత్కరిస్తున్న మాణిక్యాలరావు

మంత్రి దిష్టిబొమ్మ దహనం

అల్లవరం: దళితులపై మంత్రి ఆదినారాయణరెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వైసీపీ ఆధ్వర్యంలో అల్లవరం మండలం గుడ్డివానిచింత వద్ద మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కలగత ఏసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మి ఇజ్రాయిల్, నాతి శ్రీనివాసరావు, జల్లి శ్రీనివాసరావు, వాసంశెట్టి నరసింహారావు, మెరికల శ్రీను పాల్గొన్నారు.



వెంకన్న ఆలయ సన్నిధిలో గోశాల నిర్మాణం

అమలాపురంటౌన్: శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో గోశాలతోపాటు ఓపెన్ ఆడిటోరియం శంకుస్థాపన పనులను బుధవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కొత్తపేటకు చెందిన నంబూరి వీరవెంకటసత్యసూర్యరెడ్డియ్య, సూర్యకుమారి దంపతులు వెంకన్న సన్నిధిలో గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇక ఓపెన్ ఆడిటోరియానికి దేవస్థానం ఛైర్మన్ కర్రి రామస్వామి(దత్తుడు) శంకుస్థాపన చేశారు. అదేవిధంగా శ్రీ భద్రకాళీ కనస్ట్రక్షన్స్ సహకారంతో నిర్మించే ఏసీ గదులకు గుమ్మం ముహూర్తం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ధర్మకర్తలు బసవా సింహాద్రి, ఆచంట మూలాస్వామి, పేరూరి విజయలక్ష్మి, పెద్దింటి వెంకటసత్యనారాయణాచార్యులు, తోట విశ్వేశ్వరరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి వీవీవీఎస్ఎన్ మూర్తి, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.


శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కాపుల వినూత్న నిరసన

అమలాపురంటౌన్: కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో బుధవారం కాపు నాయకులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. హమాలీలుగా మారి కూలీపనులు చేశారు. ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు కల్పించేవరకు ఆందోళన కొనసాగిస్తామని తాతాజీ హెచ్చరించారు. ముద్రగడ చేపట్టిన పాదయాత్రకు పోలీసు అవరోధాలు వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. నిరసనలో గోళ్ల తాతారావు, తోరాటి నాగేశ్వరరావు, గంధం శివన్నారాయణ, ముత్యాల శ్రీను, ఎం.రెడ్డి కృష్ణ, నార్ని నాగేశ్వరరావు, లంకలపల్లి సుబ్బారావు, సలాది రమణ, పినిశెట్టి భాను, వాకపల్లి శ్రీను, గండు రాజు, సుంకర పెదకాపు, అరళ్లపల్లి ముత్యం,కొమ్మూరి త్రిమూర్తులు, యేడిద శ్రీను, కల్వకొలను బాబి, బోనం సత్తిబాబు, నల్లా చిన్ని పాల్గొన్నారు.


హమాలీలుగా పనిచేస్తున్న కాపులు

ఆత్మ డైరెక్టర్‌గా సత్తిబాబు నియామకం

అల్లవరం: అల్లవరం గ్రామానికి చెందిన టీడీపీ సమన్వయ కమిటీ సభ్యుడు, అల్లవరం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు బండిగుప్తాపు సత్తిబాబు అగ్రికల్చరల్ అండ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ(ఆత్మ) డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈమేరకు కార్యాలయం నుంచి సమాచారం అందిందని సత్తిబాబు తెలిపారు. తన బాధ్యతలను సక్రమంగా అమలు చేస్తామన్నారు. సత్తిబాబు నియామకం పట్ల ఎంపీపీ చింతా ఝాన్సీలక్ష్మీగౌరి, జడ్పీటీసీ సభ్యురాలు వేగిరాజు వెంకటసత్యప్రవీణ, టీడీపీ నాయకులు నడింపల్లి సుబ్రహ్మణ్యంరాజు, వేగిరాజు వెంకట్రాజు, దెందుకూరి సత్తిబాబురాజు, సర్పంచ్‌లు కంకిపాటి సత్యవతి, తోలేటి నానాజీ, ఎంపీటీసీ సభ్యుడు మంచిగంటి సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు కంకిపాటి వీరబాబు హర్షం వ్యక్తంచేసి అభినందనలు తెలిపారు.



కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

దళితులను అవమానపర్చేలా మంత్రి వ్యాఖ్యలు

పలు సంఘాల నాయకుల ధ్వజం

అమలాపురం టౌన్: దళితులను అగౌరవపర్చే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిరసనలు వెల్లువెత్తాయి. గడియారస్తంభం సెంటర్‌లో కోనసీమ దళిత యువసేన ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో బొంతు శ్రీను, ముత్తాబత్తుల మణిరత్నం, సబ్బతిబాలు, పులపర్తి వెంకటేశ్వరరావు, కాశి చంద్రమౌళి, నక్కా సంపత్‌కుమార్, నేతల నాగరాజు, పల్లి దిలీప్‌కుమార్, చింతపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాది కాట్రు సత్యచంద్రమోహన్ అధ్యక్షతన దళిత న్యాయవాదుల అత్యవసర సమావేశం నిర్వహించారు. చట్టపరమైన చర్యలు తీసుకుని మంత్రిని శిక్షించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సీనియర్ న్యాయవాదులు డీబీ లోక్, కటికిదల సత్యనారాయణ, మట్టా వెంకట్రావు, పెయ్యల సత్యనారాయణ, పెయ్యల శ్రీనివాసరావు, పినిపే రాధాకృష్ణ, మానేపల్లి సత్యనారాయణ, దాకారపు చిరంజీవి, నేరేడుమిల్లి మల్లికార్జునరావు, యార్లగడ్డ రవీంద్ర, బీర వెంకట్రావు, నక్కా నాగేశ్వరరావు, నాగాబత్తుల వెంకన్న గోగి అన్నాజీరావు పాల్గొన్నారు. ఆర్పీఐ జిల్లాశాఖ అధ్యక్షుడు మట్టా సిద్ధార్ధ గౌతమ్ అధ్యక్షతన ఈదరపల్లిలో అత్యవసర సమావేశం నిర్వహించారు. రాష్ట్రప్రధాన కార్యదర్శి పెనుమాల సుధీర్ ముఖ్యఅతిథిగా హాజరై మంత్రి తీరును తప్పుబట్టారు. సీహెచ్ చిరంజీవి, బడుగు సత్యనారాయణ, పెయ్యల పరశురాముడు పాల్గొన్నారు. మంత్రి తీరును రాష్ట్ర దగాపడ్డ చర్మకారుల మహాసభ అధ్యక్షుడు ఈతకోట తుక్కేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. కోనసీమ దళిత ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబూరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. అట్రాసిటీ కేసు నమోదుచేసి మంత్రి పదవినుంచి బర్తరఫ్ చేయాలని తీర్మానించారు. నాయకులు ఇసుకపట్ల రఘుబాబు, లోక్, గెడ్డం సురేష్‌బాబు, సాధనాల వెంకట్రావు, ఎంఏకే భీమారావు, పినిపే జయరాజ్, కాశి శేషారావు, గూటం సాయి, మాకే సిద్దూ, పచ్చిమాల బాబ్జి, పెనుమాల చిట్టిబాబు, ఉండ్రు బుల్లియ్య, ఉండ్రు వెంకటేష్ పాల్గొన్నారు. దళితుల మనోభావాలను దెబ్బతీసేలా మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలుచేశారని వైసీపీ పట్టణ, మండలశాఖల నాయకుల సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. అట్రాసిటీ కేసు నమోదుచేసి తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మెండు సురేష్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాగారపు వెంకటేశ్వరరావు, మెండు రమేష్‌బాబు, సరెళ్ల రామకృష్ణ, తరెట్ల రాజేష్, పొలమూరి బాలకృష్ణ, తిరుకోటి సతీష్‌కుమార్, పరమట శ్రీను,రేవు శ్రీను పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీబీలోక్



అమలాపురంలో దళిత యువసేన నిరసన

'నడక వసంతం' ఆవిష్కరణ



గ్రంథం ఆవిష్కరిస్తున్న దృశ్యం

అమలాపురం టౌన్: నడక కవి నల్లా నరసింహమూర్తి రచించిన 41వ నడక నానీల కవితాసంపుటి నడక వసంతంను అమలాపురం వాకర్స్‌క్లబ్ సమావేశంలో అంతర్జాతీయ అధ్యక్షుడు చెలికాని సీతారామయ్య ఆవిష్కరించారు. ఎస్‌కేబీఆర్ కళాశాలలో జరిగిన సమావేశంలో నడక ఉద్యమానికి నానీలకు ప్రోత్సాహం అందిస్తున్న నరసింహమూర్తిని పలువురు అభినందించారు.

కార్యక్రమంలో డాక్టర్ డి.రామచంద్రరావు, డాక్టర్ పీఎస్ శర్మ, కడలి తాతారావు, కొప్పిశెట్టి దురంధరరావు, కముజు సత్యనారాయణ, తేతలి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణేష్‌కు నాట్యకళా పురస్కారం

అమలాపురంటౌన్: బండారులంకకు చెందిన ప్రముఖ వెస్ట్రన్ నృత్యకళాకారుడు, డాన్స్ మాస్టర్ రాయుడు గణేష్‌ధనబాబు నాట్య కళాపురస్కారం-2017 అవార్డును అందుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని బీవీఆర్ కళాకేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాట్యకళలో విశేష కృషిచేస్తున్న గణేష్‌ను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ప్రత్యేకంగా అభినందించారు. డాన్స్ అకాడమీలను స్థాపించడంతపాటు వందలాదిమంది విద్యార్థులకు నాట్యకళలో శిక్షణ ఇస్తున్న గణేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కళాకేంద్రం వ్యవస్థాపకుడు బి.వెంకటరామారావు, తాడేపల్లిగూడెం సీఐ ఎంఆర్‌ఎల్‌ఎస్‌ఎన్ మూర్తి, పఠాన్ ఇబ్రహీం ఖాన్, గీతా మేడమ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి నాట్య కళాపురస్కారాన్ని అందించారు. అవార్డు అందుకున్న గణేష్‌ను మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి, మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల గణేష్, కంచిపల్లి అబ్బులు, ఆళ్ల శ్రీను, కడలి సత్యనారాయణ, ఉప్పుగంటి భాస్కరరావు, కటకం గణపతిరావు, ముషిణి రామకృష్ణారావు, కుడుపూడి రమణ, వాసంశెట్టి సుభాష్, సత్తి నాగబాబు, కముజు రమణ, యనమదల ప్రసన్న అభినందించారు.



గణేష్‌ను సత్కరిస్తున్న మాణిక్యాలరావు

మంత్రి దిష్టిబొమ్మ దహనం

అల్లవరం: దళితులపై మంత్రి ఆదినారాయణరెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వైసీపీ ఆధ్వర్యంలో అల్లవరం మండలం గుడ్డివానిచింత వద్ద మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కలగత ఏసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మి ఇజ్రాయిల్, నాతి శ్రీనివాసరావు, జల్లి శ్రీనివాసరావు, వాసంశెట్టి నరసింహారావు, మెరికల శ్రీను పాల్గొన్నారు.



వెంకన్న ఆలయ సన్నిధిలో గోశాల నిర్మాణం

అమలాపురంటౌన్: శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో గోశాలతోపాటు ఓపెన్ ఆడిటోరియం శంకుస్థాపన పనులను బుధవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కొత్తపేటకు చెందిన నంబూరి వీరవెంకటసత్యసూర్యరెడ్డియ్య, సూర్యకుమారి దంపతులు వెంకన్న సన్నిధిలో గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇక ఓపెన్ ఆడిటోరియానికి దేవస్థానం ఛైర్మన్ కర్రి రామస్వామి(దత్తుడు) శంకుస్థాపన చేశారు. అదేవిధంగా శ్రీ భద్రకాళీ కనస్ట్రక్షన్స్ సహకారంతో నిర్మించే ఏసీ గదులకు గుమ్మం ముహూర్తం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ధర్మకర్తలు బసవా సింహాద్రి, ఆచంట మూలాస్వామి, పేరూరి విజయలక్ష్మి, పెద్దింటి వెంకటసత్యనారాయణాచార్యులు, తోట విశ్వేశ్వరరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి వీవీవీఎస్ఎన్ మూర్తి, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కాపుల వినూత్న నిరసన

అమలాపురంటౌన్: కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో బుధవారం కాపు నాయకులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. హమాలీలుగా మారి కూలీపనులు చేశారు. ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు కల్పించేవరకు ఆందోళన కొనసాగిస్తామని తాతాజీ హెచ్చరించారు. ముద్రగడ చేపట్టిన పాదయాత్రకు పోలీసు అవరోధాలు వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. నిరసనలో గోళ్ల తాతారావు, తోరాటి నాగేశ్వరరావు, గంధం శివన్నారాయణ, ముత్యాల శ్రీను, ఎం.రెడ్డి కృష్ణ, నార్ని నాగేశ్వరరావు, లంకలపల్లి సుబ్బారావు, సలాది రమణ, పినిశెట్టి భాను, వాకపల్లి శ్రీను, గండు రాజు, సుంకర పెదకాపు, అరళ్లపల్లి ముత్యం,కొమ్మూరి త్రిమూర్తులు, యేడిద శ్రీను, కల్వకొలను బాబి, బోనం సత్తిబాబు, నల్లా చిన్ని పాల్గొన్నారు.



హమాలీలుగా పనిచేస్తున్న కాపులు

ఆత్మ డైరెక్టర్‌గా సత్తిబాబు నియామకం

అల్లవరం: అల్లవరం గ్రామానికి చెందిన టీడీపీ సమన్వయ కమిటీ సభ్యుడు, అల్లవరం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు బండిగుప్తాపు సత్తిబాబు అగ్రికల్చరల్ అండ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ(ఆత్మ) డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈమేరకు కార్యాలయం నుంచి సమాచారం అందిందని సత్తిబాబు తెలిపారు. తన బాధ్యతలను సక్రమంగా అమలు చేస్తామన్నారు. సత్తిబాబు నియామకం పట్ల ఎంపీపీ చింతా ఝాన్సీలక్ష్మీగౌరి, జడ్పీటీసీ సభ్యురాలు వేగిరాజు వెంకటసత్యప్రవీణ, టీడీపీ నాయకులు నడింపల్లి సుబ్రహ్మణ్యంరాజు, వేగిరాజు వెంకట్రాజు, దెందుకూరి సత్తిబాబురాజు, సర్పంచ్‌లు కంకిపాటి సత్యవతి, తోలేటి నానాజీ, ఎంపీటీసీ సభ్యుడు మంచిగంటి సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు కంకిపాటి వీరబాబు హర్షం వ్యక్తంచేసి అభినందనలు తెలిపారు.



కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం



ఊలపల్లిలో కృష్ణాష్టమి వేడుకలు

బిక్కవోలు: ఊలపల్లిలో మంగళవారం రాత్రి ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. పెద్దగూడెం పెద్దరామాలయం వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గేదెల సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.



ఆర్‌ఎస్ పేటలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఎంఈవో

వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలి

బిక్కవోలు: చదువులో వెనుకబడిన విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంఈవో ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఆయన ఆర్‌ఎస్ పేట ఏఏ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. బడిఈడు పిల్లలందరూ బడిలో చేరేలా చూడాలన్నారు. బడికి రాని పిల్లల తల్లిదండ్రులను కలసి వారు బడికి వచ్చేలా కృషి చేయాలని సూచించారు. రికార్డులు, రిజిష్టర్లను ఎప్పటికప్పుడు సరిచేయాలని హెచ్‌ఎం రామారెడ్డికి సూచించారు.

'పంచాయతీ అభివృద్ధికి సహకరించండి'

అనపర్తి : అనపర్తి పంచాయతీ అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి జగజ్జీవన్‌రావు కోరారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో ఎంపీటీసీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీ ప్రత్యేకాధికారి, ఏడీఏ కాకి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీలో పారిశుధ్యం మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఇటీవల ప్రత్యేక పారిశుధ్య పనుల్లో అవకతవకలు జరిగాయన్న దానిలో నిజం లేదని, జరిగిన పనులపై వివరణ ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. వీధి దీపాల కనెక్షన్లు తొలగించడంలో ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు ఇచ్చిన బిల్లులలో తేడాలు రావడంతో జాప్యం జరిగిందన్నారు. ప్రస్తుతం ట్రెజరీ ద్వారా సొమ్ములు చెల్లించాలని ఒకటి రెండు రోజుల్లో వీధి దీపాలు పునరుద్ధరిస్తామని అన్నారు. గ్రామంలో సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో సీహెచ్‌సి చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పితాని శ్రీనివాసరావు, సముదానపాలెపు వీరన్న, కోశెట్టి నాగమణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ దరియా సాహెబ్, కొవ్వూరి అప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్నబ పంచాయతీ కార్యదర్శి జగజ్జీవన్‌రావు

వైభవంగా రుక్మిణీ కల్యాణం

అనపర్తి : అనపర్తి మండలం పొలమూరులోని రుక్మిణీ సత్య భామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం రుక్మణీ కల్యాణం వేడుకగా జరిగింది. రోహిణీ నక్షత్రం సందర్భంగా వైఖానస ఆగమనం ప్రకారం ఉభయ దేవేరులతో కూడిన గోపాలస్వామికి నిత్యమాస కల్యాణం జరిగింది. హైదరాబాద్, బెంగళూరు, ఊబలంక గ్రామాలకు చెందిన భక్తులు వేడుకలలో పాల్గొన్నారు. ఆగమ పండితులు వాడపల్లి తిరుమల శేషాచలం, వాడపల్లి వేణుగోపాలచార్యులు, గోవర్ధన శేషాచలం కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



రుక్మిణీ కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

విద్యార్థులకు నోటు పుస్తకాల వితరణ

అనపర్తి : అనపర్తిలోని కుమ్మరి వీధిలో మదర్ ట్యూషన్ సెంటర్‌లోని విద్యార్థులకు గ్రామా నికి చెందిన పారిశ్రామికవేత్త తేతలి రాధాకృష్ణారెడ్డి నోటు పుస్త కాలను అందజేశారు. బుధవారం టూషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీహెచ్‌సీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివారెడ్డి చేతుల మీదుగా పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు వంద మంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు సముదానపాలెపు వీరన్నను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.



పుస్తకాలు పంపిణీ చేస్తున్న సీహెచ్‌సీ చైర్మన్



ఊలపల్లిలో గోమాతకు పూజలు చేస్తున్న భక్తులు

గోమాతకు పూజలు

బిక్కవోలు: హిందూ ధర్మ ప్రచార పరిషత్ మనగుడి కార్యక్రమంలో భాగంగా ఊలపల్లిలోని పెద్దగూడెం పెద్దరామాలయం వద్ద మంగళవారం రాత్రి సర్పంచ్ గేదెల సత్యనారాయణ ఆధ్వర్యంలో గోమాతకు పూజలు జరిపారు. ముందుగా గోమాతను పూలతో అలంకరించి వేదపండితుల మంత్రోచ్చారణలతో గోమాతను పూజించారు. కార్యక్రమంలో కనకదుర్గాభజనమండలి సభ్యులు కట్టా గణేశ్వరరావు, సక్కూభాయి, వేట్లపాలెంకు చెందిన పెండ్యాల నాగేశ్వరరావు మాష్టారు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

అంకిత భావంతో విధులు నిర్వహించాలి

అనపర్తి : అంకిత భావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే అధికారులకు ప్రశంసలు లభిస్తాయని వ్యవసాయ శాఖ ఏడీఏ కాకి నాగేశ్వరరావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ వ్యవసాయ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్న ఏడీఏ కాకి నాగేశ్వరరావును అనపర్తి, రాయవరం, బిక్కవోలు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో అనపర్తి, బిక్కవోలు, రాయవరం ఏవోలు శ్రీలక్ష్మి, శ్రీనివాస్, పద్మజారాణి, ఏపిఈవోలు, ఏపీ ఎంఈవోలు సిబ్బంది పాల్గొన్నారు.



ఏడిఏను సత్కరిస్తున్న వ్యసాయ శాఖ సిబ్బంది

చవితి ఉత్సవాలకు రాట ముహూర్తం

అనపర్తి : అనపర్తి మండలం కుతుకులూరులో లక్ష్మీగణపతి ఆలయంలో వినాయక చవితి ఉత్సవాలకు బుధవారం రాట ముహూర్తం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సత్తి సూర్య బ్రహ్మానందరెడ్డి పూజలు నిర్వహించి రాట మంచి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పడాల శ్రీనివాసరెడ్డి, పులగం రామకృష్ణారెడ్డి, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి (దొరబాబు) పాల్గొన్నారు.



కుతుకులూరులో వినాయక చవితి ఉత్సవాలకు రాట మంచి చేస్తున్న సర్పంచ్ తదితరులు

'దళితులపై అనుచిత వ్యాఖ్యలు దారుణం'

అనపర్తి : దళితులను కించ పరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆది నారాయణరెడ్డిని పదవి నుంచి తొలగించాలని మాలమహానాడు కార్యదర్శి నల్లా చిన్నారావు డిమాండ్ చేశారు. బుధవారం మాల మహానాడు ఆధ్వంర్యంలో మంత్రి పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చిన్నారావు మాట్లాడుతూ దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు గారా తాతారావు, నేల వీర్రాజు, బోడ రాజబాబు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



అనపర్తి పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న మాలమహానాడు నాయకులు

ముగిసిన వీఎస్‌ఏల శిక్షణ

నేటి నుంచి సామాజిక తనిఖీ గ్రామసభలు

బిక్కవోలు: మండలంలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీలు చేపట్టడానికి వీఎస్‌ఏల శిక్షణ బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏపీవో జి. అగస్టీన్‌కుమార్ మాట్లాడుతూ 2016 జూలై 1 నుంచి 2017 జూలై 30 వరకు మండలంలో రూ. 5కోట్ల 34 లక్షల పనులు జరిగినట్టు తెలిపారు. వీటిని తనిఖీ చేయడానికి స్టేట్ రీసోర్సు పర్సన్ మాధవరావు ఆధ్వర్యంలో 11 మంది డీఆర్‌పీల పర్యవేక్షణలో 25 మంది విలేజ్ సోషల్ ఆడిటర్లు తనిఖీలు చేస్తారన్నారు. సామాజిక పింఛన్లు సక్రమంగా లబ్ధిదారులకు అందుతున్నాయా అన్న విషయాలను పరిశీలిస్తారని తెలిపారు. ప్రతి గ్రామంలో తనిఖీలు నిర్వహించి, ఈ నెల 23న జరిగే ప్రజా వేదికలో డీఆర్‌పీలు వెల్లడిస్తారని వివరించారు.



బిక్కవోలులో శిక్షణకు హాజరైన వీఎస్‌ఏలు

టీడీపీ నాయకునికి మాతృ వియోగం

రంగంపేట: చంద్రేడు మాజీ సర్పంచ్, టీడీపీ నాయకుడు కంటిపూడి చినవెంకట్రావు తల్లి కంటిపూడి సత్యవతి(89) బుధవారం మధ్యాహ్నం మరణించింది. మండలంలోని గ్రామాల సర్పంచ్‌లు, టీడీపీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

వినాయకుడికి వెండి కిరీటం బహూకరణ

రంగంపేట: చంద్రేడులోని శ్రీ కాత్యాయనీ సమేత చంద్రశేఖరస్వామివారి ఆలయంలోని మహా గణపతికి విశ్రాంత ఉపాధ్యాయుడు కంటిపూడి గంగరాజు, కుమారి దంపతులు వెండి కిరీటం, అభయహస్తం బహూకరించారు. ఆలయ అర్చకులు మైలవరపు కృష్ణ బుధవారం దాతలతో ప్రత్యేక పూజలు చేయించి వెండి ఆభరణాలను స్వామి వారికి అలంకరించారు. శ్రీసరస్వతీ దేవి అమ్మవారికి భక్తులు అందజేసిన వెండి కిరీటానికి ఆలయ అర్చ కులు కృష్ణ పూజలు నిర్వహించి అమ్మవారికి అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు వినాయకుని, సరస్వతి దేవిని దర్శించి పూజలు నిర్వహించి ప్రసాదాలు స్వీకరించారు.

చంద్రేడులోని శివాలయంలో వినాయకుకి వెండి కిరీటం బహూకరిస్తున్న కంటిపూడి గంగరాజు దంపతులు. →



8300 మంది విద్యార్థులకు ఎమ్మార్ టీకాలు

బిక్కవోలు: మండలంలోని 56 పాఠశాలలోని 8,300 మంది విద్యార్థులకు మీజిల్స్, తట్టు వ్యాధులు రాకుండా ఎమ్మార్ టీకాలు వేసినట్టు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి వై.అనంతకుమార్ తెలిపారు. బిక్కవోలు పీహెచ్‌సీ పరిధిలో 5200 మందికి, కొంకుదురు పీహెచ్‌సీ పరిధిలో 3100 మం దికి టీకాలు వేసినట్టు తెలిపారు. గురువారం నుంచి అంగన్‌వాడీ సెంటర్లలోని పిల్లలకు టీకాలు వేయనున్నట్టు తెలిపారు. పాఠశాలకు రాని విద్యార్థులకు కూడా టీకాలు వేయనున్నట్టు తెలిపారు.

• సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ	లై
సత్యగౌరి	నేనేరాజు నేనే మంత్రి

పారిశుధ్యం అధ్వానం



చెత్తకు నిలయాలుగా ఖాళీ స్థలాలు
లోపించిన స్వచ్ఛభారత్ స్ఫూర్తి
హెచ్చరికల బోర్డులు పీకేస్తున్నారు
అధికారులు కఠిన చర్యలకు పూనుకోవాలి

దేవీచౌక్(రాజమహేంద్రవరం): నగరంలోని ఖాళీ స్థలాలు చెత్త, వ్యర్థాలకు నిలయాలుగా తయారయ్యాయి. ఒక వైపు స్వచ్ఛభారత్ ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తుంటే మరో వైపు ఆ స్ఫూర్తి కొంతమందిలో కొరవడుతోంది. చెత్త పనులు మానడంలేదు. రాజమహేంద్రవరం దినదినాభివృద్ధి చెందుతుంది. నగర పాలక సంస్థ పరిధిలోని 50డివిజన్లలో 60వేల అసెస్‌మెంట్లు ఉండగా, 3వేల ఖళీస్థలాలు ఉన్నాయి. పన్ను చెల్లించని వాటిని కలుపుకుంటే ఆ సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉంటుంది. వ్యర్థాలు కూడా అంతే పోగుపడుతున్నాయి. రోజుకు దాదాపు 160టన్నులు చెత్త ఉత్పత్తి అవుతుంది. దీనిని తరలించడానికి నగర పాలక సంస్థ లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తుంది. డంపింగ్ యార్డులకు స్థలం కొరత కూడా తీవ్ర సమస్యగా ఉంది. ఇదిలా ఉంచితే.. నగరంలో ఖాళీ స్థలాలు ప్రతీ ఏరియాలోనూ ఉన్నాయి. వీటిలో అధిక శాతం స్థలాల యజమానులు వాటిని ఖాళీగా వదిలేస్తుండటంతో అవి తుప్పలతో నిండి పోయి ప్రమాదకర విషసర్పాలు చేరుతున్నాయి. దానికి తోడు పక్క నివాసాల వారు బాధ్యతా రాహిత్యంగా చెత్త, వ్యర్థాలను పారవేస్తున్నారు. అవి తొలగించే వారు లేక కాలుష్యానికి కారణమౌతున్నాయి. ఈ వ్యర్థాలతోపాటుగా బిల్డింగ్ మెటీరియల్ తదితర డెబ్రీస్ వంటివి ఈ స్థలాల్లో పారవేయడమే కాకుండా అలాగే వదిలేస్తున్నారు. యజమానులు సుదూరంగా ఉన్నవారి తోపాటు స్థానికంగా ఉన్నవారి తీరు కూడా అలాగే ఉంది. దీనితో వీధులు శుభ్రంగా కనబడినా ఈ ఖాళీ స్థలాలు మాత్రం అసహ్యంగా దర్శనమిస్తున్నాయి. వర్షం వచ్చిన పుడు వ్యర్థాలు నానిపోయి కుళ్లి దుర్గంధం వ్యాపిస్తుంది. చుట్టుపక్కల నివాసితులకు ఇబ్బందిగా ఉంటుంది. అటుగా వెళ్లే వారు ముక్కు మూసుకోవలసిందే. చుట్టూ ప్రహరీ వంటి భద్రతా ఏర్పాట్లులేని చోట పందులు, కుక్కలు చేరి వ్యర్థాలు అస్తవ్యస్తం చేస్తుండటంతో పరిస్థితి దుర్భరంగా మారుతుంది. చాలా స్థలాల్లోకి పక్కన ఉన్న నివాసితులు మురుగునీరు వదిలేస్తుండటంతో అక్కడ మురికి గుంటల్లా తయారై పందుల ఆవాసాలుగా మారుతున్నాయి. దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. వర్షాకాలంలో వీటి వల్ల వ్యాధులు వస్తాయని స్థానికులు భయపడుతున్నారు.

హెచ్చరికల బోర్డులు ధ్వంసం

నగర పాలక సిబ్బంది ఖాళీ స్థలాల వద్ద చెత్త వేయ రాదనే హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేస్తున్నారు. కానీ వాటినీ తొలగిస్తున్నారు. అధికారులు ఆ స్థలాల వద్దకు వెళ్లి వాకబు చేసినప్పటికీ స్థానికుల నుంచి సమాచారం రావడం లేదు.

యజమానులు భాధ్యతనెరిగితే మేలు

ఖాళీస్థలాల యజమానులు కొంత బాధ్యతనెరిగితే మేలని పలువురు అంటున్నారు. ఆ ఖాళీస్థలాలు శుభ్రం చేయించి మంచిపూలు,పళ్లు లేదా ఉపయోగకరమైన మొక్కలువేస్తే బాగుంటుందని చెబుతున్నారు. అలాచేస్తే నగర సుందరీకరణలో భాగస్వాములవడమే కాకుండా చెత్త సమస్య కూడా చాలా మటుకు తీరే అవకాశం లేకపోలేదు.



మురికి కుంటల్లో పందుల స్వైర విహారం

అధికారులు కఠిన చర్యలకు పూనుకోవాలి

ఖాళీ స్థలాలపై అధికారులు దృష్టి సారించాలని పలువురు అంటున్నారు. అవసరమైతే రిజిస్ట్రారు కార్యాలయం సహకారంతో వివరాలు సేకరించాలి. ఖాళీ స్థలాలపై సర్వే చేయించి నిఘా ఉంచాల్సిన అవసరంఉంది. చెత్త పను లు చేసేవారిపై కఠినంగా వ్యవహరించాలని నగర వాసులు కోరుతున్నారు.



ఖాళీ స్థలంల చెత్తా చెదారం..



పందుల ఆవాసాలు



ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు



బురద గుంటలు

ఘనంగా ప్రభుపాదుల ఆవిర్భావ మహోత్సవం

● 20వేల మందికి అన్నదానం

గోదావరిసిటీ: ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని కృష్ణచైతన్య వంతులుగా తీర్చిదిద్దిన ఇస్కాన్ స్థాపకులు శ్రీల ప్రభుపాదుల వారి ఆవిర్భావ మహోత్సవం రాజమహేంద్రవరం ఇస్కాన్‌లో ఘనంగా జరిగింది. శ్రీకృష్ణ జన్మాష్టమి మరుసటి రోజునే నంద మహారాజు నందోత్సవం జరిపేవారని అదేరోజు ప్రభుపాదుల ఆవిర్భావ మహోత్సవంగా నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ అద్యక్షులు సత్యగోపినాద్‌దాస్ తెలిపారు. బుదవారం మధ్యాహ్నం 12గంటలకు భక్తబృందం సమక్షంలో ప్రభుపాదులకు మహాభిషేకం నిర్వహించామని చెప్పారు. యుక్త వయస్సులోనే ప్రభుపాదుల భక్తి సిద్ధాంత సరస్వతిని కలవడం, వైదిక సనాతన ధర్మాన్ని పాఛ్చాత్యదేశాలలో ప్రచారం చేయమని ఆయన సందేసం మివ్వగా ప్రభుపాదులు 1965 నుంచి ప్రచారం మొదలు పెట్టి 1966లో అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘం స్థాపించారని ఆయన తెలిపారు. అనంతరం ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం వరకు 20వేల మంది భక్తులకు అన్నధానం చేసారు.

చిన్నారి వైద్యఖర్చులకు సాధ్యా చేయూత

గోదావరిసిటీ: కోరుకొండ మండలం మునగాలకు చెందిన ఐదేళ్ల బాలిక దివ్య శ్రీశిలి సెవరే పెరాలసిస్ వ్యాధితో బాధపడుతోంది. అయితే ఆ బాలికకు వైద్య ఖర్చుల నిమిత్తం సాధ్యా ఫైండేషన్ తరపున ఆర్థిక సహాయాన్ని అందించారు. రాజమహేంద్రవరంలో ఫౌండేషన్ సభ్యులు రాజారెడ్డి, స్వరూపులు వైసీపీ కేంద్ర కమిటీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కోలు కిరణ్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా శ్రీలీ తండ్రికి ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొంతా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



వైద్యఖర్చులకు ఆర్థిక సహాయం చేస్తున్న దృశ్యం

నెలాఖరులోపు ఫీజులు చెల్లించండి

గోదావరిసిటీ: మార్చి 2018లో జరిగవలసిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి హాజరు మినహాయింపుతో ఆర్ట్స్ గ్రూపుతో అనుమతి పొందుటకు ఇంటర్మీడియట్ విద్యామండలి వివరాలను ప్రకటించిందని ఆర్‌ఐవో ఎ.వెంకటేష్ తెలిపారు. హాజరు మినహాయింపు ఫీజు వెయ్యి రూపాయలు డీడీ రూపంలో చెల్లించాలని దీనికి దరఖాస్తుకు పది రూపాయలు చెల్లించి ఈనెలాఖరులోపు అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అపరాధ రుసుమతో కలిపి దరఖాస్తు చేసేందుకు వచ్చే నెల 11వ తేదీతో గడువు ముగుస్తుందని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తుకు ఎస్ఎస్‌సీ ఒరిజినల్ టీసీ, సెక్రటరీ ఇంటర్మీడియట్ విద్యామండలి, విజయవాడ పేరున తీసిన డీడీ జేత చేసి పంపాలని ఆయన కోరారు.

ఇగ్నోలో డిగ్రీలో చేరే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఫీజు రాయితీ

నాగమల్లితోట జంక్షన్: ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో జూలై-2017కు సంబంధించి మాస్టర్స్, డిగ్రీ, పీజీ డిప్లొమా, డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి ఈ నెల 18వ ఆఖరి తేదీ అని స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ టి.సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీటీఎస్, బీఎస్‌డబ్ల్యూ కోర్సుల్లో చేరే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కోర్సు ఫీజులో పూర్తి రాయితీ ఉంటుందన్నారు. ఫీజు రాయితీ కోరే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఆఫ్‌లైన్ ద్వారా అప్లయి చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు ఐడియల్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఇగ్నో స్టడీ సెంటర్ లో లేదా 0884-2358515 నెంబరులో సంప్రదించాలని సత్యనారాయణ కోరారు.



సమావేశంలో పాల్గొన్న జిల్లాలోని పలు నియోజకవర్గాల సమన్వయకర్తలు

రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన్ సమన్వయకర్తల నియామకం

తిమ్మాపురం (ప్రతాప్‌నగర్): రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన్ సమన్వయకర్తల జిల్లా స్థాయి సమావేశం కాకినాడ రూరల్ మండలం అచ్చంపేట జంక్షన్‌లో నిర్వహించినట్లు జిల్లా అధ్యక్షుడు పొనుగుపాటి సోమసుందరం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా పి.సోమసుందరం, ఉపాధ్యక్షులుగా సీతారామమూర్తి, చక్రవర్తిలను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంతో ఆర్‌బీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పురుషోత్తమరాజు ప్రమాణం చేయించారు. జిల్లాలోని పలు నియోజకవర్గాలకు ఆర్‌బీఎస్ సమన్వయకర్తలను ఎన్నుకున్నారు. కాకినాడ రూరల్‌కు సోమసుందరం, అర్బన్‌కు శ్రీనివాసులను నియమించారు. సమావేశంలో జిల్లాకు చెందిన 200 మంది ఆర్‌బీఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.



సంచార జాతుల పిల్లలతో వేళంగి పీహెచ్‌సీ డాక్టర్ వీరయ్య

సంచార జాతుల పిల్లలకు ఎంఆర్ టీకాలు

వేళంగి (కరప): ఊరంటా సర్కస్ ఫీట్లు చేస్తూ జీవనం సాగిస్తున్న పలువురు సంచార జాతులకు చెందిన పిల్లలకు వేళంగి పీహెచ్‌సీ డాక్టర్ ఎం.వీరయ్య ఎంఆర్ టీకాలు వేశారు. బుధవారం పీహెచ్‌సీకి వస్తున్న డాక్టర్ వీరయ్యకు వీళ్ల కంటపడ్డారు. వెంటనే వారందరినీ పీహెచ్‌సీకి తీసుకువచ్చి మీజిల్-రూబెల్లా వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి టీకాలు వేశారు. వారిలో ఇద్దరి గర్భిణులకు కూడా పలు రకాల వైద్య పరీక్షలు చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సాధారణంగా సంచార జాతుల వారు ఇటువంటి వ్యాక్సిన్లకు దూరంగా ఉంటారన్నారు. అటువంటి వారిని గుర్తించి ఎంఆర్ వ్యాక్సిన్ వేయిస్తే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని డాక్టర్ వీరయ్య తెలిపారు.





కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా అధికారులకు బి-ఫారాలు అందజేస్తున్న టీడీపీ, వైసీపీ అభ్యర్థులు





19వ డివిజన్‌లో శ్మశానానికి వెళ్లే దారి దుస్థితి, అపరిశుభ్రంగా ఉన్న ఓ వీధి

పడకేసిన పారిశుధ్యం

ఇదీ 19వ డివిజన్ స్వరూపం

జగన్నాథపురం (పోర్టు సిటీ): *19వ డివిజన్‌లో అధిక శాతం ప్రజలు రోజువారీ వేతనాలతో కాలం వెళ్లదీసే వారే... రెక్కాడితే కానీ డొక్కాడని పేద మధ్య తరగతి కుటుంబాలే కనిపిస్తుంటాయి. డివిజన్ పరిధిలోని ప్రతీ వీధిలోనూ పారిశుధ్యం కరువైన ఆనవాళ్లు కనిపిస్తుంటాయి. ఇక్కడ రిక్షాల్లో చెత్తను సేకరించే వారుండరు. బ్లీచింగ్ చల్లే వారు కన్నెత్తి చూడరు. ప్రస్తుతం జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఆ ప్రభావం కనిపించనుంది. ఈ డివిజన్‌ను ఎస్సీ (జనరల్)కు కేటాయించడంతో అందరి దృష్టీ ఇక్కడే పడింది. ఈ డివిజన్‌లో మొత్తం 3,571 మంది ఓటర్లుండగా వారిలో పురుషులు 1,740 మంది, మహిళలు 1,823 మంది ఉన్నారు. ముఖ్యంగా ఎస్సీ సామాజికవర్గంలో వర్గీకరణకు పట్టుపడుతున్న మాదిగ ఓట్లు ఒకే ప్రాంతంలో 600 వరకు ఉండటంతో ప్రధాన పార్టీలు వారిపైనే దృష్టి సారించాయి. వీరితో పాటు మత్స్యకార సామాజికవర్గ ఓటర్లు శాసించే స్థాయిలో ఉన్నారు.*

డివిజన్‌లో పట్టని పారిశుధ్యం:

డివిజన్ వీధులన్నీ పారిశుధ్యం లేకపోవడం తీవ్ర దుర్గంధంతో ఉంటాయి. డివిజన్ మీదుగా వెళ్తున్న ప్రధాన డ్రైన్ పెద్ద కాలువను తలపిస్తున్నది. దీంతో అన్ని ప్రాంతాల్లోని డ్రైన్ల నుంచి వచ్చే మురుగునీరు గౌరీ శంకర్ పేట మీదుగా బయటకు పోతుంది. ఈ కాలువపై ఎటువంటి రక్షణ గోడ లేకపోవడంతో భరించలేని కంపుతో పాటు చిన్న పిల్లలు అటువైపు వెళ్తుంటే భయం వేస్తున్నదని స్థానికులు చెపుతున్నారు.

మంచినీరు సరేసరి:

ఈ డివిజన్‌లో మంచినీటికి కటకట తప్పడం లేదు. మంచినీరు ట్యాంకర్ల ద్వారానే అందుతుంది. ఈ ప్రాంతంలో మంచినీటి ట్యాంకు నిర్మాణం పూర్తయితే తప్పించి పరిస్థితిలో మార్పు రాదని స్థానికులు పేర్కొంటున్నారు. మంచినీటి కోసం అంతా ప్రయివేటు ఆర్‌వో ప్లాంట్‌లకు పరుగులు తీస్తున్నారు.

శ్మశానానికి వెళ్లే దారి భయపెడుతోంది...

డివిజన్ పరిధిలో శ్మశానం పక్కనున్న రహదారిపై వెత్తాచెదారం పేరుకుపోతోంది. ఆ దారి చినుకుపడితే చిత్తడిగా మారి మరో డ్రైన్‌గా తయారవుతుంది. మోకాలి లోతు నీటిలో పీటిమోగ వెళ్లేందుకు దారిన పోవాల్సి ఉంటుంది. అలాగే శ్మశానానికి ఇదే దారి అయినా కూడా సమస్యకు పరిష్కారం చూపేవారు కరువయ్యారు. ఈసారైనా సమస్యలను పరిష్కరించే నాయకుడొస్తాడేమోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలి

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అనంతలక్ష్మి

చీడిగ (ప్రతాప్‌నగర్): లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని, ముందుగా 200 మందికి ఇళ్ల పట్టాలతో పాటు ఇళ్ల నిర్మాణానికి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో రూ.3 కోట్లు మంజూరు చేశామని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పేర్కొన్నారు. చీడిగలో బుధవారం మాజీ సర్పంచ్ పితాని అప్పన్న, గృహ నిర్మాణశాఖ అధికారుల ఆధ్వర్యంలో చేపట్టిన 200 గృహ నిర్మాణాలకు సంబంధించి నిర్వహించిన శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహాల నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద పేదవాడికి ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్లను నిర్మించడమే టీడీపీ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ప్రకాష్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి బాస్కరరావు, హౌసింగ్ డీఈ నాగలక్ష్మి, ఏఈ శ్రీనివాస్, టీడీపీ నాయకులు గీసాల శ్రీను, అచ్యుతరామయ్యశర్మ, లచ్చబాబు, సూరిబాబు, బాబులు,లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



చీడిగలో ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి దంపతులు

'మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార చట్టం కింద కేసు నమోదు చేయాలి'

భానుగుడి: దళితుల పట్ల అనుచితంగా మాట్లాడిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార చట్టం కింద కేసు నమోదు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దువ్వా శేషుబాబ్జీ, నగర కార్యదర్శి పలివెల వీరబాబు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన కడప జిల్లా జమ్మలమడుగు ప్రభుత్వాసుపత్రి కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రి దళితుల వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం సిగ్గుచేటని పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా ఆయన రిజర్వేషన్ల ఉనికినే ప్రశ్నించే విధంగా మాట్లాడారన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా మంత్రిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

జిమ్నాస్టిక్స్‌లో హరిప్రియకు ప్రథమ స్థానం

కాకినాడ సిటీ: కాకినాడలోని జిల్లా క్రీడా మైదానంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీల్లో కాకినాడ శ్రీప్రకాష్ సినర్జీ కిడ్స్ స్కూలు విద్యార్థిని ముద్దాడ హరిప్రియ ప్రథమ స్థానంలో నిలిచింది. ఆమెను శ్రీప్రకాష్ విద్యా సంస్థల డైరెక్టర్ విజయప్రకాష్, చీఫ్ మెంటర్ కనకదుర్గ, కోచ్ సురేష్ అభినందించారు.

జిమ్నాస్టిక్స్‌లో విద్యాంజలి స్కూలు విద్యార్థిని సత్యరాజితకు ద్వితీయ స్థానం

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ నిర్వహించిన అంతర్ జిల్లాల జిమ్నాస్టిక్స్ చాంపియన్‌షిప్‌లో విద్యాంజలి స్కూలు విద్యార్థిని వై.సత్యరాజిత ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థానం సాధించిందని అకడమిక్ డైరెక్టర్ ఎం.జయబాబు తెలిపారు. సత్యరాజితను, ఆమెకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడిని స్కూలు కరస్పాండెంట్ వి.సీతారామరాజు, కార్యదర్శి వి.సంధ్య అభినందించారు.



వృద్ధులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది

సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు బుద్దరాజు సత్యనారాయణరాజు

భానుగుడి: వృద్ధులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు బుద్దరాజు సత్యనారాయణరాజు పేర్కొన్నారు. జాతీయ వృద్ధుల నిరసన దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం వరకు వృద్ధులు ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులు అందుబాటులో లేకపోవడంతో సంబంధిత సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణరాజు మాట్లాడుతూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు. ప్రభుత్వాల నుంచి కానీ, సంతానం నుంచి కానీ వృద్ధులకు సరైన ఆదరణ లభించట్లేదన్నారు. నిరాధారమైన వృద్ధులకు కనీస అవసరాలైన ఆహారం, ఆరోగ్యం, ఆస్తి, ప్రాణ రక్షణను ప్రభుత్వాలు కల్పించాలన్నారు. విజయవాడలో అమలుచేస్తున్న వృద్ధమిత్ర కార్యక్రమం మన జిల్లాలో కూడా అమలు చేయాలని కోరారు. వృద్ధులకు సంబంధించిన 2007 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. వృద్ధులకు ఆశ్రమాలు ఏర్పాటు చేసి నివాసాలు నిర్మించాలన్నారు. కార్యక్రమంలో వడ్డమూడి అంకరాజు, ఎన్.వెంకటరావు, పిల్లి సూరిశెట్టి, సీహెచ్ వీరవెంకటరావు, డీవీ సత్యనారాయణ, డి.రామకృష్ణ, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వృద్ధుల నిరసన దినోత్సవంలో పాల్గొన్న వృద్ధులు



ఎంపీ నరసింహం, ఎమ్మెల్యే వనమాడి సమక్షంలో టీడీపీలో చేరిన సత్తిబాబు

టీడీపీలో 200 మంది చేరిక

కార్పొరేషన్: పర్లోవపేటకు చెందిన మత్స్యకార నాయకుడు, వైసీపీ నాయకుడు రాగితి సత్తిబాబు 200 మంది అనుచరులతో బుధవారం కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. వనమాడి స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తోట నరసింహం, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు వీరికి కండువాలు వేసి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ ప్రజాదరణ నాయకులకే టిక్కెట్లు ఇచ్చామని, కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు సుంకర తిరుమలకుమార్, నాయకులు తుమ్మల రమేష్, గద్దేపల్లి దాసు తదితరులు పాల్గొన్నారు.

జన రాజకీయాలకు అవకాశం ఇవ్వండి: సీపీఐ జిల్లా కార్యదర్శి మధు

భానుగుడి: ధన రాజకీయాలకు తావు లేకుండా జనరాజకీయాలకు అవకాశం కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రజలను కోరారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన సీపీఐ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడేళ్లుగా నగరపాలక సంస్థకు పాలకమండలి లేక నగరం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు 8,9 డివిజన్లలో పోటీ చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏ పోరాటానికైనా సిద్ధమన్నారు. ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థులు గెలిస్తే ప్రజా సమస్యలను పాలకమండలిలో గట్టిగా వినిపిస్తారన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి సత్యనారాయణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ఆనంద్	లై
అంజని	నక్షత్రం
గీత్	టాయ్‌లెట్ (హిందీ)
సంగీత్	నేనే రాజు నేనే మంత్రి
దేవీస్ర్కీన్1	ఫిదా
దేవీస్ర్కీన్2	నేనే రాజు నేనే మంత్రి
దేవీస్ర్కీన్ 3	జబ్ మేరీ మీట్ సీజల్ (హిందీ)
శ్రీప్రియ	జయ జానకి నాయక
పద్మప్రియ	నేనే రాజు నేనే మంత్రి
సీ1	జయ జానకి నాయక
సీ2	జయ జానకి నాయక
మయూరి	లై
సత్యగౌరి	నిన్ను కోరి
తిరుమల	నేనే రాజు నేనే మంత్రి
వీర్‌కమల్	లై
లక్ష్మి	లై

ఇద్దరికి పాముకాట్లు

కాకినాడ క్రైం: వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు పాముకాట్లకు గురై కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాలిలా ఉన్నాయి... గండేపల్లి మండలం సూరంపాలేనికి చెందిన రాయుడు శ్రీను (30) బుధవారం పొలంలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తూ పాము కాటేసింది. దాంతో అతడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీనిని గమనించిన సహచరులు అతడిని 108 అంబులెన్సులో జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతున్నాడు. పెద్దాపురం మండలం దివిలికి చెందిన గంటా దుర్గాప్రసాద్ (13) బుధవారం పొలంగట్టుపై నడుస్తుండగా పాముకాటుకు గురయ్యాడు. దీనిని గమనించిన కుటుంబీకులు ఆ బాలుడిని జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతున్నాడు.

గ్రామాల్లో సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యం

గంగనాపల్లిలో రూ.60 లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

గంగనాపల్లి (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం గంగనాపల్లిలో రూ.60 లక్షలతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి బుధవారం శ్రీకారం చుట్టారు. వేద పాఠశాల వెనుక ఉన్న లే-అవుట్ ఖాళీ స్థలంలో డంపింగ్ పార్కు, బుల్లాబ్బాయి రెడ్డి నగర్‌లో సీసీ రోడ్డు, కలెక్టర్ తోటలో సీసీ రోడ్డు ఇరిగేషన్ కెనాల్ గట్టుపై నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 14వ ఆర్థిక సంఘం, గ్రామ పంచాయతీ, ఎన్ఆర్ఈజీఎస్ మ్యాచింగ్ గ్రాంటుతో ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. గంగనాపల్లిలో రూ.6.50 లక్షలతో నిర్మించిన రుద్రభూమిని ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో నిర్మించిన నాలుగు గృహాలను ప్రారంభించారు. మరో 35 గృహాలు త్వరలో ప్రారంభానికి సిద్ధం కానున్నాయి. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, కాకినాడ రూరల్ మండల మాజీ ఉపాధ్యక్షుడు ముమ్మిడి రాజబాబు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మట్టా ప్రకాష్‌గౌడ్, గంగనాపల్లి ఇన్‌చార్జి సర్పంచ్ అంబటి జీవన్ కుమార్, కార్యదర్శి శివప్రసాద్ పాల్గొన్నారు.



బుల్లబ్బాయిరెడ్డి కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి



వైద్యాధికారులతో సమీక్షిస్తున్న ఆర్డీవో రఘుబాబు

ఎంఆర్ టీకాల లక్ష్యాన్ని సాధించాలి

కలెక్టరేట్: మీజిల్-రుబెల్లా వ్యాధి నిరోధక కార్యక్రమాల్లో ఈ నెలాఖరు నాటికి లక్ష్యం సాధించాలని కాకినాడ ఆర్డీవో ఎల్.రఘుబాబు అధికారులను సూచించారు. బుధవారం ఆయన తన చాంబర్‌లో వైద్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాకినాడ డివిజన్‌లో తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు టీకాల లక్ష్యం 1,33,297గా నిర్ణయించామన్నారు. ఇప్పటికే 74,874 మంది పిల్లలకు టీకాలు వేసి 59శాతం పూర్తి చేశామన్నారు. ఈ నెల 20వతేదీ నాటికి 80 శాతం పూర్తి చేయాలన్నారు. సమావేశంలో వైద్య శాఖ అధికారి రాజేశ్వరి, వివిధ డివిజన్లకు చెందిన వైద్యాధికారులు పాల్గొన్నారు.



విచారణ నిర్వహిస్తున్న డీఎల్‌పీవో నాగలత

తిమ్మాపురం చెరువులో కట్టడం కూల్చివేతపై డీఎల్‌పీవో విచారణ

తిమ్మాపురం (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం పెద్ద చెరువు మధ్యలో కట్టడాన్ని కూల్చి వేసినా చర్యలు తీసుకోలేదని, అదే స్థానంలో మరలా కట్టడం నిర్మించాలని కోరుతూ డీపీవోకు కర్రి వెంకటరాజు ఇచ్చిన ఫిర్యాదుపై డీఎల్‌పీవో నాగలత తన కార్యాలయంలో బుధవారం విచారణ నిర్వహించారు. ఫిర్యాదుదారుడు, పంచాయతీ కార్యదర్శి నుంచి వివరాలు సేకరించారు. కాగా విచారణకు కేవలం ఫిర్యాదుదారుడు మాత్రమే హాజరు కావడం, దానిపై డీఎల్‌పీవో సరైన రీతిలో స్పందించక పోవడం గమనార్హం. దీనిపై డీఎల్‌పీవో నాగలత స్పందిస్తూ ఇరువర్గాల నుంచి వివరాలు తీసుకున్నామని, విచారణ నివేదికను డీపీవోకు అందజేస్తామని తెలిపారు. తదుపరి చర్యలు ఆయన తీసుకుంటారన్నారు. ఈ సమస్యపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఫిర్యాదుదారుడు వెంకటరాజు చెప్పారు.



కామిశెట్టికి ఘన నివాళి

యానాం: మాజీ మేయర్, దివంగత నేత కామిశెట్టి వేణుగోపాలరావు నాయుడు జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఫెర్రీ రోడ్డులో గల ఆయన విగ్రహానికి విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్, అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐ ఖైదాజం, ఎంఏ సిరాజుద్దీన్, మట్టపర్తి సుబ్బారావు, ఇస్మాయిల్, సమాచార శాఖాధికారి కాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గృహాల నిర్మాణం వెంటనే ప్రారంభించేలా చూడండి

గృహ నిర్మాణ సంస్థ ఏఈ శ్రీనివాసరెడ్డి



వీఆర్వోలు, పంచాయతీల కార్యదర్శులతో సమీక్షిస్తున్న శ్రీనివాసరెడ్డి

కరప: లబ్ధిదారులు వెంటనే గృహాల నిర్మాణ ప్రారంభించేలా చూడాలని గృహ నిర్మాణ సంస్థ ఏఈ ఎం.శ్రీనివాసరెడ్డి సూచించారు. హౌసింగ్ డే సందర్భంగా బుధవారం కరప తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, పంచాయతీల కార్యదర్శులతో ఆయన సమీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 2017-18, 2018- 19 ఆర్థిక సంవత్సరాలకు గాను ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో 792 మందికి గృహ రుణాలు మంజూరు చేశామన్నారు. వీరందరికీ పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చామన్నారు. రానున్న నాలుగు నెలల్లో ముహూర్తాలు లేని కారణంగా కలెక్టర్ ఆదేశాల మేరకు గృహాల నిర్మాణం ప్రారంభించేలా లబ్ధిదారులను చైతన్యపరుస్తున్నామన్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరానికి గాను మండలంలో 708 మందికి ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్‌లో రుణాలు మంజూరు చేశామన్నారు. వీరిలో 320 మంది ఇళ్లు పూర్తికాగా మిగిలినవి ఆయా దశల్లో ఉన్నాయన్నారు. పీఎంఏవై స్కీమ్‌లో 81 మందికి రుణాలు మంజూరు చేయగా ఇప్పటి వరకు 12 మంది మాత్రమే పూర్తి చేశారన్నారు. 32 ఇళ్లు ఇంకా ప్రారంభం కాలేదన్నారు. మిగిలినవి ఆయా దశల్లో ఉన్నాయన్నారు. లబ్ధిదారులందరూ త్వరితగతిన ఇళ్లను పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఈఈ ఆది సుబ్రహ్మణ్యం, డీఈ కె.నాగమణి పెనుగుదురులో పర్యటించి లబ్ధిదారులతో చర్చించారు.

ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెన్షన్ స్కీమ్ వర్తింపజేయాలి



మిలీనియం మార్చ్ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎంఈవో కృష్ణవేణి, సీపీఎస్ఈఏ సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు మునిప్రసాద్

కరప: ప్రభుత్వ ఉద్యోగులందరికీ రిటైర్మెంట్ పెన్షన్ స్కీమ్ వర్తింపజేయాలని సీపీఎస్ఈఏ సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు కె.మునిప్రసాద్ కోరారు. కరపలోని మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ 2004 సెప్టెంబరు 1వ తేదీ తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారికి రిటైర్మెంట్ పెన్షన్ రద్దు చేయడం దారుణమన్నారు. దీనిపై పోరాటం చేయడానికి తమ సంఘం సిద్ధం గా ఉందని, ఇందులో భాగంగా సెప్టెంబరు ఒకటో తేదీన మిలీనియం మార్చ్ నిర్వహిస్తామన్నారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి కొప్పుల బులికృష్ణవేణి చేతుల మీదుగా మిలీనియం మార్చ్ గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీసీపీఎస్ఈఏ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎంఏ అలీమ్, జిల్లా ఉపాధ్యక్షుడు పీవీ రమణమూర్తి, మండల శాఖ అధ్యక్షుడు సూర్యనందకుమార్, కోశాధికారి వి.అర్జున్, మహిళా కార్యదర్శులు డి.లోవకుమారి, ఎం.నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతంగా జీవించాలి

కరప: ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుని ప్రశాంతంగా జీవించాలని స్వామి శివానంద సరస్వతి సూచించారు. గొర్రిపూడి శ్రీకృష్ణసాయి మందిరం వద్ద నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. భగవద్గీత సారాంశాన్ని ప్రజలకు వివరించి ప్రసాద వితరణ చేశారు. మనగుడి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం అందిచ్చిన కంకణాలు, పసుపు, కుంకుమలను పంపిణీ చేశారు. అనంతరం ఉట్టి మహోత్సవాన్ని వేడుకగా జరిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు వనుం సత్యనారాయణ, వీర్రాఘవమ్మ దంపతులు, ఎంపీటీసీ వాసంశెట్టి సత్యవతిశ్రీనివాస్, అజయ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



మన గుడి కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న స్వామి శివానంద సరస్వతి

‘49వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి విజయానికి కృషి’

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): కమ్మ సామాజికవర్గానికి టీడీపీ తగు అవకాశాలు కల్పిస్తుందని ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపినట్టు గోళ్లమూడి అజయ్‌కుమార్ చెప్పారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ నుంచి కమ్మ సామాజికవర్గానికి అవకాశం ఇవ్వనందుకు చేపట్టిన నిరసనలతో బుధవారం టీడీపీ పెద్దలు యనమల రామకృష్ణుడు సమక్షంలో సమస్య పరిష్కారానికి నిర్వహించిన చర్చలో మాజీ ఎమ్మెల్సీ బొడ్డు భాస్కరరామారావు తదితరులు పాల్గొన్నారు. టీడీపీ నుంచి కమ్మ సామాజికవర్గానికి తగిన అవకాశాలు కల్పిస్తామని యనమల హామీ ఇచ్చారన్నారు. దీంతో 49వ డివిజన్ నుంచి తాను నామినేషన్ ఉపసంహరించుకున్నట్టు అజయ్‌కుమార్ తెలిపారు. తామంతా టీడీపీ అభ్యర్థి విజయానికి పూర్తిస్థాయిలో శ్రమిస్తామన్నారు.

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	శమంతకమణి
శ్రీవీరేశ్వర	నిన్ను కోరి
సత్య (నీలపల్లి)	ఫిదా
దేవీమహల్(తాళ్లరేవు)	నిన్ను కోరి

యానాం సమాచారం



విమాన సర్వీసును ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి నారాయణస్వామి

పుదుచ్చేరి-హైదరాబాద్ విమాన సర్వీసు ప్రారంభం

సాధారణ ప్రయాణికుడిగా మంత్రి మల్లాడి కృష్ణారావు

యానాం: కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి విమానాశ్రయం నుంచి తొలిసారిగా విమాన సర్వీసు బుధవారం ప్రారంభమైంది. హైదరాబాద్‌కు స్పైస్‌జెట్ విమానాన్ని 11.30 గంటలకు ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి తన మంత్రివర్గ సహచరులతో కలిసి ప్రారంభించారు. విమానాశ్రయానికి వచ్చిన అతిథులకు, ప్రముఖులకు పుదుచ్చేరి ఆరోగ్య, పౌర విమానయాన శాఖల మంత్రి మల్లాడి కృష్ణారావు సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి నారాయణస్వామి, ఎంపీ గోకులకృష్ణన్, మంత్రులు నమశ్శివాయ, మల్లాడి కృష్ణారావు, ఎంవోహెచ్‌ఎఫ్ షాజహాన్, కందస్వామి, కమల్‌కన్నన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ ఫరీదా, డీజీపీ రాజీవ్‌రంజన్ విమాన సర్వీసును ప్రారంభించారు. తొలిరోజు 79 సీట్లకు గాను 78 మంది ప్రయాణికులు పుదుచ్చేరి నుంచి హైదరాబాద్ వెళ్లారు. మంత్రి మల్లాడి కృష్ణారావు ఓ సాధారణ ప్రయాణికుడిగా ప్రయాణం చేశారు. పుదుచ్చేరి నుంచి గంట 10 నిమిషాల వ్యవధిలో విమానం హైదరాబాద్ చేరుకుంది.



ముఖ్యమంత్రి నారాయణస్వామి నుంచి మెడల్ అందుకుంటున్న శివగణేష్

సీఐ శివగణేష్‌కు సర్వీస్ మెడల్

యానాం: యానాం పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా చేరి అంచెలంచెలుగా ఎదుగుతూ ఇన్‌స్పెక్టర్ స్థాయికి చేరిన శివగణేష్‌కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ప్రస్తుతం యానాం కోస్టల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆయన ప్రతిభను గుర్తించి రాజీవ్ గాంధీ మెరిటోరియస్ పోలీస్ సర్వీస్ మెడల్‌కు ఎంపిక చేశారు. పుదుచ్చేరిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి నుంచి ఆయన పురస్కారం అందుకున్నారు. శివగణేష్‌కు పోలీసు శాఖ అధికారులు, యానాం ప్రముఖులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

ప్రతిభావంతులకు ఆర్థిక సహాయం



యానాం: స్థానిక శ్రీసాయి జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతిభావంతులైన ఇద్దరు విద్యార్థులకు ఫ్రాన్స్‌లో నివాసముంటున్న మద్దింశెట్టి సత్తియ్య కుమారుడు బాపన్న ఆర్థిక సహాయం చేయడానికి ముందుకొచ్చారు. ఎంపీసీ చదువుతున్న వై.లీలాలావణ్య, సీహెచ్ సాయిచందనలకు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున నగదు సమకూర్చారు. ఈ మొత్తాన్ని బాపన్న తరపున ప్రిన్సిపాల్ ఎం.లోవరాజు సమక్షంలో మాజేటి నటరాజన్ విద్యార్థులకు అందజేశారు.

పాఠశాలకు బెంచీల బహూకరణ

ఆత్రేయపురం: ఆత్రేయపురం మండలం వద్దిపర్రు ప్రాథమిక పాఠశాలకు దాతలు తమవంతు విరాళాలు అందిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అనిపే అబ్రహాం, స్వప్న దంపతులు పాఠశాలకు రూ.25వేలు విలువైన ఫర్నీచర్‌ను బహూకరించారు.

ముగిసిన సప్తాహ మహోత్సవం

ఆలమూరుఆలమూరు మండలం పెనికేరు శెట్టిబలిజ రామాలయం వద్ద నిర్వహించిన సప్తాహ మహోత్సవం బుధవారం ముగిసింది. గత వారం రోజులుగా నిరాటంకంగా భజనలు నిర్వహించారు. తెల్లవారుజామున భక్తులు రాముడి విగ్రహాన్ని ఊరేగించి గోదావరిలో నిమజ్జనం చేశారు.

• మినీ ఇంటర్వ్యూ



కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

జేమ్స్ రత్నప్రసాద్, ఎస్ఐ ఆత్రేయపురం

●కోడిపందేలు, పేకాట నిరోధించేందుకు చర్యలు తీసుకుంటున్నారా?
కోడిపందేలు, పేకాట నిర్వహిస్తున్న స్థావరాలపై దాడులు నిర్వహిస్తున్నాం. తాడిపూడిలో కోడిపందేలుపై దాడులు నిర్వహించి 20మందిని అదుపులోకి తీసుకున్నాము. వారివద్దనుంచి నగదు, కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నాం.

●అసాంఘిక కార్యకలాపాలు నిరోధించేందుకు చర్యలు చేపడుతున్నారా?
రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రాంతాలపై దృష్టి కేంద్రీకరించాం. నిఘాఉంచి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం.

●అక్రమ ఇసుక తవ్వకాలను నిరోధిస్తున్నారా?
నిబంధనల ప్రకారం ఇసుక తవ్వకాలు చేపట్టే విధంగా చర్యలు చేపడుతున్నాం. రాత్రివేళల్లో ఇసుక తరలిస్తున్న లారీలను సీజ్‌చేసి కేసు నమోదు చేశాం.

●ద్విచక్రవాహనదారులకు సూచనలందిస్తున్నారా?
మద్యంసేవించి వాహనాలు నడపరాదు, హెల్మెట్ ధరించి వాహనం నడపాలి. వాహనదారులను తనిఖీలు నిర్వహించి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం.

ఆత్రేయపురం

ఉపాధ్యాయులకు సత్కారం

ఆత్రేయపురం: ఆత్రేయపురం మండలం అంకంపాలెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరాజు, సతీష్, కామేశ్వరరావు, సుధారాణిలను సత్కరించారు. పాఠశాల నుంచి బదిలీ అయిన ఫణి, వాసుకి, సత్తిబాబు, మోహనరావు, సూర్యచంద్రం, అదృష్టంలను ఘనంగా సత్కరించారు. బుధవారం సర్పంచ్ కరుటూరి నరసింహారావు, ఎంఈవో పి.వరప్రసాదరావులు ఉపాధ్యాయులను సత్కరించి అభినందించారు.



• సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	లై
అక్షర-2	నక్షత్రం
పద్మశ్రీ	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

అస్తవ్యస్తంగా ట్రాఫిక్ సమస్య

● వాహనదారుల అవస్థ
● పట్టించుకోని పోలీసులు

రావులపాలెం రూరల్: వాణిజ్య కేంద్రంగా పేరు గాంచిన రావులపాలెం కోనసీమ ముఖద్వారం వద్ద ఆటోలు, కార్లు, రహదారి చెంతనే ఉన్న రెస్టారెంట్లు వద్ద పార్కింగ్ చేయడంతో వాహనదారులు అవస్థ పడుతున్నారు. అమలాపురం, రాజోలు, సఖినేటిపల్లి, అంతర్వేది తదితర ప్రాంతాలకు రావులపాలెం కోనసీమ ముఖద్వారం మీదుగానే వాహనాలు ప్రయాణాలు సాగిస్తాయి. పోలీసు యంత్రాంగం పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి కొత్తపేట వైపు వెళ్లే బస్సులకు తీవ్ర అంతరాయం ఏర్పడి గంటల తరబడి ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. కోనసీమ ముఖద్వారం వద్ద నుంచి జడ్పీ పాఠశాల వరకు రహదారికి ఇరుపక్కలా ఉన్న రెస్టారెంట్ల ముందు ద్విచక్ర వాహనాలు సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తున్నారు. పూల వ్యాపారులు రహదారిపై విక్రయాలు సాగిస్తున్నారు. ఆర్టీసీ ఇన్‌గేట్, సర్వీస్ రోడ్లు, తహసీల్దార్ కార్యాలయం రోడ్డులో ట్రాఫిక్ స్తంభించిపోతోంది. కొందరు యువకుల ఆగడాలతో కళాశాలల నుంచి వచ్చే బాలికలు భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టిసారించాలని పలువురు కోరుతున్నారు.



రావులపాలెం కోనసీమ ముఖద్వారం వద్ద వాహనాల రద్దీ

నూకాంబిక ఆలయానికి వెండి గడప బహూకరణ

ఆలమూరు: ఆలమూరు మండలంలోని చింతలూరు నూకాంబిక అమ్మవారి ఆలయానికి బుధవారం దాతలు వెండి గడప తొడుగులను బహూకరించారు. చింతలూరుకు చెందిన గన్ని వీరవెంకట్రావు, శాంతికుమారి దంపతులు అమ్మవారి ముఖద్వార గడపకు రూ. లక్ష విలువైన సుమారు 2 కిలోల వెండితో తయారు చేయించిన గడప తొడుగులను బుధవారం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ వైట్ల శేషుబాబు, కార్యనిర్వహణాధికారి ఆకెళ్ల భాస్కర్‌కు అందజేశారు. ముందుగా ఈ గడప తొడుగులకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అమ్మవారికి బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త అల్లంరాజు రామకృష్ణమూర్తి, దాసరి రామకృష్ణ, అల్లంరాజు శివకుమార్ భరణి తదితరులు పాల్గొన్నారు.



ఆలయానికి వెండి గడపలు బహూకరిస్తున్న దాతలు

గృహనిర్మాణాలు త్వరితగతిన చేపట్టాలి

ఆత్రేయపురం: గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసినట్టు తహసీల్దార్ వరదా సుబ్బారావు పేర్కొన్నారు. బుధవారం ఉచ్చిలి గ్రామంలో గృహనిర్మాణాలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులు ఇళ్లను నిర్మించుకోవాలన్నారు. సకాలంలో గృహాలు నిర్మించకపోతే వేరే వాళ్లకు కేటాయిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్ఐ పద్మ, వీఆర్వోలు పాల్గొన్నారు.



ఉచ్చిలిలో గృహనిర్మాణాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ సుబ్బారావు

ముద్రగడకు మద్దతుగా నిరసనలు

రావులపాలెం రూరల్: కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పించాలంటూ గోపాలపురంలో కాపు నాయకులు చీపుర్లుతో రోడ్లను ఊడ్చి నిరసన తెలిపారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ముద్రగడ పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవడం దారుణమన్నారు.

బీసీ ప్రజాప్రతినిధినైతే ప్రొటోకాల్ పాటించరా..



మట్టపర్తి సూర్యచంద్రరావు

కొత్తపేట: చట్టసభల్లో బీసీలకు చెందినవారు ప్రజాప్రతినిధులైతే ప్రొటోకాల్ పాటించరా అని జిల్లా బీసీసంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి మట్టపర్తి సూర్యచంద్రరావు ప్రశ్నించారు. బుధవారం ఆయన కొత్తపేటలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగ్గంపేటలో జరిగిన పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల విషయంలో బీసీ వర్గానికి చెందిన మండలి ఇన్‌చార్జిచైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పేరును శిలాఫలకంపై ప్రొటోకాల్ ప్రకారం వేయకుండా బీసీలను అవమానించారంటూ ఆయన విమర్శించారు. సాక్షాత్తు శాసనమండలి ఇన్‌చార్జి చైర్మన్‌గా ఉన్న రెడ్డి సుబ్రహ్మణ్యం పేరున పురుషోత్తమపట్నంలో ఒకలాగా, జగ్గంపేట అభివృద్ధి పనుల్లో ఒకలాగా ప్రొటోకాల్ పాటించారని, ఇది ప్రొటోకాల్ ఉల్లంఘనకిందకు వస్తుందన్నారు. అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఎన్టీఆర్ గృహ నిర్మాణానికి భూమిపూజ

రావులపాలెం రూరల్: ఈతకోటలో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో మం జూరైన ఇంటి నివేసిత స్థలానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈతకోటలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో వై.ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ సీహెచ్ ఉదయభాస్కర్, ఏఈ వీఎస్‌ఎస్ కృష్ణారావు, ఎంపీటీసీ సభ్యులు కముజు గణపతి పాల్గొన్నారు.

'బీసీలను మభ్యపెడుతున్నారు'

కొత్తపేట: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాపులకు రాజకీయ రిజర్వేషన్లు కాకుండా విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తామనడం బీసీవర్గాలను మభ్యపెట్టడమేనని ఏపీ బీసీ సంక్షేమసంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు విమర్శించారు. బుధవారం ఆయన జిల్లా బీసీ సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి మట్టపర్తి సూర్యచంద్రరావు స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. రాజకీయంగా రిజర్వేషన్లు లేనపుడు ఏవిధంగాను రిజర్వేషన్లు పొందే హక్కు వారికి లేదని, కులవృత్తులు ఉన్నవారే బీసీలుగా ఉన్నారని, అదీకాకుండా చాకిరీ చేసే కులాలే బీసీలుగా ఉంటారని, కాపులు చాకిరీ చేయించుకునే కులమన్నారు. సమావేశంలో బీసీ నాయకులు మన్నే నాగేశ్వరరావు, గుబ్బల వీర్రాజు, ఇళ్ల సతీష్, గుబ్బల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేసన శంకరరావు

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

కొత్తపేట: కార్పొరేషన్ రుణాల మంజూరుకు బుధవారం అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో బ్యాంకులు మూడు రోజులుగా విభజించి ఇంటర్వ్యూలు నిర్వహించేవిధంగా ఎంపీడీవో పి.వీణాదేవి ఆధ్వ ర్యంలో ఏర్పాట్లు చేశారు. మొత్తం 1178 మంది దరఖాస్తుదారులుండగా బుధవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 797మంది హాజరయ్యారు. ఇంటర్వ్యూలను మండల స్క్రీనింగ్ కమిటీ ఎంపీపీ రెడ్డి అనంతకుమారి, జడ్పీటీసీ సభ్యుడు ధర్నాల రామకృష్ణ, రెడ్డి మోహన్, కంఠంశెట్టి శ్రీను పర్యవేక్షించారు. కార్యక్రమంలో పాలూరి సత్యానందం, గుబ్బల మూర్తి, రాయుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

కొత్తపేట: కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కోలా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతిభచూపిన విద్యార్థులకు పూర్వ విద్యార్థులు సమకూర్చిన ప్రత్యేకనిధితో నగదు ప్రోత్సాహకాలను అందించారు. 1969-71లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు రూ.3లక్షలను ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా వేసి దానిపై వచ్చే వడ్డీ సుమారు రూ.25వేలను ఆయా గ్రూపుల్లో ప్రతిభచాటిన విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు. పూర్వవిద్యార్థి అయ్యగారి నరసింహమూర్తి తన తల్లిదండ్రుల పేరిన తెలుగులో ప్రతిభ చాటినవారికి రూ.5వేలునగదు పురస్కారాలను అందజేశారు. ఒకేషనల్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు స్థానిక దాతలు సమకూర్చిన రూ.7వేలు నగదును అందజేశారు. పూర్వ విద్యార్థులు కోలా బ్రహ్మసాయి సురేంద్ర, అల్లూరి భరద్వాజ్, ఇ.కులదేవ్, రాకేష్‌శర్మ, ఎస్.స్వాతి, డి.వివేక్ పేద విద్యార్థులకు ꠰ యూనిఫాంలను అందించారు. కార్యక్రమంలో పి.చిన్నారావు, బలభద్రుని శర్మ, ఏవీఎన్ బాలాజీ, ఎ.వెంకన్న, జి.సింహాద్రి, ఎ.వెంకటేశ్వరరావు, తనికెళ్ల శాస్త్రి, నరసింహం తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పకు పంచామృతాభిషేకం

ఆత్రేయపురం: అయ్యప్ప ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ర్యాలి, వెలిచేరు గ్రామాల్లోని ఆలయాల్లో స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహించారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గురువారం వెంకన్న ఆలయంలో హుండీ లెక్కింపు నిర్వహించనున్నారు.



లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

ఆత్రేయపురం: 2017-18 సంవత్సరానికి ఎస్సీ,బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు బుధవారం ఆత్రేయపురం ఎస్‌బీఐలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు, ఎంపీడీవో ఝాన్సీ, బ్యాంకు మేనేజర్, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆత్రేయపురం, ఉచ్చిలి, కట్టుంగ, వసంతవాడ, తాడిపూడి గ్రామాలకు చెందిన లబ్ధిదారులు హాజరయ్యారు. అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తునట్టు ఎంపీడీవో ఝాన్సీ తెలిపారు. గురువారం ఆత్రేయపురం డీసీసీబీ బ్రాంచిలో కాపు కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దరఖాస్తుదారులు ఒరిజినల్ అప్లికేషన్‌తో ఇంటర్వ్యూకు హాజరుకావాలని తెలిపారు.

ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి

ఆత్రేయపురం: విద్యార్థులకు ఆర్టీసీ అందజేస్తోన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డీఎం షేక్ షబ్నం పేర్కొన్నారు. బుధవారం ఆత్రేయపురం ఆర్టీసీ బస్టాండ్‌ను ఆమె సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ గురువారం నుంచి విద్యార్థుల కోసం ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉదయం రావులపాలెం నుంచి 7.30గంటలకు బయలుదేరి ఆత్రేయపురం 8గంటలకు చేరుతుందన్నారు. బొబ్బర్లంక మీదుగా 8.50గంటలకు రాజమహేంద్రవరం చేరుతుందన్నారు. తిరిగి రాజమహేంద్రవరం నుంచి సాయంత్రం 4.45 గంటలకు బయలుదేరి ఆత్రేయపురం 5.30 గంటలకు చేరుకుని రావులపాలెం 6.05గంటలకు వస్తుందన్నారు.

18న లక్ష కుంకుమార్చన

రావులపాలెం రూరల్: రావులపాలెం ముసలి రామాలయం ప్రాంగణంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో లక్ష కుంకుమార్చన శుక్రవారం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి తెలిపారు. ఉదయం 9గంటలకు అమ్మవారికి అష్టలక్ష్మీపూజ, లక్ష కుంకుమార్చన, 108 తామరపువ్వులతో శ్రీలక్ష్మీహోమం నిర్వహించనున్నట్టు తెలిపారు.

ఆంధ్రజ్యోతి

మండపేట

5

గురువారం 17/ 8/ 2017

మండపేట ׀ కపిలేశ్వరపురం ׀ రాయవరం

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

రాయవరం: గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని వెదురుపాక సర్పంచ్ కొండిపూడి సత్యప్రభ అన్నారు. బుధవారం మండలంలోని వెదురుపాక గ్రామంలో గర్భిణులు, బాలింతలకు పాలు, గుడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారం తీసుకోవాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వచ్చిన పాలు, గుడ్లను గర్భిణులు పాలింతలకు సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామాధ్యక్షుడు వాసంశెట్టి వీరాఘవులు, బి.వీరభద్రం, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



గౌతు లచ్చన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చిత్రం

ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి

మండపేట: స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న నేటి యువతకు స్ఫూర్తని మండపేట నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బెల్లపుకొండ దొరబాబు అన్నారు. మండపేటలోబుధవారం సర్దార్ గౌతు లచ్చన్న 108వ జయంతి జరుపుకున్నారు. లచ్చన్న చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు కాయల రాము, గురజాపు శ్రీను, కౌన్సిలర్ గుత్తుల గోవిందు, వీరమళ్ల శ్రీను, కోడూరి శ్రీను, వై.ప్రభాకర రావు, పిల్లి సుబ్బారావు, పెంకే గంగాధరం, సూరంపూడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల పంపిణీ

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన ఎంవీఎస్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో బుధవారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అంగర, పడమర ఖండ్రిక గ్రామాల సర్పంచ్‌లు బట్టా షణ్ముఖ శ్రీనివాస్, వంగా శ్రీనివాస్ మాట్లాడుతూ స్నేహితుడి జ్ఞాపకానికి గుర్తుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఫ్రెండ్ సర్కిల్ సభ్యులను అభినందించారు. 6 నుంచి 10వ తరగతి తెలుగు, ఇంగ్లిషు మీడియం విభాగానికి చెందిన మెరిట్ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులుగా జ్ఞాపికలు అందజేశారు. జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో వ్యాసరచన పోటీ విజేతలకు మెమొంటోలు పంపిణీ చేశారు. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో మెరిట్ సాధించిన విద్యార్థులకు ఇంజనీరింగ్‌కు సంబంధించిన పరికరాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కొండేటి నాగేశ్వర్రావు, సూరంపూడి సత్యనారాయణ, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం గుంటూరి శ్రీనివాసరావు, ఎంవీఎస్ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



అంగరలో విద్యార్థులకు బహుమతులందిస్తున్న దృశ్యం

బోరు తవ్వి వదిలేశారు

మండపేట: బోరుబావుల కారణంగా జరుగుతున్న ప్రమాదాలను అధికారులు చూస్తున్నప్పటికీ సరైన చర్యలు తీసుకోవడం లేదు. బహిరంగ ప్రదేశాలలో తవ్వి వదిలేస్తున్న బోర్ల కారణంగా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. మండలంలోని ద్వారపూడి పంచాయతీపరిధిలో గల చినద్వారపూడిలో వాటర్‌ట్యాంకు కోసం తీసిన బోరు ఏడాది కావస్తున్నా నేటికీ వినియోగంలోకి రాలేదు. బోరు కనిపించకుండా తాత్కాలికంగా సంచులు కట్టారు. ఇక్కడ ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యులనేది అధికారులు ప్రజాప్రతినిధులే చెప్పాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిత్యం చిన్నారులు ఆడుకునే బహిరంగప్రదేశం కావడం.. బోరు ఇళ్ల మధ్యలోనే ఉంది. ఇప్పటికైనా ప్రమాదకరంగామారిన బోరు మూసేయాలని చినద్వారపూడివాసులు అధికారులను కోరుతున్నారు.



అన్నదాన సత్ర భవనం ప్రారంభం

కపిలేశ్వరపురం: మండలంలోని కోరుమిల్లి వంతెన వద్ద ఇసుకరీచ్ బాట రైతులు రూ.5 లక్షలతో నిర్మించిన అన్నదాన సత్రాన్ని బుధవారం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ప్రారంభించారు. ఉచిత ఇసుక విధానంలో రీచ్ బాట నిర్వహణకు వసూలు చేసిన నిధులతో భవనాన్ని నిర్మించినట్టు నిర్వాహకులు తెలిపారు. రైతుల ఔదర్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సలాది వీరబాబు, డీసీసీబీ డైరెక్టర్ సలాది అప్పారావు, మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాస్, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సుంకర బుజ్జి, ఏఎంసీ డైరెక్టర్ మోటిపల్లి బాపిరాజు, ఇసుక బాట రైతులు, సలాది సీతారాం, కొండిశెట్టి నాగేశ్వర్రావు, సుంకర వీరన్న, వెంకట్రావు, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన సత్ర భవనాన్ని ప్రారంభిస్తున్న వేగుళ్ల



రాయవరంలో చవితి రాటముహూర్తం

రాయవరం: రాయవరం శెట్టిబలిజ రామాలయం వద్ద వినాయ చవితి ఉత్సవాలు పురస్కరించుకుని బుధవారం పందిరిరాట ముహూర్తపూజలు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 25న వినాయక చవితి పురస్కరించుకుని బస్టాండ్ సెంటర్ సమీపంలో ఉదయం 9 గంటల సమయంలో రాట ముహూర్త పూజలు నిర్వహించారు. తొలుతగా పురోహితుడు త్రినాథ్ ఆధ్వర్యంలో వినాయక పూజ నిర్వహించి రాటముహూర్తపూజలు చేసి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది 6 అడుగుల వినాయకుడు విగ్రహాన్ని ఏర్పాటుచేయడంతోపాటు పర్యావరణ పరిక్షణకు ప్రాముఖ్యం ఉండేలా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఉత్సవ కమిటీ పెద్దలు గుడాల సూరిబాబు, కాల శ్రీను, బొడ్డు ఏడుకొండలు, వనుము భీమేష్, వార్డు మెంబర్లు బొడ్డు శ్రీను, కోటవీరాఘవ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న చిత్రం

బదిలీ ఉపాధ్యయులకు వీడ్కోలు

మండపేట: మండలంలోని అర్తమూరు సత్య భాస్కర జడ్పీ హై స్కూల్‌లో పనిచేస్తూ పలువురు ఉపాధ్యాయులు ఇటీవల వేరే పాఠశాలకు బదిలీయ్యారు. వారిని గ్రామానికి చెందిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, వేంకటేశ్వరపశువిశ్వవిద్యాలయం డైరెక్టర్ పడాల సుబ్బారెడ్డి బుధవారం సత్కరించారు. అంకితభావంతో పనిచేసిన సత్తిరెడ్డి మాష్టారు ఇతర ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాల కోసం పనిచేశారని వారిసేవలను మరువలేమన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామలక్ష్మీ, తాపేశ్వరం సహకారసంఘం అధ్యక్షుడు పడాల రామకృష్ణారెడ్డి, కర్రి సత్యనారాయణరెడ్డి(జంబయ్య), చిర్ల రామన్నకాపు, తాడి శేషారెడ్డి, కాకర శ్రీను పాల్గొన్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలను ఖండించిన దళిత నేతలు

మండపేట: దళితులను అవమానపరిచే విధంగా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డి తీరుపై దళితులు మండిపడుతున్నారు. వెనకబడిన ఎస్సీ, ఎస్టీలకు ఎన్ని వసతులు కల్పించినా వారు మారడం లేదంటూ మంత్రి చేసిన వ్యాఖ్యలను మండపేట నియోజకవర్గ హర్ష యువసేన అధ్యక్షుడు గంటా భాస్కరరావు ఖండించారు. మాల మహానాడు బహుజన జిల్లా కార్యదర్శి వారా రాజశేఖర్ కూడా మంత్రి ఆదినారాయణ రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. దళితులు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి వారి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన పార్టీకి 2019లో జరిగే ఎన్నికలో దళితులు తమ సత్తాచాటుతారని వారన్నారు. మంత్రి వ్యాఖ్యలను ఖండించినవారిలో మాలమహానాడు గౌరవ అధ్యక్షురాలు పాలంగి కమల, నియోజకవర్గ మాలమహానాడు అధ్యక్షుడు మాండ్ర కృష్ణబాబు, కాలేటీ మధు, చంటి, రాజు తదితరులు ఉన్నారు.

దళితులంతా ఐక్యతతో ముందుకు సాగాలి

రాయవరం: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు గడిచిన దళితులు ఇప్పటికి సమాజంలో వివక్షకు గురౌతూనే ఉన్నారని మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు కాకర రాము అన్నారు. బుధవారం రాయవరంలో ఆయన మాట్లాడుతూ దళితులంతా ఐక్యంగా ముందుకు సాగడం ద్వారా సమాజంలో ఎదుర్కొంటున్న పరిస్థితుల నుంచి బయటపడవచ్చన్నారు. పాలకులు దళితులపై జరుగుతున్న దాడులు, వివక్షను రూపుమాపే చర్యలు తీసుకోకపోతే వచ్చే ఎన్నికల్లో దళితులంతా ఏకమై తగిన గుణపాఠం చెబుతారన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇటీవల మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలు దళితుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో దళిత నాయకులు డి.పైసాదాసు, ఎస్.సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

మండపేట: ఆలమూరు తాలుకా రైస్‌మిల్లర్ల ఆధ్వర్యంలో ప్రతిఏటా మెరిట్ విద్యార్థులకు అందించే ఉపకార వేతనాలకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను కోరుతున్నట్టు తాలుకా రైస్‌మిల్లర్స్ అధ్యక్షుడు చుండ్రు వీ.వీ.సత్యనారాయణమూర్తి తెలిపారు. ఆలమూరు, మండపేట, కపిలేశ్వరపురం మండలాల విద్యార్థులై ఉండి ఇంటర్‌లో మంచి మార్కులు సాధించి ఎంసెట్ ఫలితాల ద్వారా 2017-18లో ఇంజనీరింగ్ చదువుకునేందుకు అర్హత సాధించిన విద్యార్థులు స్కాలర్‌షిప్‌లకు అర్హులన్నారు. అర్హత కలిగిన వారు తమ దరఖాస్తులను తమ అసోసియేషన్ భవనం మండపేటలోని కార్యాలయం నందు లభ్యమవుతాయని ఆయన చెప్పారు. దరఖాస్తులను వచ్చే నెల 10తేదీ లోపుగా తమ కార్యాలయానికి అందేలా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం ట్రస్టు ద్వారా ఉపకారవేతనం పొందుతున్నవారు కూడా తమ మార్కుల జాబితాతో దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. మరిన్ని వివరాలకు ఆలమూరు తాలుకా రైస్‌మిల్లర్స్ విద్యానిధి సహాయ ట్రస్టు, మండపేట ఫోన్ 08855-232466, 234944కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్క నాటాలి

కపిలేశ్వరపురం: పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్క నాటాలని వడ్లమూరు, కేదార్లంక గ్రామాల సర్పంచ్‌లు ఆతవ సత్యవతి సాంబశివరావు, రంకిరెడ్డి సత్యవతి వెంకటేశ్వర్రావులన్నారు. ఎవెన్యూ ప్లానిటేషన్‌లో భాగంగా బుధవారం మండలంలోని వడ్లమూరు, కేదార్లంకలో నిర్వహించిన కార్యక్రమాల్లో వారు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ మనుగడకు విరివిగా చెట్టు నాటాల్సిన అవసరం ఉందన్నారు. బాధ్యతగా అందరూ చెట్లు నాటి పెంచాలని కోరారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల కార్యదర్శులు వీర్రాజు, నరసింహరావు, వెలుగు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

మండపేట

సత్యశ్రీ	లై
రాజారత్న	జయ జానకి నాయక
రాజారత్న మినీ	లై
అంబికా	జయ జానకి నాయక
సప్తగిరి	నేనే రాజు నేనే మంత్రి
సప్తగిరి మినీ	నేనే రాజు నేనే మంత్రి
కృష్ణ	...
విజయమహల్	ఫిదా
కపిలేశ్వరపురం	
అంగర:శ్రీభీమేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకట మాణిక్యాంబ	లై

కుంగిన రహదారి

మండపేట: మండలంలోని వెలగతోడు, మెర్నిపాడు మధ్య ఆర్‌అండ్‌బీ శాఖ ని ర్మించిన రహదారి వెలగతోడు తుల్యబాగ డ్రైన్ చెంతనే పొలాల వద్ద కుంగిపోయింది. ఆ రోడ్డుకు మరమ్మతులు చేసేందుకు మార్జిన్ తొలగించారు. ఇప్పటి వరకు పను లు చేయలేదు. ఆ మార్గం గుండా రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై ప్రమాదాలబారినపడుతున్నారు. తక్షణమే కుంగిన రోడ్డుకు మరమ్మతులు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



వెలగతోడు - మెర్నిపాడు మధ్య జారిపోయిన రహదారులు భవనాల శాఖ రోడ్డు

రేపు సామూహిక వరలక్ష్మి వ్రతాలు

ఐ.పోలవరం: శ్రావణమాసం శుక్రవారాన్ని పురస్కరించుకుని ఈ నెల 18న మురమళ్ల వీరేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్నట్టు ఈవో వై.సత్యనారాయణ తెలిపారు. ఆసక్తి గల మహిళలు కార్యాలయంలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టే సామూహిక వరలక్ష్మి వ్రతం పూజా కార్యక్రమంలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని చైర్మన్ జంపన బాబు పిలుపునిచ్చారు. అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

అధ్వానంగా కాల్వ గట్టు రోడ్డు

- చినుకు పడితే రోడ్డంతా బురదమయం
- తాత్కాలిక మరమ్మతులతో సరిపెడుతున్న అధికారులు

ముమ్మిడివరం: ముమ్మిడివరం-క్రాప చింతలపూడి కాల్వ గట్టు రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మాగాం-అయినాపురం కాల్వ ఎడమగట్టు రోడ్డు నగర పంచాయతీ పరిధిలో సుమారు 3 కిలోమీటర్ల మేర ఛిద్రంగా మారింది. చినుకు పడితే చాలు రోడ్డు ఛిద్రమై ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు పరిధిలో పలుచోట్ల పెద్దపెద్ద గోతులు పడటంతో నగర పంచాయతీ ఆధ్వర్యంలో తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి చేతులు దులిపేసుకున్నారు. ఈ రోడ్డులో నిత్యం క్రాప చింతలపూడి, క్రాపచింతలపూడి పాలెం, పళ్లవారిపాలెం గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. రోడ్డు అధ్వానంగా మారడంతో క్రాపచింతలపూడి ఆర్అండ్బీ రోడ్డు నుంచి చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుంది. దీనిపై నగర పంచాయతీ ఆధికారులు స్పందించి కాల్వగట్టు రోడ్డు ఆధునికీకరణకు చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.


అధ్వానంగా మారిన రహదారి

గృహాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి


పనులను పరిశీలిస్తున్న పీడీ ప్రసాద్

తాళ్లరేవు: లబ్ధిదారులు గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బీఎస్ ప్రసాద్ అన్నారు. చొల్లంగి, పటవల, నీలపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించి ప్రధానమంత్రి ఆవాజ్‌యోజన, ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా మంజూరైన గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాళ్లరేవు మండలానికి పీఎస్ఏవైలో 455 గృహాలు మంజూరు కాగా 190 గ్రౌడింగ్ అయ్యాయన్నారు. అలాగే ఎన్టీఆర్ గృహాలు 312 మంజూరు కాగా 95 శాతం గ్రౌండింగ్ అయినట్లు తెలిపారు. ప్రతి బుధవారం గృహనిర్మాణంపై హౌసింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2017-18కు సంబంధించి 300 గృహాలు మంజూరు చేయగా ప్రతిపాదనలు పంపించామన్నారు. అలాగే 2018-19కు 300 గృహాలు మంజూరు కాగా ప్రతిపాదనలు సేకరిస్తున్నట్లు తెలిపారు. డ్వామా ఏపీడీ చంద్రశేఖర్, ఏఈ శంసుద్దీనX , వర్క్ ఇనX స్పెకర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

స్వలాభం కోసమే టీడీపీలోకి 'గుత్తుల'


మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

ఐ.పోలవరం: స్వలాభం కోసమే గుత్తుల సాయి టీడీపీలో చేరారని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతిరాజు సుదర్శనబాబు ఆరోపించారు. ఐ.పోలవరంలో ఆయన స్వగృహంలో వైసీపీ మండల కన్వీనర్ పిన్నమరాజు శ్రీనురాజు అధ్యక్షతన బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుత్తుల సాయి పార్టీని వీడినా ఎటువంటి నష్టం ఉండదన్నారు. గుత్తుల సామాజిక నాయకుడు తప్పా రాజకీయ నాయకుడు కాదన్నారు. అధిష్ఠానం తగిన గుర్తింపు ఇవ్వడం లేదని సాయిచేస్తున్న ఆరోపణలు అవాస్తవం అన్నారు. పార్టీ అధినేత జగన్ 2014 ఎన్నికల్లో పార్టీ టిక్కెట్ ఇచ్చి సముచిత స్థానం కల్పించారన్నారు. ఎన్నికల అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో తాను పార్టీని నడపలేనని చెప్పడంతోనే నియోజకవర్గ కన్వీనర్‌ను మార్చినట్లు చెప్పారు. ఢిల్లీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాట్రేనికోనలో

వైసీపీ నేత గుత్తులసాయి పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరడం వల్ల పార్టీకి వచ్చిన నష్టమేదీ లేదని మండల వైసీపీ అధ్యక్షుడు నల్లా నరసింహామూర్తి అన్నారు. బుధవారం ఆయన స్వగృహంలో మండల వైసీపీ నాయకుల అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో నరసింహమూర్తి మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్, నియోజకవర్గ కోఆర్డినేటర్ పితాని బాలకృష్ణపై సాయి అసత్య ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. వైసీపీ ఏ కులానికి, మతానికి చెందినది కాదని, అన్ని కులాలు, మతాల నుంచి పార్టీ ఆవిర్భవించిందన్నారు. వైస్ ఎంపీపీ కాశి హనుమంతరావు, మాజీ ఎంపీపీ కొప్పిశెట్టి వామనమూర్తి, పాలెపు ధర్మారావు, ముదునూరి శ్రీనురాజు, ఎంపీటీసీ సభ్యురాలు మోకా చంద్రనాగరత్నం, వడ్డి శ్యాంప్రసాద్, నందికి శ్రీనివాస్, కొప్పిశెట్టి వెంకటరమణ, కొప్పిశెట్టి జ్యోతి, మోకా అప్పాజీ, వనచర్ల సత్యంశెట్టి, కముజు సర్వేష్, పిల్లి గోపి, బొక్కా చంటి, బీర జాన్, జగడం బాలయ్య పాల్గొన్నారు.

'మంత్రి వ్యాఖ్యలు దారుణం'

ముమ్మిడివరం: రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై చేసిన వ్యాఖ్యలను పలు దళిత సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ముమ్మిడివరం జడ్పీ అతిథి గృహంలో పాము రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన బుధవారం నియోజకవర్గ దళిత ఐక్యవేదిక సమావేశం జరిగింది. మంత్రి ఆదినారాయణరెడ్డి నంద్యాలలో చేసిన వ్యాఖ్యలను సమావేశం తీవ్రంగా ఖండించింది. దళితులు సరిగ్గా చదవరని, వారి దగ్గర పట్టా భూములు ఉండవని, దళితులు అభివృద్ధి చెందకపోవడానికి కారణం కూడా దళితులేనని అనడాన్ని నాయకులు తప్పుబట్టారు. తక్షణమే అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రివర్గం నుంచి ఆయనను తక్షణం బర్తరఫ్ చేయాలన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై అనుచిత వ్యాఖ్యలు పెరిగిపోయాయన్నారు. మంత్రి ఆదినారాయణరెడ్డి తక్షణం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాశి లక్ష్మణస్వామి, రేవు మల్లీశ్వరి, కుంచే వీరాస్వామి, నల్లా నరసింహమూర్తి, కాశి సుబ్బారెడ్డి, మోకా రవికుమార్, వడ్డి ఏడుకొండలు, వడ్డి గౌతమ్ పాల్గొన్నారు. అలాగే దేవరపల్లి ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన మాలమహానాడు సమావేశంలో కూడా మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. అలాగే జనిపల్లి బాలశ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన వైసీపీ ఎస్సీ సెల్ సమావేశంలో కూడా మంత్రి వ్యాఖ్యలను ఖండించారు. వైసీసీ రాష్ట్ర కార్యదర్శి పెయ్యల చిట్టిబాబు, నాయకులు కమిడి ప్రవీణ్‌కుమార్, కాట్రు అప్పారావు, బళ్ల వెర్రబ్బాయి, బుడితి సహదేవుడు, నక్కా సర్వేశ్వరరావు, కాశి రామకృష్ణ, కాశి రామచంద్రరావు, భీమవరపు విజయ్, జనిపెల్ల రమేష్‌బాబు, కాశి బాలమునికుమారి, యలమంచిలి శ్రీనివాస్, జనిపెల్ల భరత్, చీకురుమిల్లి శ్రీను, యలమంచిలి బాలరాజు, పెయ్యల బాలరాజు, నక్కా సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

ఐ.పోలవరంలో

రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులను కించపర్చే విధంగా చేసిన వ్యాఖ్యలను మాలమహానాడు నాయకులు ఖండించారు. ఐ.పోలవరం అంబేద్కర్ విగ్రహ ఆవరణలో బుధవారం మాలమహానాడు సమావేశం జరిగింది.మంత్రి పదవిలో ఉండి కనీస అవగాహన లేకుండా ఆదినారాయణరెడ్డి మాట్లాడటం సిగ్గుచేటని సమావేశంలో పలువురు నాయకులు ఆరోపించారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కిన ఇటువంటి నాయకులకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మాలమహానాడు జిల్లా కార్యదర్శి రేవు శ్రీనివాస్, పి.విజయ్‌కుమార్, సాధనాల బాబూరావు, సాధనాల విజయ్‌కుమార్, పి.తనుకులు, యు.శివరాజు, మాదేటి పండు పాల్గొన్నారు. అలాగే మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలను వైసీపీ ఎస్సీ సెల్ తీవ్రంగా ఖండించింది. తాళ్లూరి ప్రసాద్, మోకా రవి, మోర్త చిన్న, సకిలే వెంకటేశ్వరరావు, మచ్చా నాగబాబు, పులపకూర వెంకట్రావు పాల్గొన్నారు.

రుణాలను సకాలంలో చెల్లించాలి


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బృందం

తాళ్లరేవు: నిరుద్యోగులు స్వయంశక్తితో ఎదగాలని రుణాలను తీసుకుని సకాలంలో చెల్లించి బ్యాంకులకు సహకరించాలని స్టేట్‌బ్యాంక్ మేనేజర్ కోటేశ్వరరావు అన్నారు. తాళ్లరేవు స్టేట్ బ్యాంకు కార్యాలయంలో నిరుద్యోగులకు మండల స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీహెచ్. చినబాబు మాట్లాడుతూ రుణాల కోసం 586 మంది నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా 142 యూనిట్లను మంజూరు చేసిందన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు పొన్నమండ రామలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ మందాల గంగసూర్యనారాయణ, జిల్లా మోనటరింగ్/విజిలెన్స్ కమిటీ సభ్యుడు ధూళిపూడి వెంకటరమణ, సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, స్టీరింగ్ కమిటీ సభ్యులు టేకుమూడి లక్ష్మణరావు, దున్నా సత్యనారాయణ, వాడ్రేవు వీరబాబు, పులపకూర అప్పారావు, దడాల భైరవమూర్తి పాల్గొన్నారు.

గ్రాంటు రహదారికి మరమ్మతులు చేపట్టాలి

తాళ్లరేవు: పి.మల్లవరం పంచాయతీ జయప్రకాష్‌నగర్(గ్రాంటు) రహదారి నిర్మాణాన్ని చేపట్టాలని టీడీపీ నాయకుడు రాయుడు రాంబాబు బుధవారం పి.మల్లవరంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జీఎస్‌పీసీ కంపెనీ నిర్మాణంలో భాగంగా రహదారిపై బరువైన వాహనాలు వెళ్లడం వల్ల రోడ్డు పూర్తిగా దెబ్బతిందన్నారు. రహదారి పాడవడంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కంపెనీ నిర్మాణం పూర్తయిపోయినా రహదారిని మాత్రం ఎట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి రహదారి నిర్మాణాన్ని చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు

సర్పంచX కు పరామర్శ

ఐ.పోలవరం: పితృ వియోగంతో బాధపడుతున్న కేశనకుర్రు సర్పంచ్ శీలం పార్వతివెంకటరమణ కుటుంబాన్ని బుధవారం వైసీపీ నాయకులు పరామర్శించారు. శీలం వెంకటరమణ తండ్రి వీరవెంకటసత్యనారాయణ ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. ఈనేపథ్యంలో వైసీపీ మండల కన్వీనర్ పిన్నమరాజు శ్రీనురాజుతో పాటు నాయకులు పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. ఇందుకూరి రంగరాజు, ఎంపీటీసీ సభ్యుడు పితాని రామకృష్ణ, పిన్నమరాజు పెదబాబు, మోకా రవి, పొత్తూరి పెద్దఅబ్బులు రాజు, శీలం వెంకటరమణ, ఇళ్ల చంటి, యలమంచిలి వాసు ఉన్నారు.

• సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	**నేనే రాజు నేనే మంత్రి**
శ్రీకృష్ణ	**లై**

నేడు అభివృద్ధి పనులకు శ్రీకారం

సామర్లకోట: వికెరాయపురంలో గురువారం సొసైటీ భవన నిర్మాణ పనులకు హోంమంత్రి నిమ్మ కాయల చినరాజప్ప శంకుస్థాపన చేస్తారు. వ్యవసాయ శాఖ కేంద్ర సహకార బ్యాంకుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచి కుర్రా నారాయణస్వామి, సొసైటీ ప్రతినిధి పూటా వాసు పేర్కొన్నారు.

తహసీల్దార్‌కు పలువురి అభినందన

సామర్లకోట: రెవెన్యూశాఖలో విశేష సేవలందించిన సామర్లకోట తహసీల్దార్ ఎల్.శివకుమార్‌కు ప్రభుత్వ గౌరవ పురస్కారం మంత్రి కిమిడి కళావెంకట్రావు చేతుల మీదుగా అందు కోవడంపై పలువురు అభినందించారు. తహసీల్దార్ శివకుమార్‌ను కార్యాలయ సిబ్బంది, , రేషన్‌డీలర్లు అభినందించారు.


విద్యార్థులకు టైలు అందచేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు శివనాగరాజు

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

పెద్దాపురం రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధనతోపాటు విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్టు జడ్పీటీసీ సభ్యుడు సుందరపల్లి శివనాగరాజు అన్నారు. కట్టమూరు గ్రామంలోని ఎస్సీపేట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయిని మిరియాల జయశ్రీ ఆర్థిక సహాయంతో అందచేసిన టైలు విద్యార్థులకు అందచేశారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వై.కళాకుమారి, ఎంపీటీసీ సభ్యులు అడపా గంగాధరం, గుత్తుల సూర్యావతీ శ్రీనివాస్, సర్పంచ్ పుష్పరత్నం, ఉపాధ్యాయులు వీవీవీ సత్యనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయుడు కోట సత్తిబాబు, పార్టీ సత్యనారాయణ, ఎం.బాపేశ్వరరావు, తుక్కయ్య, విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహాత్ముని అడుగుజాడల్లో నడుచుకోవాలి

పెద్దాపురం రూరల్ : జాతిపిత మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడుచుకోవాలని కట్టమూరు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు వి.శంకర్ నారాయణ అన్నారు. స్థానిక మంచినీటి చెరువు వీధిలో గ్రామస్థుల సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని ఆయన బుధవారం ఆవిష్కరించారు. జడ్పీటీసీ సభ్యుడు శివనాగరాజు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి బాపూజీ అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు అడపా గంగాధరం, గుత్తుల సూర్యావతీ శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ పడాల చంటిబాబు, నెక్కంటి వాసు, తిలక్, మాసిన శ్రీరాములు పాల్గొన్నారు.



మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ

పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా

సామర్లకోట: మంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్సీల పట్ల చులకన భావంతో మాట్లాడడం ఎంత మాత్రం తగదని , దళితుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన మంత్రిని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ సామర్లకోటలో మాల మహానాడు బహుజన సమాఖ్య వేదిక రాష్ట్ర కార్యదర్శి రొబ్బి శ్యామ్‌దయాకర్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. బలుసులపేట, అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో దళితులకు తరచూ అవమానాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎస్సీలలో శుభ్రత లేదు, చదువు లేదు అని మంత్రి ప్రకటించడం మొత్తం దళిత జాతిని కాకుండా అంబేద్కర్ రాజ్యాంగాన్ని కూడా అవమానించినట్లేనని శ్యామ్ దయాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రిపై పోలీసు కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి నేతల హరిబాబు, జోను దేవా, కుంచే జగన్, రొక్కే అబ్బులు, సున్నం రవీంద్ర, కొత్తూరి సత్యనారాయణ, నవర పెద్ద, పందిరి లోవబాబు, జి.నాగబాబు పాల్గొన్నారు.



సామర్లకోట పోలీస్‌స్టేషన్ ఎదుట మాలమహానాడు కార్యకర్తల నిరసన

ఆనూరులో అగ్ని ప్రమాదం

పెద్దాపురం రూరల్ : మండలంలోని ఆనూరు గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఒక పెంకుటి ఇల్లు పాక్షికంగా దగ్ధమయింది. ఇన్‌చార్జ్ అగ్నిమాపకాధికారి డి.రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దాకే వెంకటేశ్వరరావుకు చెందిన పెంకుటిల్లులో పాత సామాన్లు నిల్వ చేశారు. అయితే ఆకతాయిలు ఇంటికి నిప్పు పెట్టడంతో పెంకుటి ఇల్లు పాక్షికంగా కాలిపోయింది. దీంతో ఇంట్లో ఉన్న సామాన్లు కాలిపోయాయి. సుమారు రూ.20 వేలు ఆస్తి నష్టం వాటిల్లింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు.

నాసిరకం పనులతో విద్యుత్ సరఫరా అస్తవ్యస్తం?

సామర్లకోట: సామర్లకోట మండలం పరిధిలో విద్యుత్ సరఫరా తీరు అస్తవ్యస్తంగా మారడంతో వినియోగదారుల అవస్థ పడుతున్నారు. తరచూ విద్యుత్ డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్లు మొరాయించడం, ఓల్టేజీ హెచ్చు తగ్గులు, అప్రకటిత విద్యుత్ కోతతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని వేట్లపాలెం, గోలివారి కొతూరు, పెద్దబ్రహ్మదేవం, బోయనపూడి, గొంచాల, అచ్చంపేట, పవర పండ్రవాడ గ్రామాల్లో విద్యుత్ సరఫరా తీరు అగమ్య గోచరంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు మండల విద్యుత్ సరఫరా తీరుపై తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని వినియోగదారులు వాపోతున్నారు. జిల్లా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని పలువురు కోరుతున్నారు.


విద్యుత్ ఫీజులు గాలిలో వేలాడుతున్న దృశ్యం

అచ్చు పుస్తకాల తరలింపులో విద్యార్థులు

సామర్లకోట: ప్రభుత్వ పాఠశాలలో అందరి విద్యార్థులకు అచ్చు పుస్తకాలు ఉచితంగా సరఫరా చేస్తున్నప్పటికీ వాటి మోత కొందరు విద్యార్థులకు భారంగా మారింది. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, రవాణా తదితర ఛార్జీలు నిమిత్తం ప్రతీ ఏటా ప్రభుత్వం పాఠశాలలకు ప్రత్యేక గ్రాంటు విడుదల చేస్తుంది. ఆ నిధులు పక్కన పెట్టి పాఠశాల పరిశుభ్రత, అచ్చుపుస్తకాల రవాణా వంటి పనులకు విద్యార్థులను ఉపయోగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సామర్లకోట మున్సిపల్ కార్యాలయం నుంచి ఒక మున్సిపల్ ఉన్నత పాఠశాలకు అచ్చు పుస్తకాల రవాణాకు అయిదుగురు విద్యార్థులను వినియోగించడం విచారకరమని పలువురు విమర్శిస్తున్నారు. ఒక వ్యాయామ ఉపాధ్యాయుడు దగ్గర ఉండి విద్యార్థులతో మున్సిపల్ కార్యాలయం నుంచి పుస్తకాలను మోయించారు.


మున్సిపల్ కార్యాలయం నుంచి అచ్చుపుస్తకాలు తరలిస్తున్న పాఠశాల విద్యార్థులు


విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేస్తున్న కౌన్సిలర్

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

పెద్దాపురం: స్థానిక 22వ వార్డు శంకరయ్యపేటలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని బుధవారం భారత సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, టైలు, ఐడీ కార్డులు పంపిణీ చేశారు. వార్డు కౌన్సిలర్ వాసంసెట్టి గంగ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతమాత సేవసంస్థ సేవలను కొనియాడారు. సేవా కార్యక్రమాలకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ వేములూరి సుధారాణి, ఉపాధ్యాయులు బద్ది కృష్ణ, భారత మాత సేవా సంస్థ అధ్యక్షుడు చింతల సత్యన్నారాయణ, లాళం సత్యన్నారయణ, ఉప్పు రాంబాబు, పిన్నింటి రాము, పుధాకర్, పండు తదితరులు పాల్గొన్నారు.


నవర గ్రామంలో ఛిద్రమైన సీసీ రోడ్డు

జేసీబీ రాకపోకలతో సీసీ రోడ్లు ఛిద్రం

సామర్లకోట: సామర్లకోట మండలం, నవర గ్రామంలో రోడ్డు విస్తరణకు వంతెన నిర్మాణాలు చేపడుతున్న ఒక కాంట్రాక్టర్‌కు చెందిన జేసీబీ ఎక్స్‌కవేటర్ రాకపోకలతో గ్రామంలోని సీసీ రోడ్డు ఛిద్రమైంది. గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా ఎక్స్‌కవేటర్ రాకపోకలు సాగించడం వలన వాహనదారులు ఇబ్బందులు పడడమే గాక పంచాయతీ రోడ్డు శిథిలమై పంచాయతీ ఆస్తులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నట్టు పలువురు వాపోతున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	లై
జయలక్ష్మి2	జయ జానకీనాయక
సత్యకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	ఫిదా
శ్రీలలిత	జయ జానకీనాయక
అరుణ	లై
వీరభద్ర	నేనే రాజు నేనే మంత్రి

'చేనేత సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది'

పెద్దాపురం: చేనేత కార్మికుల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని మున్సిపల్ చైర్మన్ సూరిబాబు రాజు అన్నారు. ఆయన బుధవారం గౌరీకాలనీలోని ముప్పన రామారావు కమ్యూనిటీ హాలులో జెట్టి రాజబ్బాయి అధ్యక్షతన జరిగిన చేనేత కులాల సంక్షేమ సంఘం సభలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు వెయ్యి రూపాయల పింఛను ప్రభుత్వం అమలు చేస్తున్నదని చెప్పారు. సంక్షోభంలో ఉన్న చేనేత పరిశ్రమ పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్టు తెలిపారు. స్థానిక బచ్చు రామమోహనరావు మాట్లాడుతూ చేనేత కులాల భవనాల నిర్మాణాలకు సంస్థ ఎంతో చేయూత నిచ్చిందని తెలిపారు. అనంతరం వంద మంది చేనేత కార్మికులకు బియ్యం పంపిణీ చేశారు. ఉత్తమ ప్రతిభ కనరిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల స్కాలర్‌షిప్‌లను అందజేశారు. కౌన్సిలర్ చల్లా సూర్యకుమారి, పేరిసెట్టి మృత్యుం జయరావు, కాకినాడ రామారావు, కూనిరెడ్డి అరుణ, జెట్టి వీరవెంకట సత్యం, యర్రా ఆదినారాయణ, బనిసెట్టి వీర వెంకట సత్యన్నారాయణ, తూతిక రాజు, పెనుమర్తి నాగప్రకాశరావు, చల్లా పాపారావు, విశ్వనాథం బసవరాజు, దోర నాగేశ్వరరావు, గోపి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.


బియ్యం పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ తదితరులు

వైవీ పాలెంలో వరలక్ష్మీ వ్రతాలు



పి.గన్నవరం రూరల్: మండలంలోని యర్రంశెట్టివారిపాలెంలో శ్రీకోదండ రామాలయం వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పలువురు మహిళలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో దుర్గావాహిని ప్రముఖ్ నాగలక్ష్మి పాల్గొని పూజా ద్రవ్యాలను ఉచితంగా అందజేశారు.

● మినీ ఇంటర్వ్యూ



3888 హెక్టార్లలో వరిసాగు

కుమార్‌బాబు, వ్యవసాయ అధికారి

● మండలంలో ఎన్ని హెక్టార్లలో వరి సాగు చేశారు?
మండలంలో 3888 హెక్టార్లలో వరిసాగు చేశారు.

● కౌలు రైతులకు ఎన్ని సాగు ధృవీకరణ పత్రాలు ఇచ్చారు?
మండలంలో 654 మందికి సాగు ధృవీకరణ పత్రాలు అందజేశాం.

● రైతుమిత్ర సంఘాలకు ఎంత రుణం అందజేశారు?
77 రైతుమిత్ర సంఘాలకు రూ.2.33 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగింది.

● రైతురథం పథకం ద్వారా ఎన్ని ట్రాక్టర్లు మంజూరయ్యాయి?
రైతురథం పథకం ద్వారా పది యూనిట్లు మంజూరైనాయి. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.2ల క్షలు సబ్సిడీ మంజూరవుతుంది.

● చంద్రన్న రైతు క్షేత్రాలకు ఏ గ్రామాలు ఎంపిక చేశారు?
శానపల్లిలంక, మడుపల్లి, మాగాం గ్రామాల్లో చంద్రన్న రైతు క్షేత్రాల ద్వారా రైతులకు శిక్షణనివ్వడం జరుగుతుంది.

● అయినవిల్లి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కొత్తపేట ఎమ్మెల్యే జగ్గిరెడ్డి, వైసీపీ నాయకులు

సోమసుందరరెడ్డి సేవలు చిరస్మరణీయం

పి.గన్నవరం రూరల్: కొత్తపేట మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత డాక్టర్ చిర్ల సోమ సుందరరెడ్డి సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, వైసీపీ పి.గన్నవరం కోఆర్డినేటర్ కొండేటి చిట్టిబాబులు పేర్కొన్నారు. బుధవారం బెల్లంపూడి శ్రీసత్యజ్యోతి కాన్వెంట్ ఆవరణలో దివంగత సోమసుందరరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో వారు మాట్లాడారు. మరో ముఖ్య అతిథి కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ తన తండ్రి పేరిట ట్రస్టు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్టు వ్యవస్థాపక చైర్మన్ అప్పన సురేష్‌నాయుడును ఈసందర్భంగా అభినందించారు.

● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	జయ జానకి నాయక
పద్మప్రియ	రైల్వే ఆంటీ
వెంకటేశ్వర	లై
శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

అంబాజీపేట:

వీరభద్ర	దువ్వాడ జగన్నాథం

సర్వసభ్య సమావేశానికి అధికారుల గైర్హాజరు

మామిడికుదురు: మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అధికారులు గైర్హాజరవడంతో కిందిస్థాయి ఉద్యోగులు హాజరయ్యారు. మూడునెలలకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరుకాకపోవడంపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఎన్నిసార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ అధికారులు హాజరుకాకపోవడంపై నిరసన తెలియజేస్తున్నారు. సర్వసభ్య సమావేశం ఎంపీపీ మద్దాల సావిత్రి అధ్యక్షతన బుధవారం జరిగింది. సమావేశంలో పలువురు ఎంపీటీసీలు జోగి రామకృష్ణ, ఆకుమర్తి సుబాషినిలు మాట్లాడుతూ ఆర్‌డబ్ల్యుఎస్ పథకం ద్వారా గ్రామాల్లో పంపిణీ చేసే తాగునీరు గత పది రోజులుగా మురికిగా వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని సమావేశం దృష్టికి తెచ్చారు. ఆర్‌డబ్ల్యుఎస్ పథకం నిర్వహణకు లక్షలు వెచ్చించినప్పటికీ ప్రజలకవసరమైన తాగునీరు పంపిణీ కావడం లేదని విమర్శించారు. పెదపట్నంలంలో పందులబెడదను నివారించి అంటువ్యాధులనుంచి కాపాడాలని ఎంపీటీసీ కోరారు. ప్రభుత్వం నీరు-చెట్టు పథకం ద్వారా కాల్వలపై నిర్మించిన వంతెనలు రైతులకు ఎవరికీ ఉపయోగపడేవిధంగా నిర్మించలేదని, ఇష్టానుసారం స్వప్రయోజనాలకోసం నిర్మించారని కొమరాడ ఎంపీటీసీ సభ్యుడు యాండ్ర వీరబాబు ఆరోపించారు. నగరం ఎంపీటీసీ సభ్యుడు నీతిపూడి గణేష్‌బాబు మాట్లాడుతూ నగరంలో గెయిల్ ద్వారా మంజూరైన నిధులతో ఇంటింటికీ తాగునీరు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామని, అది ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదని, నిధులు మురిగిపోయే ఆస్కారం ఉందని, వెంటనే పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సమావేశం ద్వారా కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ విత్తనాల మాణిక్యాలరావు, వైస్‌ఎంపీపీ జీవీ సత్యనారాయణ, ఎంపీడీవో జి.రామశివాజీ, తహసిల్దార్ బి.చిన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.



మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మద్దాల సావిత్రి



అంబాజీపేటలో మానవహారం నిర్వహించిన కాపులు

కాపుల మానవహారం

అంబాజీపేట: కాపులకు ఇచ్చిన హామీల కోసం ముద్రగడ పాదయాత్ర చేపడుతుంటే దాన్ని అణిచివేయడంపై కాపు నాయకులు మండిపడ్డారు. నాలుగు రోడ్ల జంక్షన్లో మానవహారం నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాపు ఉద్యమ నాయకులు కల్వకొలను తాతాజీ మాట్లాడుతూ కాపులకు ఇచ్చిన హామీ హామీలన్నింటిని నెరవేర్చే వరకూ ఉద్యమం ఆగదన్నారు. అనంతరం ఇసుకపూడి గ్రామం నుంచి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శిరిగినీడి వెంకటేశ్వరరావు, పత్తి దత్తుడు, ఘైపాల తాతాజీ, గాదె నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

ముద్రగడ పాదయాత్రకు అనుమతినివ్వాలి

మామిడికుదురు: కాపు ఉద్యమనేత ముద్రగడ చేపట్టిన పాదయాత్రకు అనుమతినివ్వాలంటూ కాపు జేఏసీ నాయకులు బుధవారం రాత్రి ఈదరాడలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. టీడీపీ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో యెరుబండి సూరిబాబు, జక్కంపూడి వాసు, తోరం భాస్కర్, వర్ధినేని రాము, పోతు కాశీ, బండారు కాశీ, యెరుబండి చిట్టికాపు, తులా ఆది, యెరుబండి భాను, వలవల పెద బాబు తదితరులు పాల్గొన్నారు.



ఈదరాడలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కాపు జేఏసీ నాయకులు



పి.గన్నవరం రూరల్ త్రీరోడ్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న మాలల జేఏసీ నాయకులు

గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

మామిడికుదురు: గ్రామీణ తపాలా ఉద్యోగులు బుధవారం నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఆలిండియా స్థాయిలో 2.63 నిరవధిక సమ్మె చేస్తున్నారని సంబంధిత ఉద్యోగులు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎస్‌ఎస్‌వీ శ్రీనివాస్, కె.లక్ష్మణమూర్తి, ఎం.బాలయోగి, వై.వీరభద్రరావు, జి.శ్రీనివాస్, పి.రామకృష్ణ, కె.వెర్రియ్య, సుమలత, కె.చిట్టిబాబులు పాల్గొన్నారు.

ఘనంగా గౌతు లచ్చన్న జయంతి

అంబాజీపేట: స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని సెంటర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లచ్చన్న చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బొంతు పెదబాబు, సొసైటీ అధ్యక్షుడు గణపతి వీరరాఘవులు, ఎంపీటీసీ కోమలి అనంతలక్ష్మి, జైగౌడ్ జాతీయ ఉద్యమ అధ్యక్షుడు పార్థుగౌడ, కల్వకొలను తాతాజీ, యానగ రాము, యాగన మణికంఠ, అత్తిలి పరమేష్, యాగన నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి

పి.గన్నవరం రూరల్: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని మండల మాలల జేఏసీ నాయకులు డిమాండు చేశారు. పి.గన్నవరం త్రీరోడ్ సెంటర్‌లో దళితులపై మంత్రి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం రాస్తారోకో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి లంకల గన్నవరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం కులాల మధ్య చిచ్చుపెడుతోందన్నారు. ఆయా కార్యక్రమాల్లో మాలల జేఏసీ నాయకులు కోట రామ్మోహనరావు, పమ్మి అర్జునరావు, కోట రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేటలో: మంత్రి ఆదినారాయణరెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అంబాజీపేట సెంటర్‌లో ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. వైసీపీ నాయకుడు కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ దళితులను కించపరి చేలా మాట్లాడిన ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నల్లి డేవిడ్ రాజు, పార్టీ నాయకులు నాగవరపు నాగరాజు, పులిదిండి ఏడుకొండలు, కొర్లపాటి కోటబాబు, ఘైలా ఆనందరావు, ఎం.ఎం.శెట్టి, సుదాబత్తుల రాము, గాడా గణేష్, కొండేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అంబాజీపేటలో మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వైసీపీ నాయకులు

మామిడికుదురులో: జమ్ములమడుగులో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్సీలపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ దళిత సంఘాలు బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎస్సీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండు చేశారు. మంత్రి దిష్టిబొమ్మతో స్థానిక సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు శవయాత్ర నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బత్తుల జనార్దన్, నీతిపూడి చంద్రరావు, భూపతి వెంకటపతి, ఎస్ఎస్ఆర్ భూపతి, కలిగితి పల్లంరాజు, కారుపల్లి శ్రీనివాసరావు, గెద్దం వెంకటేశ్వరరావు, రొక్కం వెంకట్రావు, పిల్లి శ్రీనివాస్, యూవీవీ సత్యనారాయణ, నూటికుర్తి సత్యనారాయణ, ఆకుమర్తి రామకృష్ణ, దళిత నాయకులు పాల్గొన్నారు.



మామిడికుదురులో ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా శవయాత్ర నిర్వహిస్తున్న ఎస్సీ నాయకులు

తేలిన లెక్క

టీడీపీ అభ్యర్థులకు బి-ఫారాలు అందజేత

పెండింగ్ అభ్యర్థులకు స్థానాలు కేటాయింపు

మొత్తంగా 39 డివిజన్లలో టీడీపీ పోటీ

కాకినాడ సిటీ: కాకినాడ నగర పాలక సంస్థలో జరిగే ఎన్నికల్లో అధికార టీడీపీ 39 స్థానాల్లో పోటీకి దిగింది. ప్రస్తుతం కార్పొరేషన్‌లో 48 డివిజన్లకు ఎన్నిక జరగనుంది. భాగస్వామ్య పార్టీ బీజేపీకి టీడీపీ 9 స్థానాలు కేటాయించింది. ఇప్పటికే బీజేపీ ఆ పార్టీకి చెందిన అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. టీడీపీ వ్యూహాత్మక ఎత్తుగడలో భాగంగా 5 స్థానాలకు అభ్యర్థుల పేర్లు కేటాయించలేదు. బుధవారం 5గురికి కేటాయించింది. మంగళవారం రాత్రి ప్రతిపక్ష వైసీపీ అభ్యర్థులకు సీట్ల కేటాయింపులో గందరగోళం నెలకొంది. గ్రూపుల మధ్య వర్గ పోరు చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి చర్చల అనంతరం అభ్యర్థుల జాబితాను వైసీపీ విడుదల చేసింది. పెండింగ్‌లో ఉంచిన 5స్థానాలను టీడీపీ బుధవారం ప్రకటించింది. మొదట ఆ పార్టీ 34 స్థానాలను ప్రకటించింది. పెండింగ్ అనంతరం 5 స్థానాల్లో సమర్థ అభ్యర్థులను బరిలో దించింది. దీంతో 39 స్థానాలకు టీడీపీ అభ్యర్థులు బరిలో ఉన్నారు.


టీడీపీ అభ్యర్థులకు బీఫారం అంజేస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, ఎమ్మెల్యేలు కొండబాబు, వేగుళ్ళ జోగేశ్వరరావు

బి- ఫారాలు అందజేత

నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం పూర్తికావడంతో పోటీచేసే అభ్యర్థుల జాబితాను టీడీపీ విడుదల చేసింది. ఎమ్మెల్యే వనమాడి కొండబాబు స్వగృహంలో అభ్యర్థులకు బి-ఫారాలు అందజేశారు. దీంతో వనమాడి స్వగృహం కోలాహలంగా మారింది. శాసన మండలి ఇన్‌చార్జ్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, తదితరుల సమక్షంలో ఎమ్మెల్యే వనమాడి బరిలో నిలిచిన టీడీపీ అభ్యర్థులకు బి ఫారాలు అందజేశారు. దీంతో గురువారం నుంచి పూర్తి స్థాయిలో టీడీపీ అభ్యర్థులు డివిజన్ల వారీగా ప్రచార బరిలో దిగనున్నారు.

ప్రజలకు సేవ చేసే అభ్యర్థులకు కాంగ్రెస్ టిక్కెట్లు

కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు

కార్పొరేషన్: ప్రజలకు సేవ చేసే అభ్యర్థులకే కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు ఇచ్చామని కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో అభ్యర్థులకు బి.ఫారాలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున 17 డివిజన్లకు ఎంపిక చేసిన అభ్యర్థులకు కండువాలు కప్పి బి.ఫారాలు అందజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పంతం నానాజీ మాట్లాడుతూ వ్యాపారాలు, భూకబ్జాలు చేసేవారు కాకుండా ప్రజలకు సేవ చేస్తామని ముందుకు వచ్చిన అభ్యర్థులకే కాంగ్రెస్ టిక్కెట్లు ఇచ్చామన్నారు. గత పదేళ్లలో పార్టీ అధికారంలో ఉండగా కౌన్సిలర్లు, కార్పొరేటర్లు తమ విధులు పూర్తిగా నెరవేర్చలేదన్నారు. కార్పొరేటర్‌గా గెలుపొందేవారు ఉదయం పారిశుధ్యం దగ్గర నుంచి మురికికాలువ శుభ్రత, తాగునీటి సరఫరా, సాయంత్రం వీధి లైట్లు వరకు అన్ని విధులు పర్యవేక్షించాలన్నారు. ప్రజలకు కావల్సినవి దగ్గరుండి చూడాలి అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బోనం భాస్కర్, తూము బన్ను, ఆకుల వెంకటరమణ, కొప్పాటి గోపాలకృష్ణ, సిరంగు శ్రీనివాస్, కంభం రాజబాబు, దూసర్లపూడి వెంకటేశ్వరరావు, బొల్లంరెడ్డి రవిరాజా, రమణ తదితరులు పాల్గొన్నారు.

బరిలో కాంగ్రెస్ అభ్యర్థులు వీరే..

కాకినాడ కార్పొరేషన్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులకు బుధవారం బి.ఫారాలు అందజేశారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పల్లంరాజు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పంతం నానాజీ, కాంగ్రెస్ బీసీ రాష్ట్ర సెల్ చైర్మన్ నులుకుర్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధే అజెండాయే ప్రచారంగా ప్రజల్లోకి వెళ్లాలన్నారు. కాంగ్రెస్‌కి ప్రజల్లో ఓటు బ్యాంక్ ఉందని, ఈ ఎన్నికల్లో అభ్యర్థులు విజయం సాధించాలన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులు వీరే... 1వ డివిజన్-తుమ్మల సత్య అనంతలక్ష్మి, 2వ డివిజన్- పిల్లి యుగ్మావతి, 9వ డివిజన్-కడియాల శ్రీనివాసరావు 11వ డివిజన్-బలగా నాగమణి, 13వ డివిజన్-కొప్పిశెట్టి సోమశేఖర్, 16వ డివిజన్-కోనాడ పద్మావతి, 22వ డివిజన్-మట్టా సత్యనారాయణ, 23వ డివిజన్-రామదేవు జ్యోతి భవాని, 24వ డివిజన్-బత్తిన లలిత, 31వ డివిజన్-కంభం ఇందిర, 32వ డివిజన్-మహ్మద్ షాహీసుల్తానా, 35వ డివిజన్-రేలంగి సత్యనారాయణరావు, 38వ డివిజన్-పిల్లి కమలాదేవి, 39వ డివిజన్-మురుకూరి రామలక్ష్మి, 46వ డివిజన్-మదిర సాయిప్రకాష్, 47వ డివిజన్-పిట్టా ప్రసన్నకుమారి, 50వ డివిజన్-పిల్లి సతీష్

బీజేపీకి సంకటంగా.. టీడీపీ రెబల్ అభ్యర్థులు



భానుగుడి: పిల్లికి చెలగాటం.. ఎలక్కి ప్రాణ సంకటంగా మారినట్లుంది.. బీజేపీ పరిస్థితి. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో పొత్తులో భాగంగా టీడీపీ బీజేపీకి 9 డివిజన్లు కేటాయించింది. 41వ డివిజన్ బీజేపీ అభ్యర్థి గోడి సత్యవతికి తప్ప మిగతా 8 డివిజన్లలో టీడీపీ రెబల్ అభ్యర్థుల తలపోటు తప్పదేమోనని బీజేపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 9వ డివిజన్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు యెనిమిరెడ్డి మాలకొండయ్య బరిలో ఉండగా ఆయనకు ప్రత్యర్థిగా వైసీపీ అభ్యర్థి కంపర రమేష్ పోటీలో ఉన్నారు. ఈ డివిజన్ నుంచి టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన 7వ డివిజన్ మాజీ ప్రజాప్రతినిధి సీకోటి అప్పలకొండ నామినేషన్ ఉపసంహరించుకోలేదు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉంటున్నట్టు ప్రచారం జరుగుతోంది.5వ డివిజన్‌లో ముగ్గురు, 4వ డివిజన్‌లో ఒక్కరు టీడీపీ తరపున నామినేషన్లు విత్‌డ్రా చేసుకోకుండా స్వతంత్రులుగా బరిలో ఉన్నట్టు బీజేపీ నేతలు చెబుతున్నారు. 29, 35, 36, 39,47 డివిజన్లలో కూడా టీడీపీ నుంచి నామినేషన్లు వేసిన వారు డివిజన్‌కు ఇద్దరు, ముగ్గురు ఉండగా ఏదో ఒక్కరో ఇద్దరో విత్‌డ్రా చేసుకున్నారు తప్ప అన్ని డివిజన్లలో.. ఆ పార్టీ అభ్యర్థులు బరిలో ఉన్నట్టు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేటుకూరి సూర్యనారాయణరాజు తెలిపారు. రెబల్స్ ప్రభావం ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతుందనే అనుమానాలు ఆ పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై టీడీపీ నాయకులకు ఫిర్యాదు చేస్తామన్నారు. రెబల్స్‌ను బరిలోంచి తప్పించి టీడీపీ, బీజేపీ అభ్యర్థుల విజయానికి కృషి చేసేలా టీడీపీ శ్రేణులను సమాయత్తం చేయాలని సూచించారు. కేవలం పొత్తు నేపథ్యంలోనే బీజేపీకి సీట్లు ఇవ్వడంవల్ల తమ రాజకీయ భవిష్యత్ దెబ్బతింటోందని టీడీపీ నేతలు వాపోతున్నారు. పట్టు పట్టి మరీ తీసుకున్నాక.. ఇలా జరిగిందేమిటని...ఏం చేయాలో పాలుపోక బీజేపీ నేతలు తలలు పట్టుకుంటున్నారు.


అభ్యర్థులకు బీఫారాలు అందజేస్తున్న వైసీపీ నేతలు

అన్నివర్గాలకు ప్రాధాన్యమిచ్చాం!

అసమ్మతివాదులు పార్టీ విజయంలో కీలకపాత్ర పోషిస్తారు

కాపులకు పెద్దపీట వేశాం: వైసీపీ నేత ధర్మాన ప్రసాదరావు

కాకినాడ (ఆంధ్రజ్యోతి): కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో తమ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థుల విషయంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యమిచ్చామని వైసీపీ నేత ధర్మానా ప్రసాదరావు తెలిపారు. 48 స్థానాల టికెట్ కేటాయింపు విషయంలో కాపులకు పెద్ద పీట వేశామని వెల్లడించారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న కార్పొరేటర్ అభ్యర్థులు గురువారం బీ-ఫారాలు సమర్పించడానికి గరువారం చివరి రోజు కావడంతో, అసమ్మతికి తావివ్వకుండా సమపాళ్లలో బీఫారాలు జారీ చేశామన్నారు. కాకినాడ సరోవర్ పోర్టికోలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఈ మేరకు తాము తీసుకున్న నిర్ణయాలను వివరించారు. నగరంలో పెద్దలు, మేధావులు, పార్టీలో స్థానిక సీనియర్ నేతలు, ప్రముఖులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం, వివిధ వర్గాల నుంచి అభిప్రాయ సేకరణ తర్వాత తాము అభ్యర్థుల ఎంపిక చేశామన్నారు. స్థానిక సంస్థల బలోపేతానికి, నగర అభివృద్ధికి అహర్నిశలు కష్టపడి పనిచేస్తారనే నమ్మకం కుదిరాకే 48 మందికి బీఫారాలిచ్చామన్నారు. 17 మంది కాపులకు టికెట్లిచ్చి ఆ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశామన్నారు. నగరంలో అత్యధిక శాతం ఉన్న ఓటర్లను దృష్టిలో ఉంచుకుని మత్స్యకార వర్గం నుంచి వాడబలిజ, జాలరి, అగ్నికులక్షత్రియ తెగలకు చెందిన 11 మందికి సీట్లు ఇచ్చామన్నారు. తూర్పు కాపు 2, బీసీల్లో శెట్టి బలిజకు 4, సగర తెగ నుంచి ఒకరికి, రెడ్డిక తెగ నుంచి ముగ్గురికి, మొత్తంగా బీసీలకు 9 సీట్లు ఇచ్చామమన్నారు. కమ్మ సామాజిక వర్గానికి 2, ఎస్సీలకు రిజర్వ్ చేసిన 4, ఎస్టీకి 1, వైశ్యా వర్గానికి 1, ముస్లింలకు 1 ఇలా 48 మందికి సీట్లు ఇచ్చామన్నారు. టికెట్ కేటాయింపు విషయంలో ఏకాభిప్రాయం వచ్చాకే నిర్ణయం తీసుకున్నామన్నారు. అధికార పార్టీ రాష్ట్రంలో పగ్గాలు చేపట్టి మూడున్నర ఏళ్ల తర్వాత కార్పొరేషన్ ఎన్నికలకు కోర్టు ఆదేశాలతో ముందుకు వచ్చిందని, కోర్టు తీర్పు ఇవ్వకపోతే ఇప్పటికీ ఎన్నికలు జరిగేవి కాదన్నారు. ప్రజావిశ్వాసం కోల్పోయిన టీడీపీ ఎన్నికలంటే భయపడుతోందన్నారు. కార్పొరేషన్ పాలక వర్గం ముగిశాక ఆరు నెలల్లోగా ఎన్నికలు జరిపించాల్సిన టీడీపీ ప్రభుత్వం ఎప్పటికపుడు దాటవేత వేస్తూ వచ్చిందన్నారు. ఫలితంగా కేంద్రం ఇచ్చిన స్మార్ట్ సిటీ ఈ నగరానికి ఎందుకు పనికిరాకుండా పోయిందని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి స్థానిక సుపరిపాలనపై నమ్మకం లేదన్నారు. అందుకే దాటవేత ధోరణి అవలంబిస్తోందన్నారు. విలేకరుల సమావేశంలో బొత్స సత్యనారాయణ, ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డి, చలమలశెట్టి సునీల్, ఎమ్మెల్సీ పిల్లి సుభాష్ చంద్రబోస్, జడ్పీ మాజీ చైర్మన్ వేణు, ముత్తా శశిధర్, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు

గుమ్మరేగుల్లో కొవ్వొత్తుల ర్యాలీ

రౌతులపూడి: కాపు రిజర్వేషన్లు కోరుతూ గుమ్మరేగుల గ్రామంలో కాపు కులస్తులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జేఏసీ మండల అధ్యక్షుడు కూరగాయల వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో తిరుగుతూ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో బలిజ, ఒంటరి కులస్తులు పాల్గొన్నారు.





వంతాడ మైనింగ్ వద్ద ఆందోళన చేస్తున్న లిబరేషన్, వ్యవసాయ కూలీ సంఘం నేతలు

వంతాడ మైనింగ్ యార్డు వద్ద లిబరేషన్ ఆందోళన

ప్రత్తిపాడు: మండలంలోని వంతాడ మైనింగ్ యార్డు వద్ద బుధవారం సీపీఐ(ఎం ఎల్) లిబరేషన్, గిరిజన సంఘం కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. ఆంధ్రా మైనింగ్ కంపెనీలో ప్రొక్లైనర్ క్లీనర్‌గా పనిచేస్తున్న వనుగుల సతీష్‌చంద్ర అదృశ్యానికి కంపెనీ బాధ్యత వహించాలని వారు యార్డు వద్ద ఆందోళన నిర్వహించి లారీలను అడ్డుకున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లిబరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఐ ఎం.అశోక్ మాట్లాడుతూ రెండు రోజుల్లో దర్యాప్తు జరిపి సతీష్‌చంద్ర ఆచూకీ తెలుసుకుంటామని తెలిపారు. ఈ ఆందోళనలో గిరిజన సంఘం అధ్యక్షుడు రేచుకట్ల సింహాచలం, వ్యవసాయ కూలీ సంఘం జిల్లా కార్యదర్శి మానుకొండ లచ్చబాబు, లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏగుపాటి అర్జునరావు, పోదురుపాక యువజన సంఘం నాయకుడు లోవబాబు, ఇరటా వీరబాబు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యంపై ఫిర్యాదు



ప్రత్తిపాడు: మండలంలోని పోదురుపాక గ్రామానికి చెందిన వనుగుల సతీష్‌చంద్ర అనే యువకుడు అదృశ్యమయ్యాడు. మైనింగ్ కంపెనీలో ప్రొక్లైనర్ క్లీనర్‌గా పనిచేస్తున్న సతీష్‌చంద్ర నాలుగు రోజుల నుంచి అదృశ్యమైనట్లు కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు బుధవారం పోలీసులు తెలిపారు.



శ్రీకృష్ణుని విగ్రహంతో నిమజ్జన ఊరేగింపు నిర్వహిస్తున్న రాజస్థాన్ మహిళలు

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుని నిమజ్జన వేడుకలు

ఏలేశ్వరం: కృష్ణాష్టమి ముగింపు, నిమజ్జన వేడుకలు బుధవారం ఏలేశ్వరంలో ఘనంగా నిర్వహించారు. రాజస్థాన్ రాష్ట్రం నుంచి వ్యాపారాల నిమిత్తం ఏలేశ్వరం వచ్చి స్థిరపడిన మార్వాడీలంతా తమ కుటుంబీకులతో కలిసి మూడు రోజుల పాటు పూజలందుకున్న శ్రీకృష్ణుని విగ్రహాన్ని పట్టణంలో ఊరేగించారు. అనంతరం తమ సంప్రదాయం ప్రకారం స్వామి వారి విగ్రహాన్ని అప్పన్నపాలెం సమీపంలో గల ఏలూరు నదిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో బట్టా మల్లిబాబు, ఒమ్మి కృష్ణ, అశోక్, సతీష్, మహేంద్ర, జీతు, చున్నీలాల్, పార్వతిదేవి, మంజుదేవి, సుందరదేవి, జమునదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ, బీసీ, కాపు రుణాల ఇంటర్వ్యూలు

ప్రత్తిపాడు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు రుణాలకు సంబంధించి బుధవారం నుంచి మండలంలో అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో వి.రామకృష్ణ, ఈవోఆర్డీ సుబ్రహ్మణ్యం, ఎస్‌బీఐ మేనేజర్ బృందం ఇంటర్వ్యూలు నిర్వహించింది. దాదాపుగా 50 మంది వరకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.



• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	లై
జయశ్రీ	నేనే రాజు నేనే మంత్రి

కత్తిపూడి:

సత్యనారాయణ	లై

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు



ముద్రగడను కలిసిన ప్రత్తిపాడు మండల కాపులు

ముద్రగడను కలిసిన ప్రత్తిపాడు మండల కాపులు

ప్రత్తిపాడు: కాపులను బీసీల్లో చేర్చాలని ఉద్యమిస్తున్న కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభానికి మండలానికి చెందిన పలువురు కాపులు బుధవారం కలిసి సంఘీభావం తెలిపారు. ఆయనకు బంకు శ్రీను, ధర్మవరం కాపు నాయకులు చక్కపల్లి సత్తిబాబు, చల్లా సత్యనారాయణ తదితరులు మద్దతు పలికారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతులు ఇవ్వాలని నినాదాలు చేశారు.



రామాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

రామాలయం ప్రారంభం

శంఖవరం: మండలంలోని గౌరంపేట పంచాయతీ పరిధి ఎమ్‌జెపురంలో వైసీపీ కోఆర్డినేటర్ పర్వత పూర్ణచంద్రప్రసాద్ బుధవారం రామాలయాన్ని ప్రారంభించారు. ఇటీవల గ్రామస్థుల సాయంతో నిర్మించిన ఆలయాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూజలు నిర్వహించి ఆలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఈగల అప్పారావు, రామిశెట్టి ఏసుబాబు, ఆర్.వెంకటరమణ, మహేష్, వెంకటేశ్వరరావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీను

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

శంఖవరం: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు కృషి చేయాలని ఎంపీడీవో మల్లపురెడ్డి శ్రీను పంచాయతీ అధికారులను ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలో అన్ని గ్రామాలను బహిరంగ మలవిసర్జనలేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్మాణాలు జరిగేలా కృషి చేయ్యాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రాజేష్, నాగేశ్వరరావు, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.



లింగంపర్తిలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల

టీడీపీ ప్రభుత్వంతోనే

గ్రామాల అభివృద్ధి సాధ్యం

ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల

ఏలేశ్వరం: టీడీపీతోనే గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధ్యపడుతుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. బుధవారం ఆయన లింగంపర్తి గ్రామంలో పర్యటించారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆర్‌డీఎఫ్ నిధులతో గ్రామంలోని తిరుమలరౌతువారి వీధిలో చేపట్టనున్న ప్రధాన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే వరుపుల శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అయిల సత్యవతి, జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు, సర్పంచ్ కీలు విజయలక్ష్మి, ఉపసర్పంచ్ ఎస్‌జివి సుబ్బరాజు, విరోదుల రాంబాబు, బొండు వీరబాబు, పి.బాబూరావు, మొగిలిశెట్టి త్రిమూర్తులు, కురువేళ్ల గుర్రాజు, గెడ్డం నూకాపతిరావు, నూకతాటి ఈశ్వరుడు, శ్రీరామచంద్రమూర్తి తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కార విద్యార్థులకు సత్కారం

ఏలేశ్వరం: ఏలేశ్వరం భాష్యం ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు కొత్త సుభద్రాదేవి, డి.భాగ్యసురేఖ పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమస్థానం సాధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభా పురస్కార అవార్డులు అందుకున్నారు. ఈసందర్భంగా బుధవారం భాష్యం విద్యా సంస్థల ప్రాంగణంలో నిర్వహించిన అభినందన సభలో ప్రిన్సిపాల్ లోకేశ్వరరావు, హెచ్‌ఎం ఉషారాణి, ఉపాధ్యాయుల బృందంతో కలిసి ప్రతిభా అవార్డులు అందుకున్న వారిని సత్కరించి అభినందించారు. ప్రభుత్వం ఉచితంగా మంజూరు చేసిన ట్యాబ్‌లను విద్యార్థులకు అందజేశారు. భవిష్యత్‌లో మరిన్ని ఫలితాలు సాధించి ఉన్నత విద్యా శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.



ప్రతిభా పురస్కార విద్యార్థినిలకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్, హెచ్‌ఎం

వైసీపీ నవరత్నాల పథకానికి ఆదరణ

ప్రత్తిపాడు: వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్నాల పథకానికి ప్రజాదారణ పెరుగుతోందని ఆపార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి పర్వత శ్రీపూర్ణచంద్రప్రసాద్ చెప్పారు. మండలంలోని ధర్మవరంలో బుధవారం కళాకారుడు సానా నూకరాజునాయుడు స్వగృహం వద్ద పర్వత మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తమ పార్టీకి అనూహ్య ఆదరణ లభిస్తున్నదన్నారు. తాము అధికారంలోకి వస్తే నవరత్నాల పథకాలు అమలు చేస్తామని జగన్ చెప్పడం పెరుగుతున్న ప్రజాదరణకు కారణమన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో గడపగడపకు వైసీపీ కార్యక్రమాన్ని అన్నవరం, ధర్మవరం, ప్రత్తిపాడు తదితర గ్రామాల్లో నిర్వహించాల్సి ఉందని పర్వత తెలిపారు. నియోజకవర్గంలో గడపగడపకు వైసీపీ విజయవంతమైందన్నారు. సమావేశంలో స్థానిక సొసైటీ అధ్యక్షుడు జువ్వల చినబాబు తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న పర్వత ప్రసాద్

'మంత్రి ఆదినారాయణరెడ్డిని అరెస్టు చేయాలి'

పిఠాపురం: దళితులను కించపరిచే విధంగా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని అరెస్టు చేయాలని దళితహక్కుల పోరాటసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచే అంజిబాబు డిమాండ్ చేశారు. పిఠాపురం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రతిభతో పైకి వస్తున్న దళితులను అవహేళన చేసే విధంగా మంత్రి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. మంత్రిపై తక్షణం ఎస్సీఎస్టీ అట్రాసిటీస్ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

మద్యం షాపు ఏర్పాటుకు నిరసనగా రాస్తారోకో



బ్రాందిషాపు ఏర్పాటును వ్యతిరేకిస్తూ రాస్తారోకో నిర్వహిస్తున్న మహిళలు, స్థానికులు

గొల్లప్రోలు: పట్టణం శివారులోని మార్కెట్‌యార్డు సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటుకు జరుగుతున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ మహిళలు, ప్రజలు బుధవారం రాయవరం రోడ్డులో రాస్తారోకో నిర్వహించారు. బ్రాందిషాపు వద్దంటూ తాము ఆందోళన నిర్వహిస్తున్నా మార్కెట్‌యార్డు సమీపంలో దుకాణం ఏర్పాటు చేసేందుకు వీలుగా పొలాన్ని మట్టితో పూడ్చే పనులు నిర్వహించడాన్ని గమనించి నిరసన చేపట్టారు. రాస్తారోకోతో రాయవరం రోడ్డులో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అక్కడకు వచ్చిన గొల్లప్రోలు ఎస్ఐ శివకృష్ణ ఆందోళనకారులతో చర్చించారు. విషయాన్ని ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఆందోళన విరమించకపోవడంతో వారు ఏర్పాటుచేసిన కుర్చీలు, ఇతర సామగ్రిని అక్కడ నుంచి పోలీసులు తరలించారు.

నష్టపరిహారం చెల్లించాలని ఆందోళన

● పోలీసు స్టేషన్ ముందు బైఠాయించిన కుటుంబీకులు ● ఇరువర్గాల చర్చల విఫలం



మృతుల కుటుంబాలతో చర్చిస్తున్న పోలీసులు

కొత్తపల్లి: రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలైన వ్యక్తి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మంగళవారం ఉప్పాడకు చెందిన లంకాడ రాంబాబు(45) అతని స్నేహితుడు మాపాడ రమణ(45) ఇరువురు మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తుండగా బీచ్‌రోడ్డులో విద్యుత్‌ప్లాంటు సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొన్న సంఘటనలో రాంబాబు అక్కడికక్కడే మృతిచెందగా, అతని స్నేహితుడు రమణకు తీవ్రగాయాలు కాగా కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రమణ బుధవారం మృతి చెందాడు. దీంతో కుటుంబసభ్యులు మృతదేహంతో కొత్తపల్లి పోలీసుస్టేషన్‌కు చేరి ఆందోళన చేపట్టారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రమణ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కుటుంబసభ్యులతో పలువురు మహిళలు పోలీసు స్టేషన్ ముందు బైఠాయించారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబ సభ్యులను పిఠాపురం నియోజక వర్గ ప్రతినిధి అరవ వెంకటాద్రినాయుడు బుధవారం సాయంత్రం పరామర్శించి, ఆందోళనకు మద్దతు పలికారు. పోలీసుస్టేషన్‌లో మృతుని కుటుంబసభ్యులు, ప్రమాదానికి కారకుడైన డ్రైవర్‌తో చర్చలు జరిపారు. మృతుని కుటుంబానికి డ్రైవర్ రూ.50 వేల నష్టపరిహారం చెల్లిస్తానని, చెప్పడంతో మృతుని కుటుంబసభ్యులు అందుకు నిరాకరించారు. సంఘటనా స్థలంలో మృతిచెందిన లంకాడ రాంబాబు కుటుంబీలు కూడా నష్టపరిహారం చెల్లించాలని పోలీసుస్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. ప్రమాదంలో మృతిచెందిన సంఘటనపై కేసులు నమోదుచేశామని ఎస్ఐ కడలి వెంకట సూర్యసత్యనారాయణ చెప్పారు. మిగిలిన విషయాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని రెండు కుటుంబాలకు తెలియచేశారు. పట్టణ ఎస్ఐ శోభనకుమార్, ఏఎస్ఐ బొజ్జాలోవరాజు చర్చల్లో పాల్గొన్నారు.

విస్తరణ పేరుతో కాలువ పూడ్చివేత.. ముంపులో వరి పొలాలు



నీరు పోయే మార్గం లేక బైపాస్‌రోడ్డులో ముంపునకు గురయిన వరి పొలాలు

పిఠాపురం: రహదారి విస్తరణ పనులను ప్రణాళికబద్ధంగా నిర్వహించకపోవడం రైతులకు శాపంగా మారింది. పొలాల్లో వృధా నీరు పోయే కాలువను గ్రావెల్‌తో పూడ్చివేసే పనులతో నీరు పోయే మార్గం లేక పొలాలు పలు చోట్ల ముంపునకు గురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పిఠాపురం పట్టణంలోని బైపాస్‌రోడ్డును 216వ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పనులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కొంతమేర పనులు నిర్వహించగా తాజాగా రైస్‌మిల్లర్స్ కల్యాణ మండపం సమీపంలో పనులు ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా బైపాస్‌రోడ్డు చెంతనే ఉన్న కాలువలో గ్రావెల్‌ను వేశారు. అయితే నీరు పోయేందుకు వీలుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా కాలువ మూసివేయడంతో పొలాలు ముంపునకు గురవుతున్నాయి. దీనివలన 400 ఎకరాల్లోని వరిపంట, నారుమడుల్లో నీరు నిలిచిపోయిందని రైతులు కొత్తెం బాబూరావు, దంగేటి శ్రీకృష్ణ, దాసరి రామారావు, రావుల వెంకటరమణ, వెంకటేశ్వరరావు, విజ్జాడ నాగేశ్వరరావు, రేపాక వెంకటేశ్వరరావు తెలిపారు. పనులు చేపట్టడానికి ముందే తాము కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు, ఎన్‌హెచ్ ఆర్‌అండ్‌బీ అధికారులకు నీరు పోయే మార్గాలు యధావిధిగా ఉంచాలని కోరినా నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. తక్షణం పనులు నిలిపివేసి నీరు బయటకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

'విద్యాభివృద్ధికి సహకారం అందిస్తాం'



విద్యార్థులను సత్కరించి మెమెంటోలు అందజేస్తున్న దృశ్యం

పిఠాపురం రూరల్: విద్యాభివృద్ధికి పూర్తి సహకారం అందజేస్తామని శ్రీరామ నామ ప్రచార సంస్థ, పిరాట్ల సుబ్రహ్మణ్యం చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. పిఠాపురం మండలం చిత్రాడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులకు నగదు బహుమతులు, మెమెంటోలు అందజేసి సత్కరించారు. రాజ్‌కమల్ ఫౌండేషన్ సహకారంతో వంద మంది విద్యార్థులకు టీషర్టులు అందజేశారు. పాఠశాల నుంచి బదిలీ అయిన ఆరుగురు ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఏపీ వర్ధనమ్మ, పిఠాపురం ఎంఈవో వరప్రసాద్, సర్పంచ్ సింగంపల్లి బాబూరావు, ట్రస్ట్ ప్రతినిధులు పిరాట్ల సూర్యనారాయణ, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ చెలికాని జగ్గారావు, విశ్రాంత ఆర్‌జేడీ మహేశ్వరరావు, పచ్చాల వెంకటేశ్వరరావు, తాతారావు, సత్తిరాజు, శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం లోపిస్తే కఠిన చర్యలు

మున్సిపల్ అధికారుల హెచ్చరిక



హోటల్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు

పిఠాపురం: హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, ఇతర విక్రయశాలల వద్ద పారిశుధ్యం లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మునిసిపల్ అధికారులు హెచ్చరించారు. కమిషనరు ఎం.రామ్మోహన్ ఆదేశాల మేరకు హెల్త్ అసిస్టెంట్ వెంకట్రావు తదితరులు పట్టణంలోని హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బేకరీలు, పండ్ల విక్రయశాలలు తదితర ప్రాంతాల్లో బుధవారం తనిఖీలు నిర్వహించారు. వంటశాలల్లో పరిస్థితులు పరిశీలించి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని ఆదేశించారు. అక్కడ వినియోగిస్తున్న ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను స్వాధీనం చేసుకున్నారు. ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో శానిటరీ మేస్త్రీలు పెదిరెడ్ల నాగేశ్వరరావు, ఇంటి రాంబాబు, అల్లం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఉత్తమ అవార్డు



మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న మునిసిపల్ ఉద్యోగి త్రినాథ్

పిఠాపురం: పురపాలక సంఘంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగ అవార్డులు లభించాయి. పిఠాపురం మునిసిపల్ కార్యాలయ రెవెన్యూ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ చల్లా త్రినాథ్, శానిటరీ మేస్త్రి ఇంటి రాంబాబులు విధి నిర్వహణలో చూపిన ప్రతిభకు అవార్డులు పొందారు. వీటిని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కిమిడి కళా వెంకట్రావు, కలెక్టరు కార్తికేయమిశ్రా అవార్డులు అందజేశారు. ఉత్తమ అవార్డులు పొందిన ఉద్యోగులను కమిషనర్ ఎం.రామ్మోహన్ అభినందించారు.

మంత్రి వ్యాఖ్యలపై మాలమహానాడు నిరసన

పిఠాపురంలో కొవ్వొత్తుల ప్రదర్శన



ఉప్పాడ సెంటర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన తెలుపుతున్న దళిత సంఘాల నాయకులు

పిఠాపురం: దళితులను రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి చులకనగా మాట్లాడటంపై దళిత సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఎస్సీలను అవమానించే రీతిలో మాట్లాడిన మంత్రిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ పిఠాపురం పట్టణంలోని ఉప్పాడ సెంటర్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. మంత్రిపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనలో దళిత సంఘాల నాయకులు బోను దేవ, ఉలవల భూషణం, వజ్రపు వీరేష్, పచ్చిమళ్ల అప్పలరాజు, పెదపాటి నాగేశ్వరరావు, పందిరి రాంబాబు, రాయి చక్రం, సీకోటి అర్జునరావు, కాకర ఏసు, చిల్లి చిన్నబాబు, జి.సాగు, పందిరి లోవ తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణ	ఫిదా
అన్నపూర్ణ	లై
వెంకటేశ్వర	--
శివదుర్గ	లై
శ్రీసత్యా	నేనేరాజు నేనేమంత్రి

నేటి నుంచి ఎస్సీ, బీసీ, కాపు రుణాల లబ్ధిదారుల ఎంపిక

కొత్తపల్లి: కొత్తపల్లి మండలంలో ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకొన్న లబ్ధిదారులకు ఈనెల 17నుంచి 23 వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో పాటంశెట్టి నారాయణమూర్తి చెప్పారు. 17న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పిఠాపురం, 18న సిండికేట్ బ్యాంక్ మూలపేట, 19 ఆంధ్రాబ్యాంక్ కొత్తపల్లి, 21న బ్యాంక్ ఆఫ్‌ఇండియా, 22న స్టేట్ బ్యాంక్ ఆఫ్‌ఇండియా నాగులాపల్లి, 23న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా కొమరగిరి బ్రాంచిలో జరిగే ఎంపికకు లబ్ధిదారులకు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పైన పేర్కొన్న బ్రాంచీల్లో ఉదయం 10 గంటల నుంచి ఎంపిక నిర్వహిస్తారని ఎంపీడీవో పాటంశెట్టి నారాయణమూర్తి తెలిపారు.

రేపు కిట్స్‌లో ఆఫ్ క్యాంపస్ ఇంటర్వ్యూలు

ద్రాక్షారామ: రామచంద్రపురం మండలం అంబికపల్లి అగ్రహారం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 18న నిప్పన్ సియోకీ మేన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ వికాసా ఆధ్వర్యంలో ఆఫ్ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఏవో ఏఎన్‌వి రవిధర్ తెలిపారు. ఇంజనీరింగ్ ట్రైనీ ఉద్యోగాలకు నిర్వహిస్తున్న ఈ ఇంటర్వ్యూలలో డిప్లమో ఈఈఈ, ఈసీఈ, సీఎస్ఈ, మెకానికల్‌లో 65 శాతం పైబడి మార్కులు పొందిన మహిళా అభ్యర్థులకు అవకాశం కల్పిస్తామన్నారు. వివరాలకు ఏవో రవిధర్‌ను 9676553839 సెల్‌లో సంప్రదించాలని కోరారు.

● మినీ ఇంటర్వ్యూ



వనతి కార్డులతో రాయితీ

సీతారామనాయుడు, ఆర్టీసీ డిపో మేనేజర్

● ప్రయాణీకులకు ఆర్టీసీ ఇచ్చే రాయితీలు ఏమిటీ?

వనితా కార్డు తీసుకుంటే టిక్కెట్ రేటుపై 10 శాతం రాయితీ పొందవచ్చు.

● ఎంత చెల్లించాలి, ఎంత కాలం తిరగవచ్చు?

కేవలం వంద రూపాయలు చెల్లిస్తే రాయితీతో రెండు సంవత్సరాలపాటు ఆర్టీసీ బస్సు ప్రయాణం చేయవచ్చు

● ఎంతమంది ప్రయాణం చేసే అవకాశం ఉంది?

ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సభ్యులు ప్రయాణం చేయవచ్చు.

● ఏవిధంగా కార్డు పొందాలి, అవసరమైన పత్రాలు ఏమిటీ?

పేద వర్గాలకు ప్రభుత్వం ఇచ్చే రాయితీ కాబట్టి తెలుపు రేషన్‌కార్డు తప్పనిసరి, రెండు ఫొటోలు తీసుకురావాలి.

● వనితా కార్డుతో మరే రాయితీలు ఉన్నాయి?

వనితా కార్డు తీసుకున్న కుటుంబ సభ్యులకు అనుబంధకార్డు కేవలం రూ.20లకే ఇస్తాం. దానికి వనితకార్డు రాయితీలు వర్తిస్తాయి.

● రామచంద్రపురం



తోట సత్తెమ్మ ఆలయానికి భూమిపూజ

కె.గంగవరం: సత్యవాడ గ్రామంలో తోట సత్తెమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. గ్రామం తోట కుటుంబీకులకు చెందిన ఆలయం జీర్ణావస్థకు చేరుకుంది. దీనితో వారి కుటుంబీకులు రూ. 5లక్షలతో ఆలయ నిర్మాణానికి నిర్ణయించారు. దీనిలో భాగంగా బుధవారం భూమిపూజ చేశారు. తోట వెంకన్న, వరలక్ష్మీ దంపతులు శంకుస్థాపనలు నిర్వహించారు. కార్యక్రమంలో తోట కాశీ, ఆదినారాయణ, మాచర్రావు, రాంబుబు, శ్రీను, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

రామచంద్రపురం:

అన్నపూర్ణ	లై
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	---
సూర్య స్క్రీన్-1	నేనే రాజు నేనే మంత్రి
సూర్య స్క్రీన్-2	ఫిదా

ద్రాక్షారామ:

శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సూర్య	లై



నంద్యాల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు, ఇతర నాయకులు

నంద్యాల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తోట

రామచంద్రపురం: నంద్యాలలో జరుగుతున్న అసెంబ్లీ ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. నంద్యాల పరిధిలోని పోలూరు ప్రాంతంలోని 13 బూత్‌లకు ఆయనను ఇన్‌ఛార్జిగా నియమించారు. ఆయా వార్డులలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి తరపున ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. బుధవారం పట్టణానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు నంద్యాల వెళ్ళి ఎమ్మెల్యే తోట త్రిమూర్తులతోపాటు పాల్గొని ప్రచారాన్ని ముమ్మరంగా చేపడుతున్నారు. నంద్యాల వెళ్ళిన వారిలో తెలుగుదేశంపార్టీ పట్టణ అధ్యక్షుడు నందుల రాజు, ఉపాధ్యక్షుడు చందమామ వాసు, తెలుగు యువత అధ్యక్షుడు పెంటపాటి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి కంచుమర్తి బాబూరావు, పప్పులమసేను వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్ దిగుమర్తి వీరబాబు, నాయకులు పిట్టా నాని, పదం మూర్తి, కలిదిండి సూరిబాబు, శిరిగినీడి శ్రీనివాసనాయుడు, డి.శ్రీను తదితరులు ఉన్నారు.



ఆర్థికసాయం చేస్తున్న డాక్టర్ మురళీకృష్ణ

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థికసాయం

కె.గంగవరం: అముజూరు గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన మచగిరి లక్ష్మయ్య, గొల్లయ్య, అర్జున్, శ్రీనివాసు కుటుంబాలకు వైసీపీ జిల్లా వైద్య విభాగం నాయకుడు యనమదల మురళీకృష్ణ, గీత దంపతులు ఆర్థికసాయం చేశారు. బుధవారం అముజూరులో బాధిత కుటుంబాలను వారు పరామర్శించారు. డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ సర్వం కొల్పోయిన బాధితులకు ఎంత సాయం చేసినా వారి లోటు పూడ్చలేనిదన్నారు. తన వంతు సాయంగా రూ.20 వేలను నాలుగు కుటుంబాల వారికి అందజేశారు. ఆ కుటుంబంలో త్వరలో వివాహం కానున్న అడబిడ్డకు రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నానావరపు శ్రీనివాసు, గుత్తుల రామకృష్ణ, బొంతు సత్యనారాయణ, స్థానిక పెద్దలు వాసంశెట్టి సత్యనారాయణ, పట్నాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోలంకలో ఉచిత కంటి వైద్య శిబిరం



కాజులూరు: మండలానికి చెందిన కోలంక ప్రభుత్వ పాఠశాలలో పీఎంపీ మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగాకంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కిరణ్ కంటి ఆసుపత్రికి చెందిన డాక్టర్ భానుప్రకాష్ నేతృత్వంలోని సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 150 మందిని పరీక్షించడంతో పాటూ వారిలో ఆపరేషన్ అవసరమైన 20 మందిని కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో పీఎంపీ మండల అసోసియేషన్ అధ్యక్షులు జేవీవీ సూర్యనారాయణమూర్తి, గౌరవాధ్యక్షులు గౌస్, సర్పంచ్ గుబ్బల లక్ష్మి, టీడీపీ నాయకులు బొండా వెంకన్న, పీఎంపీ సంఘ నాయకులు ఆర్.వినాయకకుమార్, జీ.బుల్లిబాబు, బీ.మల్లికార్జునరావు, ఎస్.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంచాల పంపిణీ

రామచంద్రపురం: జవహర్‌లాల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల(పిల్లావారిస్కూల్) విద్యార్థులకు ఆవార్డు కౌన్సిలర్ మామిడి మంగారాణి బుధవారం కంచాలను అందజేశారు. పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు ఆమె అందజేశారు. అనంతరం పాఠశాలలో అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చేగొండి శ్రీరామచంద్రమూర్తి, ఉపాధ్యాయులు ఈశ్వరరావు, వి.బాపనమ్మ, సీహెచ్ చంద్రకాంతం, టీ.మాణిక్యం, మామిడి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేస్తున్న మణిదీప్

జింపు ధాతువు లోపంపై రైతులకు అవగాహన

ద్రాక్షారామ: ప్రస్తుత ఖరీఫ్ పంటలో జింకు దాతువు లోపం వచ్చే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి టీవీఆర్ మణిదీప్ అన్నారు. బుధవారం రామచంద్రపురం మండలం కందులపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జింకు ధాతువు ప్రాధాన్యత వివరించారు. జింకు దాతువు నత్రజని, భాస్వరం వంటి పోషకాల వినియోగానికి ఉపయోగపడుతుందన్నారు. ఆకుల ఈనెల మధ్య భాగం పసుపు రంగుగా మారి ఆకులు చిన్నవిగా మారడం ద్వారా లోపాన్ని గుర్తించవచ్చన్నారు. లోపాన్ని సవరించడానికి 400 గ్రాముల జింకు సల్ఫేట్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలన్నారు. జింకును భాస్వరం ఎరువులతో కలిపి వేయరాదన్నారు. కార్యక్రమంలో కంది విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈవో సీహెచ్ నాగరాజు, ఎంపీఈవోలు రాహుల్, నవ్యసుధ, లోవరాజులు పాల్గొన్నారు.

గౌతు లచ్చన్న సేవలు శ్లాఘనీయం

ద్రాక్షారామ: స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న అందించిన సేవలు శ్లాఘనీయమని పలువురు బీసీ నాయకులు కొనియాడారు. బుధవారం ద్రాక్షారామ పైండా వారి సత్రంలో గౌతు లచ్చన్న జయంతిని నిర్వహించారు. గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీసేన అధ్యక్షుడు యాట్లనాగేశ్వరావు, బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి టేకుమూడి సత్యన్నారాయణ, అమలాపురం నియోజక వర్గబీసీ సెల్ నాయకుడు కడలి రాంపండు, ఖండవిల్లి శ్రీనివాస్, కడలి సత్తిపండు పాల్గొన్నారు.



గౌతు లచ్చన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

డిప్యూటీ తహసీల్దార్‌కు ఉత్తమ సేవా పురస్కారం

ద్రాక్షారామ: రామచంద్రపురం డిప్యూటీ తహసీల్దార్, ఇన్‌చార్జి తహసీల్దార్ వైద్యనాధశర్మ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడలో ఇన్‌చార్జి మంత్రి కళా వెంకటరావు నుంచి వైద్యనాధశర్మ ఉత్తమసేవా పురస్కారం అందుకున్నారు. రెవెన్యూశాఖలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను ఆయన దీన్ని అందుకున్నారు. అదే విధంగా ద్రాక్షారామ వీఆర్‌వో ప్రసాద్‌శర్మ కూడా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.



ప్రశంసా పత్రం అందుకుంటున్న వైద్యనాధశర్మ

ఉపాధ్యాయుని సేవలు అభినందనీయం

కె.గంగవరం: యర్రపోతవరం శివారు ఈతకోట చెరువు పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి బదిలీ అయిన డీవీవీ సత్యనారాయణ సేవలు ప్రసంసనీయం అని వక్తలన్నారు. బుధవారం పాఠశాలలో సత్యనారాయణకు సన్మానం జరిగింది. సత్యనారాయణ దంపతులను వైస్ ఎంపీపీ వాసంశెట్టి శ్రీనివాసు, సర్పంచ్ వి.శ్రీనివాసు, మాజీ సర్పంచ్ దున్న అన్నవరం, ఎంఈవో ఏ.నాగరాజు, ఉపాధ్యాయులు విశ్వేశ్వరరావు, నాగేశ్వరరావు, మనీషా, సిహెచ్. రామారావు, గ్రామ పెద్దలు మీరయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడు దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు

రాయితీ రుణాలకు ఇంటర్వ్యూలు

కోరుకొండ: మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, ఫెడరేషన్, కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈసందర్భంగా తొర్రేడు స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా బ్రాంచిలో అభ్యర్థుల ఎంపిక నిర్వహించారు. అదేవిధంగా గురువారం, శుక్రవారం, శనివారం మిగిలిన గ్రామాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

కోదండరాముడికి ప్రత్యేక పూజలు



కోదండ రామాలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

కోరుకొండ: స్థానిక ఆర్యవైశ్య కోదండ రామాలయం వద్ద కోదండరాముడికి బుధవారం పాంచరాత్ర ఆగమం ప్రకారం ఆలయ ప్రధానార్చకులు ఇరగవరపు కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకం వేదపారాయణ మధ్య శాస్త్రోక్తంగా జరిగింది. అనంతరం స్వామివారికి సహస్ర తులసీదళ అర్చన అమ్మవారికి సహస్ర కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. అనంతరం సేవాకాలం తీర్థ ప్రసాదగోష్టి నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సమాజానికి చెందిన మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

కోరుకొండ: ఉద్యోగ విధులను అంకిత భావంతో నిర్వహిస్తే పదోన్నతులు వాటంతట అవే వస్తాయని ఉపాధి హామీ ఏపీవో బి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. కోరుకొండ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఉపాధిహామీ కార్యక్రామాలపై సమీక్ష నిర్వహాంచారు. ఈ సందర్భంగా కొన్ని సంవత్సరాలుగా కోరుకొండ గ్రామంలో ఉపాధిహామీ పథకంలో ఫీల్డ్‌అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వాకా వీరన్నకు టెక్నికల్ అసిస్టెంట్‌గా పదోన్నతి లభించింది. ఈసందర్భంగా వాకా వీరన్నను మహాత్మాగాంధీ జాతీయ, గ్రామీణ, ఉపాధిహామీ పథకం సిబ్బంది ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామాల వారీగా పనుల వారీగా క్షేత్రస్థాయి సిబ్బందితో ఏపీవో సమీక్ష నిర్వహించారు. పనులు వేగవంతంగా చేయాలని ఉపాధి కోరిన కూలీలకు ఉపాధి వెంటనే చూపించాలని ఆయన క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు.

శ్రీరంగనాథుడికి ప్రత్యేక పూజలు



శ్రీరంగనాథుడికి పంచామృత అభిషేకం చేస్తున్న దృశ్యం

కోరుకొండ: కోరుకొండలో పురాతన దేవాలయం అయిన శ్రీరంగనాథస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అనువంశిక అర్చక స్వాములు పెదపాటి గిరిదరాచార్యులు స్వామివారి అభిషేకాన్ని వైకానస ఆగమశాస్త్రం ప్రకారం వేదపారాయణం మధ్య నిర్వహించారు. అనంతరం విష్ణుసహస్రనామ పారాయణ జరిగింది. స్వామివారి ఆలయాన్ని మరమ్మతులు జరిపించాలని ఈసందర్భంగా బీజేపీ మండల కన్వీనర్ గొట్టుముక్కల అన్నమాచార్యులు కోరారు. స్వామివారి అభిషేకం, అర్చన అనంతరం సేవాకాలం తీర్థ ప్రసాదగోష్టి జరిగింది.



నరేంద్రపురంలో ఆరుబయట దర్శనమిస్తున్న విద్యార్థుల సైకిళ్లు



చక్రద్వారబంధంలో సైకిల్ షెడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న కార్మికులు

పాఠశాలల్లో సైకిల్ షెడ్లకరవు

విద్యార్థులకు తప్పని అవస్థలు - ఎండైనా... వానైనా ఆరు బయటే..

రాజానగరం: ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు పెద్దఎత్తున నిధులు ఖర్చుచేస్తున్న ప్రభుత్వం విద్యార్థుల సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపలేకపోతోంది. కొన్ని గ్రామాల్లో సౌకర్యవంతమైన భవనాలు లేకున్నా సర్దుకుపోతున్నారు. సైకిల్ షెడ్లు లేకపోవడంతో విద్యార్థులు సైకిళ్లు ఆరుబయటే ఉంచాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రాజానగరం మండలంలో 14 హైస్కూళ్లకుగాను ఇటీవల దాదాపు 500సైకిళ్లను బడికొస్తా పథకంలో భాగంగా విద్యార్థినులు పంపిణీచేశారు. దీనికి తోడు ఉన్నత పాఠశాలకు వచ్చే దాదాపు 50శాతం మంది విద్యార్థులకు సైకిళ్లపైనే వస్తుంటారు. శివారు ప్రాంత విద్యార్థులే కాదు ఆయా గ్రామాల్లో విద్యార్థులు సైతం సైకిళ్లపై పాఠశాలకు రావడం పరిపాటిగా మారింది. దీంతో సైకిళ్లను భద్రపర్చుకునేందుకు షెడ్లు లేకపోవడంతో తక్కువ సమయంలో రిపేరుకు వచ్చే అవకాశం ఉంటుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండలంలో దాదాపు అధికశాతం హైస్కూళ్లలో సైకిల్‌షెడ్లులేవు. స్థానిక ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ గతేడాది కాలంగా హైస్కూళ్లలో సైకిల్ షెడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. దీనిలో భాగంగా ఇప్పటికి నియోజకవర్గ కేంద్రమైన రాజానగరం హైస్కూలో గతేడాది రూ.2.5లక్షలు నిధులు వెచ్చించి సైకిల్‌షెడ్డును నిర్మింపజేశారు. ఈ ఏడాది ప్రస్తుతం మండలంలో చక్రద్వారబంధం గ్రామంలోని హైస్కూల్లో సైకిల్ షెడ్డు నిర్మాణానికి రూ.2.5లక్షలు మంజూరుచేశారు. ప్రస్తుతం సైకిల్ షెడ్డు నిర్మా ణ పనులు జరుగుతున్నాయి. ఇదేవిధంగా మండలంలో కలవచర్ల, నరేంద్రపురం,పాలచర్ల, దివాన్‌చెరువు, తుంగపాడు, పుణ్యక్షేత్రం గ్రామాలతోపాటు నియోజకవర్గంలోని హైస్కూల్స్ ఉన్న ప్రతి గ్రామంలో సైకిల్ షెడ్లు నిర్మించాల్సిన ఆవశ్యతక ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని అవసరమైన హైస్కూల్స్‌లో సైకిల్ షెడ్లు మంజూరుచేసే దిశగా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు.

కృషి స్కూల్ విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్

రాజానగరం: ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఫరిజెల్లిపేట గ్రామంలోని కృషి పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు బుధవారం మీజిల్స్-రెబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ తోటకూర నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 9నెలలు నుంచి 15ఏళ్లలోపు వయస్సు కలిగిన వారందరికీ విధిగా ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించాలన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆరోగ్య కార్యక్రమాలు చేపడుతుందన్నారు. గ్రామాల్లోని ఏఎన్‌ఎం ఆయా గ్రామాల్లో నివాసం ఉండేలా స్థానిక ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ఆరోగ్య ఉపకేంద్రాలను నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. తగిన ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది జేజీ సుధీర్, ఆకుల రామచంద్రరావు, టి.చక్రధరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ జయరాజ్, నాయకులు కొణతం నర్సింహారావు, కల్లపల్లి రామకృష్ణ, రామకృష్ణ, రాపాక మోషే, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేస్తున్న పీహెచ్‌సీ చైర్మన్ నాగేశ్వరరావు

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

రాజానగరం: మండల కేంద్రమైన రాజానగరంలో ఎంపీపీ పాఠశాల-1లో విధులు నిర్వర్తిస్తూ వేరొక ప్రాంతానికి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను స్థానిక టీడీపీ నాయకులు బుధవారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జన్మభూమి కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ నీలపాల అరవరాజు, దొండపాటి లాజర్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టిసారించడమే కాకుండా విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు చేసిన కృషి అభినందనీయమన్నారు. అనంతరం ఉపాధ్యాయులు వీఎస్‌ఎం గోవింద కుమారి, నిర్మలా కుమారి, సంపత్‌కుమార్‌లను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందచేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారిణి జన్నవరపు ఝూన్సీరాణి, పాఠశాల హెచ్‌ఎం లక్ష్మి, స్థానిక అన్నదాన సత్రం గుమాస్త కర్రి వెంకట్రాజు, పాఠశాల ఉపధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సత్కరించిన ఉపాధ్యాయులతో నాయకులు



ఐవోబీలో లబ్ధిదారులకు చెక్కులను అందచేస్తున్న బ్యాంకు సిబ్బంది

బ్యాంకు రాయితీ రుణాలకు ఇంటర్వ్యూలు

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని ఆంధ్రాబ్యాంకులో రాయితీ రుణాల కోసం ఇటీవల దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ కాపు కార్పొరేషన్‌లో భాగంగా అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న విషయం తెల్సిందే. ఈ మేరకు నిర్వహించిన ఇంటర్వ్యూలను ఈవోపీఆర్‌అర్ అండ్‌ఆర్డీ జాన్‌మిల్టన్, జడ్పీటీసీసభ్యుడు కొల్లం రత్నం, జన్మభూమి కమిటీ సభ్యులు దొండపాటి లాజర్ తదితరులు ఇంటర్వ్యూలు నిర్వహణ తీరును పరిశీలించారు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకులో..

వివిధ సామాజిక వర్గాలకు సంబంధించి రాయితీపై ఇచ్చే బ్యాంకు రుణాలు కోసం స్థానిక ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంకు(ఐవోసీ)లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బ్యాంకు మేనేజర్ బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈసందర్భంగా బీసీ కార్పొరేషన్‌కు సంబంధించి మండలంలో కలవచర్ల గ్రామానికి సంబంధించిన యూనిట్‌ను, కానవరం గ్రామానికి సంబంధించిన ఒక యూనిట్‌కు సంబంధించిన లబ్ధిదారులను ఎంపికచేశారు. ఈమేరకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్టు టీడీపీ నాయకులు నీలపాల అరవరాజు, దొండపాటి లాజర్ తెలిపారు.

ప్రొటోకాల్‌పై పరుషోత్తపట్నం కోఆప్షనX సభ్యుడి ఆవేదన

సీతానగరం: పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవంలో శిలాఫలకంపై ప్రొటోకాల్ విషయమై మండల పరిషతX కోఆప్షన్ సభ్యుడు షేక్ మీరా షరీఫ్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గత గోదావరి పుష్కరాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై తన పేరు వేసారని, ప్రస్తుతం భారీ ప్రాజెక్టు పురుషోత్తపట్నం గ్రామంలో ప్రారంభోత్సవంలో శిలాఫలకంపై ప్రొటోకాల్ ప్రకారం తన పేరు వేయకుండా విస్మరించారని ఆయన ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఈ విషయమై ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ మండల పరిషతX కోఆప్షన్ సభ్యుడికి ఓటింగ్ మాత్రమే ఉండదని ప్రొటోకాల్ తప్పక పాటించాలని అందుచేత ప్రొటోకాల్ వర్తిస్తుందని, శిలాఫలకంపై పేరు వేయాలని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు మండపేట విద్యార్థులు

మండపేట: అనంతపురంలో ఈనెల 19 నుంచి 21 వరకు నిర్వహించే రాష్ట్రాస్థాయి టెన్నికాయిట్ పోటీలకు మం డపేట ఎస్.వీ.పీ.ఆర్.ఎం హైస్కుల్ విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్‌ఎం షాలెంరాజు చెప్పారు. ఇటీవల కాకినాడలో జరిగిన సబ్ జూనియర్ టెన్నికాయిట్ జిల్లా స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. ఎంపికైన క్రీడాకారులను బుధవారం ఎంఈవో నాయుడు రామచంద్రరావు, పీఈటీ ఎం.వెంకట్రాజులు అభినందించారు. రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచి గుర్తింపు తీసుకురావాలని నాయుడు రామచంద్రరావు కోరారు.

అభ్యర్థులకు ఇంటర్వ్యూలు



గోకవరం: మండలంలోని కొత్తపల్లి విజయ బ్యాంకు పరిధిలో రు ణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఇంట ర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ, బీసీ, ఓసీలకు చెందిన పలు వురు అభ్యర్థులు పాల్గొన్నారు. బ్యాంక్ అధికారులు, ఎంపీడీ వో కె.ర త్నకుమారి, పంచాయతీ కార్యదర్శి రమణకుమారి పాల్గొన్నారు.



ఏపీవో కృష్ణంరాజును సత్కరిస్తున్న చిత్రం

ఉత్తమ పురస్కార గ్రహీతకు సన్మానం

గోకవరం: విధి నిర్వహణలో అంకితభా వంతో పనిచేసినపుడు ప్రజల మన్ననలు పొందగల్గుతామని ఎంపీడీవో కె.రత్నకు మారి అన్నారు. ఉపాధి పనులలో విశేష ప్రతిభ కనబర్చినందుకు ఉత్తమ సేవా పుర స్కారాన్ని అందుకున్న ఏపీవో కృష్ణంరాజును బుధవారం మండల పరిషత్, ఉపాధి సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా కృష్ణంరాజు చేసిన సేవలను పలు వురు కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీ వో కె.రత్నకుమారి, పలువురు అధికారులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

గండేపల్లి: గండేపల్లిలో బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్టు స్థానికులు తెలి పారు. మల్లేపల్లికి చెందిన కొవ్వాడి రాంబా బు, ఎడ్ల ప్రసాద్ కూలీ పనుల నిమిత్తం రాజమహేంద్రవరం బైక్‌పై వెళుతుండగా రామయ్యమ్మపాలేనికి చెందిన అక్కిరెడ్డి అం జిబాబు మద్యంమత్తులో వెనక నుంచి రాంబాబును బండిని ఢీకొట్టాడు. ఈ ఘటన లో ముగ్గురు గాయపడ్డారు. అంజిబాబుకు స్వల్పగాయాలు కాగా రాంబాబు, ప్రసాద్ కు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను పోలీసులు, కుటుంబీకులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

గోరఖ్‌పూర్ చిన్నారులకు నివాళి

జగ్గంపేట: ఉత్తరప్రదేశ్ గోరఖ్‌పూర్ ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక తొమ్మిది రోజు లుగా 70మందికిపైగా మృతి చెందిన చిన్నారుల ఆత్మకు శాంతి చేకూరాలని స్వామి వివేకానంద విద్యార్థులు నివాళుల ర్పించారు. బుధవారం కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ నిర్వహించిన కార్యక్రమం లో విద్యార్థులు నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. డాక్టర్ రఘురామ్ మాట్లాడు తూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం రూ.66లక్షలు ఆక్సిజన్ బిల్లులు చెల్లించక కంపెనీవారు సప్లయి నిలిపివేసిన కారణంగా 70మంది చిన్నారులు బలయ్యారన్నారు.

● సినిమా గైడ్

సీతానగరం:

గీతా బాలాజీ : నక్షత్రం

రామదుర్గ : పటేల్ సార్

కోరుకొండ:

రామకృష్ణ : నేనే రాజు నేనే మంత్రి, జయ జానకీ నాయక

నేటికీ దుర్భర పరిస్థితుల్లో సంచార జాతులు

● 31న పాలకొల్లులో రాష్ట్ర సదస్సు ● బీసీ జేఏసీ కన్వీనర్ సూర్యనారాయణ రావు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కుడుపూడి సూర్యనారాయణ రావు

అమలాపురం టౌన్: దేశానికి స్వాతం త్ర్యం సిద్ధించి 70 ఏళ్ల పూర్తయినా వెనకబడిన తరగతుల్లోని సంచారజాతులు నేటికీ దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ కుడుపూడి సూర్యనారాయణ రావు అన్నారు. కాల్వగట్లు, శ్మశానవాటికల వద్ద గుడారాలు వేసుకుని ఎటువంటి ప్రభుత్వ గుర్తింపులేకుండా జీవిస్తున్నా సంచార జాతుల కు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచే యడంతోపాటు నిధిని కేటాయించాలని డి మాండ్ చేశారు. అమలాపురం శెట్టిబలిజ గ్రం థాలయంలో సూర్యనారాయణరావు అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో ఈ నెల 31న పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మార్కె ట్ యార్డులో జాన నాగేశ్వరరావు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన భారతదేశం-విముక్త సంచారజా తుల రాష్ట్రసదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సంచారజాతులకు ప్ర త్యేక రిజర్వేషన్లతోపాటు బ్యాక్‌లాగ్ పోస్టులను కేటాయించి భర్తీచేయాలని రాష్ట్రసంఘ అధ్యక్షు డు పెండ్ర వీరన్న డిమాండ్ చేశారు. రాష్ట్రసం ఘ గౌరవాధ్యక్షుడు చింతపల్లి గురుప్రసాద్ మా ట్లాడుతూ విద్య, వైద్యానికి దూరంగా జీవి స్తున్న సంచారజాతుల పిల్లలకు ఉచిత నిర్బం ధ విద్యను అమలుచేసే విధంగా ప్రత్యేక రెసిడె న్షియల్ స్కూల్స్ ఏర్పాటుచేయాలన్నారు. సం చారజాతుల వారికి ఇళ్లస్థల పట్టాలు, గృహని ర్మాణ రుణాలు అందించి ఆదుకోవాల్సిన బాధ్య త ప్రభుత్వంపై ఉందన్నారు. ఈనెల 31న జరి గే చలో పాలకొల్లు కార్యక్రమానికి బీసీలం తా తరలిరావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చా రు. ఏపీ బీసీ జేఏసీ యువజన కన్వీనర్ గుత్తు ల శ్రీనివాసరావు, జేఏసీ రాష్ట్ర నాయకులు రెడ్డి గోపాలకృష్ణ, కేతా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కమలేష్ చంద్ర కమిటీ సిఫారస్సులు అమలు చేయాలి

గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె ప్రారంభం



అమలాపురం ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెలో పాల్గొన్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

అమలాపురంటౌన్: ఏడాది క్రితం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన కమలేష్ చంద్ర కమిటీ సిఫారస్సులను తక్షణం అమలుచేయాలని గ్రామీణ తపాలా ఉద్యో గుల సంఘం రాష్ట్ర కోశాధికారి వీవీ రామ కృష్ణ డిమాండ్ చేశారు. తక్షణం ప్రధాని మోదీ కల్పించుకుని గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరి ష్కరించాలన్నారు. బుధవారం ఆలిండి యా గ్రామీణ డాక్‌సేవక్స్ దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెను ప్రారంభించారు. దీని లో భాగంగా అమలాపురం ప్రధాన తపా లా కార్యాలయం ఎదుట ఏర్పాటుచేసిన సమ్మె శిబిరాన్ని ఎన్ఎఫ్‌పీ ఈ డివిజనల్ మాజీ కార్యదర్శి కేడీవీఎస్ వీరభద్రరావు ప్రారంభించారు. ముఖ్యఅతిథి రామకృష్ణ మాట్లాడుతూ 160ఏళ్లుగా గ్రామీణ తపా లా ఉద్యోగులు వెట్టిచాకిరీ చేస్తున్నారని వి వరించారు. కనీస వేతనాలు, ఇతర సౌక ర్యాలు పొం దలేని స్థితిలో పనిచేస్తున్న తపాలా ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగు లతో సమానంగా వైద్య, ఇతర సదుపా యాలు కల్పించాలని న్యాయస్థానాలు తీ ర్పుచెప్పినప్పటికీ పట్టించుకోని దుస్థితిలో కేంద్రప్రభుత్వం ఉందని ఆరోపించారు. కమలేష్ చంద్ర కమిటీ క్షేత్రస్థాయిలో పరి శీలన అనంతరం ఇచ్చిన నివేదిక ఆధా రంగా గ్రామీణ తపాలా ఉద్యోగులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త పేట, రాజోలు, అమలాపురం ప్రాంతాల్లోని గ్రామీణ తపాలా ఉద్యోగులంతా విధులకు గైర్హాజరై సమ్మెలో పాల్గొన్నారు. డివిజనల్ కార్యదర్శి గుద్దటి వీరవెంకటసత్యనారా యణ, అధ్యక్షుడు గిడ్ల మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఎ.వెంకటేశ్వర్లు, జీవీవీ సత్య నారాయణమూర్తి పాల్గొన్నారు.



మృతుడు ఉపేంద్ర

యువకుడి మృతదేహం లభ్యం

ఆత్రేయపురం: కాటన్ బ్యారేజీ వద్ద స్నానమాచరిస్తుండగా గోదావరిలో పడి గల్లంతైన యువకుడు మృతదేహం లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు. తాడేపల్లిగూడేనికి చెందిన గుంజా ఉపేంద్ర(25) హైదరాబాద్‌లోని ఓ విద్యాసంస్థలో పనిచేస్తున్నా డు. సెలవులకు ఇంటికి వచ్చిన ఉపేంద్ర తన సన్నిహితుడు అచ్యుతకుమార్‌తో కలిసి కాటన్‌బ్యారేజీ సందర్శించాడు. మంగళ వారం సా యంత్రం గోదావరిలో స్నానమాచరిస్తుండగా ప్రమాద వశాత్తు గల్లంతయ్యాడు. మత్స్యకారుల సాయంతో గాలింపు చర్య లు చేపట్టారు. బుధవారం ఉదయం గోదావరిలో మృతదేహం లభ్యమైంది. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ తెలిపారు.

ఇద్దరికి పాముకాట్లు

కాకినాడ క్రైం: వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు పాముకాట్లకు గురై కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గండేపల్లి మండలం సూరంపాలేనికి చెందిన రాయుడు శ్రీను (30) బుధవారం పొ లంలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తూ పాము కాటేసింది. అతడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఇది గమనించిన సహచ రులు అతడిని 108 అంబులెన్సులో జీజీహెచ్‌కు తరలిం చగా చికిత్స పొందుతున్నాడు. పెద్దాపు రం మండలం దివి లికి చెందిన గంటా దుర్గాప్రసాద్ (13) పొలంగట్టుపై నడుస్తుండగా పాముకాటుకు గురయ్యాడు. దీనిని గమనిం చిన కుటుంబీకులు ఆ బాలుడిని జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతున్నాడు.

మంత్రి ఆదినారాయణ రెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలి



గోకవరం: వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగులోని ప్రభుత్వా సుపత్రిలో జరిగిన కార్యక్ర మంలో దళితులను కించ పర్చేలా వ్యాఖలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి క్షమాపణ చెప్పాలని వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వర సాల ప్రసాద్ డిమాండ్ చేశారు. గోకవరంలో బుధ వారం ఆయన మాట్లాడుతూ ఎస్సీల చరిత్ర గురించి ముఖ్య మంత్రి, మంత్రి నారాయణరెడ్డి తెలుసుకోవాలన్నారు. విశిష్ఠ మహర్షి, వాల్మీకి మహర్షి, అరుంధతీదేవి, ఏకలవ్యుడు ఎస్సీ, ఎస్టీ జాతులవారని తెలియదా అని ప్రశ్నించారు. దళి తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని వరసాల హెచ్చరించారు. సమావేసంలో వైసీపీ నాయకులు ముత్యం నాని, కర్రి సూరారెడ్డి, దాసరి ధర్మరాజు, ఉనుకూరి ఏసురత్నం, పెర వలి దొరబాబు, గాడ రాంబాబు, గోలి చిన్ని, మాగాపు కొండలరావు, బాతు ఆనంద్, బొడ్డ పాటి వీరచంద్రం, కుమ్మరపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



తీరంలో అలల కల్లోలం

అల్లవరం: వాతావరణంలో నెలకొన్న ప్రతికూల మార్పుల వల్ల బంగాళాఖాతం సముద్రతీ రంలో రెండురోజులుగా అలలు ఉధృతి పెరిగింది. రెండుమీటర్ల ఎత్తున సముద్రపు అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. తీరంలో అలజడి పెరగడంతో చూసేందుకు సందర్శకులు వస్తు న్నారు. అల్లవరం మండలం ఓడలరేవు, కొమరగిరిపట్నం, ఎన్.రామేశ్వరం పరిసరాల్లో అలల తీ వ్రత పెరిగింది. వీటి కారణంగా సముద్రతీరం వెంబడి తీరభూమి కోతకు గురైంది. ఇసుక తి న్నెలు అలల ధాటికి కరిగి సముద్రగర్భంలో కలిసిపోతున్నాయి.

ఆంధ్రజ్యోతి 4
రాజమహేంద్రవరం సిటీ
గురువారం 17/8/2017
రాజమహేంద్రవరం సిటీ । అర్బన్ । దేవీచౌక్ । ప్రకాష్‌నగర్ । కల్చరల్ । లీగల్

'కాపులను మరోసారి విభజించి పాలిస్తున్నారు'

రాజమహేంద్రవరం సిటీ : కాపులను మరోసారి విభజించి పాలించేందుకు ప్రయత్నం చేస్తున్నారని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బాలేపల్లి మురళీధర్ ఆరోపించారు. సోమవారం విజయవాడలో ఏర్పాటు చేసిన కాపు సదస్సే దీనికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులమధ్య విభేదాలు సృష్టించడం మానుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే ముందు గతంలో కాపులను బీసీలలో చేరుస్తూ జీవో నెం.30ను విడుదల చేసింది. కాంగ్రెస్ పార్టీయే అన్న సంగతి గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ అన్నట్టు ఆంధ్రాలో కాపులసంఖ్య ఎక్కువేనని, వారి మధ్య అనైక్యతే వెనుకకు నెట్టివేస్తుందన్న మాటను గుర్తుంచుకుని కాపులంతా వాస్తవాలను గ్రహించాలన్నారు.

విశ్వేశ్వరాలయానికి రూ.1,01,116 విరాళం

రాజమహేంద్రవరంసిటీ: రాజమహేంద్రవరం టీనగర్‌లో ఉన్న విశ్వేశ్వరస్వామి ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు, శివరామ కలర్ ల్యాబ్ అధినేత సత్యవరపు రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయానికి రూ.లక్షా వెయ్యి నూటపదహార్ల విరాళంగా అందజేశారు. బుధవారం ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ మండవిల్లి శివ, ఆలయ అర్చకులు చంద్రమౌళీశ్వర శర్మలకు ఈ నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గోకుల మురళీ, మట్టే నారాయణమూర్తి, కేశ్రీనివాస్, కె.సూరిబాబు, గ్రంధి ప్రవీణ్, భానగిరి అయ్యప్ప, నూనె సత్యనారాయణ, కూరపాటి బుజ్జి, గ్రంధి గౌతమ్, కొట్ల బాబు, కాకి అనిల్ సూర్య, కొట్టా నానాజీ, నాగవరపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎఫ్‌ఎఫ్ నిధుల సమీకరణ

దేవీచౌక్ (రాజమహేంద్రవరం): నవంబర్ 15 నుంచి 21వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరిగే దేశంలోని మత్స్యకారుల ప్రపంచ ఫోరమ్ 7వ జనరల్ అసెంబ్లీ కోసం ఈనెల 21వ తేదీన వన్ ఫిష్, వన్ ఫిష్ వర్కర్ పేరుతో నిధుల సమీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నేషనల్ ఫిష్ వర్కర్స్ ఫోరమ్ (ఎన్ఎఫ్ఎఫ్) ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ దేబశీష్ పాల్ తెలిపారు. వివరాలకు ఎన్ఎఫ్ఎఫ్ ఎట్ ది రేట్ ఆఫ్ఎన్ఎఫ్ఎఫ్ఇండి యాడాట్ ఓఆర్‌జీ, డబ్ల్యూఎఫ్ఎఫ్‌పీజీఏ7 ఎట్‌ది రేట్ ఆఫ్ జీమెయిల్‌డాట్‌కామ్, 011-266 80883, 8289905 239, 8555809779లలో సంప్రదించాలన్నారు.

రేపటి నుంచి హ్యాపీనెస్ శిక్షణా తరగతులు

దేవీచౌక్(రాజమహేంద్రవరం): హార్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 18, 19 తేదీలలో స్థానిక ప్రకాష్‌నగర్ ధర్మంచర కమ్యూనిటీ హాల్‌లో హ్యాపీనెస్ ప్రోగ్రామ్ సుదర్శనక్రియ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని ఆసంస్థ జిల్లా సమన్వయ కర్త పీవీఎస్ కృష్ణారావు తెలిపారు. సాయంత్రం 5.30కు ఈశిక్షణ నిర్వహిస్తామన్నారు. ఈ సుదర్శన ప్రక్రియ సాధనద్వారా సంపూర్ణ శారీరక, మానసిక ఆరోగ్యం లభించి వత్తిడి నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. శిక్షణలోపాల్గొనేవారు 99120 234 20, 9848706190లో సంప్రదించాలన్నారు.

● సినిమా గైడ్

అశోక	నేనే రాజు నేనే మంత్రి
స్వామి	జయజానకి నాయక
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	లై
శ్రీ శివజ్యోతి	జయజానకి నాయక..
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	లై
మేనక	నిన్ను కోరి
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	నేనే రాజు నేనే మంత్రి
సూర్యమినీ	టాయిలెట్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	లై

ఉద్యోగ భద్రత కల్పించండి

● డిమాండ్లు నెలలోపు అమల్లోకి రావాలి
● సంప్రదింపులకు సిద్ధం
● సెక్యూరిటీ గార్డ్స్, కేర్ టేకర్స్ యూనియన్

దేవీచౌక్(రాజమహేంద్రవరం): అనుక్షణం ఏటీఎం లకు, బ్యాంకులకు బాధ్యతగా భద్రత కల్పిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ది రాజమహేంద్రవరం సెక్యూరిటీ గార్డ్స్, కేర్ టేకర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆ సంఘం తరపున గౌరవాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీవీ.రామారావు మాట్లాడుతూ సంఘటితంగా హక్కుల సాధనకోసం ట్రేడ్ యూనియన్‌గా 216/2017 నెంబరుతో నూతనంగా రిజిస్టరు అయిందని చెప్పారు. ఎన్నో ఏళ్ళుగా ఈ కార్మికులకు కనీస వేతనాలే కాకుండా ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు లేకుండా కాంట్రాక్టర్ల ద్వారా దోపిడీకి గురవుతున్నారని తెలిపారు. వాటిని వెంటనే కల్పించే విధంగా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏది అడిగినా అకారణంగా ఉద్యోగాల నుంచి ఏదో ఒక వంకతో తొలగించడం, లేదా తీవ్రమైన ఒత్తిడికి గురిచేయడం చేస్తున్నారని, ఈ పద్ధతి ఇకపై కుదరదన్నారు. బ్యాంకులు కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్న మొత్తం లో సగం మాత్రమే వీరికి చెల్లిస్తుండటంతో ఈ ఉద్యో గులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని, అందువలన యాజమాన్యాలు నేరుగా వేతనాలను వారి ఖాతాలలో జమచేసే విధంగా ఆలోచన చేయాలన్నారు. విధుల్లో ఉండగా ఏదైనా ప్రమాదం సంభవిస్తే లైఫ్ రిస్కును సదరు యాజమాన్యం భరించాలని, ప్రతినెలా జీతాన్ని 5వ తేదీలోపుగా బ్యాంకు ఖా తాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ సంప్రదింపులు లేకుండా, విచారణచేసి తగు వివరణ కోరకుండా, పొరబాటు నిర్ధారణ కాకుండా ఏ ఉద్యోగినీ విధుల నుంచి తొలగించరాదన్నారు. రిలీవర్ రాని సందర్భంలో విధులు కొనసాగించాల్సి వస్తే రెండవ డ్యూటీకి అదనపు వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. వేతన సంఘం నిబంధనల ప్రకారం రోజుకు మూడు షిఫ్టుల్లో 8 పనిగంటలు మాత్రమే ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో 12 గంటలు చొప్పున రెండు డ్యూటీలు ఉండరాదని, అలాఉంటే నిబంధనల ఉల్లంఘనల కిందకే వస్తుందన్నారు. ఇష్టానుసారం అనవసర తగ్గింపులు, కమీషన్లు లేకుండా ప్రభుత్వం కాంట్రాక్ట్ వర్కర్స్‌కు నిర్దేశించిన వేతనాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉ ద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేయకుండా యూనిఫాంను యాజమాన్యం అందజేయాలని, విధుల్లో ఉన్న గార్డ్‌కు గుర్తింపుకార్డులు ఇవ్వాలన్నారు. ఇవన్నీ నెలలోగా అమలు చేయాలన్నారు. ఉద్యమం ఒక అడుగుతోనే మొదలవుతుందనే విషయం మరువరాదని చెప్పారు. అవసరమైతే సంప్రదింపులకు సిద్ధమన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కె.గణేష్‌బాబు, ఉపాధ్యక్షులు కె.మోజెస్, ఎం.శేఖర్ బాబు, జీ.సూర్యారావు, జీ.రాజారావు, సీహెచ్.ప్రభాకర రావు, టీ.రాజశేఖర్‌లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే టీవీ.రామారావు

ఆదిత్య విద్యార్థులకు బహుమతులు

దేవీచౌక్ (రాజమహేంద్రవరం): శ్రీకృష్ణ జన్మాష్ట మి సందర్భంగా విద్యార్థులకు ఇస్కాన్ నిర్వహించిన పోటీలలో ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు 15 బహుమతులు సాధించారని, వాటిలో 7 బంగారు, 4 రజిత, 4కాంస్య పతకాలు ఉన్నాయని డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.


గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పిస్తున్న దృశ్యం


గౌతు లచ్చన్నకు పూలమాలలతో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల, గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ తదితరులు

గౌతు లచ్చన్నకు ఘన నివాళి

రాజమహేంద్రవరంసిటీ: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతులచ్చన్నకు రాజమహేంద్రవరంలో పలువురు ప్రజా ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక వై జంక్షన్‌లో గౌడ, శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు రెడ్డి రాజు ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న 109వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ పంతం రజనీశేషసాయి, ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ, గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ, ఆర్యాపురం కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ చల్లా శంకరరావు, సీసీసీ ఎండీ పంతం కొండలరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ యర్రా వేణు, టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశి నవీన్‌కుమార్, ఆదిరెడ్డి వాసులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి లచ్చన్న చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రూరల్ కోఆర్డినేటర్ ఆకుల వీర్రాజు, బుడ్డిగ శ్రీనివాస్, కార్పొరేటర్లు రేలంగి శ్రీదేవి, సింహా నాగమణి, పిల్లి నిర్మల, కడలి రామకృష్ణ, బీజేపీ నాయకులు బొమ్ముల దత్తు, నాయకులు గొర్రెల రమణ, టేకుమూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో

స్థానిక వై జంక్షన్‌లోని గౌతు లచ్చన్న విగ్రహానికి బీసీ సంఘం అధ్యక్షుడు మజ్జి అప్పారావు, రాష్ట్ర నాయకులు మార్గాని రామకృష్ణ గౌడ్, దొమ్మేటి సోమశంకరం, గోలి రవి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ తులసిలు పూలమాలలతో నివాళులర్పించారు.

ఘనంగా రాజరాజనరేంద్రుని పట్టాభిషేక దినోత్సవం

రాజమహేంద్రవరంసిటీ: రాజమహేంద్రవరం రారాజు రాజరాజ నరేంద్రుని పట్టాభిషేక మహోత్సవ దినోత్సవాన్ని ఆంధ్రకేసరి యువజన సమితి బుధవారం ఘనంగా నిర్వహించింది. స్థానిక పుష్కరఘాట్ వెలుపల ఉన్న రాజరాజ నరేంద్రుని విగ్రహానికి సమితి అధ్యక్షురాలు, కార్పొరేటర్ కోసూరి చండీప్రియ, ఆడిడిజన్ కార్పొరేటర్ ఇన్న మూరి రాంబాబు, రెడ్డి పార్వతిలు పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా చండీప్రియ మాట్లాడుతూ చారిత్రాత్మక ప్రదేశమైన రాజమహేంద్రవరం చరిత్రను తరతరాలు చాటే విధంగా పాలకులు, అధికారులు చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజమహేంద్రి సాహిత్య వైభవాన్ని చాటుతూ కవుల పార్కును ఏర్పాటు చేయాలని సమితి ఉపాధ్యక్షుడు మాదిరాజు శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో సమితి కోశాధికారి పెదిరెడ్ల శ్రీనివాస్, కట్టా సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.


రాజరాజ నరేంద్రుని విగ్రహం వద్ద ఆంధ్రకేసరి యువజన సమితి సభ్యులు

రైతు బజార్లలో కూరగాయల ధరలు

16-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	42-00
వంకాయలు (నలుపు, గులాబి)	28-00
తెల్ల వంకాయలు	30-00
దొమ్మేరు వంకాయలు	34-00
పచ్చిమిర్చి	17-00
బెండకాయలు	18-00
కాకరకాయలు	22-00
బీరకాయలు	18-00
క్యాబేజ్	18-00
క్యారెట్	28-00
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	14-00
ఆనబకాయ	13-00
పొట్లకాయ	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	66-00
చేమదుంపలు	28-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 --00
కంద	22-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	28-00
కీర దోస	24-00
బీన్స్ కాయలు	54-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	26-00
అల్లం	48-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	50-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	9-00

-రాజమహేంద్రవరం అర్బన్

ఎస్‌కేఆర్ ఎంబీఏ విద్యార్థినుల ప్రతిభ

దేవీచౌక్ (రాజమహేంద్రవరం): 2015-17 విద్యా సంవత్సరానికి ఆంధ్రా యూనివర్సిటీ ప్రకటించిన ఎంబీఏ తుది ఫలితాలలో శ్రీ కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా ఎంబీఏ కళాశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పరీక్షలకు హాజరైన 56 మంది లో 42 మంది విద్యార్థినులు డిస్టింక్షన్, 14మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ డా.పి.లక్ష్మీ తెలిపారు. వీరిలో పి.శివజ్యోత్స్న 7.67పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థినులను హితకారిణీ సమాజం ఏసీ ఆర్.వుప్పునాథం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

వినాయక చవితి పందిళ్లకు అనుమతి తప్పనిసరి

● కమిషనర్ విజయరామరాజు

రాజమహేంద్రవరం సిటీ : రాజమహేంద్రవరంలో వినాయకచవితి, వివిధ ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీలు పందిళ్లకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కమిషనర్ విజయరామరాజు తెలిపారు. అనుమతి లేకుండా రహదారులపై పందిళ్లు వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధాన కూడళ్లు, రహదారులవద్ద ఉత్సవాలు చేసేవారు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చూసుకోవాలని రోడ్లపై అడ్డంగా గోతులు తవ్వితే చట్టపరంగా చర్యలు తీసుకోవడమే కాకుండా రోడ్లు, వాటి మరమ్మతులకు ఆయా నిర్వాహకుల నుంచే ఖర్చులను వసూలు చేస్తామన్నారు. రోడ్లపై పందిళ్లు వేసే ఉత్సవ కమిటీలు దరఖాస్తులు ముందుగా చేసుకోవాలని, అందుకోసం టౌన్ ప్లానింగ్ విభాగాన్ని సంప్రదించాలన్నారు. వినాయకచవితిలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన విగ్రహాలను వినియోగించవద్దని ఆయన సూచించారు.

18 వరకు వ్యక్తిగత రుణాలకు ఇంటర్వ్యూలు

రాజమహేంద్రవరం సిటీ: స్వయం ఉపాధిలో భాగంగా ఎంపికచేసిన వ్యక్తిగత రుణాలకు సంబంధించిన ఇంటర్వ్యూలు ఈనెల 18వ తేదీ వరకు జరుగుతాయని రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ విజయరామరాజు తెలిపారు. నగరంలో వ్యక్తిగత రుణాల కోసం ఎస్సీ, బీసీ, కాపు, మైనారిటీ, క్రిస్టియన్ కార్పొరేషన్ల ద్వారా మొత్తం 4,775మంది దరఖాస్తులు చేసుకోగా, ఇప్పటి వరకు 2వేలకు పైగా అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని ఈ ఇంటర్వ్యూలు ఈనెల 5నుంచి ప్రారంభమయ్యాయని చెప్పారు. 50 శాతం సబ్సిడీ ఇచ్చే ఈ రుణాలలో మొత్తం రూ.47 కోట్ల 6లక్షలు అందించే లక్ష్యంతో అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు. బ్యాంకుల నుంచి మెస్సేజ్‌లు అందుకున్న అభ్యర్థులు 18వ తేదీలోగా ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కులం, స్వయం ఉపాధికి సంబంధించిన ఆధారిత పత్రాలతో ఇంటర్వ్యూకు హాజరు కావాలనిచెప్పారు. వివరాలకోసం నగరపాలక సంస్థ పట్టణ ప్రాజెక్టు అధికారిని సంప్రదించాలని ఆయన సూచించారు.

ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగిస్తాం

● ట్రాన్స్‌కో ఏడీఈ మాధవవర్మ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

దేవీచౌక్ (రాజమహేంద్రవరం): ఈనెల 12వ తేదీన 19వ వార్డులో ప్రమాదభరితంగా విద్యుత్ స్తంభాలు అనే శీర్షికన ఆంధ్ర జ్యోతిలో ప్రచురితమైన వార్తకు విద్యుత్ అధికారులు స్పందించారు. వరుసగా నాలుగు రోజులుగా సెలవులు రావడంతో బుధవారం విద్యుత్ సిబ్బంది 19వ వార్డులోని ప్రమాదకరంగా ఉన్న ఇనుప విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. రెండు రోజుల్లో వాటిని తొలగిస్తామని ట్రాన్స్‌కో ఏడీఈ శ్రీధర్ వర్మ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళల మృతి

రాజమహేంద్రవరంసిటీ: రాజమహేంద్రవరంలో వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మహిళలు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే రూరల్ మండలం కాతేరు గ్రామానికి చెందిన కొల్లి సత్యవతి (70)అనే వృద్ధురాలు రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ఆమెను భర్త వెంకట్రావు హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి ఆమె మృతిచెందింది. అదేవిధంగా స్థానిక కంబాలపేటకు చెందిన షేక్‌ఇలియాబీబీ(70)అనే వృద్ధురాలు దేవీచౌక్ సమీపంలో వ్యాపార సంస్థల వాకిళ్లను శుభ్రం చేస్తూ జీవనం సాగిస్తోంది. బుధవారం తెల్లవారుజామున దేవీచౌక్‌లో ఒక వ్యాపార సంస్థ వాకిలిలో రోడ్డుపై కళ్లాపు వేస్తుండా గుర్తు తెలియని వాహనం వచ్చి వేగంగా ఆమెను ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి ఆమె మృతిచెందింది. ఈమేరకు త్రీటౌన్‌పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

రాజమహేంద్రవరంసిటీ: స్థానిక వీఎల్‌పురం తేజా అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న శీలా శ్రీనివాస్ (34)అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే శ్రీనివాస్ మద్యానికి బానిసవ్వడంతో తరచూ భార్య బవానీతో గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మద్యం తాగవద్దని శ్రీనివాస్‌ను భార్య మందలించడంతో మనస్తాపం చెందిన అతను ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగుల మందు తాగేశాడు. అనంతరం అతనిని బంధువులు హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అతను మృతి చెందాడు. ఈ మేరకు ప్రకాష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

సెప్టెంబర్ 22 నుంచి 26వ తేదీ వరకు

తెలుగు షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్

దేవీచౌక్ (రాజమహేంద్రవరం): జాషువా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22 నుంచి 26వ తేదీ వరకూ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు ఆ కేంద్రం రాష్ట్ర కన్వీనర్ పీఎస్ఎం కవి తెలిపారు. నగరంలోని స్థానిక ఆనం కళా కేంద్రంలో బుధవారం జరిగిన షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కవి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పంపించే షార్ట్ ఫిల్మ్‌లను ఎంపికచేసి విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రంలో 5 రోజులపాటు 50షార్ట్ ఫిల్మ్‌లు ప్రదర్శిస్తామన్నారు. దీనికి తనికెళ్ల భరణి, ఉమామహేశ్వరరావు, వి.ఎన్. ఆదిత్య, ఎల్‌బీ శ్రీరామ్, జయప్రకాష్‌రెడ్డి, కృష్ణేశ్వరరావు, సురేంద్ర రెడ్డి, ఏపీ సాంస్కృతికశాఖ డైరెక్టర్ విజయభాస్కర్‌లు విచ్చేస్తారని చెప్పారు. షార్ట్ ఫిల్మ్‌లను దరఖాస్తులతో కలిపి ఈనెల 31వ తేదీ లోపుగా విజయవాడలోని ఆకుల వారి వీధిలో తమ కార్యాలయానికి పోస్ట్ చేయాలన్నారు. వివరాలకు 7799221921, 9440484859లో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

గోరఖ్‌పూర్ చిన్నారులకు

కొవ్వొత్తులతో నివాళి

దేవీచౌక్ (రాజమహేంద్రవరం): ఇటీవల ఆక్సీజన్ లేకపోవడంతో గోరఖ్‌పూర్‌లో మృత్యువాత పడిన చిన్నారులకు నివాళులర్పిస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)ల ఆధ్వర్యంలో స్థానిక జాంపేట రైతు బజార్ నుంచి గాంధీ విగ్రహం వరకూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యదర్శులు బి.రాజులోవ, బి.పవన్‌లు మాట్లాడుతూ వైద్యాన్ని ప్రైవేటుకు అప్పగించడం వలనే ఈ ఘోరం జరిగిందన్నారు. ఈ ఘటనపై వెంటనే న్యాయవిచారణ జరిపించాలని, దేశం లో చిన్నారుల రక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యతా రాహిత్యంగా వాఖ్యలు చేసిన అమిత్‌షా బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎస్.రాజారత్నం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


ఆటల పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

రాజమహేంద్రవరంసిటీ: 21వ సెంచరీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల పోటీలలో రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ కొత్తపల్లి వీర్రాజు తెలిపారు. క్యారమ్స్, బ్యాడ్మింటన్ పోటీలలో మొదటిస్థానం, చెస్, క్రికెట్‌లలో రెండో స్థానంలో నిలిచారని చెప్పారు. ఈసందర్భంగా విద్యార్థులు జీవీ సురేంద్ర, ఐ.లోకేష్‌లను అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, వెంకటరమణ, అబ్బులు, ఎం.రవికుమార్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

దేవీచౌక్‌లో వ్యక్తి అనుమానాస్పద మృతి



రాజమహేంద్రవరం సిటీ: స్థానిక దేవీచౌక్‌లో బుధవారం ఒకవ్యక్తి అనుమానాస్పదంగా మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే దేవీచౌక్‌లో తిరుగుతూ కూలి పనులు చేసుకోవడం, యాచిస్తు జీవనం సాగిస్తున్న నాయుడు (35)అనే వ్యక్తి రోడ్డుపై నిర్జీవంగా పడిఉన్నాడు. విజయనగరానికి చెందిన నాయుడు కొంతకాలంగా ఇక్కడే షాపుల అరుగులు, మెట్లపై ఉంటున్నాడని ఈ నేపథ్యంలో అతను మృతి చెందడంపై మద్యంతాగడంవల్ల అనారోగ్యం పాలై మృతి చెందాడా లేక మరేదైన కారణమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈమేరకు నాయుడు మృత దేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సీ, ఎస్టీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

రాజమహేంద్రవరం సిటీ: ఎస్సీ, ఎస్టీల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మాసా రామ్‌జోగ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మంత్రి హోదాలో ఉన్న ఒక వ్యక్తి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను ఉద్దేశించి అనుచితంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ మాటలు దళితులను జాతి వివక్షతకు గురి చేస్తున్నాయని, మంత్రిపై అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు.

ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించాలి

ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించాలని మాలమహానాడు జిల్లా కన్వీనర్ యర్రా రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్రమంతా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సమయంలో మంత్రి సీహెచ్ ఆదినారాయణ, ఎస్సీ, ఎస్టీలను అవమానకరంగా మాట్లాడడం దారుణమని, అటువంటి వారిని వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే 2019 ఎన్నికల్లో ఏ ఎస్సీ, ఎస్టీల పట్ల అనుచితంగా వ్యాఖ్యానిస్తున్నారో వారే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు శ్రీనివాస్, మధుబాబు, వినయ్‌కుమార్, కామరాజు, ప్రశాంత్, శ్రీను, మనోజ్, కిరణ్, క్రాంతిప్రభ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దిష్టి బొమ్మతో నిరసన



మంత్రి దిష్టిబొమ్మతో నిరసన తెలుపుతున్న దృశ్యం

దేవీచౌక్ (రాజమహేంద్రవరం): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కడప జిల్లా జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో మంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్సీ, ఎస్టీల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడటాన్ని ఖండిస్తూ స్థానిక గోకవరం బస్టాండ్ అంబేడ్కర్ విగ్రహంవద్ద నగర మాలమహానాడు అధ్యక్షులు తాడేపల్లి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మంత్రి దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బేరీమోహిత్, దారా ఆదిశేషుడు, మర్రి జ్యోతి, మర్రి ఆశాలత, సాయి, రాజేష్, పండు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'కాపులను మరోసారి విభజించి పాలిస్తున్నారు'

రాజమహేంద్రవరం సిటీ : కాపులను మరోసారి విభజించి పాలించేందుకు ప్రయత్నం చేస్తున్నారని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బాలేపల్లి మురళీధర్ ఆరోపించారు. సోమవారం విజయవాడలో ఏర్పాటు చేసిన కాపు సదస్సే దీనికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులమధ్య విభేదాలు సృష్టించ డం మానుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే ముందు గతంలో కాపులను బీసీలలో చేరుస్తూ జీవో నెం.30ను విడుదల చేసింది. కాంగ్రెస్ పార్టీయే అన్న సంగతి గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ అన్నట్టు ఆంధ్రాలో కాపులసంఖ్య ఎక్కువేనని, వారి మధ్య అనైక్యతే వెనుకకు నెట్టి వేస్తుందన్న మాటను గుర్తుంచుకుని కాపులంతా వాస్తవాలను గ్రహించాలన్నారు.

విశ్వేశ్వరాలయానికి రూ.1,01,116 విరాళం

రాజమహేంద్రవరంసిటీ: రాజమహేంద్రవరం టీనగర్‌లో ఉన్న విశ్వేశ్వరస్వామి ఆలయం పునర్‌నిర్మాణంలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు, శివరామ కలర్ ల్యాబ్ అధినేత సత్యవరపు రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయానికి రూ.లక్షా వెయ్యి నూట పదహార్లు విరాళంగా అందజేశారు. బుధవారం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మండవిల్లి శివ, ఆలయ అర్చకులు చంద్రమౌళీశ్వర శర్మలకు ఈ నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గోకుల మురళీ, మట్టే నారాయణమూర్తి, కే.శ్రీనివాస్, కె.సూరిబాబు, గ్రంధి ప్రవీణ్, భానగిరి అయ్యప్ప, నూనె సత్యనారాయణ, కూరపాటి బుజ్జి, గ్రంధి గౌతమ్, కొట్ల బాబు, కాకి అనిల్ సూర్య, కొట్టా నానాజీ, నాగవరపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎఫ్‌ఎఫ్ నిధుల సమీకరణ

దేవీచౌక్ (రాజమహేంద్రవరం): నవంబర్ 15 నుంచి 21వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరిగే దేశంలోని మత్స్యకారుల ప్రపంచ ఫోరమ్ 7వ జనరల్ అసెంబ్లీ కోసం ఈనెల 21వ తేదీన వన్ ఫిష్, వన్ ఫిష్ వర్కర్ పేరుతో నిధుల సమీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నేషనల్ ఫిష్ వర్కర్స్ ఫోరమ్ (ఎన్‌ఎఫ్‌ఎఫ్) ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ దేబశీష్ పాల్ తెలిపారు. వివరాలకు ఎన్‌ఎఫ్‌ఎఫ్ ఎట్ ది రేట్ ఆఫ్ఎన్‌ఎఫ్‌ఎఫ్ఇండి యాడాట్ ఓఆర్‌జీ, డబ్ల్యూఎఫ్ఎఫ్‌పీజీఏ7 ఎట్‌ది రేట్ ఆఫ్ జీమెయిల్‌డాట్‌కామ్, 011-266 80883, 8289905 239, 8555809779లలో సంప్రదించాలన్నారు.

రేపటి నుంచి హ్యాపీనెస్ శిక్షణా తరగతులు

దేవీచౌక్(రాజమహేంద్రవరం): హార్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 18, 19 తేదీలలో స్థానిక ప్రకాష్‌నగర్ ధర్మంచర కమ్యూనిటీ హాల్‌లో హ్యాపీనెస్ ప్రోగ్రామ్ సుదర్శనక్రియ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని ఆసంస్థ జిల్లా సమన్వయ కర్త పీవీఎస్ కృష్ణారావు తెలిపారు. సాయంత్రం 5.30కు ఈశిక్షణ నిర్వహిస్తామన్నారు. ఈ సుదర్శన ప్రక్రియ సాధనద్వారా సంపూర్ణ శారీరక, మానసిక ఆరోగ్యం లభించి వత్తిడి నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. శిక్షణలోపాల్గొనేవారు 99120 234 20, 9848706190లో సంప్రదించాలన్నారు.

● సినిమా గైడ్

అశోక	నేనే రాజు నేనే మంత్రి
స్వామి	జయజానకి నాయక
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	లై
శ్రీ శివజ్యోతి	జయజానకి నాయక..
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	లై
మేనక	నిన్ను కోరి
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	నేనే రాజు నేనే మంత్రి
సూర్యమినీ	టాయిలెట్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	లై

ఉద్యోగ భద్రత కల్పించండి

- డిమాండ్లు నెలలోపు అమల్లోకి రావాలి
- సంప్రదింపులకు సిద్ధం
- సెక్యూరిటీ గార్డ్స్, కేర్ టేకర్స్ యూనియన్

దేవీచౌక్(రాజమహేంద్రవరం): అనుక్షణం ఏటీ ఎంలకు, బ్యాంకులకు బాధ్యతగా భద్రత కల్పిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ది రాజమహేంద్రవరం సెక్యూరిటీ గార్డ్స్, కేర్ టేకర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆ సంఘం తరపున గౌరవాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీవీ.రామారావు మాట్లాడుతూ సంఘటితంగా హక్కుల సాధనకోసం ట్రేడ్ యూనియన్‌గా 216/2017 నెంబరుతో నూతనంగా రిజిష్టరు అయిందని చెప్పారు. ఎన్నో ఏళ్ళుగా ఈ కార్మికులకు కనీస వేతనాలే కాకుండా ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు లేకుండా కాంట్రాక్టర్ల ద్వారా దోపిడీకి గురవుతున్నారని తెలిపారు. వాటిని వెంటనే కల్పించే విధం గా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏది అడిగినా అకారణంగా ఉద్యోగాల నుంచి ఏదో ఒక వంకతో తొలగించడం, లేదా తీవ్రమైన ఒత్తిడికి గురిచేయడం చేస్తున్నారని, ఈ పద్ధతి ఇకపై కుదరదన్నారు. బ్యాంకులు కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్న మొత్తం లో సగం మాత్రమే వీరికి చెల్లిస్తుండటంతో ఈ ఉద్యో గులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని, అందువలన యాజమాన్యాలు నేరుగా వేతనాలను వారి ఖాతాలలో జమచేసే విధంగా ఆలోచన చేయాలన్నారు. విధుల్లో ఉండగా ఏదైనా ప్రమాదం సంభవిస్తే లైఫ్ రిస్క్‌ను సదరు యాజమాన్యం భరించాలని, ప్రతినెలా జీతాన్ని 5వ తేదీలోపుగా బ్యాంకు ఖా తాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ సంప్రదింపులు లేకుండా, విచారణచేసి తగు వివరణ కోరకుండా, పొరబాటు నిర్ధారణ కాకుండా ఏ ఉద్యోగినీ విధుల నుంచి తొలగించరాదన్నారు. రిలీవర్ రాని సందర్భంలో విధులు కొనసాగించాల్సి వస్తే రెండవ డ్యూటీకి అదనపు వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. వేతన సంఘం నిబంధనల ప్రకారం రోజుకు మూడు షిఫ్టుల్లో 8 పనిగంటలు మాత్రమే ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో 12 గంటలు చొప్పున రెండు డ్యూటీలు ఉండరాదని, అలాఉంటే నిబంధనల ఉల్లంఘనల కిందకే వస్తుందన్నారు. ఇష్టానుసారం అనవసర తగ్గింపులు, కమీషన్లు లేకుండా ప్రభుత్వం కాంట్రాక్ట్ వర్కర్స్‌కు నిర్దేశించిన వేతనాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉ ద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేయకుండా యూనిఫాంను యాజమాన్యం అందజేయాలని, విధుల్లో ఉన్న గార్డ్స్‌కు గుర్తింపుకార్డులు ఇవ్వాలన్నారు. ఇవన్నీ నెలలోగా అమలు చేయాలన్నారు. ఉద్యమం ఒక అడుగుతోనే మొదలవుతుందనే విషయం మరువరాదని చెప్పారు. అవసరమైతే సంప్రదింపులకు సిద్దమన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కె.గణేష్‌బాబు, ఉపాధ్యక్షులు కె.మోజేష్, ఎం.శేఖర్ బాబు, జీ.సూర్యారావు, జీ.రాజారావు, సీహెచ్.ప్రభాకర రావు, టీ.రాజశేఖర్‌లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే టీవీ.రామారావు

ఆదిత్య విద్యార్థులకు బహుమతులు

దేవీచౌక్ (రాజమహేంద్రవరం): శ్రీకృష్ణ జన్మాష్ట మి సందర్భంగా విద్యార్థులకు ఇస్కాన్ నిర్వహించిన పోటీలలో ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు 15 బహుమతులు సాధించారని, వాటిలో 7 బంగారు, 4 రజిత, 4కాంస్య పతకాలు ఉన్నాయని డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.


గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పిస్తున్న దృశ్యం


గౌతు లచ్చన్నకు పూలమాలలతో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల, గుడా చైర్మన్ గన్ని కృష్ణ తదితరులు

గౌతు లచ్చన్నకు ఘన నివాళి


రాజమహేంద్రవరంసిటీ: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతులచ్చన్నకు రాజమహేంద్రవరంలో పలువురు ప్రజా ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక వై జంక్షన్‌లో గౌడ, శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు రెడ్డి రాజు ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న 109వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ పంతం రజనీశేషసాయి, ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ, గుడా చైర్మన్ గన్ని కృష్ణ, ఆర్యాపురం కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకరరావు, సీసీసీ ఎండీ పంతం కొండలరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ యర్రా వేణు, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశీ నవీన్‌కుమార్, ఆదిరెడ్డి వాసులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి లచ్చన్న చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రూరల్ కోఆర్డినేటర్ ఆకుల వీర్రాజు, బుడ్డిగ శ్రీనివాస్, కార్పొరేటర్లు రేలంగి శ్రీదేవి, సింహా నాగమణి, పిల్లి నిర్మల, కడలి రామకృష్ణ, బీజేపీ నాయకులు బొమ్ముల దత్తు, నాయకులు గొర్రెల రమణ, టేకుమూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో

స్థానిక వై జంక్షన్‌లోని గౌతు లచ్చన్న విగ్రహానికి బీసీ సంఘం అధ్యక్షుడు మజ్జి అప్పారావు, రాష్ట్ర నాయకులు మార్గాని రామకృష్ణ గౌడ్, దొమ్మేటి సోమశంకరం, గోలి రవి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ తులసిలు పూలమాలలతో నివాళులర్పించారు.

ఘనంగా రాజరాజనరేంద్రుని పట్టాభిషేక దినోత్సవం

రాజమహేంద్రవరంసిటీ: రాజమహేంద్రవరం రారాజు రాజరాజ నరేంద్రుని పట్టాభిషేక మహోత్సవ దినోత్సవాన్ని ఆంధ్రకేసరి యువజన సమితి బుధవారం ఘనంగా నిర్వహించింది. స్థానిక పుష్కరఘాట్ వెలుపల ఉన్న రాజరాజ నరేంద్రుని విగ్రహానికి సమితి అధ్యక్షురాలు, కార్పొరేటర్ కోసూరి చండీప్రియ, ఆడివిజన్ కార్పొరేటర్ ఇన్న మూరి రాంబాబు, రెడ్డి పార్వతిలు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా చండీప్రియ మాట్లాడుతూ చారిత్రాత్మక ప్రదేశమైన రాజమహేంద్రవరం చరిత్రను తరతరాలు చాటే విధంగా పాలకులు, అధికారులు చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజమహేంద్రి సాహిత్య వైభవాన్ని చాటుతూ కవుల పార్కును ఏర్పాటు చేయాలని సమితి ఉపాధ్యక్షుడు మాదిరాజు శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో సమితి కోశాధికారి పెదిరెడ్ల శ్రీనివాస్, కట్టా సూర్యప్రకాశ రావు తదితరులు పాల్గొన్నారు.


రాజరాజ నరేంద్రుని విగ్రహం వద్ద ఆంధ్రకేసరి యువజన సమితి సభ్యులు

రైతు బజార్లలో కూరగాయల ధరలు

16-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	42-00
వంకాయలు (నలుపు, గులాబి)	28-00
తెల్ల వంకాయలు	30-00
దొమ్మేరు వంకాయలు	34-00
పచ్చిమిర్చి	17-00
బెండకాయలు	18-00
కాకరకాయలు	22-00
బీరకాయలు	18-00
క్యాబేజీ	18-00
క్యారెట్	28-00
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	14-00
ఆనబకాయ	13-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	66-00
చేమదుంపలు	28-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 --00
కంద	22-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	28-00
కీర దోస	24-00
బీన్స్ కాయలు	54-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	26-00
అల్లం	48-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	50-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	9-00

-రాజమహేంద్రవరం అర్బన్

రేపటి నుంచి రుణాలకు ఇంటర్వ్యూలు

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో అన్ని కార్పొరేషన్లకు దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారులకు ఆయా బ్యాంకుల వద్ద శుక్రవారం నుంచి 22 వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో గొల్లమందల వరప్రసాద్‌బాబు తెలిపారు. రేపు ఉదయం 10 గంటల నుంచి చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు, ఆంధ్రా బ్యాంకు, డిస్ట్రిక్టు కోఆపరేటివ్ బ్యాంకు, ఎస్‌బీఐ శాఖల వద్ద 2.30 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. అదేవిధంగా 19వ తేదీ విజయ బ్యాంకు మోరి, 21వ తేదీ ఐసీఐసీఐ బ్యాంకు అంతర్వేదిపాలెం, 22న సఖినేటిపల్లి ఆంధ్రా బ్యాంకు, టేకిశెట్టిపాలెం బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖల వద్ద ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు.

డీసీఎంఎస్ కల్యాణ మండపానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

రాజోలు: తాటిపాకలో పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలంలో నిర్మించనున్న కల్యాణ మండపానికి రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు బుధవారం శంకుస్థాపన చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 60 గ్రామాలకు ప్రధాన కేంద్రమైన తాటిపాక వాణిజ్యపరంగా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో నష్టాలబాటలో ఉన్న మార్కెటింగ్ సొసైటీని తన హయాంలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్టు తెలిపారు. తాటిపాకలో డీసీఎంఎస్ కల్యాణ మండపం నిర్మించడంపట్ల గోదావరి డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, రాష్ట్ర వైద్యవిధాన పరిషత్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ బిక్కిన వీరాస్వామి, రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్శిటీ డైరెక్టర్ బోనం నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణమూర్తి, జడ్పీటీసీ పిల్లి సత్యవతి, ఎంపీపీ అనుచూరి సునీత, మాజీ ఎంపీపీ పిల్లి శ్రీరామ్మూర్తి, సర్పంచ్ సరెళ్ల వరలక్ష్మి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్లు దేశినీడి ఉదయభాస్కరరావు, టీడీపీ రాజోలు మండల అధ్యక్షుడు కోళ్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి కట్టా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



తాటిపాకలో డీసీఎంఎస్ కల్యాణ మండపానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గొల్లపల్లి



వాణిజ్య సంస్థను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు

యువత పారిశ్రామికవేత్తలుగా ముందుకురావాలి

మలికిపురం: యువత మంచి వ్యాపారవేత్తలుగా ముందుకు రావాలని రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మలికిపురంలో బుధవారం ఏర్పాటు చేసిన వాణిజ్య సంస్థను ప్రారంభించారు. ప్రభుత్వం నూతనంగా పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ప్రారంభించే వారికి ఎన్నో అవకాశాలు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగాభవానీ, సర్పంచ్ కాకి లక్ష్మీదేవి, ఉపసర్పంచ్ జక్కంపూడి శ్రీదేవి, కాకి లక్ష్మణ్, ముప్పర్తి నాని, బొలిశెట్టి శ్రీనివాస్, అనుచూరి పురుషోత్తమ్, మంగెన నాని తదితరులు పాల్గొన్నారు.

అవయవ దానంపై ర్యాలీ

మలికిపురం: మలికిపురం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మలికిపురం డిగ్రీ కళాశాలలో అవయువ దానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ జాన వీరభద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని అవయువ దానంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. మలికిపురంలో ర్యాలీ నిర్వహించి, అవయువ దానంపై అపోహలు విడనాడాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అల్లూరి కృష్ణంరాజు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు గుబ్బల బాబ్జీ, కార్యదర్శి రాపాక విజయారావు, కోశాధికారి కేఎస్ఎన్ రాజు, నల్లి శివకుమార్, సర్పంచ్ కాకి లక్ష్మీదేవి, డాక్టర్ జి.జేసురత్నం, స్వాతి, కోళ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.



అవయవ దానంపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



తాటిపాకలో ధర్నా చేస్తున్న దళిత సంఘ నాయకులు



సఖినేటిపల్లి మూడు తూముల వద్ద మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత నాయకులు

మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి

రాజోలు: దళితులపై మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ తాటిపాక సెంటర్‌లో దళిత సంఘాల నాయకులు బుధవారం ధర్నా చేశారు. దళిత చైతన్య వేదిక సంఘం అధ్యక్షుడు బత్తుల మురళీకృష్ణ మాట్లాడుతూ మంత్రి పదవి నుంచి ఆదినారాయణరెడ్డిని తక్షణమే తొలగించి అట్రాసిటీ కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని డిమాండు చేశారు. అనంతరం తహసీల్దార్ జి.లక్ష్మీపతికి, ఎస్ఐ ఎస్.లక్ష్మణరావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బత్తుల జనార్ధనరావు, పల్లి వెంకటరమణ, గూటం వెంకటేష్, తాడి శేఖర్, బుంగా చైతన్య, గూటం రాజేష్, ఇంజేటి రాము, కె.కుమారస్వామి, జి.రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

దళితులకు క్షమాపణ చెప్పాలి: రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ఎస్సీ సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు జగడం సత్యనారాయణ డిమాండు చేశారు. బి.సావరంలో ఆయన స్వగృహంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన వ్యాఖ్యలను మంత్రి వెనక్కు తీసుకోలేని పక్షంలో దళితులు ఉద్యమం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

అంతర్వేది: సఖినేటిపల్లి మండలం మూడు తూముల సెంటర్ వద్ద దళితులపై మంత్రి ఆదినారాయణరెడ్డి అనుచిత వ్యాఖ్యలపై దళిత నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి వ్యాఖ్యలు చాలా దారుణమని రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి నల్లి డేవిడ్‌రాజు అన్నారు. అనంతరం మూడుతూముల సెంటర్ లో మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొండేటి సత్యనారాయణ, నల్లి ప్రేమానందం, నల్లి రత్నకుమార్, గెడ్డం వరప్రసాద్, రాపాక పూజబాబు, మోకా ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.



తీరప్రాంతంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

అంతర్వేది: అంతర్వేది దేవస్థానం పరిసర ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. తీరప్రాంతంలో ఉన్న నాలుగు ఎలిమెంటరీ, అంగన్‌వాడీ స్కూళ్లకు పంపిణీ చేసినట్టు వైసీపీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి నల్లి డేవిడ్‌రాజు తెలిపారు. కార్యక్రమంలో నల్లి సుభాష్, కొల్లాబత్తుల విజయరత్నం, కొల్లాబత్తుల శ్రీను, కొల్లాబత్తుల నాని తదితరులు పాల్గొన్నారు.

అంతర్వేదిలో ఉట్టి పండుగ

అంతర్వేది: శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా మూడో రోజుకు స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం పశ్చిమ ముఖద్వారం వద్ద భక్తుల కోలాహలం మధ్య ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. తొలుత అర్చకస్వాములు శ్రీకృష్ణాష్టమి పూజలు నిర్వహించారు.





యువతకు అవగాహన

మలికిపురం: యువత ఏ రంగాలపై పెట్టుబడి పెట్టాలి అనే అంశంపై పలువురు అవగాహన కల్పించారు. పీఏఫ్ అదనపు ముఖ్య కార్యనిర్వహణాధికారి మేడిచర్ల నారాయణప్ప మాట్లాడుతూ పెట్టుబడి ఎలా పెట్టాలి, ఏ పెట్టుబడులు క్షేమకరం, వాటిలో ఉండే లాభనష్టాలు తదితర అంశాలపై విశ్లేషణాత్మక వివరణ ఇచ్చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ ఎంవీ సత్యనారాయణమూర్తి, ఆర్.శ్రీనివాస్, డి.శ్రీనివాస్, పీడీకే ప్రసాద్, డాక్టర్ జి.వెంకట్రావు, ఎన్.రమేష్‌బాబు, వై.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపదపై విద్యార్థులకు అవగాహన

మలికిపురం: చెత్త నుంచి సంపద ఎలా సాధించాలనే అంశంపై దిండిలో పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. పనికిరాని వస్తువులను తిరిగి ఎలా ఉపయోగించుకోవాలో ఎంపీడీవో పీవీఎస్ఎస్ ప్రసాద్ వివరించారు. సర్పంచ్ బందెల పద్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణాధికారి పాము వెంకటేశ్వరరావు, కార్యదర్శి కేఎస్ కృష్ణ, ఉపాధ్యాయులు రమణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



దిండిలో చెత్త నుంచి సంపద అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో ప్రసాద్

• సినిమా గైడ్

మలికిపురం:

వెంకటనారాయణ	లై
శంకర్	నేనే రాజు నేనే మంత్రి
పద్మజ	జయ జానకి నాయక
సత్యజ్యోతి	గౌతమ్‌నంద

లక్కవరం:

వేణుగోపాల	గౌతమ్‌నంద

భగవద్గీతా పారాయణం

తునిరూరల్: ఎస్.అన్నవరం గ్రామంలో సీతారాముల దేవస్థానంలో భగవద్గీతా పారాయణం ప్రారంభించారు. తెలుగు పండితులు రిటైర్డ్ ఉపాధ్యాయులు చోడిశెట్టి చిన్నారావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని భక్తి శ్రద్ధలతో భగవద్గీత వింటున్నారు. 45రోజుల పాటు జరుగు ఈ కార్యక్రమానికి గ్రామస్థులు చోడిశెట్టి చినవెంకట్రావు, కీర్తి అబ్బులు నలచోట సూరిబాబులు తగిన ఏర్పాట్లుచేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించేందుకు చర్యలు చేపట్టారు.

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ

ఆదాయం రూ.4.71లక్షలు

తుని: స్థానిక పాతబజారు వీధిలో గల శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. కాకినాడకు చెందిన దేవాదాయశాఖ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ డీఎస్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో హుండీలను తెరిచారు. దేవస్థానం చైర్మన్ కుక్కడపు బాలాజీ, ఈవో పులి నారాయణ మూర్తిలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 4నెలల 17రోజులకు గాను రూ.4,71,015 నగదు లభించినట్లు ఈవో తెలి పారు. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

వ్రత పురోహితుడి సస్పెన్షన్

అన్నవరం: రత్నగిరిపై వ్రత విభాగంలో పనిచేస్తున్న మూడో తరగతి వ్రతపురోహితుడు నారాయణ రవిని సస్పెండ్ చేస్తూ ఈవో జగన్నాథరావు బుధవారం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఇద్దరు పురోహితుల పై చర్యలు తీసుకున్న సంగతి విదితమే. వ్రత పురోహితులు భక్తులు ఇచ్చింది మాత్రమే తీసుకోకుండా అతిక్రమించి డబ్బులు డిమాండ్‌చేస్తే చర్యలు తప్పవన్నారు.

డి.పోలవరం రైతులకు శిక్షణ

తునిరూరల్: మండలంలో డి.పోలవరం గ్రామంలో వ్యవసాయశాఖ అధికార్ల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ వర్క్‌షాప్‌లో భాగంగా రైతులకు భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వినియోగించాలని సూచించారు. జింక్ సంబంధిత పోషకాలను ఉచితంగా అందజేశారు. అనంతరం వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటించి రైతులకు తగు సూచనలిచ్చారు. కార్యక్రమంలో ఏడీఏ మల్లికార్జునరావు, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ పలకా సోమేశ్వరరావు, బీటీఎం రామ్‌మోహన్, ఏపీఎం గాయత్రి తదితరులున్నారు.

సత్యదేవుని సన్నిధిలో దివ్యదర్శనం భక్తులు

అన్నవరం: పేదలకు ప్రధానాలయాల దర్శనాల్లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన దివ్యదర్శనం కార్యక్రమంలో భాగంగా బుధవారం విశాఖ జిల్లా నుంచి సుమారు 225 మంది భక్తులు సత్యదేవుడిని దర్శించుకున్నారు. వారికి సూపరింటెండెంట్ బలువు సత్యశ్రీనివాస్ స్వాగతం పలికారు.

ఆర్టీసీ బస్ కండక్టర్ బ్యాగ్ చోరీ

అన్నవరం: గ్రామంలో బుధవారం రాత్రి ఆర్టీసీ కండక్టర్‌బ్యాగ్ చోరీ అయింది. కాకినాడ నుంచి తుని వెళ్తున్న ఆర్టీసీ బస్సులో కండక్టర్ ఈఎస్ రావు బ్యాగ్‌ను అన్నవరం సాయిబాబా గుడి సమీపంలో ఒక ప్రయాణికుడు క్యాష్ బ్యాగ్‌ను తస్కరించి దిగిపోయాడు. ఆసమయంలో తాను టికెట్ యంత్రం పరిశీలిస్తున్నానని, తాను గమనించలేదని ఆయన చెప్పాడు. బ్యాగ్‌లో సుమారు రూ.11వేల నగదు ఉన్నట్టు తెలిపాడు. మేరకు పోలీసులకు సమాచారం ఇచ్చినట్టు చెప్పారు.

• సినిమా గైడ్

తుని:

వీర్రాజు	ఫిదా
శ్రీనివాస	నక్షత్రం

పాయకరావుపేట:

గౌతమ్	దర్శకుడు
సాయిమహల్	గౌతమ్
సూర్యమహల్	నక్షత్రం
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా

పట్టణాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ


ఆర్చిగేటు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న చైర్మన్

తుని: పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక ఆర్కే కాలనీలో ఆర్చిగేటు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణా కాలనీలో పలు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. పట్టణంలోని పేదలకు పక్కా ఇళ్ళు నిర్మించాలనే ఉద్దేశ్యంతో ఈకాలనీ ఏర్పాటు చేశారన్నారు. అనంతరం రోడ్డు, డ్రైనేజీల నిర్మాణాలు జరిగాయన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సిద్ధాంతపు సత్తిబాబు, శిల్పారశెట్టి జగన్మోహన్, మళ్ళ గణేష్, జల్లు వాసు, కూరపాటి రఘు, కర్రి శివ, గెడ్డమూరి శివ, ఆడారి ఈశ్వరరావు, యల్లపు శివభాస్కర్, కుక్కడపు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా పురస్కార గ్రహీతలకు అభినందనలు


మంత్రి కళావెంకట్రావు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఏఎస్‌డబ్ల్యూవో సత్యనారాయణ

తుని: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కిమిడి కళా వెంకట్రావు చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఏఎస్‌డబ్ల్యూవో కేవీవీ సత్య నారాణ, హెచ్‌డబ్ల్యూవో కె.సత్యనారాయణను బుధవారం పలువురు అభినందించారు. విద్యార్థులకు ఉత్తమ సేవలందించినందుకు ఉన్నతాధికారులు గుర్తించి ఈఅవార్డును అందించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు సోషల్ వెల్ఫేర్ డీడీ శోభారాణి, తహసీల్దార్ బి.సూర్యనారాయణ, ఎంపీడీవో కర్రి భీమేశ్వరరావు, ఏరియాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పోల్నాటి శేషగిరిరావు, తాండవ షుగర్స్ చైర్మన్ సుర్లలోవరాజు, మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ, హెచ్‌డబ్ల్యూవోల సంఘం అధ్యక్షుడు డి.చంద్రరావు, చిట్టిబాబు అభినందనలు తెలియజేశారు.

చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి అవసరం

మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు

తుని: చదువుతోపాటు క్రీడల్లోను విద్యార్థులు ఆసక్తి చూపాలని మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు సూచించారు. స్థానిక భాష్యం విద్యాసంస్థలో చదువుతున్న ఎస్.హర్షవర్ధన్ నాయుడు, బి.వంశీలు స్టేట్ ఇన్విటేషనల్ కరాటే చాంపియన్‌షిప్ 2017లో ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా కృష్ణుడు వారిని బుధవారం అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడలకు ప్రాముఖ్యత చూపాలన్నారు. క్రీడల వల్ల మానసిక స్థైర్యంతో పాటు, ఆత్మరక్షణకు కరాటే లాంటి పోటీలు ఉపయోగపడతాయన్నారు. కరాటే మాస్టార్ కె.శివ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరిగిన ఈ పోటీలో ఈ విద్యార్థులు బంగారు, సిల్వర్‌మెడల్స్ సాధించారన్నారు. అనంతరం వారిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


కరాటేలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న యనమల కృష్ణుడు

చేతులకు సంకెళ్లతో కాపుల నిరసన


సంకెళ్లు వేసుకుని నిరసన ర్యాలీ చేస్తున్న కాపులు

తునిరూరల్: కాపు ఉద్యమనేత ముద్రగడకు మద్దతుగా కాపులను బీసీల్లో చేర్చాలంటూ ఎస్.అన్నవరం గ్రామంలో కాపు జేఏసీ ఆధ్వర్యంలో చేతులకు సంకెళ్ళు వేసుకుని పలువురు కాపులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అధిక సంఖ్యలో కాపులు ఈ నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామ ప్రధాన కూడలిలోని గాంధీజీ విగ్రహం వద్ద వారు బైఠాయించి ప్రభుత్వ వైఖరిపై ధ్వజమెత్తారు. త్వరితగతిన కాపులను బీసీల్లో చేర్చి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో కాపు జేఏసీ సభ్యులు నరిశే శివాజీ, సకురు నాగేంద్రప్రసాద్, కంకిపాటి జమీలు, కుసనం దొరబాబు, కోలా రాము తదితరులున్నారు.

ఘనంగా గౌతు లచ్చన్న జయంతి

తునిరూరల్: ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు రాష్ట్రశాఖ అధ్యక్షుడిగా సేవలందించిన స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు మండలంలోని డి.పోలవరం గ్రామంలో నియోజకవర్గానికి చెందిన శెట్టిబత్తుల సంఘ సభ్యులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వక్తలు ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన కూడల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో శెట్టిబత్తుల సంఘ అధ్యక్షుడు కాళ్ళ రాజేష్, వైస్ ప్రెసిడెంట్, జి.రాంబాబుతో పాటు మండల గ్రామాలకు చెందినపలువురు శెట్టిబత్తుల సంఘ సభ్యులున్నారు.


మొక్కలు నాటుతున్న శెట్టిబత్తుల సంఘ నాయకులు

శ్రీనివాస్ సేవలు అభినందనీయం

• కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ పాండురంగారావు


శ్రీనివాస్‌ను అభినందిస్తున్న డాక్టర్ పాండురంగారావు

తుని: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తుని బ్రాంచ్ ఏవీవీఎస్ శ్రీనివాస్ సేవలను గుర్తించి అవార్డు అందించారు. ఈ సందర్భంగా బుధవారం అతడిని పలువురు అభినందించారు. ఈసందర్భంగా హాజరై పాండురంగారావు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీకి శ్రీనివాస్ అందించిన సేవలను గుర్తించి ఉత్తమ పురస్కారం తీసుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. అనంతరం పూలమాలలు వేసి శ్రీనివాస్ సన్మానించారు. కార్యక్రమంలో నేరేళ్ళ సత్యనారాయణ, ఆకెళ్ళ శాస్త్రి, నారాయణాచార్యులు, కె.గణపతిరావు, జి.రాంబాబు, బండారు సత్యపాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థుల వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలి'

తొండంగి రూరల్: విద్యార్థుల నూతన చేరికలకు సంబంధించిన వివరాలను ప్రధానోపాధ్యాయులు సిద్ధంగా ఉంచు కోవాలని ఎంఈవో షేక్ బాబ్జి సూచించారు. కొత్త అడ్మిషన్లకు సంబంధించిన అన్ని వివరాలను ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందరూ సిద్ధం చేసి వివరాలను సీఎస్ఈ వెబ్ సైటులో అప్‌లోడ్ చేయాలన్నారు. ఇటీవల ఇబ్బంది పెట్టిన మధ్యాహ్న భోజన పథకం ఏప్ తిరిగి యథావిధిగా పనిచేస్తోందన్నారు. దీనిలో వివరాలను 11.30 నుంచి 12.30 గంటల మధ్యలోనమోదు చేయాలన్నారు. వెబ్‌సైట్‌లో రైట్ ఇండెంట్‌కు సంబంధించిన వివరాలు ఓపెన్ అయినందున వెంటనే హెచ్ఎంలు వివరాలు నమోదు చేయాలని కోరారు.


విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

• ఆర్టీసీ పీఎం సీతారామకృష్ణ


పాతకొట్టాంలో విద్యార్థులకు బస్‌పాస్‌లు అందిస్తున్న దృశ్యం

కోటనందూరు: పాఠశాల అభివృద్ధిలో ప్రజల సహకారం అభినందనీయమని తుని ఆర్టీసీ డిపో మేనేజర్ జి.సీతారామకృష్ణ అన్నారు. బుధవారం పాతకొట్టాం హైస్కూల్ తిమ్మరాజుపేట గ్రామానికి చెందినబర్ల లింగరాజు మాస్టారు జ్ఞాపకార్థం కుమారుడు 250బస్‌పాస్‌లు, పాతకొట్టాంకు చెందిన బొంగు ఉమారావు 50బస్‌పాస్‌లను ఉచితంగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో అభివృద్ధిలో భాగస్వాములు అయితే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సూపరింటెండెంట్ యడ్ల చెల్లారావు, ఎన్ఎం రాజేంద్ర ప్రసాద్, బి.నాగేశ్వరరావు, కృష్ణ, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కౌలు రైతుల రుణాల కోసం బ్యాంకులతో సంప్రదింపులు



రైతుల రుణాలపై బ్యాంకు వర్గాలతో సంప్రదిస్తున్న వ్యవసాయాధికారులు

- 21 నాటికి లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారుల యత్నం
- ఇప్పటి వరకూ 310 మంది రైతులకే రుణాల మంజూరు

తొండంగి రూరల్: కౌలు రైతులందరికి బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ అధికారులు బ్యాంకు వర్గాలతో విస్తృతంగా సంప్రదింపులు జరుపుతున్నారు. ఈనెల 21నాటికి లక్ష్యం పూర్తి కావాలని కలెక్టర్ కూడా ఆదేశించడంతో వ్యవసాయశాఖ ఏడీ మల్లికార్జునరావు, ఏవో సౌజన్యలు అన్ని బ్యాంకుల మేనేజర్లను కలిసి కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నారు. మండలంలో 891మంది కౌలురైతులు ఉండగా ఇప్పటి వరకు వారిలో 310మందికి సుమారు రూ.62లక్షల రుణం మంజూరయింది. ఈనెల 21లోపున మిగిలిన రైతులంతా రుణాలు పొందితే దీనిలోనే ఇన్సూరెన్స్ మొత్తం తగ్గించబడి రెతు రుణానికి బీమా సౌకర్యం లభిస్తుంది. దీని నిమిత్తం సుమారు 5.4 శాంతం ప్రీమియం చెల్లించవలసి ఉంటుంది. ఈమొత్తం చెల్లించడం ఇష్టంలేని కొందరు రైతులు గడువు ముగిసేంత వరకూ వేచి చూస్తున్నారు. కౌలు రైతుల నుంచి తిరిగి రుణం చెల్లింపునకు ఎటువంటి హామీ ఉండక పోవడంతో కొందరు బ్యాంకర్లు రుణాలు ఇచ్చేందుకు వెనుకడుగు వేస్తున్నారు. రైతులు గతంలో బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించిన విధానం తదితర అంశాలు పరిశీలిస్తున్నారు. తద్వారా తిరిగి చెల్లించే రైతులకు రుణం ఇస్తే ఇబ్బందులు ఉండవని బ్యాంకర్లు భావిస్తున్నారు. మరికొంతమంది బ్యాంకర్లు రైతులు గ్రూపులుగా ఏర్పడితే రుణాలు ఇస్తామని ఆదిశగా ప్రయత్నించాలని సూచిస్తున్నారు. ఇప్పటి వరకూ కౌలు రైతులకు ఇచ్చిన రుణ మొత్తం 10వేల నుంచి 30వేల వరకూ ఉంది. కెనరా బ్యాంకు, గోదావరి గ్రామీణ బ్యాంకు, ఆంధ్రాబ్యాంకు, స్టేట్‌బ్యాంకు, కార్పొరేషన్‌బ్యాంకు తదితర బ్యాంకుల పరిధిలో ఉన్న రైతుల సంఖ్యను తెలుపుతూ వ్యవసాయ అధికారులు మొత్తం అందరికీ రుణాలు ఇప్పించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు.

జోరుగా ఈ క్రాప్ నమోదు



వ్యవసాయ క్షేత్రంలో ఈ క్రాప్ నమోదు చేస్తున్న ఏఈవో శివకుమారి

తునిరూరల్: ప్రభుత్వం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ క్రాప్ నమోదు కార్యక్రమం వేగంగా జరుగుతున్నట్లు ఏఈవో శివకుమారి తెలిపారు. గడువులోపు లక్ష్యాన్ని చేరువయ్యే దశగా ప్రణాళిక రూపొందించుకుని ముందుకెళ్తున్నామన్నారు. తుని మండలంలో 4932 హెక్టారుకుగాను 1876 హెక్టార్లు, తొండంగి మండలంలో 6689 హెక్టారుకుగాను 903 హెక్టార్లు, కోటనందూరు మండలంలో 4395 హెక్టార్లకు గాను 686 హెక్టార్లు రౌతులపూడి మండలంలో 3846 హెక్టార్లుకు గాను 1535 హెక్టార్లు శంఖవరం మండలంలో 2605 హెక్టార్లకు గాను 1175 హెక్టార్లు ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేసినట్లు తెలిపారు.

రైల్వే స్టేషన్లలో ప్రారంభించిన స్వచ్ఛ భారతX ఉత్సవాలు

తుని: స్థానిక రైల్వేస్టేషన్లలో స్వచ్ఛ భారతX ఉత్సవాలను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ డీఎస్‌డీఈ సీహెచ్‌పీఆర్ విఠల్ హాజరై సిబ్బందికి అవగాహన కల్పించారు. స్టేషన్‌తో పాటు పరిసర ప్రాంతాలు కూడ పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలన్నారు. స్వచ్ఛ భారతX నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. ఈనెల 30తేది వరకూ స్వచ్ఛ భారతX ఉత్సవాలు నిర్వహిస్తారన్నారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యనారాయణ, శ్రీరాములు, రమేష్, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న రైల్వే అధికారి విఠల్

తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె



పోస్టాఫీసు వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

తుని: ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ బుధ వారం నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎస్.బాబి ఎన్.శ్రీనివాసరావు, ఏవీ రమణ, బండారు నాగేశ్వరరావు మాట్లాడుతూ జీడీఎస్‌లకు 5 గంటలు పనికల్పించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ సానుకూల సిఫార్సులన్నింటిని వెంటనే అమలు చేయాలన్నారు. జీడీఎస్‌లకు తక్షణం పెన్షన్ మంజూరి చేయాలన్నారు. టార్గెట్‌ల పేరుతో వేధింపులు నిలిపివేయాలన్నారు. అనంతరం స్థానిక పోస్టాఫీసు వద్ద నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో గోవిందు, రాజశేఖర్, త్రినాథ్ రెడ్డి, జోగినాథం, రమణమణి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనం



మంత్రి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న వైసీపీ దళిత నాయకులు

అన్నవరం: దళితులపై చులకన చేసే వ్యాఖ్యలు చేశారంటూ రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను వైసీపీ దళిత నాయకులు దహనం చేశారు. సీనియర్ నాయకులు శెట్టిబత్తులకుమార్ రాజా ఆధ్వర్యంలో దళితులు అంబేద్కర్ విగ్రహానికి నిశాళులర్పించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ గుర్తుపై గెలిచి పార్టీ పిరాయించి మంత్రి పదవి చేపట్టిన ఆయనకు మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాయి శ్రీనివాసరావు, సరమర్ల మధుబాబు, దడాల సతీష్, గుల్లా దాసు, సరమర్ల మేషేరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యసంక్షేమ సమాజం కార్యవర్గ ఎన్నిక



ఆర్యవైశ్య సంక్షేమ సమాజం నూతన కార్యవర్గం

అన్నవరం: గ్రామంలో శ్రీవాసవీ ఆర్యవైశ్యసంక్షేమ సమాజం నూతన కార్యవర్గాన్ని మంగళవారం రాత్రి సభ్యులు అంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దాసరి సత్యనారాయణ, కార్యదర్శిగా దరిశిపూడి గణేష్ వెంకట తీర భద్రరావు, కోశాధికారిగా గ్రంధి హరిగోపాల్, ఉపాధ్యక్షుడిగా దాసరి శ్రీనివాసరావు, సంయుక్తకార్యదర్శి బోనగిరి శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా మరో 10మంది నియమితులయినట్లు కార్యదర్శి గణేష్ తెలిపారు. సంఘ పటిష్టతతో ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాడతామన్నారు. స్థానిక పంపా సత్రంలో జరిగిన సమావేశానికి అధిక సంఖ్యలో వైశ్యులు హాజరయ్యారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ మట్టా నాని, ఆర్యవైశ్య ప్రముఖులు దాసరి గణేష్, నగేష్, కేదారశెట్టి లక్ష్మణరావు, అజయ్, కిషోర్ పాల్గొన్నారు.

శ్రీప్రకాష్‌లో 'చిట్టూరి వారి అరుగులు' రీడర్స్ క్లబ్

- ఏఎస్ఆర్ రచించిన 'నాలో నేను' పుస్తకావిష్కరణ

తుని: స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థల్లో పుస్తక సాహితీ ప్రియుల కోసం చిట్టూరి వారి అరుగుల పేరుతో రీడర్స్ క్లబ్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. శ్రీప్ర కాష్ విద్యాసంస్థల సహాయ కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్ ఈక్లబ్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు అందరికి జ్ఞాన సముపార్జనకు ముఖ్య అంశమన్నారు. అందుకే తుని పాయకరావుపేట పుస్తక ప్రియుల కోసం అనేక పుస్తకాలు అందుబాటులోకి తేవాలన్న ఉద్దేశ్యంతో ఈక్లబ్‌ను ప్రారంబించారన్నారు. ఈక్లబ్‌లో 4వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని ఇకపై ప్రతి సంవత్సరం వెయ్యి పుస్తకాలు అందుబాటులోకి తీసుకొస్తారన్నారు. అలాగే క్లబ్ ద్వారా పుస్తక సదస్సు, వాటిపై వివిధ రచయితల అభిప్రాయాలు, విశ్లేషణల నిర్వహిస్తారన్నారు. ప్రతి ఒక్కరు దీన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. అనంతరం శ్రీప్రకాష్ రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఆదాళ్ళ శ్రీనివాసరావు రచించిన 'నాలో నేను' పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు కేఆర్‌జే శర్మ, శ్రీప్రకాష్ విద్యాసంస్థల సీనియర్ ప్రిన్సిపాల్ ఎంవీవీఎస్ మూర్తి, ఎండీ ముక్తార్, పొన్నాడ శ్రీనివాసరావు, కె.నాగభూషణం పాల్గొన్నారు.



నాలో నేను పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీప్రకాష్ విద్యాసంస్థల సహాయ కార్యదర్శి సీహెచ్ విజయ్ ప్రకాష్ తదితరులు



జీఎంఆర్ సంస్థ విద్యార్థులకు షూలు పంపిణీ చేస్తున్న దృశ్యం

జీఎంఆర్ ఆధ్వర్యంలో బూట్లు పంపిణీ

కడియం: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు బూట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధి జె.మనోహర్ తెలిపారు. గుబ్బలవారిపాలెం పాఠశాలలో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వి.లజపతిరాయ్, హెచ్ఎం తులసి, చిలుకూరి శ్రీనివాసరావు, ఉంగరాల వీరభద్రరావు, జీఎంఆర్ ప్రతినిధులు కనకరాజు, వేణుగోపాల్, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

● మినీ ఇంటర్వ్యూ



మండలంలో 2820 స్వయం సహాయక సంఘాలు

పి.పద్మావతి, వెలుగు ఏపీఎం, రూరల్ మండలం

● మండల పరిధిలో ఎన్ని స్వయం సహాయక బృందాలు ఉన్నాయి?

10 గ్రామాలకు సంబంధించి 2820 స్వయం సహాయక గ్రూపులున్నాయి.

●2017-18కిగాను రుణాల లక్ష్యం ఎంత?

2017-18కిగాను స్వయం సహాయక సంఘాలకు రూ.27కోట్ల25లక్షలు లక్ష్యంగా నిర్ణయించాం. ఇప్పటివరకు రూ.7కోట్ల 90లక్షలు బ్యాంకుల ద్వారా రుణాలు పంపిణీ చేశాం.

●రికవరీ ఎలా ఉంది?

95శాతం రికవరి ఉంది. బ్యాంకు ఆఫ్ బరోడా ప్రభుత్వ ఖాతాతో లింక్ లేకపోవడంతో ప్రతి నెల బ్యాంకుల వద్దకు వెళ్లి స్టేట్‌మెంట్ తీసుకుని అప్‌లోడ్ చేయాల్సి వస్తోంది. దీంతో రికవరీలో వ్యత్యాసం కనిపిస్తోంది. బ్యాంక్ ఆఫ్ బరోడా పరిధిలో వెయ్యి గ్రామాలున్నాయి.

●వెలుగు డిపార్ట్‌మెంట్ కార్యకలాపాలు ఏమిటీ?

హార్టికల్చర్, ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు, ఎవెన్యూ ప్లాంటేషన్‌వంటి కార్యక్రమాలు తమశాఖ ద్వారానే నిర్వహిస్తున్నాం. గతంలో ఇవన్నీ ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా జరిగేవి.

● రాజమహేంద్రవరం రూరల్

అభివృద్ధి పేరిట మట్టి విక్రయం

కడియం: గ్రామంలో అభివృద్ధి పేరిట మట్టిని విక్రయిస్తున్నారని పొట్టిలంక గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ కొత్తపల్లి రాజకాపు, రైతు కొత్తపల్లి గనిరాజులు ఆరోపిస్తున్నారు. మట్టితవ్వకంకు సంబంధించిన ఫోటోలను అందజేశారు. గతంలో తమ గ్రామంలో సామూహిక మరుగుదొడ్లు ఉండేవని వాటిని తొలగించి అక్కడ అభివృద్ధి కోసం పనులు చేస్తూ కొంతమంది నల్లమట్టిని విక్రయిస్తున్నారని వారు తెలిపారు. మట్టిని అలా తవ్వి విక్రయించుకోవడానికి అధికారులు అనుమతి ఇచ్చారా? లేక పనులు చేయిస్తున్న వారే ఈ మట్టిని అమ్మేస్తున్నారా అని ప్రశ్నించారు. గోతులు పెట్టి మట్టిని తవ్వడం వల న చుట్టుప్రక్కల పొలాలు ఉన్న రైతులు తీవ్రంగా నష్టపోతారని, భారీ గోతుల వలన తాము పంటపొలాల్లోకి వెళ్లలేక పోతున్నామని రైతు కొత్తపల్లి గనిరాజు తెలిపారు. మట్టిని తవ్వేసి దాని స్థానంలో ఎర్రమట్టితో ఫిల్లింగ్ చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంపై లిఖిత పూర్వకంగా అధికారులకు ఫిర్యాదు చే స్తామని వారు తెలిపారు.

● దీనిపై తహసీల్దారు కె.రాజ్యలక్ష్మిని వివరణ కోరగా ఎంపీడీవో అధికారికే తప్ప ఈ విషయం తమకు సంబంధం లేదని తెలిపారు. లాండ్ లెవెలింగ్ విషయంలో మండల పరిషత్ నుంచే అనుమతులు వచ్చి ఉండ వచ్చన్నారు.



ఎక్స్‌కవేటర్‌తో మట్టి తవ్వుతున్న దృశ్యం

● ఇన్‌చార్జి ఎంపీడీవో కె.సూర్యనారాయణమూర్తిని వివరణ కోరగా గతంలో ఈ ప్రాంతం లెవెలింగ్ కోసం అనుమతులు కోరగా ఎంపీపీ మార్గాని లక్ష్మి మండల పరిషత్ నిధులు రూ.2లక్షలు మంజూరుచేశారన్నారు. ఈ పనులకు సంబంధించి వర్క్ ఆర్డర్ ఇచ్చారని ఈ పనులు మండల జేఈ పర్యవేక్షణలో జరగాలని ఇన్‌చార్జి ఎంపీడీవో కె.సూర్యనారాయణమూర్తి తెలిపారు.

● మండల జేఈ ఎం.రాజబాబును కోరగా అక్కడ పనులు చేస్తున్నట్లు తన దృష్టికి రాలేదని ఇటీవల నాలుగురోజుల సెలవుదినాల్లో అక్కడ పనులు జరిగి ఉండవచ్చని తెలిపారు. లెవెలింగ్, ఫిల్లింగ్ చేయాలి తప్ప మ ట్టిని తీయడానికి అనుమతులు ఉండవని తెలిపారు.


అధికారులకు ఫిర్యాదు చేస్తాం



మట్టితవ్వకంపై అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యా దు చేస్తాం. లెవెలింగ్ విషయంలో అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారు? అనే విషయంపై వివరణ ఇవ్వాలని అధికారులను కోరతామని ఉపసర్పంచ్ కొత్తపల్లిరాజకాపు తెలిపారు.

-కొత్తపల్లి రాజకాపు - ఉపసర్పంచ్, పొట్టిలంక

పొలాలు పాడైపోతున్నాయి



అభివృద్ధి పేరుతో గోతులు తవ్వి మట్టిని అమ్మేస్తున్నారు.దీంతో చుట్టు ప్రక్కల ఉన్న పొలాలు పాడయ్యే ప్రమాదం ఉంది. గోతులు వలన మా పొలాల్లోకి వెళ్ళే పరిస్థితి లేదని దీంతో వ్యవసాయం ఎలా అని రైతు కొత్లపల్లి గనిరాజు తెలిపారు.

-కొత్తపల్లి గనిరాజు, రైతు, పొట్టిలంక

రాష్ట్రస్థాయి పుట్‌బాల్ జట్టుకి 'ఆదిత్య' విద్యార్థి ఎంపిక

● పలువురు అభినందనలు

కడియం: రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ జట్టుకు అండర్-14 విభాగంలో 'ఆదిత్య పబ్లిక్ స్కూల్' విద్యార్థి కడియం గ్రామానికి చెందిన పల్లా లీలావరప్రసాద్ ఎంపికైనట్లు ఆ స్కూల్ డైరెక్టర్ బైరిశెట్టి రామకృష్ణ తెలిపారు. ఈనెల 19న అమలాపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో మన జిల్లా తరుపున వరప్రసాద్ ఆడనున్నాడు. ఈ సందర్భంగా ఎంఈవో వి.లజపతిరాయ్, ఆదిత్య డైరెక్టర్ బైరిశెట్టి రామకృష్ణ, అడపా సుబ్రహ్మణ్యం, కొత్తూరి బాలనాగేశ్వరావు, చిలుకూరి శ్రీను, కొత్తూరి కృష్ణ, ఫుట్‌బాల్ కోచ్ అనిల్‌కుమార్, పీడీ మీర్జా ఆలీ, పీఈటీ సత్యనారాయణ తదితరులు వరప్రసాదును అభినందించారు.



రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వాహణపై శిక్షణ

రాజమహేంద్రవరంరూరల్: ఘన వ్యర్థపదార్థాల నిర్వహణలో రాష్ట్రస్థాయి మోడల్ గ్రామపంచాయతీగా గుర్తింపు పొందిన రాజమహేంద్రవరం రూరల్ మండల పరిధిలోని వెంకటనగరం గ్రామ పంచాయతీలో ఈనెల 17వతేదీ నుంచి రెండురోజుల పాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రూరల్ ఎంపీడీవో రమణారెడ్డి తెలిపారు. 17న సీతానగరం, రంగంపేట మండలాలకు సంబంధించి, 18న కోరుకొండ, ఆలమూరు, రాజమహేంద్రవరం రూరల్ మండలంలోని మండలస్థాయి అధికారులందరికీ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు, తాహసీల్దార్‌లు, ఈవో పీఆర్‌డీలు వ్యవసాయశాఖ అధికారులు, మండల విద్యాశాఖాధికారులు, వెటర్నరీ డాక్టర్‌లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఉపాధిహామీ ఏపీవోలు, ఈసీలు, సీఏలు, వెలుగు ఏపీయం తదితరులందరూ పాల్గొనాల్సిందిగా డీపీఆర్‌సీ ఇన్‌చార్జి ఆర్మ్‌స్ట్రాంగ్, ఎంపీడీవో రమణారెడ్డిలు తెలిపారు.

మండల సమాఖ్య సమావేశం

రాజమహేంద్రవరంరూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండల సమాఖ్య సమావేశం హుకుంపేటలో స్త్రీశక్తి భవనంలో ఐబీ డీపీఎం రత్నాకర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. మండల పరిధిలోని 76 గ్రామ సంఘాల అధ్యక్షుడు ఏపీఎం తదితరులు పాల్గొని సమావేశంలో ప్రభుత్వ పథకాల పనితీరు చంద్రన్నబీమా, స్త్రీనిధి ద్వారా రుణాలు పొందిన వారివద్ద నుంచి రికవరీ, రుణాలు పొందినవారు ఎలాంటి వ్యాపారాలు నిర్వహిస్తున్నారో తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీవో పద్మావతి, క్లస్టర్ కోఆర్డినేటర్‌లు చంద్రన్న బీమా మిత్రలో తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రత్నాకర్

'దళితులంటే అంత చులకనా'



మంత్రి వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తున్న దళిత నాయకులు

ధవళేశ్వరం: దళితులను కించపరిచే విధంగా మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలను వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా రాజబాబు, నియోజకవర్గ కోఆర్డినేటర్ గిరిజాల బాబు, స్థానిక దళిత నాయకులు తీవ్రంగా ఖండించారు. మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేసి ఆయనపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గిరిజాల బాబు మాట్లాడుతూ దళితుల మనోభావాలను కించపరుస్తూ తరచూ వ్యాఖ్యలు చేయటం టీడీపీ వారికి పరిపాటిగా మారిందని వి మర్శించారు. నక్కా రాజబాబు మాట్లాడుతూ దళితుల ను తెలుగుదేశం పార్టీ సమాజంలో ఒకరిగా గుర్తించడం లేదా అని ప్రశ్నించారు. దళితులను కించపర్చడంపై ఆ పార్టీలోని దళిత ఎమ్మెల్యేలు, నాయకులు స్పందించాలని డిమాండ్ చేశారు. స్థానిక దళిత నాయకులు మోర్తాపావనమూర్తి, ఎన్‌వీ శేఖర్, గునిపే కిరణ్, రేగుళ్ళ రఘు తదితరులు మాట్లాడుతూ దళితులను అవమానిస్తు మాట్లాడిన మంత్రిపై చర్యలు తీసుకోవాలని లేకుండా దళిత జాతి సత్తా చూపిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎలీష్ జగన్, కెవి.రావ్, హమీద్‌బాషా, ఒంటెద్దు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ భూమికోసం న్యాయపోరాటం చేస్తాం

● భూమిని స్వాధీనం చేసుకోవడం దారుణం

●వైసీపీ నాయకులు గిరిజాలబాబు, నక్కా రాజబాబు

ధవళేశ్వరం: ధవళేశ్వరంలోని ప్రభుత్వ ఐటీఐ భూమిని అర్బన్ హౌసింగ్‌స్కీమ్‌కోసం తీసుకోవడంపై రూరల్ నియోజకవర్గం వైసీపీ కో ఆర్డినేటర్ గిరిజాల బాబు, పార్టీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా రాజబాబు తీవ్రంగా విమర్శించారు. ఐటీఐ స్థలాల్లోని నిర్మాణాలను వెంటనే అపాలని లేకుంటే న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. బుధవారం ధవళేశ్వరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఐటీఐకి చెందిన 5ఎకరాలకుపైగా భూమిని అర్బన్‌హౌసింగ్ స్కీమ్‌కు ఏవిధంగా కేటాయించారో తెలపాలని రెవెన్యూ అధికారులను అడిగితే ఎటువంటి కేటాయింపులు చేయలేదని వారు అంటున్నారని, నిబంధనలకు విరుద్ధంగా సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా కమీషనర్ పేరిట ఉత్తర్వులు జారీకావడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే ఈ విషయంపై స్పందించకపోవడం చూస్తుంటే లోపాయికారి ఒప్పందాలు ఏవైనా ఉన్నాయా అనే అనుమానాలు వస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఐటీఐ అభివృద్ధి దృష్ట్యా ఆ భూమిని ఐటీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. టీడీపీ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో ఇప్పటికి ఐదుసార్లు విద్యుత్‌శాఖ అధికారులు రావటం ఉచిత విద్యుత్ లేదంటూ బెదిరించడం మరలా నర్సరీ రైతులు ప్రభుత్వ పెద్దలను కలిసి విన్నమించుకోవడం పరిపాటిగా మారిందన్నారు. ఉచిత విద్యుత్‌ను నర్సరీ రైతులకు అందించే విధంగా ఎమ్మెల్యే చిత్తశుద్ధితో ప్రయత్నించాలని కోరారు. సమావేశంలో వైసీపీ నాయకులు మెండా సత్తులు, ఈలీ గోపాలం, కె.వెంకటేశ్వరరావు, శ్రీరంగం బాలరాజు, దండగుల మరిడయ్య తదితరులు పాల్గొన్నారు.

తొర్రేడు ఎంపీపీ పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

రాజమహేంద్రవరంరూరల్: రాజమహేంద్రవరం రూ రల్ మండలం తొర్రేడు దళితవాడలోగల మండల పరిషత్ పాఠశాలకు తొర్రేడు ప్రాథమిక వ్యవసాయ సహకార ప్రాథమిక సంఘం తరుపున కంప్యూటర్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు చిట్టూరి మోహన్‌గాంధీ, సీఈవో కేవీవీ సత్యనారాయణలు మా ట్లాడుతూ సీజీఎఫ్ నిధుల నుంచి కంప్యూటర్‌ను బహూకరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ సత్య సాయిబాబా, ఉషశ్రీరెడ్డి, జీ స్వర్ణ లక్ష్మి, సీఆర్‌పీ రఘునాధ్, సంఘం ఉపాధ్యక్షుడు దాసరి ఫణికుమార్, పాలకవర్గం సభ్యులు కొత్తపల్లి శ్రీనివాసరావు, దాసరి గురుప్రసాద్ పాల్గొన్నారు.



ఎంపీపీ పాఠశాలలో కంప్యూటర్ బహూకరిస్తున్న దృశ్యం

● సినిమా గైడ్

వీఎస్ మహాల్	లై
శ్రీవిజయాటాకీస్	జయ జానకి నాయక
శ్రీవెంకటసూర్య	నేనే రాజు నేనే మంత్రి
మురళీకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి

కోదండరాముడికి ప్రత్యేక పూజలు

కోరుకొండ: స్థానిక ఆర్యవైశ్య కోదండ రామాలయం వద్ద కోదండరాముడికి బుధవారం పాంచరాత్ర ఆగమం ప్రకారం ఆలయ ప్రధానార్చకులు ఇరగవరపు కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకం వేదపారాయణ మధ్య శాస్త్రోక్తంగా జరిగింది. అనంతరం స్వామివారికి సహస్ర తులసీదళ అర్చన అమ్మవారికి సహస్ర కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. అనంతరం సేవాకాలం తీర్థ ప్రసాదగోష్టి నిర్వహించారు. ఆర్యవైశ్య సమాజానికి చెందిన మహిళలు, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'లోన్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని

బీసీల ఆందోళన



ఇన్‌చార్జి ఎంపీడీవో సూర్యనారాయణమూర్తికి వినతి పత్రాన్ని అందజేస్తున్న బీసీ నాయకులు

కడియం: బీసీలకు కేటాయించిన లోన్లు విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ సంఘం నాయకుడు కడలి వెంకటేశ్వరరావు ఆరోపించారు. కడలి ఆధ్వర్యంలో బీసీ నాయకులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధవారం ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం బీసీలకు రూ.8వేల600 కోట్ల సబ్‌ప్లాన్ నిధులు కేటాయించినప్పటికీ రుణాల విషయంలో కనీసం వెయ్యి కోట్లు బీసీలకు కేటాయించడంలేదని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈనెల 31లోపు బీసీలకు న్యాయం జరగకుంటే భారీ సభ నిర్వహించి బీసీల సత్తా చూపుతామన్నారు. అనంతరం ఇన్‌చార్జి ఎంపీడీవో కె.సూర్యనారాయణమూర్తికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో యర్రా సూ ర్యనారాయణ, కేతా శ్రీనివాస్, తమ్మిశెట్టి ప్రసాదు, పెద్దింశెట్టి వేంకటేశ్వరరావు, బడిగంటి బూసియ్య, గుత్తుల గోవిందు, భైవరపు నాగేశ్వరరరావు, పంపన సోమరాజు, రమణయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి రుణాలకోసం లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

రాజమహేంద్రవరంరూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండల పరిధిలోని 2017-18కి సంబంధించి ఎస్టీ, ఎస్సీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్‌కి సంబంధించి ప్రభుత్వ సబ్సిడీతో కూడిన రుణాల మంజూరు కోసం ఓబీఎంఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు, గత సంవత్సరం దరఖాస్తు చేసుకుని రుణాలు మంజూరుకాని అభ్యర్థులకు ఈనెల 18నుంచి 24 వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమణారెడ్డి తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు బ్యాంకు బ్రాంచీలవారీగా షెడ్యూల్ ప్ర కారం సంబంధిత బ్యాంకు బ్రాంచీలలో, షెడ్యూల్ ప్రకారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ ఖాతా, కులధ్రువీకరణపత్రం, వరిజినల్, జిరాక్స్ కాపీలు తీసుకుని సర్వీస్ ఏరియా బ్రాంచి నిర్ధారించిన సమయంలో హాజరుకావాలని కోరారు. బ్యాంకులు బ్రాంచిలవారీగా ఎస్టీ, ఎస్సీ, బీసీ, కాపు మైనార్టీ మొదలగు అన్ని కార్పొరేషన్‌లకు ఆ బ్యాంకుకు సంబంధించిన ఒకేరోజు ఇంటర్వ్యూలు నిర్వహి స్తామన్నారు. 18న ఆంధ్రాబ్యాంక్ ధవళేశ్వరం, ఎస్‌బీఐ బాలాజీపేట, ఎస్‌బీహెచ్ కొంతమూరు, ఆంధ్రాబ్యాంక్ మోరంపూడి, ఎస్‌బీఐ తొర్రెడు, 19న ఎస్‌బీఐ ధవళేశ్వరం, డీసీసీబీ తొర్రెడు, ఆంధ్రాబ్యాంక్ హార్లిక్స్ ఫ్యాక్టరీ, కరూర్ వైశ్యాబ్యాంక్ బొమ్మూరు, ఐవోబీ కొలమూరు, 22న ఐవోబి బాలాజీపేట, ఎస్‌బిఐ మోరంపూడి, బీవోబీ కాతేరు, సెంట్రల్ బ్యాంక్ ధవళేశ్వరం, 23న సెంట్రల్ బ్యాంక్ కాతేరు, ఎస్‌బీఐ హుక్కుంపేట, బీవోబీ హుక్కుంపేట, ఎస్‌బీఐ మోరంపూడి, 24న సీజీజీబీ మోరంపూడి, ఇండి యన్ బ్యాంక్ మోరంపూడిలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. షెడ్యూల్ ప్రకారం లబ్ధిదారులు హాజరుకావాలన్నారు. సమాచారంకోసం రూరల్‌మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

'కాపులను బీసీల్లో కలపడం కుదరదు'

కడియం: కాపులను బీసీల్లో కలిపితే తమకు అన్యా యం జరుగుతుందని వేమగిరిలో బీసీ నాయకులు అను సూరి శ్రీను, అప్పారి శ్రీను ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్య మంతోపాటు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు, పిల్లి సుబ్రహ్మణ్యం, కడలి వెంకటేశ్వరరావులు మా ట్లాడుతూ కాపులను బీసీల్లో కలిపితే విద్యా, ఉద్యోగం, రాజ్యాధికారంలో వంటి వాటిలో బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. బీసీ ఓట్లతో గద్దె నెక్కిన ప్రభుత్వం కాపులను బీసీల్లో కలిపితే వచ్చే ఎన్నికల్లో బీసీ సత్తా చూపుతామన్నారు. కార్యక్రమంలో కేతా శ్రీను, కొప్పిశెట్టి రామారావు, పిల్లి సుబ్రహ్మణ్యం, కడియాల ధనలక్ష్మి, అనుసూరి వెంకటలక్ష్మి, కట్టా ముత్యవేణి, చెల్లబోయిన మంగతాయారు, గుబ్బల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



బిందెలతో నిరసన తెలుసుతున్న బీసీలు

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

కోరుకొండ: ఉద్యోగ విధులను అంకితభావంతో నిర్వహిస్తే పదోన్నతులు వాటంతట అవే వస్తాయని ఉపాధి హామీ ఏపీవో బి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. కోరుకొండ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఉపాధిహామీ కార్యక్రామాలపై సమీక్ష నిర్వహాంచారు. ఈసందర్భంగా కొన్ని సంవత్సరాలుగా కోరుకొండ గ్రామంలో ఉపాధిహామీ పథకంలో ఫీల్డ్‌అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వాకా వీరన్నకు టిక్నికల్ అసిస్టెంట్‌గా పదోన్నతి లభించింది. ఈసందర్భంగా వాకా వీరన్నను మహాత్మాగాంధీ జాతీయ, గ్రామీణ, ఉపాధిహామీ పథకం సిబ్బంది ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామాల వారీగా పనుల వారీగా క్షేత్రస్థాయి సిబ్బందితో ఏపీవో సమీక్ష నిర్వహించారు. పనులు వేగవంతంగా చేయాలని ఉపాధి కోరిన కూలీలకు ఉపాధి వెంటనే చూపించాలని ఆయన క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు.

శ్రీరంగనాథుడికి ప్రత్యేక పూజలు

కోరుకొండ: కోరుకొండలో పురాతన దేవాలయం అయిన శ్రీరంగనాథస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అనువంశిక అర్చక స్వాములు పెదపాటి గిరిదరాచార్యులు స్వామివారి అభిషేకాన్ని వైకానస ఆగమశాస్త్రం ప్రకారం వేద పారాయణం మధ్య నిర్వహించారు. అనంతరం విష్ణుసహస్రనామ పారాయణ జరిగింది. స్వామివారి ఆలయాన్ని మరమ్మతులు జరిపించాలని ఈసందర్భంగా బీజేపీ మండల కన్వీనర్ గొట్టుముక్కల అన్నమాచార్యులు కోరారు.

'విద్యాదాత' చంద్రరావు దంపతులకు ఘన సత్కారం



చంద్రరావు దంపతులను సత్కరిస్తున్న గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు

కడియం: 'కన్నతల్లికి, ఉన్నఊరికి' ఏదో ఒకటి చేయాలనేది నానుడి. అతను సామాన్య రైతు. అయినా తమ గ్రామంలో ఉన్న పాఠశాల అభివృద్ధి చెందాలని, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ఉండాలని నిత్యం పరితపిస్తుంటాడు ఆయన. విద్యాదాతను గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. వివరాల్లోకి వెళితే మాధవరాయుడుపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న గుబ్బలవారిపాలెం గ్రామానికి చెందిన సామాన్యరైతు కొప్పిశెట్టి చంద్రరావు తమ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు నిత్యం ఏదోఒకటి సమకూరుస్తునే ఉంటారు. ఇటీవల రూ.50 వేల విరాళాన్ని పాఠశాల అభివృద్ధికి ప్రకటించారు. ఈసందర్భంగా గుబ్బలవారిపాలెం గ్రా మస్థులు, ప్రజాప్రతినిధులు విద్యాదాత కొప్పిశెట్టి చంద్రరావు దంపతులను ఘనంగా సత్కరించారు. చంద్రరావు సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గుబ్బల సోమరాజు, వరగోగుల వెంకటేశ్వరరావు, గుబ్బల వెంకన్న, నందపునీడి గంగారావు, తోరాటి శ్రీను, వరగోగుల రుద్రయ్య, గుబ్బల సత్య, గుత్తుల గోవిందు, గుబ్బల సత్యనారాయణ, వరగోగుల అన్న వరం, గుబ్బల నాగేశ్వరరావు, కడియాల సుబ్బారావు, ఉద్దండరావు సత్యనారాయణ, గుబ్బల రాఘవేంద్రరావు కొప్పిశెట్టి గోవిందు పాల్గొన్నారు.

బ్యాంకు రాయితీ రుణాలకు ఇంటర్వ్యూలు

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని ఆంధ్రాబ్యాంకులో రాయితీ రుణాల కోసం ఇటీవల దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ కాపు కార్పొరేషన్‌లో భాగంగా అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న విషయం తెల్సిందే. ఈ మేరకు నిర్వహించిన ఇంటర్వ్యూలను ఈవోపీఆర్‌అర్ అండ్‌ఆర్డీ జాన్‌మిల్టన్, జడ్పీటీసీసభ్యుడు కొల్లం రత్నం, జన్మభూమి కమిటీ సభ్యులు దొండపాటి లాజర్ తదితరులు ఇంటర్వ్యూలు నిర్వహణ తీరును పరిశీలించారు.

బుద్ధవిహార్‌లో గౌతులచ్చన్న జయంతి



గౌతులచ్చన జయంతిని పురస్కరించుకుని లచ్చన్న విగ్రహానికి పూలు వేస్తున్న మార్గాని

కడియం: వేమగిరి బుద్ధవిహార్‌లో గౌతు లచ్చన్న 108వ జయంతి కార్యక్రమం జరిగింది. మహోదయ యాజరా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని గౌతులచ్చన్న విగ్రహంవద్ద పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గౌతు ప్రజలచే సర్దార్ బిరుదు పొందిన గొప్ప వ్యక్తి గౌతు లచ్చన్న అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు గుత్తుల హరిప్రసాద్, పిల్లి సుబ్రహ్మణ్యం, వాసంశెట్టి రవికుమార్, యనమదల వెంకటేశ్వరరావు, ప్రత్తిపాటి నల్లరాజు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

రాజానగరం: మండల కేంద్రమైన రాజానగరంలో ఎంపీపీ పాఠశాల-1లో విధులు నిర్వర్తిస్తూ వేరొక ప్రాంతానికి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను స్థానిక టీడీపీ నాయకులు బుధవారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జన్మభూమి కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ నీలపాల అరవరాజు, దొండపాటి లాజర్ మాట్లాడుతూ విద్యార్థులపట్ల ప్రత్యేక దృష్టిసారించడమే కాకుండా విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు చేసిన కృషి అభినందనీయమన్నారు. అనంతరం ఉపాధ్యాయులు వీఎస్‌ఎం గోవిందకుమారి, నిర్మలా కుమారి, సంపత్‌కుమార్‌లను ఘనంగా సత్యరించారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన

కడియం: పేదల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబునాయుడు అనేక పథకాలు రూపొందించారని పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతోందని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వెలుగుబంటి నాని అన్నారు. బుధవారం కడియంలో ఎన్టీఆర్ హౌసింగ్‌లో ఇళ్లు నిర్మాణం చేస్తున్న పలు ఇళ్లను నాని పరిశీలించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి సహకారంతో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి సాదించిందన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్‌లో ఇళ్ళు నిర్మాణం, ఎన్టీఆర్ భరోసా కింద రూ.వెయ్యి పెన్షన్లు అందించిన ఘనత టీడీపీదే అన్నారు. కార్యక్రమంలో ఉప్పులూరి రాముడు, ఎంపీటీసీలు నేలపూడి జ్ఞానశ్రీకింగ్, పాకా జానకి, టీడీపీ నాయకులు చిలుకూరి సుబ్బరాజు, కడియం పోశిబాబు, కోసూరి సూరిబాబు, గోవిందు ఉన్నారు.



కడియంలో ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్లను పరిశీలిస్తున్న నాని

కృషి స్కూల్ విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్

రాజానగరం: ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఫరిజెల్లిపేట గ్రామంలోని కృషి పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు బుధవారం మీజిల్స్-రెబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ తోటకూర నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 9నెలలు నుంచి 15ఏళ్లలోపు వయస్సు కలిగిన వారందరికీ విధిగా ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించాలన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆరోగ్య కార్యక్రమాలు చేపడుతుందన్నారు. గ్రామాల్లోని ఏఎన్‌ఎం ఆయా గ్రామాల్లో నివాసం ఉండేలా స్థానిక ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ఆరోగ్య ఉపకేంద్రాలను నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. తగిన ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది జేజీ సుధీర్, ఆకుల రామచంద్రరావు, టి.చక్రధర రావు, పాఠశాల ప్రిన్సిపాల్ జయరాజ్, నాయకులు కొణతం నర్సింహారావు, కల్లపల్లి రామకృష్ణ, రామకృష్ణ, రాపాక మోషే పాల్గొన్నారు.



విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేస్తున్న పీహెచ్‌సీ చైర్మన్ నాగేశ్వరరావు

మాజీ ఎమ్మెల్యేకు పరామర్శ

అమలాపురం టౌన్: శస్త్రచికిత్స చేయించుకున్న మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయిని బుధవారం మాజీ మంత్రులు పినిపే విశ్వరూప్, పిల్లి సుభాష్‌చంద్రబోస్,



నాయకులు కర్రి పాపారాయుడు, ముదునూరి ప్రసాదరాజు, చెల్లుబోయిన వేణు, మిండగుదిటి మోహన్, మట్టపర్తి నాగేంద్ర, చెల్లుబోయిన శ్రీను, సూదా గణపతి తదితరులు పరామర్శించారు.

● మినీ ఇంటర్వ్యూ



త్వరలో అమల్లోకి కొత్త చలానా విధానం

వెంకటలక్ష్మీప్రసన్నకుమార్, డీఎస్పీ, అమలాపురం

● నిబంధనలు అతిక్రమించే వాహనదారులపై చర్యలేంటి?

ఇప్పటివరకు నిబంధనలు అతిక్రమించి వాహనాలను నడిపేవారిని పట్టుకుని అప్పటికప్పుడు అపరాధ రుసుం వసూలు చేస్తున్నాం. మోటార్‌వెహికల్ యాక్ట్‌ను అనుసరించి వాహనదారునికి డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ధ్రువీకరణపత్రాలతోపాటు ఓవర్‌స్పీడ్‌తో వాహనాన్ని నడిపినా ఫైన్ విధించేవాళ్లం.

● ఈ-చలానా విధానంతో ఉపయోగం ఉందా?

పోలీసుశాఖ కొత్తగా తీసుకున్న ఈ-చలానా విధానంతో ఎన్నో ప్రయోజనాలున్నాయి. రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపి అపరాధరుసుం వసూలు చేసే విధానం ఇకపై ఉండదు. వాహనదారుడుచేసిన తప్పిదాన్ని తెలుసుకోవడం మినహా సంబంధిత పోలీసులు ఏవిధమైన చర్యలు తీసుకోవల్సిన అవసరంలేదు.

● ఎలా అమలు చేస్తారు?

వాహనదారుడు అతివేగంగా వాహనం నడిపితే అతని మోటార్‌సైకిల్ నెంబర్‌ను పోలీసులకు ఇచ్చిన ట్యాబ్‌ల ద్వారా స్కాన్ చేసి పంపించేస్తారు. అనంతరం సంబంధిత యజమానికి నేరుగా అపరాధరుసుం చెల్లించాలంటూ చలానా వెళుతుంది. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్, ఇతర వాటికి కూడా వర్తిస్తాయి.

డ్రైన్లలో మట్టి గట్లపైకి

● ఇబ్బందులు పడుతున్న రైతులు
● సమస్యను పరిష్కరించాలని వినతి



గట్లపై చేరిన డ్రైన్ల మట్టి

అల్లవరం: డ్రైన్లలో మట్టి తీసి గట్లపై వేయడంతో ఇబ్బందులు వస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. రూ.కోటి నిధులతో దేశికోడు డ్రైన్‌ను, రూ.1.20 కోట్లతో లోయర్ కౌశిక డ్రైన్‌ను ఆధునికీకరించారు. ప్రొక్లెయినర్లతో డ్రైన్లలో మట్టి తీసి పక్కన వేస్తుండటంతో కొండగా పేరుకుపోయిందని, పలు రహదారుల నుంచి డ్రైన్ గట్టు ఎక్కాలంటే కష్టంగా ఉందన్నారు. గుండెపూడి నుంచి తూర్పులంక వరకు డ్రైన్‌లో తీసిన బంకమట్టి రహదారిని కప్పేయడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. దేశికోడు డ్రైన్ వెంబడి కోడూరుపాడు, యెంట్రికోన తదితర పరిసర గ్రామాల్లో అనుబంధదారులనుంచి డ్రైన్ గట్టు ఎక్కాలంటే ఇబ్బందిగా ఉందని వాపోయారు. ఇక్కడ రైతులతో పాటు పశువులు కూడా ఎక్కలేని పరిస్థితి నెలకొంది. రహదారులు ఉన్నచోట్ల డ్రైన్ గట్టు మట్టి సరిచేయాలని యెంట్రికోన మాజీసర్పంచ్ వాసర్ల శ్రీమన్నారాయణతోపాటు రైతులు కోరారు. గుండెపూడి నుంచి తూర్పులంక కౌశిక డ్రైన్ మట్టిని కాలనీల మెరకకు పల్లపు ప్రాంతాలకు తరలించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

తహసీల్దార్‌కు అభినందనలు



అభినందనలు తెలుపుతున్న సిబ్బంది

అమలాపురం రూరల్: జిల్లాస్థాయిలో ఉత్తమ తహసీల్దార్ అవార్డు అందుకున్న బండి బేబీజ్ఞానాంబను బుధవారం పలువురు అభినందించారు. తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వాసా ఎస్ దివాకర్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కేశవదాసు రాంబాబు ఆధ్వర్యంలో తహసీల్దార్ జ్ఞానాంబను అభినందించి సత్కరించారు. రెవెన్యూ అధికారులు వి.రామలింగరాజు, అశోక్‌కుమార్, చిట్టూరి వెంకటేశ్వరరావు(శ్రీను), ఎ.భాస్కరరావు, వంశీ, వేణు పాల్గొన్నారు.

నేటి నుంచి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

అమలాపురంరూరల్: ఎస్సీ, బీసీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 17నుంచి 23వ తేదీ వరకు సంబంధిత బ్యాంకుల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అంబటి శారారాణి తెలిపారు. ఇప్పటివరకు మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో ఇంటర్వ్యూలు జరిగేవి. తొలిసారిగా బ్యాంకుల్లో నిర్వహించడం విశేషం. ఈనెల 17న జనుపల్లి, నల్లమిల్లి, తాండవపల్లి గ్రామాలకు సంబంధించి ఆంధ్రాబ్యాంకు అమలాపురం మెయిన్ బ్రాంచిలోను, ఇమ్మిడివరప్పాడు, పేరూరులకు ఎస్‌బీఐ అమలాపురం, చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకుల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. 18న ఎ.వేమవరం, ఎ.వేమవరప్పాడు గ్రామాలకు ఆంధ్రా బ్యాంకు మోబర్లీపేట, సాకుర్రు, కామనగరువు, పేరూరులకు ఎస్‌బీహెచ్ అమలాపురం యాక్సిస్ బ్యాంకు ఈదరపల్లి, కెనరా బ్యాంకు కిమ్స్, డీసీసీబీ అమలాపురంలలో ఇంటర్వ్యూలు జరుగుతాయి. 19న ఈదరపల్లి, బండారులంక, గున్నేపల్లి అగ్రహారం, పాలగుమ్మి గ్రామాలకు ఆంధ్రాబ్యాంకు బండారులంక, నడిపూడి, ఇందుపల్లి,బండారులంకలకు ఎస్‌బీఐ బండారులంకలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఎంపీడీవో తెలిపారు. 2017-18 సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్‌కు 147 యూనిట్లు మంజూరుకాగా, రూ.146.17 లక్షలు, బీసీ కార్పొరేషన్ ద్వారా 111 యూనిట్లకు రూ.111 లక్షలు ప్రభుత్వం సబ్సిడీగా ప్రకటించింది. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు 625, బీసీ కార్పొరేషన్ రుణాలకు 550 దరఖాస్తులు అందాయి.

వేడుకగా కనకదుర్గ విగ్రహ ప్రతిష్ఠ-పూజలు



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

అల్లవరం: అల్లవరం మండలం గుండెపూడి పల్లిపాలెంలో కనకదుర్గమ్మవారి ఆలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వేడుకగా జరిగింది. అగ్నికుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నుంచి మూడు రోజులపాటు ఆలయం వద్ద కలశారాధనలు, ప్రధాన హోమాలు నిర్వహించారు. వైఖానస ఆగమ మహదాచార్య రాష్ట్రప్రభుత్వ అవార్డు గ్రహీత సుదర్శనం వెంకటజనార్దనాచార్యులు ఆధ్వర్యంలో పూర్ణాహుతి, గోదృష్టి పూజల అనంతరం కనకదుర్గ అమ్మవారి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాలు జరిగాయి. కేరళ, ఏపీ, తమిళనాడు, మహారాష్ట్రతో సహా ఆరురాష్ట్రాల్లో ఇప్పటివరకు 1179 విగ్రహ ప్రతిష్ఠలు జరిపించినట్టు జనార్దనాచార్యులు తెలిపారు. శ్రీరామ, లక్ష్మీ నరసింహ, వెంకటేశ్వర, దుర్గ, గణపతి ఆలయాల్లో విగ్రహప్రతిష్ఠలు జరిపించామన్నారు. అగ్నికుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో దుర్గాలయం వద్ద జరిగిన విగ్రహప్రతిష్ఠ మహోత్సవానికి వందలాది భక్తులు తరలివచ్చారు. అనంతరం అన్నసమారాధన, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారి పెద్దింటి సత్యనారాయాణాచార్యులు పాల్గొన్నారు.

త్వరితగతిన గృహనిర్మాణ పనులు జరగాలి



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్

ఉప్పలగుప్తం: కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సర్పంచ్ పెయ్యల రమాదేవి విజ్ఞప్తి చేశారు. ఉప్పలగుప్తంలో బుధవారం గృహ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. గృహ నిర్మాణ సంస్థ సహాయక ఇంజనీర్ ఎన్.ప్రసాదరావు మాట్లాడుతూ గ్రామంలో 73 గృహాలు మంజూరయ్యాయన్నారు. వాటిలో 32 మాత్రమే నిర్మాణాలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. మిగిలిన వారు కూడా నిర్మాణ పనులు ప్రారంభించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిక్కిరెడ్డి రామకృష్ణ, పెయ్యల దుర్గారావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు అండ



ప్రతిభ అవార్డును అందిస్తున్న జడ్పీటీసీ

ఉప్పలగుప్తం: విద్యాపరంగా రాష్ట్రప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకర కార్యక్రమాలు అమలుచేస్తోందని జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ అన్నారు. గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన కూనవరం గ్రామానికి చెందిన సుందరనీడి అంబికకు గొల్లవిల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వం అందించిన ప్రోత్సాహక ప్రతిభ అవార్డును అందించారు. సర్పంచ్ అరిగెల నానాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గొలకోటి సత్తిరాజు, ఎస్ఎంసీ చైర్మన్ పిల్లా నాగమణి, వైస్‌చైర్మన్ నందిక శ్రీనివాస్, పిల్లా బుజ్జి పాల్గొన్నారు.

● అమలాపురంటౌన్

కార్యదర్శికి అభినందనలు

అమలాపురం రూరల్: ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు అందుకున్న మహమ్మద్ అబ్బాస్ అలీని డీఎల్‌పీవో దశిక యజ్ఞనారాయణ, ఎంపీడీవో ఎ.శారారాణి, పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులు చేగొండి సత్యనారాయణమూర్తి, రుద్రరాజు ఎస్ఎస్ సూరపరాజు, నారాయణరావు, పి.ఆదినారాయణ, పి.శ్రీనివాస్, రెడ్డి శిరీష, ధనలక్ష్మి తదితరులు అభినందించారు.

అవినీతి రహిత సమాజం కోసం పాటుపడాలి



బహుమతులు అందుకున్న విద్యార్థులు

అమలాపురంటౌన్: అవినీతి రహిత నవ సమాజ నిర్మాణంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని ది అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గోకరకొండ హరిబాబు పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నేటి సమాజంలో అవినీతి-యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆకుల అంజనీదేవి, జక్కంపూడి దివ్యగీతాశ్యామల, అయినాపురపు సంతోష్‌మణికుమార్ బహుమతులు గెలుచుకున్నారు. మెండా శ్రావణి, భైరిశెట్టి అమృతకు ప్రోత్సాహక బహుమతులు లభించాయి. ప్రధానోపాధ్యాయుడు బందా ఆర్.కామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు హరిబాబు, అల్లాడ స్వామినాయుడు, వంకాయల కాశి, నూలు రమేష్, దొమ్మేటి సాయిబాబు, గోల్డ్‌మర్చంట్స్ అసోసియేషన్ జిల్లాశాఖ అధ్యక్షుడు శేర్ అనీల్‌కుమార్ బహుమతులు అందించారు. పిండి సాయిబాబా, బోనం సత్తిబాబు, చింతలపూడి సత్తిబాబు, నల్లా మల్లిబాబు, కొప్పుల భాస్కరరావు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి	
స్క్రీన్-1	గౌతమ్‌నంద
స్క్రీన్-2	బాహుబలి
గణపతి	వైశాఖం
రమా	నిన్నుకోరి
శేఖర్ స్క్రీన్-1	నక్షత్రం
స్క్రీన్-2	దర్శకుడు
శ్రీలలిత	ఇదేం దెయ్యం
వెంకటరామా	జాబ్‌హారిమేట్‌సజీల్
వెంకటరమణ	ఫిదా